## ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

## అధికార నివేదిక

(తొమ్మిదవ సమావేశము : మూడవ రోజు)

---

మంగళవారము, 16 ఫిబ్రవరి, 1993.

---

(సభ ఉదయం 8.30 గంటలకు సమావేశమైనది)

(సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు)

### సభా కార్యక్రమము

Mr. Speaker:- Question No. 21.

Sri N. Chandrababu Naidu:- Sir,.....

(Interruptions)

Sri N.T. Rama Rao (Hindupur):- Sir, with your permission..

Minister for Panchayati Raj (Sri D.K. Samarasimha Reddy):- Sir, what we discussed in your chambers the other day in the Business Advisory Committee meeting is still reverberating. Have they forgotten it so soon? What is wrong with these people? I don't understand.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు (కుప్పం):- అధ్యక్షా.....

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్:- ఒక నిముషము కూర్చోండి. వేలు చూపడంవద్దు. కోపము తెచ్చుకొని గొంతు ఎందుకు పోగొట్టుకుంటారు.

(ఇంటరప్షన్స్)

కొద్దిగా ఓపిక పట్టుకుంటే బాగుంటుంది. మరల లేస్తున్నారు. మీరు కూర్చోండి. క్వశ్చన్ అవర్‌ను నడపమంటే నడుపుతాను. బి.ఏ.సి.కి మేము అగెనెస్ట్‌గా పోతామంటే నాకేమీ అభ్యంతరంలేదు. సాఫీగా నడుపుదామంటారా?

---

*An asterisk before the name indicates confirmation by the Member.

శ్రీ పి. నాగేశ్వరరావు (ఖమ్మం):- క్వశ్చన్ అవర్ నడపాలని నేను అంటున్నాను. ఒక అంశాన్ని నిన్న మేము హౌస్‌లో అడిగితే, అప్పుడు కాదని, సభా గౌరవాన్ని భంగ పరచారు. జి.ఓ.ను రద్దుచేయమని మేము అడిగితే, బయటికిపోయి 'అబేయన్స్' ఏమిటండి? ఈ హౌస్ యొక్క శాంక్టిటీ ఏమిటి? That is the contempt of the House.

మిస్టర్ స్పీకర్:- క్వశ్చన్ అవర్ అయిన తరువాత అడగండి. తప్పులేదు. కానీ ఇప్పుడు కాదు. శాసనసభను హుందాగా నడుపుకుందాము.

Sri P. Nageswara Rao:- They cannot do elsewhere when the House is in session.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు (కుప్పం):- నిన్న హౌస్ జరుగుతున్నప్పుడు, మనము హౌస్‌లో మాట్లాడుకొన్నాము. ఈ రోజు పేపరులో వచ్చింది. రాష్ట్రములో, 12 డిస్టిలరీస్‌కు, బ్రివరీస్‌కు అనుమతి ఇస్తూ, ప్రభుత్వము జారీచేసిన ఉత్తరువులను నిలిపి వేయాలని ప్రభుత్వము ఆదేశాలు జారీచేసింది.

మిస్టర్ స్పీకర్:- అది పత్రికనా?

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- అవును. పత్రికలోనే వచ్చింది. ఈ వ్యవహారంపై న్యాయ విచారణకు ప్రభుత్వము అంగీకరించిన దృష్ట్యా, ఈ నిర్ణయం ప్రభుత్వము చేసినట్లు తెలిసింది. అంటే ఈ హౌస్ మీద ప్రభుత్వానికి కానిఫిడెన్స్ లేకపోతే...

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్:- మరల అదే చేస్తున్నారు మీరంతా ఎందుకు.....

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- ఈ హౌస్ మీద నమ్మకంవుందా లేదా? ఈ హౌస్ మీద శాంక్టిటీ లేకపోతే మనము కూర్చోవడం దేనికి సార్?

మిస్టర్ స్పీకర్:- మీరు ముందు నోటీసు ఇచ్చి మాట్లాడండి. నోటీసు లేకుండా మాట్లాడితే ఆరుగురు ఒకేసారి లేస్తారు. పేపరులో వచ్చిందని నా నోటీసుకు తెచ్చారు. ఇప్పుడే చెప్పాలంటే అది తప్పు అవుతుంది. క్వశ్చన్ అవర్ అయిన తరువాత మాట్లాడండి. పబ్లిక్ చూస్తున్నారు. హుందాగా నడుపుకుందాం సభను.

(ఇంటరప్షన్స్)

It is a due right of the Hon. Members. మీరు ప్రొసీజరల్‌గా నడుపు కుంటే భావ్యంగా ఉంటుంది. అట్లాకాక రోజూ ఇలాగే అయితే - It is dead against the principles.

శ్రీ ఎస్. రాఘవరెడ్డి (నక్రెకల్):- తామే దీమీద చర్యలు తీసుకోవలసిన అవసర ముంటుంది. ఎందుకంటే, హౌస్ జరుగుతున్నప్పుడు హౌస్‌లో వచ్చిన అంశం మీద

బయటికిపోయి ప్రకటన చేసిన దానికి, మీరు ప్రభుత్వాన్ని గ్నైడ్ చేయవలసిన అవసరము, ఆదేశించవలసిన అవసరం ఉంటుంది. ఇది సభను చిన్నబుచ్చినట్లు కాదా? మీరు చేసే పనిని మేము ఎత్తిచూపుతున్నామండి.

శ్రీ ఎం. రఘుమారెడ్డి (నల్గొండ):- ప్రభుత్వము తరఫున ఇది సత్యమా, లేక సత్యదూరమా ఒక స్టేట్‌మెంట్ ఇస్తే బాగుంటుంది. పేపరులో వచ్చింది...

(ఇంటరప్షన్స్)

కంటెంప్ట్ అవునా కాదా? పేపరులో వచ్చింది తప్పని అనటంలేదు సార్ వారు.

మిస్టర్ స్పీకర్:- ముందు క్వశ్చన్ అవర్ కానివ్వండి అప్పుడు నా రూలింగ్ ఇస్తాను. ఇప్పుడు కాదు నాగేశ్వరరావుగారూ మీరు కూర్చోండి. లేకపోతే నేను "డేమ్డ్ టుహావ్ బీన్" అని అంటే కోపం రావద్దు. ముందు క్వశ్చన్ అవర్ కానివ్వండి...

(ఇంటరప్షన్స్)

శ్రీ ఎం. రఘుమారెడ్డి:- మీరు క్వశ్చన్ అవర్ తరువాత రూలింగ్ ఇస్తున్నారు కదా?

మిస్టర్ స్పీకర్:- అప్పుడు కూడా సభ్యుల నుండి విన్న తరువాతనే. వినకుండా రూలింగ్ ఇచ్చేది ఎక్కడా లేదు. క్వశ్చన్ అవర్ కాగానే తీసుకుంటానని అంటున్నాను కదా. ఇంకా ఏ భాషలో చెప్పాలి. క్వశ్చన్ అవర్‌ముందు వద్దు.

శ్రీ ఎన్.టి. రామారావు:- నిన్న ఈ విధంగా జరిగే, అత్యంత ముఖ్యమైన సమస్యను ప్రక్కకు పెట్టాం. మేము నిన్ననే అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చాం. ఇప్పటికయినా తెలిసిందా? మంత్రిగారు ఒప్పుకున్నారు. అవగాహన ఉండో లేకనో, తెలిసియో తెలియకనో నేను ఇచ్చానని. ఆ తెలియని జి.ఓ ను రద్దుచేయడానికి..... మరి ఇప్పుడు ఏమి అడ్డు.

(ఇంటరప్షన్స్)

**Mr. Speaker:- I will ask him.** క్వశ్చన్ అవర్ తరువాత చెప్పండి.

శ్రీ ఎన్.టి. రామారావు:- మీరు మధ్యలో అడ్డుకోకుండా, నన్ను చెప్పనీయండి దయచేసి.

మిస్టర్ స్పీకర్:- రామారావుగారూ మీకు కోపము రావద్దు. మీకు ప్రిన్సిపల్స్ తెలుసు. మేము అపోజిషన్ లీడర్‌ను చాలా గౌరవిస్తాము.

శ్రీ ఎన్ టి రామారావు:– నిన్నటితోనే ఆ సమస్య పరిష్కారం కాలేదు. సెక్షన్ కంటెంప్ట్ ఆఫ్ ది హౌస్. దీన్ని మీరు క్వశ్చన్ అవర్ తరువాత వెంటనే తీసుకుంటే మాకు అభ్యంతరం ఏమీ లేదు. మేము మీతో సహకరిస్తాం.

మిస్టర్ స్పీకర్.– నేను అచ్చమైన తెలుగు భాషలో ఏమి అన్నానంటే క్వశ్చన్ అవర్ తరువాత, నోటీసును వెంటనే వ్రాసి పెట్టుకోండి, దాని మీద నేను అడుగుతాను, మాట్లాడుతాను ఏ రూలో విచారిస్తాను. నేను వెంటనే చెప్పడానికి భగవంతుడిని కాను. అది ఏమిటో అడుగుతాను మీరిచ్చిన నోటీసు మీదనే నేను మాట్లాడుతాను...

(ఇంటరప్షన్స్)

It is the duty of the Treasury Benches to see that the House is run.

## ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

### జిల్లా ప్రజాపరిషత్ ఉన్నత పాఠశాలలలో అదనపు వసతి ఏర్పాటు

21–

*7890–శ్రీ కె.ఆర్. సురేష్‌రెడ్డి (బాల్కొండ):– పంచాయత్‌రాజ్ శాఖామంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) రాష్ట్రంలోని అనేక జిల్లా ప్రజాపరిషత్ ఉన్నత పాఠశాలలలో తరగతులను నడుపుటకు కావలసినంత వసతిలేని విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, ఆ పాఠశాలలలో అదనపు వసతిని ఏర్పాటు చేయుటకు ప్రత్యేక కార్యక్రమాన్ని ఏదైనా యోచించినారా?

Sri D.K. Samarasimha Reddy:- (a) Yes Sir.

(b) No, Sir.

Sri K.R. Suresh Reddy:- Sir, if we visit any of the Zilla Parishad Schools, the scene is really heart rendering. The situation is appaling. The reasons is lack of infra-structure facilities. On the one side, the Government has come up with programmes like Akshara Jyothi and Akshara Kiranam. They have created an awarenesss amoning the masses about the necessity of education. On the other hand, when the children go to the schools, there are no facilities. I would like to know from the Hon'ble Minister through you what is the rate of growth in these schools during the last couple of years? What is the quantum of funds allotted during the last couple of years to overcome these difficulties? Is the Government planning any comprehensive master plan with some external

aid to create permanent infrastructure facilities to these students?

Sri D.K. Samarasimha Reddy:- Sir, there is not much of a relevance between Akshara Jyothi and the construction of Zilla Parishad School buildings. However, I can say one thing. The accommodating which is now being provided for the Zilla Parishad High Schools is definitely not sufficient. That fact, I must admit. We do require to take it up in a much bigger way to have sufficient accommodation for the Zilla Parishad Schools. But, at present, we have been meeting only the requirements on individual applications at concerned places from the Zilla Parishad general funds. There is no special programme of any sort for construction of Zilla Parishad High Schools. As a matter of fact, we have got about 3,842 Zilla Parishad High Schools in the entire State which are to be housed in totally 37,483 rooms. While the requirement was that much, the availability is 23,951 rooms. We are still find short of 13,532 rooms. I appeal to all the Hon. Members that in the name of total development of constituencies, we have given about Rs. 50 lakhs out of which Rs. 25 lakhs are being earmarked for housing purposes. The rest of Rs. 25 lakhs are made available to them to take up, whereever necessary, the school buildings and college buildings also. Necessary relaxation, whereever necessary, will be given.

(Interruptions)

శ్రీ కె· సాయిరెడ్డి (హుజురాబాద్):- అధ్యక్షా, ఇది కేవలం జిల్లా ప్రజాపరిషత్‌ల అధీనంలో నడుస్తున్న పాఠశాలల్లోని వసతికి సంబంధించిన ప్రశ్న· జిల్లా ప్రజాపరిషత్ పాఠశాలలలో వసతి అధ్వాన్నమైన పరిస్థితిలో ఉంది· ఒక్క సంతోషకరమైన విషయం ఏమిటంటే వసతులు సరిగాలేవనే విషయం వాస్తవమని మంత్రిగారు ఒప్పుకున్నారు· ఈవేళ 8-10 వేల పాఠశాలలు ఉంటే అందులో సగం పాఠశాలలన్నైనా మీరు ఐడెంటిఫై చేశారా? అసలు ఒక్క రూము కూడా లేని జిల్లా ప్రజాపరిషత్ పాఠశాలలు ఏ జిల్లాలో ఎన్ని ఉన్నాయో ఐడెంటిఫై చేయండి· ఒక రూము కూడా లేని పాఠశాలలు తమరి నియోజకవర్గంలో కూడా ఉన్నాయని చెపుతున్నాను· 2,3 రూములు కూడా లేకుండా 10వ తరగతి వరకు నడుస్తున్న పాఠశాలలు చాలా ఉన్నాయి· ఈ మధ్యన మళ్ళ ఒక నిబంధన పెట్టారు, ఎక్కడైతే జిల్లా ప్రజాపరిషత్ పాఠశాలల్లో 8వ తరగతి ఏర్పాటు చేయడానికి అనుమతి లభించిందో అక్కడ 10వ తరగతి వరకు ఏర్పాటు చేయకముందే 1 నుంచి 5వ తరగతి వరకు వేరు, 6 నుంచి 10వ తరగతి వరకు వేరు అని దానిని బైఫరికేట్ చేయాలనే నిబంధన పెట్టారు· అక్కడ అకామడేషన్‌ను దృష్టిలో పెట్టుకోకుండా చేస్తున్నారు· దీనికి ఏదైనా కార్యక్రమం తీసుకోకపోతే గ్రామీణ ప్రాంతాలలోని విద్యార్థులు చెట్లక్రింద ఎన్ని రోజులు కూర్చుంటారు? వానలో ఎన్నిరోజులు తడుస్తూ చదువుకొంటారో ఆలోచించండి·

మిస్టర్ స్పీకర్:- ప్రశ్న అడగండి·

శ్రీ కె. సాయిరెడ్డి:– మా ప్రాంతంలో కూడా సమస్య ఉంది. ఇది ఈజీగా తీసివేయ వలసిన సమస్యకాదు. పోతే సైన్స్ ల్యాబ్స్ కూడా లేవు. అలాగే క్రాఫ్టు టీచర్స్‌ను కూడా ఇస్తున్నాం. కాని రూమ్స్‌లేవు. అసలు కొన్నిచోట్ల టీచర్లులేని సమస్య ఉంటే టీచర్లు ఉన్నచోట్ల వసతి లేకపోతే గ్రామీణ ప్రాంతాలలో పాఠశాలలు ఎట్లా నడుస్తాయి? ఎక్కడ ఎంతమంది ఉపాధ్యాయులు ఉన్నారో, వసతి ఏమేరకు ఉందో ఐడెంటిఫై చేయండి. కనీసం టీచరుకు ఒక రూము అయినా ఉండేట్లు చూడండి.

మిస్టర్ స్పీకర్:– దీనిప్కై 295 మంది శాసనసభ్యులనూ ఎలౌచేసి క్లోజ్‌చేస్తాను...

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:– అధ్యక్షా, సాయిరెడ్డిగారు జిల్లా పరిషత్ ఛైర్మన్‌గా పనిచేశారు. వారికి అనుభవం ఉంది. జిల్లా పరిషత్ పాఠశాలలన్నింటికీ కూడా భవనాలు ఉన్నాయని నేను జవాబు చెప్పలేదు. నిజం చెప్పాలంటే వారి యాంగ్జయిటీని షేర్‌చేస్తూ ఏదైనా ఒక స్పెషల్ ప్రోగ్రాం చేపడితే బాగుంటుందన్న ఆలోచన నాకు ఉంది. కానీ, the paucity of funds and the constraints and restraints we have fiscally, is one stumbling block which is coming in the way. అందువల్ల నేను గౌరవ సభ్యులకు ఒకటి మనవిచేయదలచుకొన్నాను. ఏ జిల్లాలో ఎన్ని స్కూల్స్ ఉన్నాయి, ఎన్ని రూమ్స్ ఉన్నాయి, ఎంత షార్ట్‌ఫాల్ ఉంది అన్న వివరాలు నా దగ్గర ఉన్నాయి. స్పెసిఫిక్‌గా వారు ఏదైనా అడిగినా నేను చెప్పగలను ఇప్పుడు ఒక రూమ్ కట్టాలంటే ఎంతకాదన్నా 1.2 లక్షల రూపాయలు కావాలి. మొత్తం అన్ని జిల్లా ప్రజాపరిషత్ స్కూల్సుకు రిక్వయిర్‌మెంట్ మేరకు రూమ్స్ కట్టించాలంటే రూ. 162.38 కోట్లు కావాలి....

శ్రీ కె. సాయిరెడ్డి:– అసలే అకామడేషన్ లేదు....

మిస్టర్ స్పీకర్:– ఆయన ఆన్సర్ ఇస్తున్నాడు. దయచేసి కూర్చోండి. మీకు ఇచ్చిన పుస్తకాలు చదవండి దయచేసి, కనీస నిబంధనలు పాటించాలి....

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:– ఒక రూమ్ కట్టాలంటే 1.2. లక్షలు కావాలి. అన్ని జిల్లా పరిషత్ హైస్కూల్స్‌కు రిక్వయిర్‌మెంట్ మేరకు అకామడేషన్ ప్రొవైడ్ చేయా లంటే 162.38 కోట్లు కావాలి. ప్రత్యేకంగా ఏ జిల్లాలో ఎంత రిక్వయిర్‌మెంట్ ఉందో నేను చెప్పగలను కూడా. అవసరాలనుబట్టి జనరల్ ఫండ్స్ నుంచి సాంక్షన్స్ ఇస్తాము. కాని వీటికొరకై ప్రత్యేకమైన ప్రోగ్రాం ఏమీలేదు. అందువల్ల గౌరవ సభ్యులతో నేను మనవిచేసేది ఏమిటంటే వారి దగ్గర ఒక్కొక్కరి దగ్గర 25 లక్షల రూపాయలు ఉన్నాయి. ఆ డబ్బును జిల్లాప్రజా పరిషత్ హైస్కూల్స్ భవనాలు కట్టడానికి మీరు కేటాయించండి. అవసరమైతే రిలాక్సేషన్ కావాలంటే మేము ఇప్పిస్తాం. ఇది పర్మినెంట్ ఎసెట్‌గా ఉంటుంది. విద్యార్థులకు మనం ప్రయోజనంచేసిన వారమవుతామని కూడా మనవిచేస్తున్నాను.

శ్రీ సి.హెచ్. విద్యాసాగరరావు:– అధ్యక్షా ...

మిస్టర్ స్పీకర్:– ఇతర సభ్యులు మాట్లాడదలచుకొన్నారు, సమయమంతా ఫ్లోర్ మీరొక్కే తీసుకొంటే వారు బాధపడతారు.

శ్రీ సిహెచ్ విద్యాసాగరరావు (మెట్‌పల్లి):- పదేపదే సత్యదూరమైన జవాబు ఇస్తుంటే ఎట్లా? ఎం.ఎల్.ఏ.కు ఇచ్చిన 50 లక్షలు బిల్డింగ్స్‌కు ఉపయోగించవద్దని జి ఓ ఇచ్చి ఇప్పుడు దానిని విరుద్ధంగా మంత్రిగారు మాట్లాడితే మీరు ఏవో చేస్తే ఎట్లా?

మిస్టర్ స్పీకర్:- మిమ్మల్ని ఎట్లా ఎలౌ చేశానో, వారిని కూడా అట్లాగే ఎలౌ చేశాను. వారు సత్యదూరమైన విషయం చెపితే మీరు అడగవచ్చు.

శ్రీ డి. రాజగోపాల్ (ఆచంట):- అధ్యక్షా, రాష్ట్రంలో ఎన్ని జిల్లా ప్రజాపరిషత్ పాఠశాలలు అదనపు వసతులు లేకుండా ఇబ్బందిపడుతున్నాయి? ఇక రెండవది గత సంవత్సరం అదనపు వసతులు కల్పించేందుకు ఏమైనా కార్యక్రమాలు చేపట్టారా? మూడవది మీరు ఇచ్చిన 50 లక్షలు బిల్డింగ్స్‌కు ఉపయోగించవద్దని జి.ఓ.లో మెన్షన్ చేయలేదా? మీరు ప్రతి విషయానికి 50 లక్షలు అంటే అది ప్రజలను మభ్యపెట్టడం తప్ప మరొకటి కాదు. స్కూల్ బిల్డింగ్స్‌కు ఈ డబ్బు ఉపయోగించవద్దని జి.ఓ.లో ఉంది.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి.- అధ్యక్షా, గౌరవసభ్యులు రాజగోపాల్‌గారు మొదట నేను చెప్పిన జవాబును విన్నట్లుగా లేదు. టోటల్ నెంబర్ ఆఫ్ క్లాస్ రూమ్స్ ఇప్పుడు ఎన్ని ఉన్నాయి, ఇంకెన్ని కావాలి, షార్ట్‌ఫాల్ ఎంత ఉంది అన్న విషయాన్ని గురించి చెప్పాను. వారు మళ్లీ చెప్పమంటే చెప్పడానికి సిద్ధంగా ఉన్నాను. రాష్ట్రం మొత్తంలో 3,842 జిల్లా పరిషత్ హైస్కూల్స్ ఉన్నాయి. వీటిలో టోటల్ క్లాస్‌రూమ్స్ రిక్వయిర్డ్ 37,483. క్లాసు రూమ్స్ 23,951 ఉన్నాయి అని నేను గౌరవసభ్యులతో సవినయంగా మనవిచేస్తున్నాను. వారు అన్నారు - రూ. 25 లక్షల విషయంలో అనుమానం వచ్చింది. అది సత్యదూరమైన విషయం ఏమీ కాదు; ఇది వాస్తవమైన విషయమే ప్రస్తావించాను. గౌరవసభ్యులతో, జీ.ఓ. ప్రకారం ఉన్నదాంట్లో నా జవాబు యిచ్చాను. చూడండి. మీరు ఒకవేళ స్కూలు బిల్డింగ్సు కట్టాలంటే రిలాక్సేషన్ యిప్పించడానికి రికన్‌సిడరేషన్ మేము తప్పకుండా చేస్తామని మనవిచేస్తున్నాను. **The shortfall is 13,531 schools.** నిన్న వారు అంతా డిస్కస్ చేసిన తరువాత - **I am stating this with all the responsibility and with all the humility at my command. Once again we have discussed. Whereever it is necessary we will definitely consider it. You come forward with your offer. The Government will, definitely, be there to help you.**

శ్రీ ఎ. మాధవరెడ్డి (భోన్గిర్):- మంత్రిగారి సమాధానంలోనే ఎకామొడేషన్ సరిపోవడంలేదు, ఇంకా రూ. 162 కోట్లు కావాలని, పూర్తిగా ఎకామొడేషన్ కల్పించ డానికి అని చెప్పారు. ఈరోజు నియోజకవర్గములో రూ. 50 లక్షలు ఇచ్చారు. ఆ ప్రకారం రూ. 50 లక్షల నుంచి ఖర్చుచేయాలని, అలా అవి అక్కడ తగుపు తేవడానికి. అవకాశంవుంది. తెలుగులో ఒక సామెత ఉంది - వాట్లో తమదుపోసి *** కొట్టాటి పెట్టినట్లు - రూ. 50 లక్షలు ఇచ్చి....

---

***Expunged as ordered by the chair.

మిస్టర్ స్పీకర్:- *** అనే పదము రికార్డులోనికి పోరాదు. ఆ మాట అనకూడదు.

శ్రీ ఎ. మాధవరెడ్డి.- ప్రతి మంత్రిగారిని రూ. 50 లక్షలతో ఖర్చుచేయమంటే ఎక్కడ చేస్తారు? ప్రభుత్వం అదనంగా డబ్బులు యిచ్చి ఆ రూములను కన్‌స్ట్రక్టు చేయ డానికి చర్యలు తీసుకుంటారా చెప్పండి? దానికి క్లియర్‌గా చెప్పమనండి?

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- ఇప్పుడు నేను 50 లక్షల స్కూళ్లకు ఖర్చు పెట్టండని ఎలాంటి ఇన్‌స్ట్రక్షన్స్ యివ్వలేదు. I just appeal to the Hon'ble Members. If you come forward we will be prepared to relax to the necessary extent. Come to the rescue of the pupils who require accommodation at the relevant places. అని చెప్పాను అధ్యక్షా పోతే, వారు ఏమన్నారంటే, స్పెషల్ ప్రోగ్రామ్‌పెట్టి డబ్బు ఇస్తారా అని స్పెసిఫిక్‌గా మాధవరెడ్డిగారు అడిగారు. ఒక రూము కట్టడానికి ఎంత ఖర్చు అవుతుంది? మొత్తం ఎంత ఖర్చు అవుతుంది అంటే, ఇప్పుడున్న కన్‌స్ట్రయింట్సును, ఫైనాన్షియల్ రెస్ట్రి యింట్సునుబట్టి మాకువున్న యిబ్బందులనుబట్టి స్పెషల్ ప్రోగ్రామ్ అంటూ ఏదీ లేదు. Once the things improve definitely we will be bearing in mind. We will have everything done as per the requirements. అని కూడా గౌరవసభ్యులకు మనవిచేస్తున్నాను.

శ్రీ పి. నర్సింహారెడ్డి (జహీరాబాద్):- అధ్యక్షా, మంత్రిగారికి ఒక సలహా యివ్వదలమకున్నాను. బ్రిటిష్ గవర్నమెంటు వారి యు.కె. ప్రోగ్రామ్ క్రింద ఎకామొడేషన్ కొరకు ఫండ్సు యిస్తున్నారు. మా డిస్ట్రిక్టులో చాలా బిల్డింగ్సుకట్టాము. ఆ ప్రోగ్రామ్‌లో ఇంకా ఎక్కువ డబ్బు తీసుకుని బిల్డింగ్సు ఇంకా ఎక్కువ కట్టించడానికి ప్రయత్నం చేస్తారా అని మీ ద్వారా మంత్రిగారికి మనవిచేస్తున్నాను.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- ఒ.బి.బి. ప్రోగ్రామ్ ఉంది. That has no concern with the ZPP High Schools. అని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

శ్రీ పి. వాగేశ్వరరావు:- ఒక విషయం సార్, స్కూలు బిల్డింగ్సు లేవు అనేది ఒప్పు కున్నారు. ఎక్కడి నుంచి కట్టాలంటే మీరు యివ్వండని మంత్రిగారు చెప్పారు. మా దగ్గర రెండు, మూడు కోట్లుపెట్టి యిమ్మమంటే బాగుంటుంది. 25 లక్షలు ఎట్లా పోరిచేయాలి వారి దగ్గర లేకుండా చేయడం తప్ప వేరుగా ఏమీలేదు. నేను మంచి ఉద్దేశ్యంతో ఒక సలహా ఇస్తున్నాను. మూడు గంటలకు మీటింగు పెట్టారు సార్, మీటింగు పెట్టి యిప్పుడే పాలసీ డెసిషన్ చెప్పితే ఎట్లా అండి?

మిస్టర్ స్పీకర్:- పర్మిషన్ తీసుకుంటారు.

***Expunged as ordered by the Chair.

శ్రీ పి నాగేశ్వరరావు.- ప్రపంచ బ్యాంకుగాని, యు.కె. ప్రోగ్రామ్ నుంచి గాని తీసుకుని అదనపు డబ్బు సంపాదించడానికి ప్రయత్నం చేస్తే మంచిది. అటువంటి ప్రయత్నాలు చేస్తారా అని అడుగుతున్నాను. ఇన్స్టెడ్ ఆఫ్ అస్కింగు ఎం.ఎల్.ఎస్. మేము ఆకులు నాకేవాళ్ళము, మూతులు నాకేవారు వస్తే ఎట్లా సార్.. Instead of asking the M.L.A's you come forward.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- ప్రపంచ బ్యాంకుగాని, యు.కె. ప్రోగ్రామ్‌లో ప్రొవిజన్ ఉంటే తప్పకుండా ప్రయత్నం చేస్తాము.

శ్రీ కె. పెద్ద కొండారెడ్డి (మార్కాపూర్):- మంత్రిగారి సమాధానంలో రాష్ట్రంలో అన్ని హైస్కూల్స్‌లో సంపూర్తిగా బిల్డింగ్సులేవని అన్నారు. రూ. 162 కోట్లు కావాలని అన్నారు. భవిష్యత్తులో ఈ స్కూలు బిల్డింగ్సు పూర్తిచేయడానికి ఫేజ్డ్ మేనర్‌లో ఒక ప్రోగ్రామ్‌ను తయారుచేసి నిధులను సమకూర్చడానికి ప్రభుత్వం ఆలోచిస్తుందా లేదా?

మిస్టర్ స్పీకర్:- ఆలోచిస్తుంది అనుకుంటాను...

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- మొదటే మనవిచేశాను అధ్యక్షా,...

శ్రీ బి. వెంకటేశ్వరరావు (మధిర):- మంత్రిగారు ఈ ప్రశ్నను ఎంత అపహాస్యం పాలుచేయాలో అంత అపహాస్యం పట్టించారు అని నా భావన. నేను వారి మాటల్లోనే చెపుతున్నాను. పంచాయతీరాజ్‌శాఖామంత్రిగారు ఆంధ్ర భాషయందు ఆయనకు అపార పాండిత్యం ఉండవచ్చుగాక, తాళపత్రములు, ఘంటములు అయినా యిచ్చెదరా? ఎలాగూ బిల్డింగులులేవు, చెట్లకింద చదువుకుంటున్నాం అంటే, మేము ఆలోచిస్తాము అంటున్నారు. మంత్రిగారు ఆంధ్ర భాషలో అపార పాండిత్యాన్ని ప్రదర్శించారు. మాకు ఏమీ అర్థంకాలేదు. దయచేసి అడుగుతున్నాను. మంత్రిగారు, అయ్యా మీరు కోరినట్లు తాళపత్రములు, ఘంటములు కూడా యివ్వండి? ఎందుకంటే, వానకు తడవిపోకుండా ఉండడానికి ఎట్లాగూ చదువు చెట్లక్రింద చెపుతున్నాము అవి కూడా సప్లయిచేస్తే ఆ ఘనత కూడా దక్కుతుంది. దయచేసి తమరు మా రిస్క్యూకు రావాలి. ఎందుకంటే, తెలుగు భాష, తెలుగు భాష అని చెప్పుతూ ఒకమాట అన్నాను. మీ సమాధానం సర్వైంది కాదు. సమాధానం చూడండి? రాష్ట్రంలోని అనేక జిల్లా ప్రజాపరిషత్తు ఉన్నత పాఠశాలల్లో తరగతులను నడుపుటకు చాలినంత వసతిలేని విషయం వాస్తవమేనా అంటే, - ఎ-కు అవునండి, రెండవ ప్రశ్నకు లేదండి. ఏమి సమాధానమండి? అందుకని, తమరు దయచేసి ఆదేశించాలి? మంత్రిగారు తెలుగులో మాట్లాడకుండా ఇంగ్లీషులో మాట్లాడకుండా మందలించాలి. సమాధానం సర్వైన పద్ధతిలో లేదు.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- పెద్దలు శ్రీ బోడేపూడి వెంకటేశ్వరరావు అంటే నాకు అపారమైన గౌరవం. వారు విజ్ఞులు, పెద్దలు, చాలా తెలివైనటువంటివారు, వారిని గురించి ఎంత గౌరవం ఉందంటే అంత గౌరవం ఉంది. వారిని గాని వారి ప్రశ్నను గాని అపహాస్యం చేసే భావనగాని లేదు. ప్రశ్న శ్రీ సురేష్‌రెడ్డిగారు ఇంగ్లీషులో అడిగారు కాబట్టి వారి కొరకు ఇంగ్లీషులో యిచ్చాను. మిగతావారు తెలుగులో అడిగితే తెలుగులోనే సమాధానం యిచ్చాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:– అసలు ప్రశ్న ఏమిటంటే, హైస్కూల్సుకు ప్రభుత్వం ఫేజ్డ్ మేనర్‌లో అయినా రూములు కట్టిస్తారా అని. అసలు దాని ప్లాను ఏమిటని అడిగితే మీ దగ్గర ఏమీలేదు; మీ దగ్గర ఉన్నవి ఏమైనా కడితే కట్టండి; అది కూడా కట్టదలచకుంటే రాసి పంపించండి పర్మిషన్ ఇస్తాను అంటున్నారు. కట్టేది కాకుండా, పర్మిషన్ పని పెద్దదవుతుంది. అట్లా చెప్పి అవతలపడడం – ప్రభుత్వానికి ప్లాను ఉండాలి కదా? ఎన్ని హైస్కూలు రూమ్స్ లేకుండా ఉన్నాయి? ఎన్ని ఏళ్లలో పూర్తిచేస్తారు? పంచవర్ష ప్రణాళికలో చేస్తారా? దశవార్షిక ప్రణాళికలో చేస్తారా? ఏదో ఒకటి ఉండాలి కదా? మా దగ్గర డబ్బులులేవు కనుక దాటవేస్తామంటే ఎట్లా?

మిస్టర్ స్పీకర్:– మూడు గంటలకు మీటింగు ఉన్నది కదా? సజెషన్స్ తీసుకోండి?

9.00 ఉ. శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:– తప్పకుండా.

శ్రీ సి. నర్సిరెడ్డి (మక్తల్):– అధ్యక్షా, కాన్స్టిట్యూషనల్ ఆబ్లిగేషన్ ఏమంటే– విద్యార్థులకు చదువుకోడానికి కనీస సౌకర్యం అయినా ప్రభుత్వం కల్పించవలసిన అవసరం ఉన్నది. ఇప్పటికి స్వాతంత్ర్యంవచ్చి 45 సంవత్సరాలు అయిపోయింది. కానీ మంత్రిగారి జవాబువల్ల ప్రభుత్వం ఆలోచించడానికి కూడా సిద్ధంగా లేనట్లు కనబడుతున్నది. ఈరోజు రాష్ట్రంలో సింగిల్ రూమ్స్‌లో నడిచే స్కూల్స్ ఎన్ని ఉన్నాయి? డబుల్ రూమ్స్‌లో నడిచే హైస్కూల్స్ ఎన్ని ఉన్నాయి? వాటిని గురించి ఏమి ఆలోచిస్తారు? వాటి గురించి ప్రభుత్వం పథకాలు సిద్ధంచేసి కనీస సౌకర్యాలు అయినా విద్యార్థులకు కల్పించడానికి ప్రయత్నం చేస్తారా? అసలుకే రూములులేని స్కూల్స్ కూడా ఉన్నాయని సాయిరెడ్డిగారు చెబుతున్నారు.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:– అధ్యక్షా, కాన్స్టిట్యూషనల్ ఆబ్లిగేషన్‌లో ఉన్న రిక్వయర్‌మెంట్స్‌ను దృష్టిలో ఉంచుకుని గ్రామ గ్రామాలలో ప్రైమరీ ఎడ్యుకేషన్ కొంకు స్కూల్ బిల్డింగ్స్ కట్టడం జరుగుతూ ఉన్నది. దానిలో ఎలాంటి లోటు చేయడం లేదు.

శ్రీ కె. సాయిరెడ్డి:– అసలే అకామొడేషన్‌లేని హైస్కూల్స్ ఏమయినా ఉన్నాయా? వాటికి ఏమయినా ప్రత్యేక చర్యలు తీసుకుంటారా? సింగిల్ రూములు కూడా కొన్నిచోట్ల లేవు. వాటికి అయినా చర్యతీసుకుంటారా?

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:– నా వద్ద ఆ వివరాలు లేవు. రాష్ట్రం మొత్తం మీద వివరాలు ఉన్నాయి ఒక రూముతో ఫంక్షన్ అయ్యే స్కూల్స్ వివరాలు లేవు.

మిస్టర్ స్పీకర్:– ఆ వివరాలు తెప్పించుకుని చూడండి.

Sri K.R. Suresh Reddy:- Mr. Speaker, Sir, keeping the feelings of all the Members in view, will the Hon'ble Minister treat this issue as a natural calamity and seek external aid? So many Hon'ble Members have expressed their views on this issue. Keeping the importance in view I think the Minister has well gauged it by now. So, will the Minister treat it as a natural calamity and seek some external aid?

Sri D.K. Samarasimha Reddy:- I can only assure the Hon'ble Member that this issue can, never, be treated as a natural calamity. But, it can, definitely, be treated as a necessary requirement.

శ్రీ జె. రత్నాకరరావు (బుగ్గారం):- అధ్యక్షా, జనరల్ ఫండ్ నుంచి కట్టడానికి పర్మిషన్ ఇస్తారనే మాట మంత్రిగారు చెబుతున్నారు. అలా జనరల్‌గా ఒక ఆర్డర్ ఇవ్వ మనండి. జిల్లా పరిషత్‌లో ఒక రూమ్ కూడా లేని స్కూల్ కోరుట్లలో ఉన్నది.

Mr. Speaker:- (Looking at Sri D.K. Samarasimha Reddy) you note the point.

**పిడిచేడలో డి.ఆర్.డి.ఎ. క్రింద గొర్రెల పెంపకానికి యూనిట్లు**

22-

*7760-సర్వశ్రీ సి. విఠల్‌రెడ్డి (నర్సపూర్), జి. యాదగిరిరెడ్డి (రామన్నపేట), డి. చినమల్లయ్య (ఇందుర్తి), ఎం.బి చౌహాన్ (దేవరకొండ):- గ్రామీణాభివృద్ధి, చేనేత మరియు పట్టుపరిశ్రమల శాఖామంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) 1989-90, 1991-92 సంవత్సరాలలో మెదక్ జిల్లా, గజ్వేల్ మండలం, పిడిచేడ గ్రామంలో 108 మంది హరిజనులకు గొర్రెల పెంపకం యూనిట్లను మంజూరు చేసిన విషయం వాస్తవమేనా;

(ఆ) సదరు యూనిట్లకు మెదక్ డి.ఆర్ డి.ఎ., ఎస్.సి. కార్పొరేషన్, పిడిచేడ, సహకార సంఘం వరుసగా రూ. 4,18,500, రూ. 2,09,250/- మరియు రూ. 8,37,000/-లను మంజూరు చేసిన విషయం కూడా వాస్తవమేనా;

(ఇ) లబ్దిదారులకు సదరు యూనిట్లను కేటాయించకుండా, మధ్యవర్తులు నిధులను దుర్వినియోగం చేసిన, అపహరించిన విషయం కూడా వాస్తవమేనా;

(ఈ) అయినచో, అసలైన లబ్దిదారులకు యూనిట్లను కేటాయించుటకు, మోసగించిన వ్యక్తులపై అభియోగం చేయుటకు ప్రభుత్వం తీసుకొనదలచిన చర్య ఏమి?

గ్రామీణాభివృద్ధి శాఖామంత్రి (శ్రీ డి. శ్రీనివాస్):- (అ) అవునండి.

(ఆ) అవునండి. జిల్లా గ్రామీణాభివృద్ధి ఏజెన్సీ రూ. 1.07 లక్షల సబ్సిడీని విడుదల చేసింది. పశుసంవర్ధన శాఖ రూ. 1.77 లక్షల సబ్సిడీని విడుదల చేసింది. మెదక్ జిల్లా సహకార కేంద్ర బ్యాంకు రూ 6.06 లక్షల రుణం విడుదల చేసింది. జిల్లా ఎస్.సి. సంఘం విడుదల చేసిన రూ. 0.97 లక్షల మార్జిను మొకంతో కలుపుకుని మొత్తం రూ. 9.87 లక్షలు.

(ఇ) లేదండి.

(ఈ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:— (ఇ)కి లేదండి అని చెప్పారు. 108 మంది హరిజనులకు గొర్రెల పెంపకం యూనిట్లను ఇప్పించారు. ఇప్పుడు సుమారు 2,160 గొర్రెలు వాళ్ల దగ్గరు ఉన్నాయి. వెరిఫికేషన్ చేయిస్తాము. మధ్యదళారీలు నిధులను కాజేయడం జరిగింది. కాబట్టి ప్రభుత్వం ఇప్పటికయినా సి.బి.సి.ఐ.డి.తో విచారణ చేయించడానికి సిద్ధంగా ఉన్నదా? లేకపోతే హౌస్ కమిటీవేసి విచారణ చేయిస్తారా?

శ్రీ డి. శ్రీనివాస్:— ఈ యూనిట్లను మంజూరు చేయడమే గాకుండా యూనిట్లను హ్యాండోవర్ చేయడం కూడా జరిగిందనే విషయాన్ని చెప్పారు. నిధులు కాజేసినట్లు స్పెసిఫిక్‌గా ఉన్నట్లయితే ఇక్కడి నుంచి సీనియర్ ఆఫీసర్‌ను పంపించి విచారణ చేయించి గౌరవసభ్యులకు రికార్డుల అందజేస్తాను.

శ్రీ టి. యాదగిరిరెడ్డి:— అధ్యక్షా, లబ్ధిదారులకు యూనిట్లు కేటాయించినట్లు మంత్రివర్యులు సమాధానం చెప్పారు. టోటల్‌గా రూ. 14,64,250లు 108 మంది హరిజనులకు చెందకుండా మధ్యదళారీలు కాజేసినట్లు సమాచారం ఉన్నది. వాళ్లపైన సరైన చర్యతీసుకుని లబ్ధిదారులకు లాభం కలుగజేస్తారా? మధ్యవర్తులపైన కఠిన చర్య తీసుకుని ఈ డబ్బును రికవరీ చేస్తారా? ఇలాగే డి.ఆర్.డి.ఎ. ద్వారా రాష్ట్రంలో అనేక జిల్లాల్లో ఇలాంటి అవినీతి కుంభకోణాలు జరుగుతున్నాయి. ప్రభుత్వం అలాంటి వారిపైన చర్యతీసుకోడానికి ఏమి ఆలోచన చేస్తున్నది?

శ్రీ డి. శ్రీనివాస్:— అధ్యక్షా, పిడిచేడ యూనిట్‌కు సంబంధించి నేను ఒక సీనియర్ ఆఫీసర్‌ను ఇక్కడి నుంచి పంపించి వెరిఫై చేయించి దానిలో ఏమాత్రం అవకతవకలు ఉన్నా తప్పకుండా కఠిన చర్యతీసుకుంటామని మనవిచేస్తున్నాను.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:— సీనియర్ ఆఫీసర్‌తో కాదు. కమీషనర్‌ను పంపించి విచారణ చేయించాలి.

మిస్టర్ స్పీకర్:— దానిలో అభ్యంతరం ఏమి ఉన్నది? There will not be any objection if you send some Senior Officer.

శ్రీ డి. శ్రీనివాస్:— వాళ్ళు కావాలంటే వాళ్ల జిల్లా కలెక్టర్ డి.ఆర్.డి.ఎ. ఛైర్మన్ కాబట్టి వారిని వెళ్లి విచారణ జరపమని ఆదేశాలు ఇస్తాము.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:— అధ్యక్షా, కమీషనర్‌ను వేస్తే బాగుంటుంది.

మిస్టర్ స్పీకర్:— మీ సజెషన్ మంచిదే. కలెక్టర్‌తో విచారణ చేయించినా సీనియర్ ఆఫీసర్ అవుతారు గదా?

(అంతరాయం)

వారి స్టేట్ నుంచి సీనియర్ ఆఫీసర్‌ను పంపాలని కోరుతున్నారు.

శ్రీ డి. శ్రీనివాస్:- పంపిస్తామని చెప్పాను కదా?

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్:- స్టేట్ నుంచి సీనియర్ ఆఫీసర్‌ను పంపుతామని చెప్పారు.

శ్రీ పి. నాగేశ్వరరావు:- హౌస్ కమిటీ వెయ్యమనండి.

శ్రీ డి. శ్రీనివాస్:- కమీషనర్‌ను పంపుతాము. అభ్యంతరంలేదు.

**కేంద్ర సహాయంతో గ్రామీణాభివృద్ధి పథకములు**

24-

*7992-సర్వశ్రీ జి. ముకుందరెడ్డి (పెద్దపల్లి), జె. రత్నాకరరావు:- గ్రామీణాభివృద్ధి శాఖామంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) VIIIవ ప్రణాళికలో 30,000 కోట్ల రూపాయల పరివ్యయంతో గ్రామీణాభివృద్ధి పథకాలను చేపట్టుటకు దానిలో నుండి 12,000 కోట్ల రూపాయలను ఫలముల నిచ్చు చెట్లను మొదలగు వాటిని పెంచుటక్కై తక్కువ శ్రేణీ అటవీ భూమి కేటాయించుట ద్వారా 3 కోట్ల కుటుంబాలకు శాశ్వత గ్రామీణ ఉపాధికల్పన పథకాలకు, కేటాయించుటకు కేంద్ర ప్రభుత్వము యోచిస్తున్న విషయము వాస్తవమేనా;

(ఆ) అయినచో, అందులో నుండి ఆంధ్రప్రదేశ్‌కు ఎంత సొమ్ము కేటాయించు అవకాశమున్నది; గ్రామీణ కుటుంబాలు ఎన్ని లబ్ధినిపొందగలవు;

(ఇ) దీనికి సంబంధించి ఏదైనా కార్యాచరణ ప్రణాళికను రూపొందించినారా; దాని వివరములెవ్వి?

శ్రీ డి. శ్రీనివాస్:- (అ) ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం నుంచి ఎటువంటి అధికారిక సమాచారం అందలేదు.

(ఆ) (ఇ) ఈ ప్రశ్నలకు తావులేదు.

శ్రీ జి. ముకుందరెడ్డి:- అధ్యక్షా, 8వ పంచవర్ష ప్రణాళికలో రూ. 30 వేల కోట్లు గ్రామీణాభివృద్ధి పథకానికి పెడుతున్నట్లుగా అనేక సందర్భాలలో పత్రికలలో వచ్చింది. ఈ మధ్యనే ప్రధానమంత్రిగారు కూడా ఈ విషయాన్ని ప్రకటించారు. వేస్ట్ ల్యాండ్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం క్రింద వాటాపార్టు వస్తుంది. ఇంత పెద్ద పథకానికి కేంద్ర ప్రభుత్వం రూ. 30 వేల కోట్లు ఖర్చు, రాష్ట్ర ప్రభుత్వం [illegible] రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి రాకపోవడం చాలా [illegible] మంత్రిగారు సమాధానం చెప్పాలి. [illegible] సమాధానం చెప్పాలి.

శ్రీ డి. శ్రీనివాస్:— గౌరవసభ్యులు స్పష్టంగా సమాధానం చెప్పమని అంటున్నారు. న్యాయంగా చెప్పాలంటే గవర్నమెంట్ ఆఫ్ ఇండియాకు సంబంధించినది ఇది. గ్రామీణాభి వృద్ధి శాఖామంత్రిగారు, ప్రధానమంత్రిగారు ప్రకటించిన మాట వాస్తవమే. దీనికి సంబంధించిన ఫిగర్స్ రాష్ట్రానికి అఫిషియల్‌గా రాలేదు. మా బాధ్యత ఎంతవరకంటే, కొన్ని స్కీములకు ఇచ్చిన డబ్బుకు మ్యాచింగ్ గ్రాంట్ ఇవ్వాలి. ఆ మేరకు హామీ ఇవ్వగలను. కేంద్ర ప్రభుత్వం ఫిగర్స్ పంపినప్పుడు నేను చెబుతాను.

శ్రీ జె. రత్నాకరరావు:— కనీసం ప్రయత్నమయినా చెయ్యమనండి.

శ్రీ డి. శ్రీనివాస్:— తప్పకుండా చేస్తాము. ఇంత మంచి పనికి ప్రయత్నం చెయ్యకుండా ఎందుకు ఉంటాము?

## సింగరేణి గనులలో భూమిని కోల్పోయిన వారి పిల్లలకు ఉద్యోగములు

25—

*7413—సర్వశ్రీ సిహెచ్. విద్యాసాగరరావు, ఎ. నరేంద్ర (హిమాయత్‌నగర్), బద్దం బాల్‌రెడ్డి (కార్వాన్):—. ముఖ్యమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) ప్రభుత్వరంగ సంస్థలు పరిశ్రమలను నెలకొల్పుటకు మరియు ప్రజా ప్రయోజనం కొరకు ప్రభుత్వము సేకరించిన భూములను కలవారి కుటుంబముపై ఆధారపడిన ఒకరికి తప్పకుండా ఉద్యోగం కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వం ఏమైనా సూచనలు జారీచేసిందా;

(ఆ) అయినచో, 1982 నుండి సేకరించిన భూముల విషయంలో సింగరేణి కాలరీస్ లిమిటెడ్ పై సూచనలను పాటిస్తున్నదా?

ముఖ్యమంత్రి తరఫున ఆర్థిక శాఖామంత్రి (శ్రీ కె. రోశయ్య):— (అ) 15—4—1986 తేదీగల సాగునీటి పి.డబ్ల్యు. శాఖ ఎం.ఎస్.నెం. 98 జి.ఓ.లో ప్రభుత్వం ఈ విషయమై ఉత్తర్వులు జారీచేసింది దానిలో పెద్దతరహా, మధ్యతరహా, సాగునీరు విద్యుచ్ఛక్తి ప్రాజెక్టులలో జూనియరు అసిస్టెంటు/టైపిస్టు ఉద్యోగ వర్గాలకు సమానమైన, వాటికంటే తక్కువైన ఉద్యోగవర్గాలలో ఖాళీలు ఏర్పడినపుడు, వాటిలో 50 శాతానికి మించకుండా ఆయా ప్రాజెక్టుల వల్ల నిర్వాసితులైన కుటుంబాలను గాని వారిపై ఆధారపడియున్న వారినిగాని తగురీతిగా రిజర్వేషను నియమాన్ని పాటిస్తూ భర్తీచేయాలని ఉత్తరువు చేసింది.

ఈ ఉత్తరువులు సింగరేణి కాలరీస్ కంపెనీకి వర్తించవు. అందుచేత ప్రభుత్వం 15—7—1988 తేదీగల ఇంధనం, అడవులు, పర్యావరణ, శాస్త్ర సాంకేతిక శాఖ ఎం.ఎస్.నెం. 424, జి.ఓ.లో ప్రత్యేకంగా ఉత్తరువులు జారీచేసింది. దానిలో సింగరేణి

కాలరీస్ కంపెనీ సేకరించిన భూముల విషయంలో, ఒక్కొక్క భూమని కోల్పోయిన కుటుంబంలోని ఒక సభ్యుని సింగరేణి కాలరీస్ కంపెనీలో బద్లీ ఫిల్లర్స్‌గా నియమించుకునే నిమిత్తం ఆయనను ఉపాధికల్పన కేంద్ర కార్యవిధానం నుండి మినహాయించాలని ఆదేశించింది. అయితే, ఆ ఉత్తరువులను 7-3-1991 తేదీగల నెం. 1505/ప్రాజెక్టులు /2/90-6 ప్రభుత్వ లేఖలోను, 11-11-1991 తేదీగల ఎం.ఎస్.నెం. 310 జి.ఓ. లోను మార్పుచేయడమయింది.

(ఆ) 1988 జూలై నెల నుండి సేకరించిన భూముల విషయంలో భూమిని కోల్పోయిన వారికి ఉపాధినికల్పించే విషయంలో ప్రభుత్వం జారీచేసిన ఆదేశాలను సింగరేణి కాలరీస్ కంపెనీ పాటిస్తున్నది. భూమిని కోల్పోయిన అర్హులయిన 594 మందికి కంపెనీ ఉపాధిని కల్పించింది.

శ్రీ సిహెచ్ విద్యాసాగరరావు:- అధ్యక్షా, 594 మందికి మాత్రమే ఇంతవరకూ ఉద్యోగాలు ఇచ్చామని చెప్పారు సింగరేని కాలరీస్‌లో ఎన్నివేల మందికి ఉపాధి కల్పించ వలసిన అవసరం ఉంది? ఆ వివరాలు సభలో పెడతారా? ఈనాడు సింగరేణి కాలరీస్‌లో వేలాది మంది భూ నిర్వాసితులు కాదు. కేవలం బోగస్ ఎంప్లాయిమెంట్ కార్డ్సు తీసుకుని వేలాది మంది అక్కడ ఉద్యోగాలు చేస్తున్న మాట వాస్తవమేనా? ప్రభుత్వం కూడా ఎంక్వయిరీ వేసిన మాట వాస్తవమేనా? ఒక మంత్రిగారు కూడా ప్రైరవీ చేసుకున్నారు. కాల్ వచ్చింది. తరువాత మంత్రి పదవి వచ్చింది కనుక అక్కడకు పోలేదు. అటువంటి దారుణ సంఘటన జరిగింది. ఎన్నో జి ఓ. లిచ్చారు కేంద్ర ప్రభుత్వం 10 జూన్, 1992న ఒక సర్క్యులర్ ఇచ్చింది. సింగరేణి కాలరీస్ కంపెనీకి కూడా సర్క్యులర్ ఇచ్చి, దానిని విధిగా పాటించమని చెప్పింది. ఒక ఎకరం భూమి పోయినా కూడా అతనికి విధిగా నెలకు రూ. 300 ఇవ్వమని, ఆ ఎకరం భూమి పోయినందుకు రూ. 100 ఎక్స్‌గ్రేషియా ఇవ్వమని చెప్పింది. ఎకరానికంటే ఎక్కువపోతే రూ. 300 దాంతోపాటు రూ. 1000 నెలకు ఇవ్వమని, షిఫ్టింగ్ ఛార్జెస్ ఇవ్వమని, స్కిల్డ్, అన్‌స్కిల్డ్ వారికి ట్రెయినింగ్ ఇవ్వమని ఉంటే ఆ జి.ఓ. గురించి చెప్పకుండా, మంత్రిగారు పాత కాలంలో ఫిగర్స్ చెప్పారు. భూమి కోల్పోయిన నిరుపేదలకు ఎక్స్‌గ్రేషియా, ఎలవెన్సులతోపాటు షిఫ్టింగ్ ఛార్జెస్ ఇవ్వలేదు. భూములు కోల్పోయిన వేలాది మందికి ఈనాటికి అక్కడ ఉపాధి కల్పించలేదు. ఉద్యోగాలు ఇవ్వలేదు. ఉద్యోగాలు పొందినవారు బోగస్ ఎంప్లాయిమెంట్ కార్డులతో చేస్తున్నవారు. కనుక హౌస్ కమిటీవేస్తే స్పష్టంగా విషయాలు బయటకువస్తాయి. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా పంపిన సర్క్యులర్ మీకు పంపుతున్నాను.

(సభాపతికి సర్క్యులర్ పంపారు)

శ్రీ కె రోశయ్య:- కొన్నివేల మంది ఉంటే కేవలం 594 మందికే ఉద్యోగాలిచ్చారని అంటున్నారు ఇదెట్లా సబబు అంటున్నారు. జి.ఓ. 424 ఇష్యూ కాకముందు కల్పించ బడిన ఉద్యోగాలు రామగుండం రీజియన్‌లో 385, బెల్లంపల్లిలో 5. ఇది జి.ఓ. ఇష్యూ కాకముందు ఇచ్చారు. ఆ తరువాత 594 ఇచ్చారు. రెండూ కలిపి 984 మందికి ఇచ్చారు.

గవర్నమెంట్ ఆఫ్ ఇండియా, కోల్ మినిస్ట్రీ నుంచి ఒక లెటర్ వచ్చిందన్నారు. కోల్ ఇండియా వారు మిగతా కోల్ కంపెనీలకు లెటర్ వ్రాసిన మాట నిజమే.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– సింగరేణి కాలరీస్‌కు కూడా వచ్చింది.

శ్రీ కె. రోశయ్య.– నిజమే. వచ్చింది. సుప్రీంకోర్టుకు కొందరు వెళ్ళారు. ప్రస్తుతం అక్కడ ఉంది. ల్యాండ్ లూజర్స్‌కు కాకుండా బోగస్‌గా ఉన్నవారికి ఏదోరకంగా ఉద్యోగాలు వచ్చాయన్నది నిజమని అర్థం చేసుకున్నారు. 'మే ఐ కరెక్ట్?' కొన్ని విచిత్రమైన సంఘటనలు ఉన్నాయి. ఒక ఎకరం భూమి ఉంటే దానిని అయిదారుగురు విభజించి, మా అయిదుగురికీ ఇవ్వమని దరఖాస్తు పెట్టారు. వీటిని దృష్టిలోపెట్టుకుని ఇప్పుడు సింగరేణి కాలరీస్ ఇస్తున్న పద్ధతికి మరొకరకంగా మార్గం కనుక్కొని రీజనబుల్‌గా ఎంప్లాయిమెంట్ అర్హతగల వారికి ఇవ్వాలనే విధంగా పరిశీలిస్తున్నాము కనుకనే ఇన్ని జి.ఓ లు ఇవ్వడం. స్వీకరుగా తమకు తెలుసు. మీరు కూడా ఈ విషయంలో ఒక లెటర్ వ్రాశారు పరిశీలించమని చెప్పారు. లాస్ట్ జి ఓ. తేదీ 11–11–1991న ఇచ్చాము. కొందరు ఈ ల్యాండ్ లూజర్స్ అయినవారు హైకోర్టులో రిట్ పిటిషన్ ద్వారా క్వశ్చన్ చేశారు ప్రస్తుతం కోర్టులో ఈ విషయం ఉంది. ఏమయినా కానీ సింగరేణి కాలరీస్‌లో వాస్తవంగా అర్హతగలవారికి, భూములు, ఇళ్ళుపోయిన వారికి ప్రాధాన్యత ఇవ్వాలి. భూమి పోయిన సందర్భంలో ప్రత్యేకమైన గైడ్‌లైన్స్ ఇవ్వమని ఉంది.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– ప్రభుత్వం ఎన్నో పద్ధతులలో ఈ బోగస్ ఎంప్లాయ్‌మెంట్‌ను అరికట్టడానికి ప్రయత్నం చేస్తున్నది ఎం.డి.లను మార్చారు. విచారణ చేశారు. ఎంతో మందిని అరెస్ట్‌చేసి జైలుకు పంపించారు. కాని సమస్య పరిష్కారం కావడంలేదు. సింగరేణి కాలరీస్ లాస్‌లో నడుస్తున్నది. సింగరేణి కాలరీస్‌తో బాటు ఎన్.టి.పి.సి. కూడా ఉన్నది. భూములు తీసుకున్నప్పుడు ఆ భూములు కోల్పోయిన వారికి ఉపాధికోసం డబ్బులు కలెక్టర్ దగ్గర డిపాజిట్ చేయాలనే డైరెక్షన్స్ ఉన్నాయి. ఎందుకంటే అందులో ఉపాధి కోల్పోయిన వాళ్ళు, అసలు చదువురాని వాళ్ళు ఎంతో మంది ఉన్నారు. అన్‌స్కిల్డ్ లేబర్స్ కూడా ఉన్నారు వాళ్ళందరికి ట్రయినింగ్ ఇచ్చి అందులో ఎంప్లాయిమెంట్ కలుగజేయాలి. అంతేగాకుండా ఒక ఎకరం భూమి కోల్పోయిన వారికి నెలకు రూ. 300 నిరుద్యోగ భృతి కల్పించాలని ఉన్నది. ఇవన్నీ పాటింపబడాలి. అంతేగాకుండా ఇదివరకు జరిగిన ఇర్రెగ్యులారిటీస్‌ను రెగ్యులర్ చేయడానికి హౌస్ కమిటీ చాలా అవసరం. ఈ హౌస్ కమిటీ లేకపోతే ఎన్ని సంవత్సరాలు అయినా పరిస్థితి ఇలాగే ఉంటుంది. ప్రతిసారి ఎన్నో బోగస్ ఎక్స్‌చేంజీలను, ఎంతోమంది ఆఫీసర్లను సస్పెండ్ చేయడం జరిగింది ఇంతవరకు సమస్య పరిష్కారం కాలేదు.

**Mr. Speaker:**– It is a sub-judice matter. it is in the Court.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– నో, నో కొంతమంది ఉద్యోగులు హైకోర్టుకు పోతే పోయారు. ఎంప్లాయిర్ మ్యాటర్ ఈజ్‌నాట్ సబ్‌జ్యుడిస్. సింగరేణి కాలరీస్ కోలీను ఉత్పత్తి చేయకుండా హైకోర్టు ఆర్డర్ ఏమీలేదు. మిగతా ల్యాండ్‌ను ఎక్వయిర్

చేసుకుంటారు. సబ్‌జ్యుడిస్ మ్యాటర్ ఈజ్ డిఫరెంట్. నేను రిక్వెస్ట్‌చేసేది ఇప్పుడు మంత్రిగారు తన సమాధానంలో కేంద్ర ప్రభుత్వ ఆదేశమని చెప్పలేదు. నేను చెబితేనే చెప్పారు. నేను మనవిచేసేదేమిటంటే ఇవన్నీ పరిష్కారం కావాలంటే హౌస్ కమిటీనివేసి టర్మ్స్ ఆఫ్ రిఫరెన్స్ సబ్‌జ్యుడిస్ గాకుండా టర్మ్స్ ఆఫ్ రిఫరెన్స్‌నుబట్టి వారికి హెల్ప్‌చేసే అవకాశం ఉన్నది. ప్రథమంగా వారు చర్యతీసుకోవాలి. 20 సంవత్సరాల నుంచి బాధపడుతున్నారు. ఎన్నోసార్లు ఉద్యోగస్తులందరు హంగర్ స్ట్రైయిక్ చేశారు. ఇప్పటికి కూడా ఎజిటేటింగ్‌గా ఉన్నారు. దయచేసి తమరు చొరవ తీసుకుని హౌస్ కమిటీకి ఒప్పిస్తారని కోరుచున్నాను.

శ్రీ ఎ. నరేంద్ర:- మంత్రిగారు తన సమాధానంలో స్పష్టంగా చెప్పవలసిన అవసరం ఉన్నది. ఎంత మంది దగ్గర ఎన్నివేల ఎకరాల భూమిని సేకరించారు? అందులో ఎంత మందికి ఉద్యోగాలు ఇచ్చారనేది ప్రధానమైనది. అది చెప్పలేదు. దీనికి సమాధానం చెప్పి తరువాత మా నాయకుడు అడిగిన హౌస్ కమిటీ గురించి కూడా చెప్పాలి.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- అధ్యక్షా, మీరు నిజంగా కార్మికుల బాగోగుల గురించి ఆలోచిస్తున్నారు. దానికి చాలా ధన్యవాదాలు. ముఖ్యంగా రైతుల గురించి ఆలోచించాలి. రైతుల భూములు వేల ఎకరాలు తీసుకొన్న తరువాత వేల మందికి ఉద్యోగాలు కల్పించ వలసిందిపోయి కేవలం 984 మందికి మాత్రమే ఉద్యోగాలు కల్పించి ఈ జి.ఓ. నుంచి ఆ జి.ఓ. అని క్రొత్తగా వచ్చిన జి.ఓ. విషయంలో ఏమి చేస్తున్నారని మా నాయకుడు అడిగితే దానికి సమాధానం లేదు. హౌస్ కమిటీని వేస్తేనే న్యాయం జరుగుతుంది.

మిస్టర్ స్పీకర్:- మూడు జి.ఓ.లు ఉన్నాయి. సబ్జెక్ట్ నాకు బాగా తెలుసు. వాళ్ళకు కూడా తెలుసు.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- అసలు ఎంతమంది రైతుల దగ్గర భూములు తీసు కున్నారు? ఎంతమందికి ఉద్యోగాలు ఇచ్చారు? ఇంకా ఎంతమందికి ఉద్యోగాలు ఇవ్వవలసి ఉన్నది? అవకతవకలు జరిగిన దానిలో ఎవరిని శిక్షించారు? ఇవన్నీ సక్రమంగా తేలాలంటే హౌస్ కమిటీ అవసరం ఉన్నదని హౌస్ కమిటీకి డిమాండ్ చేస్తున్నాం.

శ్రీ డి. నర్సయ్య (ఆసిఫాబాద్):- అధ్యక్షా, సింగరేణి కాలరీస్ వాళ్ళు మైన్స్ త్రవ్వడానికి ల్యాండ్ ఎక్విజేషన్ చేశారు. 1988వ సంవత్సరం తరువాత ఎవరు భూములు కోల్పోయారో వాళ్ళకు మాత్రమే ఉద్యోగాలు ఇస్తామని మంత్రిగారు సమాధానం చెప్పారు. కానీ 1988వ సంవత్సరం కన్నా ముందు కూడా భూములు కోల్పోయిన వారు చాలామంది ఉన్నారు. మరి వారి విషయం ఏమి ఆలోచిస్తారు? యు.పి.లో మీజాపూర్ ఎన్.టి.పి.సి. వాళ్ళు ప్లాంట్ పెట్టినప్పుడు కోర్టు డైరెక్షన్ ఇచ్చింది. భూములు కోల్పోయిన వాళ్ళందరికి కాంపన్‌జేషన్‌తోపాటు నెలసరి అలవెన్స్ ఇవ్వాలని కోర్టు డైరెక్షన్ ఇచ్చింది. దాని ప్రకారం కేంద్ర ప్రభుత్వం కూడా రాష్ట్ర ప్రభుత్వానికి ఆదేశాలు ఇచ్చింది. కేంద్ర ప్రభుత్వం ఆదేశాలు ఇష్యూచేసిన తరువాత ఆ ఆదేశాల ప్రకారం నెలసరి అలవెన్స్‌లు భూములు కోల్పోయిన వారికి ఇస్తారా లేదంటే పవర్ అండ్ ప్రాజెక్ట్ డిపార్ట్‌మెంట్‌లో ఏ విధంగా జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగాలు ఇస్తున్నారో అదేవిధంగా సింగరేణి కాలరీస్‌లో కూడా భూములు కోల్పోయిన వారికి, చదువుకున్నవారికి సూటబుల్ జాబ్స్ ఇస్తారా?

అన్‌స్కిల్డ్ జాబ్స్ ఇస్తామని మొన్న ఇష్యూచేసిన జి.ఓ.లో ఉన్నది ఆ విధంగా గాకుండా భూములు కోల్పోయిన వాళ్ళందరికి సూటబుల్ జాబ్స్ ఇవ్వాలి. కేంద్ర ప్రభుత్వ ఆదేశాల ప్రకారం కోర్టు డైరెక్షన్‌ను రాష్ట్ర ప్రభుత్వం పాటిస్తుందా?

శ్రీ కె. రోశయ్య:– అధ్యక్షా, గౌరవనీయులైన నరేంద్రగారు అడిగిన ప్రశ్నలో ఒక భాగానికి నేను జవాబు చెప్పాను. వాళ్ళు విన్నారో లేదో తెలియదు. మొత్తం 984 మందికి ఈ పీరియడ్‌లో ఉద్యోగాలు ఇవ్వడం జరిగింది.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:– రెండువేల ఎకరాలు తీసుకుని 984 మందికి ఉద్యోగాలు అంటే ఎలా?

శ్రీ కె. రోశయ్య:– ఇప్పుడు 1–4–1984 నుంచి 31–8–1991 వరకు కూడా ఏ, ఏ ఏరియాలో ఎంతెంత ల్యాండ్ తీసుకున్నారనే వివరాలు, బెనిఫిషరీస్ ఎంత శాతం అనేది నా దగ్గర పెద్ద స్టేట్‌మెంట్ ఉన్నది. చదివి వినిపించమంటే వినిపిస్తాను. లేకపోతే కాపీలు పంపించమంటే పంపిస్తాను.

మిస్టర్ స్పీకర్:– పంపించండి.

శ్రీ కె. రోశయ్య:– పంపిస్తాను. అధ్యక్షా, నేను ఇందాకే చెప్పాను. హౌస్ కమిటీ వేస్తే మంచిదని మిత్రులు మంచి సలహా చెప్పారు దీనిలో ప్రభుత్వానికి పెద్ద అభ్యంతరం ఉండవలసిన పనిలేదు కానీ దయచేసి అర్థంచేసుకుంటే the definition of 'land loser' has been questioned in the Andhra Pradesh High Court. It is sub-judice. అసలు ల్యాండ్ లూజర్ ఎవరనే విషయం హైకోర్టు పరిశీలనలో ఉన్నప్పుడు హౌస్ కమిటీవేస్తే ప్రయోజనం ఉండదు.

శ్రీ ఎ. నరేంద్ర:– అధ్యక్షా, ఇప్పుడు వారు పెద్ద స్టేట్‌మెంట్ ఉన్నది చదవ మంటే చదువుతానన్నారు. ఎవరెవరు ఏ,ఏ ప్రాంతాలలో ఎంతెంత స్థలం సేకరించారనేది చూచాయగా చెబితే చాలు. ఎన్ని ఎకరాలు ఎంత మందికి అనేది ఆ మాత్రం చెప్పలేరా? వారి దగ్గర పెద్ద లిస్టు వుండవచ్చు. టేబుల్ ముందు పెడితే పెట్టమనండి. కానీ, ఇన్నివేల ఎకరాలు ఇంతమంది కుటుంబాల నుంచి తీసుకున్నాం, ఇంత మందికి ఉద్యోగాలు ఇచ్చాం అనేది చెబితే చాలు.

శ్రీ కె. రోశయ్య:– అధ్యక్షా, తమరు అనుమతి ఇస్తే చదివి వినిపించడానికి నాకు ఏ రకమైన అభ్యంతరంలేదు. 1–4–1984 నుంచి 31–8–1991 వరకు కూడా వైడ్ ఎల్సెందు అపేవోట ఫేస్టు కొత్తగూడెంలో లెస్ ద్యాన్ వన్ అండ్ వన్ కుంట ఉన్న వాళ్ళ సంఖ్య వన్ టు ఫైవ్ కుంటలు ఉన్న వాళ్ళు ఒకరు. ఫైవ్‌టు టెన్ కుంటలు ఉన్నవాళ్ళు ఇద్దరు. టేన్ టు ట్వంటీ కుంటలు ఉన్నవాళ్ళు నలుబది అయిదు. ట్వంటీ టు థర్టీ కుంటలు ఉన్నవాళ్ళు పదకొండు, థర్టీ టు పార్టీ కుంటలు ఉన్నవాళ్ళు ఒకరు, ఒక

ఎకరం నుంచి రెండు ఎకరాలు ఉన్నవాళ్ళు పదునాలుగు మంది. కొత్తగూడెంలో మొత్తం అవార్డ్సీస్ డెబ్బది నాలుగు.

శ్రీ డి. నర్సయ్య:- భూములు కోల్పోయిన వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించారా?

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా, నరేంద్రగారేమో భూములు ఎవరెవరు ఎంతెంత కోల్పోయారనేది చెప్పమంటున్నారు. వీరేమో ఆ వివరాలు అవసరం లేదంటున్నారు. స్పీకర్‌గారు ఏమి చెప్పమంటే అది చెబుతాను.

శ్రీ ఎ. నరేంద్ర:- ఆ రికార్డు అంతా టేబుల్ మీద పెట్టండి. కానీ నేను మనవి చేసేది ఏమిటంటే ఇంతమంది దగ్గర నుంచి ఇంత భూమిని సేకరించాము, ఇంత మందికి ఉద్యోగాలు ఇచ్చామనేది చెప్పండి. ఇది చాలా సింపుల్. ఇదంతా చదవవలసిన అవసరంలేదు.

మిస్టర్ స్పీకర్:- మంత్రిగారూ, నాలుగయిదు పాయింట్స్‌తో వాళ్ళు ఇబ్బందిపడు తున్నారు. చాలామందికి ఉపాధి దొరకలేదు గవర్నమెంట్ చెప్పిన తరువాత కూడా, ల్యాండ్ లూజ్‌చేసుకున్నవారికి రాలేదు. ఫ్లైర్మన్‌గా ఎవరో ఉండగా ఉరకడానికి ఒక నిర్ణయంచేసి, అదొక షరతుగాపెట్టి, ఆ పద్ధతిలో తీసుకుంటే కొందరు లాండ్ లూజ్‌చేసుకున్నవారికి కూడా ఉద్యోగాలు రాలేదు. వేరేవారికి ఇచ్చారు. సింగరేణి కాలరీస్‌కు చుట్టుప్రక్కల గ్రామాలలో కూడా భయంకరమైన డెటొనేటర్స్ పెట్టినప్పుడు ఆ గ్రామాలకు కూడా కాంపెన్‌సేషన్ ఇవ్వలేదు. గవర్నమెంట్ ఇచ్చినే కాంట్రాక్ట్ లేబర్‌ను సింగరేణి కాలరీస్ తీసుకుని ఉద్యోగాలు ఇవ్వాలనేది జి.ఓ. ల్యాండ్ లూజ్‌చేసుకున్న వారికి కూడా కొంత లిమిట్ పెట్టారు. 5,10 కుంటలుపోయిన వారికి సింగరేణి కాలరీస్‌లో, ఎన్.టి.పి.సి.లో ఉద్యోగాలు ఇవ్వాలనీ, లేకపోతే లేదనీ ఇబ్బందిపెడుతున్నారు. వీటి మీద కమిటీ ఏమయినా ఏర్పాటు చేస్తారా? 9.30 ఉ.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- సుప్రీంకోర్టులో ల్యాండ్ లూజర్స్ ఎవరు అనే దానిపై కేసు ఉంది. అది ప్రిజుడిస్ కాదు. హౌస్ కమిటీ తీర్మానం చేసేది కూడా సుప్రీంకోర్టు యూసెపెక్ట్‌కు బైండింగ్‌గానే ఉంటుంది. ల్యాండ్ లూజర్స్‌కు కాంపెన్‌సేషన్ రాలేదు. ఏమీ లేకుండా ల్యాండ్ తీసుకున్నారు. వారికి ఉద్యోగాలు లేవు. చాలా సమస్య లున్నాయి. వీటి మీద హౌస్ కమిటీవేస్తే ప్రభుత్వానికి సులువుగా ఉంటుంది పరిష్కారానికి అవకాశం ఉంటుంది. కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించి అక్కడ నుంచి కావలసిన సదుపాయాలు తీసుకునే అవకాశం ఉంటుంది.

శ్రీ కె. రోశయ్య:- నేను చెప్పింది క్లారిటీగా ఉందో లేదో? నేను క్లియర్‌గా చెప్పాను. డెఫినిషన్ గురించి ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో పెండింగులో ఉంది. సుప్రీం కోర్టులో కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వులకు సంబంధించిన మ్యాటర్ ఉంది. ఈ రెండింటినీ డిస్టింగ్విష్‌చేసి అర్థం చేసుకోవాలి. నిజమే. కొందరికి ల్యాండ్‌పోయిన వారికి ఉద్యోగం రాలేదని చెబుతున్నారు. కాదని అనను. కానీ ల్యాండ్ ఎక్విజిషన్‌కు కూడా ఒకటి, రెండు కేసులు చదివి చెబితే ఎట్లా ఉందన్నది అర్థం అవుతుంది. 109 సర్వే నెంబరులో ఏల్పెందుల రాజయ్య తండ్రి పేరు పీదేలు - 15 సెంట్లు, బెల్లంపల్లి లక్ష్మీనారాయణ...

మిస్టర్ స్పీకర్:– అవన్నీ చెప్పడానికి టైంపడుతుంది. వారడిగేది దాని కోసం కాదు. ఆ వివరాలు ప్లేస్ చెయ్యండి.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– వాటిని పరిశీలించడానికే నేను హౌస్ కమిటీ అడుగుతున్నాను. సింగరేణి కాలరీస్‌లో బోగస్ ఎంప్లాయిమెంట్ కార్డుతో చేరిన వారిని పోలీసులు అరెస్టు చెయ్యడానికి, హైకోర్టులో పెండింగు ఉంది, సుప్రీంకోర్టులో పెండింగు ఉందనే నెపంతో అరెస్టులు కాకుండా ఉండడానికి వీలులేదు. దానికి కావలసిన చట్టాలున్నాయి. భూమి కోల్పోయిన వారికి సహాయంచేసే విధంగా హౌస్ కమిటీ వెయ్యండి. టర్మ్స్ ఆఫ్ రిఫరెన్స్‌లలో ఆ విధంగా ఇన్‌క్లూడ్ చెయ్యండి. ఎవరో ఒకరు శ్రద్ధతీసుకునే పరిస్థితిలో లేరు. అన్ని రంగాలలో విఫలం అయినారు.

మిస్టర్ స్పీకర్:– హౌస్ కమిటీ ఎందుకు? ఎంక్వయిరీ చేయించవచ్చు కదా?

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– అది విఫలం అయింది.

శ్రీ కె. రోశయ్య:– వారు చెప్పిన మాట దృష్టిలో పెట్టుకుని మరొకసారి చూడమని చెబుతాను. హౌస్ కమిటీ అవసరం లేదు. గవర్నమెంట్ ఇంటెన్షన్ చాలా క్లియర్‌గా ఉంది. ఎవరికో అన్యాయం చెయ్యాలని కాదు. అనర్హత గల వారికి ఉద్యోగాలివ్వాలని కాదు. వారి సూచనలు దృష్టిలో పెట్టుకుని చర్య తీసుకుంటాను.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– కరీంనగర్ జిల్లాలో మా నియోజకవర్గం ఉంది. పెద్దపల్లి ఉంది. డిస్టర్బ్‌డ్ ఏరియాస్ ఉన్నాయి. ఎన్నో గ్రామాలలో నిరుద్యోగులకు ఉద్యోగాలివ్వలేదు. ప్రతిసారి వాళ్ళు హంగర్ స్ట్రైక్ చేస్తున్నారు. రెండు, మూడు కేసులు పాయింట్ అవుట్ చెయ్యడం కాదు. కోర్టు డైరెక్షన్స్ ఉన్నాయి. అవి అమలు కావడంలేదు. వేలాదిమంది సింగరేణి కాలరీస్‌లో బోగస్ ఎంప్లాయిమెంట్ కార్డులపై ఉద్యోగాలు చేస్తున్నారు. ప్రభుత్వమే ఎంక్వయిరీ వేసింది. ఎంక్వయిరీ అధికారులు కొన్ని పట్టుకున్నారు. కేసులు పెట్టారు. వాటిని పరిశీలించడానికి హౌస్ కమిటీ చాలా అవసరం. ఎన్ని ఎంక్వయిరీలు వేసినా విఫలం అవుతున్నాయి. ట్రేస్ చెయ్యలేకపోతున్నాయి. అసలు బెనిఫిషియరీస్‌కు అందవలసిన సహాయం అందడంలేదు. ఇది ప్రాథమిక హక్కు. వ్యవసాయదారుల హక్కు. సింగరేణి కాలరీస్ ద్వారా లక్షలాది రూపాయలు సంపాదిస్తున్నారు. నిరుపేదల మంచి భూమి సేకరించి, సంపాదిస్తున్నారు. హైకోర్టు, సుప్రీంకోర్టులకు ప్రిజ్యుడిస్ కాకుండా టర్మ్స్ ఆఫ్ రిఫరెన్స్‌లు పెట్టి, హౌస్ కమిటీ వెయ్యండి.

మిస్టర్ స్పీకర్:– హౌస్ కమిటీ కాకుండా సీనియర్ ఆఫీసర్స్‌తో ఎంక్వయిరీ వేయిస్తామంటే అది బాధ్యత నిర్వర్తించినట్లు అవుతుంది.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– ఎంక్వయిరీస్ కూడా విఫలం అయ్యాయి. ఏమీ చెయ్యలేకపోయారు. ఎం.డి. చెప్పినట్లు వారిని పరిగెత్తమన్నారు. ఎవరు ఎక్కువ దూరం పరిగెడితే వారికి ఉద్యోగాలిచ్చారు. ఇదేం రీతి? మంత్రిగారు సంబంధిత అధికారులతో

శ్రీ ఎన్.టి. రామారావు:- చాలాకాలంగా ఈ సమస్యవుంది. సమస్య న్యాయంగా పరిష్కారం కావాలంటే బాధ్యతగల హౌస్ కమిటీ వెయ్యండి. నిజానిజాలు తెలుస్తాయి. సలహాలు, సూచనలు చెబుతారు. హౌస్ కమిటీని నేను సమర్థిస్తున్నాను.

శ్రీ మహమ్మద్ రజాబ్ అలీ (సుజాతనగర్):- ఈ కోల్ మైన్స్ ప్రాంతంలో భూములు కోల్పోయిన వారికి ఉద్యోగ వసతి కల్పించడంలో గవర్నమెంట్ వెనుకంజవేస్తోంది. చాలా అడ్డంకులు వచ్చాయి. మణుగూరు, ఇల్లెందులలో 3000 ఎకరాల భూమిని సేకరించారు. నేను జి.ఎం.కు రిప్రజెంట్ చేశాను. కలెక్టరు వద్ద పెండింగులో ఉంది. సబబయిన పేదవారికి ఉద్యోగాలు లభించడం లేదన్నది తపన. ఎట్లా పరిష్కరించాలన్నదానికి స్పష్టమైన ఆదేశాలిచ్చారు. భూములు పోయాయి. అటువంటి వారికి ప్రొవైడ్ చేయ్యాలి. కానీ చెయ్యలేకపోతున్నారు. త్వరగా చెయ్యడానికి కావలసిన సూత్రాన్ని గ్రహించి గవర్నమెంట్ సింగరేణి కాలరీస్‌కు చెప్పాల్సిన అవసరం ఉంది. ఉసిరికాయలపల్లిలో 3000 ఎకరాల భూమి తీసుకున్నారు. ఓపెన్ కాస్ట్ మైన్స్ కోసం తీసుకున్నారు.

మిస్టర్ స్పీకర్:- ఎంక్వయిరీ అడుగుతున్నారు కదా?

శ్రీ మహమ్మద్ రజాబ్ అలీ:- అవును.

శ్రీ జి. ముకుందరెడ్డి:- మంత్రిగారు పదేపదే ఈ సమస్య కోర్టులో ఉందని అంటున్నారు. సుప్రీంకోర్టులో 32 ఆర్టికల్ క్రింద ఎన్.టి.పి.సి.వారు దాఖలుచేసిన పిటిషన్ ఉంది. దాని దరిమిలా కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాలను, అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాలనూ తూ.చా. తప్పకుండా పాటిస్తామని చెప్పడంలేదు. కరీంనగర్ ఆదిలాబాదు, ఖమ్మం జిల్లాలలోగల సింగరేణి కాలరీస్‌లో వేలాది ఎకరాలు కోల్పోయిన నిర్వాసితులు ఎన్నో బాధలలో ఉన్నారు. కేంద్ర ప్రభుత్వం 1992లో ఇచ్చిన ఆదేశాలను పాటించడానికి గల ఇబ్బంది ఏమిటి? వరంగల్ జిల్లాలో క్రొత్త మైన్స్ రాబోతున్నాయి. ఆ ప్రాంతంలో కూడా ప్రభుత్వ ఆదేశాలు ఇచ్చినట్లు మా దృష్టికి రాలేదు. వేలాది మంది భూములు కోల్పోయారు. ఈనాడు మీ నియోజకవర్గంలో 32 సర్వే నెంబరులో జల్లిపల్లి గ్రామంలో సింగరేణి కాలరీస్ తన అధిపత్యాన్ని చెలాయించింది. గతంలో 1987వ సంవత్సరంలో ఒక యంత్రాగాన్ని ఓపెన్ కాస్ట్‌మైన్స్‌కు తెచ్చారు. దానికి భూమిని సేకరించకుండా, అన్యాయంగా 163 ఎకరాల భూమి ల్యాండ్ ఎక్విజిషన్ ప్రొసీడింగ్స్ లేకుండా, ఏ ఆధారం లేకుండా, కేవలం ప్రయివేట్ డాక్యుమెంట్ ఆధారంగా ప్రభుత్వ ఆస్తిగా చెయ్యడం ఎంతవరకు న్యాయం? దాని మీద ప్రత్యేకంగా విచారణా సంఘాన్ని నియమించాలని గతంలో ముఖ్యమంత్రిగారికి చెప్పాము. ఏ చర్యతీసుకోలేదు. ల్యాండ్ ఎక్విజిషన్ ప్రొసీడింగ్స్ లేకుండా ఆ విధంగా తీసుకోవడం ఎట్లా సమంజసం? ఇందులో రెండు సమస్యలున్నాయి. ఒకటి నిర్వాసితులైన వారికి ఉద్యోగకల్పన గురించి మంత్రిగారు ఏమీ చెప్పడంలేదు. రెండవది ఈ సింగరేణి కాలరీస్ ప్లాంట్ల అధిపత్యం చెలాయించే విషయం. ఒక ఉదాహరణ చెబుతాము. జల్లిపల్లి గ్రామంలో [illegible]

మిస్టర్ స్పీకర్:- ఇప్పుడు మంత్రిగారు లిస్టు అంతా [illegible] వద్దాన్నాము.

శ్రీ జి. ముకుందరెడ్డి:- అధికారులెవరూ పట్టించుకోకుండా జిల్లపల్లి గ్రామంలో సర్వే నంబరు 33, కమాన్‌పూర్ మండలంలో ల్యాండ్ ఎక్విజిషన్ ప్రొసీడింగ్స్ లేకుండా, ప్రాపర్ డాక్యుమెంట్ ద్వారా భూసేకరణ లేకుండా ఆపరేషన్ జరుగుతున్నది. సుమారు 120 మంది రైతులు ఈనాడు భోరుభోరున ఏడుస్తున్నా పట్టించుకోకుండా ఉన్న దృష్టాంతాలు ఉన్నాయి. అందువల్ల వారియొక్క చిత్తశుద్ధి మీద మాకు నమ్మకంలేదు. కాబట్టి దీనిపై తప్పకుండా న్యాయవిచారణకు ఆదేశించవలసిందిగా నేను కోరుతున్నాను.

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా, ఈ విధంగా రకరకాల జి.ఓ.లు ఇవ్వడంలో కూడా కారణమేమిటో సభ అర్థంచేసుకోవాలి అని కోరుతున్నాను. నిర్వాసితులకు సహాయం చేయాలని, వారి కుటుంబ సభ్యులకు ఉపాధికల్పించాలని మొదట్లో ఇస్తే, తరువాత, దానిని మిస్ యూజ్ చేస్తున్నారని తెలిసి, 25 వేల రూపాయలకు మించి నష్టపరిహారం పొందిన వారికి అర్హతలేకుండాచేసి, అట్లాగే వెట్ ల్యాండ్‌కైతే ఇంత, డ్రైలాండ్‌కు అయితే ఇంత అని చెప్పి రకరకాలుగా రెమిటీచేస్తున్నాం. ముకుందరెడ్డిగారు ఒక పర్టిక్యులర్ కేసు రిఫర్ చేశారు. నేను వారిని ప్రార్థిస్తున్నాను దయచేసి వివరాలు ఇవ్వండి-ఐ షెల్ గెట్ ఇట్ ఎంక్వయిర్డ్ బై ఏ సీనియర్ ఆఫీసర్, మిస్టర్ రే, సెక్రటరీ, ఎనర్జీ ఇంటు ఆల్ దీజ్ డిటేల్స్, అలాగే వారి గ్రామాలలో ఇంకా అక్రమాలు ఏమైనా జరిగి ఉంటే ఇవ్వమనండి. అధ్యక్షా, హౌస్ కమిటీ అనేది ఉత్పన్నంకాదు ఎందుకంటే ది క్వశ్చన్ ఆఫ్ "ల్యాండ్ లూజర్" డెఫినేషన్ మీద హైకోర్టులో కేసు పెండింగులో ఉంది. "ల్యాండ్ లూజర్" అనే దానిని హౌస్ కమిటీ నిర్ణయించలేదు. హైకోర్టులో కేసు పెండింగ్‌లో ఉన్నప్పటికి, దాని అవుట్-కమ్ ఏమిటో ఎదురుచూడకుండా, అక్రమాలు జరిగాయని గౌరవసభ్యులు చాలామంది చెప్పారు, నేను వారిని కోరేది దయచేసి మీరు వివరాలు ఇవ్వండి, రే ద్వారా వాటన్నింటిని విచారణ చేయిస్తాను.

మిస్టర్ స్పీకర్:- రోశయ్యగారూ, రే ద్వారా ఎంక్వయిరీ చేయిస్తానని చెప్పారు, అది బాగానే ఉంది కాని, మిగతా ఏరియాలలో కూడ, ఆ ఏరియాలు మీకు కూడ తెలుసు, కొంత ల్యాండ్ తీసుకోవడం, కొంత ల్యాండ్ తీసుకోకపోవడం జరిగాయి. లగ్నాపూర్ మొదలైన గ్రామాలను కూడ మీరు ఎంక్వయిరీ చేయిస్తే బాగుంటుంది.

శ్రీ యన్.టి. రామారావు:- అధ్యక్షా, ఈ అధికారుల పర్యవేక్షణ ఉండగానే ఈ సమస్యలు వచ్చాయి. ఇంకా అధికారుల మీద విశ్వాసమా? హౌస్ కమిటీ లేదా? అధికారులు సరిగా చేస్తారన్న నమ్మకంలేదు. ఐయామ్ అపీలింగ్ టు యు - మీరు స్వయంగా నిర్ణయం తీసుకోండి.

**Mr. Speaker:-** Unless the Government comes forward, I can - 2 not dispose like this. There is a rule, you know about it.

శ్రీ ఎన్.టి. రామారావు:- అధ్యక్షా, మా ప్రభుత్వ హయాంలో ఎన్ని హౌస్ కమిటీలు వేశాయో పరిశీలించండి. మా సభ్యుల మీద విశ్వాసం ప్రకటించాం. ఆ విశ్వాసం మీరు ఎందుకు ప్రకటించరు?

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా, ప్రభుత్వంలో వారు ఉన్నా, ఏము ఉన్నా కూడ అధికారులను మనం నిర్లక్ష్యం చేయడానికి కూడా వీలులేనటువంటి అధికారులు ఉన్నారు. కొంచెం ప్రతిష్ఠకలిగి ఉత్తమశ్రేణికి చెందిన అధికారులు కూడ ఉన్నారు. దయచేసి అధ్యక్షా, రేగారి పేరు నేను చెప్పాను. అతను హైడిగ్నిటీకల వ్యక్తి వారి చేత విచారణ జరిపిస్తాను.

శ్రీ యన్.టి. రామారావు:- కొందరు సీనియర్ ఆఫీసర్స్ ఉండగానే ఈ సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. వారే పరిష్కారం చేస్తే మనకు వచ్చేదికాదు ఈ దుస్థితి. దయచేసి హౌస్ కమిటీని వేయండి... ప్లీజ్

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా, "ల్యాండ్ లూజర్" అనే పదానికి డెఫినిషన్ గురించి హైకోర్టులో కేసు పెండింగ్ ఉంది కాబట్టి, హౌస్ కమిటీ వేయవలసిన అవసరంలేదు. అది నా సబ్మిషన్.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- మంత్రిగారు "రే" పేరు అన్నారు. ఇదివరకు ఈ శాసనసభలోనే పంచాయతీరాజ్ శాఖకు సంబంధించిన ఉద్యోగాలలో జరిగిన అక్రమాల గురించి రేగారిని ఎంక్వయిరీ ఆఫీసర్‌గా వేశారు. ఇంతవరకు రే ఏమయ్యాడు? రిపోర్టు ఏమైంది? శాసనసభలో రిపోర్టు రాలేదు. అధ్యక్షా, సింగరేణి కాలరీస్‌ను బొగ్గు ఎడారి చేసే దానికోసం ఇండిజీనస్ ఆఫ్ ఫారెన్ టెక్నాలజీ కోసం కోట్ల రూపాయల కుంభకోణం జరిగింది. మీకూ తెలుసు. అధికారులు ఫారెన్ టూర్స్‌కోసం డబ్బులు ఖర్చుపెట్టారు. దాని మీద మేము హౌస్ కమిటీ అడగలేదు. ఈనాడు నిరుపేదలు భూములు కోల్పోయి ఉన్నారు కాబట్టి అడుగుతున్నాం. కొత్త సెంట్రల్ గైడ్‌లైన్స్ ప్రకారం ఎవరి భూమి తీసుకొన్నా, ప్రతి మాసం మీరు భృతి ఇవ్వాలి. ఆ కనీస అవసరాన్ని పరిశీలించడానికి హౌస్ కమిటీ అవసరం ఉంది. అంతేకాకుండా, వేలాది మంది బోగస్ ఉద్యోగస్తులు ఉన్నారు. వారిని ఏరివేసేందుకు కూడ హౌస్ కమిటీ వేయాలి ఈ టర్మ్స్ ఆఫ్ రిఫరెన్స్ అన్నీ వివరంగా వ్రాయండి. హైకోర్టులోనూ, సుప్రీంకోర్టులోనూ ఉన్న ఇస్యూస్‌కు ఎటువంటి అవాంతరం కలుగకుండా మీరు హౌస్ కమిటీని వేయండి, ఇట్ విల్ బీ హెల్ప్‌ఫుల్ టు యు.

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా, మరొకసారి మనవిచేస్తున్నాను. సింగరేణి కాలరీస్ పనితనం గురించి వేరే విషయం. అధ్యక్షా, భూమి పోగొట్టుకొన్నవారి పిల్లలకు ఉద్యోగాలిచ్చే విషయంలో అర్హులైన వారికి కొందరికి ఇవ్వకుండా, అర్హతలేనివారికి ఉద్యోగాలిచ్చారన్నది దటీజ్ ఏ సింపుల్ ఏజ్ ఐ అండరస్టుడ్. నేను రేగారిచేత విచారణ చేయించి, వీలైతే ఈ శాసనసభ సమావేశాలు ముగిసేలోపే ఒక ప్రిలిమినరీ రిపోర్టు తెప్పిస్తాను.

మిస్టర్ స్పీకర్.- గౌరవసభ్యుల కోరికమేరకు ప్రశ్నలు - 26 (*7740), 27 (*7459-ఎస్), 28 (*7261) వాయిదా వేయడమైనది.

## జూరాల జలవిద్యుత్ ప్రాజెక్టు

29–

*7636–శ్రీ బూరగడ్డ వేదవ్యాస్ (మల్లేశ్వరం):– ఆర్థిక విద్యుచ్ఛక్తిశాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) 'జూరాల జలవిద్యుత్ ప్రాజెక్టు' యొక్క నిర్మాణం ప్రస్తుతం ఏ దశలో ఉన్నది;

(ఆ) ఎప్పటిలోగా ఈ ప్రాజెక్టు పూర్తి అయ్యే అవకాశం ఉంది?

శ్రీ కె. రోశయ్య:– (అ) జూరాల జలవిద్యుత్ ప్రాజెక్టుకు రూ. 452.91 కోట్ల అంచనా వ్యయంతో కేంద్ర విద్యుత్ సంస్థ 10–3–1992 తేదీన సాంకేతిక ఆర్థిక పరమయిన ఆమోదాన్ని తెలిపింది. పరిసరాలకు సంబంధించిన ఆమోదం కేంద్ర ప్రభుత్వం నుండి అందలేదు. ప్రియదర్శిని జూరాల డ్యామును నిర్మిస్తున్నటువంటి సాగునీటిశాఖ –ఒకేసారి ట్రాష్‌ర్యాక్ స్ట్రక్చర్లు, వెంట్‌వేస్ మున్నగునటువంటి విద్యుత్ పథకానికి చెందిన కొన్ని కాంపొనెంట్ పనులను చేపట్టింది. ఆంధ్రప్రదేశ్, కర్నాటక రాష్ట్రాల మధ్య కుదుర్చుకున్న ఒప్పందం ప్రకారంగా, జలవిద్యుత్‌కు అయ్యే వ్యయాన్ని, ప్రయోజనాలను కూడా సమానంగా ఎంచుకోవాల్సి ఉంటుంది. ఆ ప్రకారంగా, ప్రాజెక్టుకు అయ్యే వ్యయ ప్రయోజనాల వాటా కోసం వారి ఆమోదం తెలుపవలసిందిగా కర్నాటక ప్రభుత్వాన్ని కోరడం జరిగింది. వారి సమాధానం ఇంకా అందాల్సివుంది.

(ఆ) కర్నాటక ప్రభుత్వం ఆమోదం కేంద్ర ప్రభుత్వ అవసరాలు, అడవుల యంత్రాంగశాఖ నుండి పరిసరాలకు సంబంధించిన అనుమతి పొందిన తరువాత జూరాల జలవిద్యుత్ ప్రాజెక్టు పనులను చేపట్టడం జరుగుతుంది. దీనిని 3 నుండి 4 సంవత్సరాల లోపల పూర్తిచేయడం జరుగుతుంది.

---

శ్రీ బి. వేదవ్యాస్:– కేంద్ర ప్రభుత్వ పరిసరాలు, అడవుల యంత్రాంగశాఖ నుండి అనుమతి, కర్నాటక ప్రభుత్వం ఆమోదంవచ్చిన తరువాత చేస్తామన్నారు. ఎప్పట్లోగా ఈ అనుమతి వస్తుందీ, అనుమతి వచ్చిన తరువాత ఇంకా మూడు, నాలుగు సంవత్సరాల పని పడుతుందన్నారు కాబట్టి ఈ అనుమతి త్వరగా వచ్చేదానికి ప్రయత్నం చేస్తున్నారా? ఖచ్చితంగా ఎప్పట్లో పూర్తిఅయ్యే అవకాశం ఉంది.

శ్రీ కె. రోశయ్య:– అధ్యక్షా, సాధ్యమైనంత త్వరలో వారి నుండి అనుమతి పొందడానికి ప్రయత్నం చేస్తున్నాం. పర్యావరణకు సంబంధించిన క్లియరెన్స్ ఇవ్వమని మేము కోరుతున్నాం. అసలు ఇరిగేషన్ ప్రాజెక్టుకు ఇంకా ఎన్విరాన్‌మెంటల్ క్లియరెన్స్ ఇవ్వవలసివుంది. దానితోబాటే ఆటోమేటిక్‌గా వస్తుందని వేచి చూడకుండా, మేము కూడ విద్యుత్ శాఖ నుండి ప్రయత్నిస్తున్నాం

కేంద్ర ప్రభుత్వ సంస్థల విద్యుచ్ఛక్తి బకాయిలు

30—

*6928—సర్వశ్రీ పి. అశోకగజపతిరాజు (విజయనగరం), వై. రామకృష్ణుడు (తుని), ఎ. మాధవరెడ్డి, కె. ఎర్రన్నాయుడు (హరిశ్చంద్రపురం), జి.ఎస్.ఎస్. శివాజి (సోంపేట):— ఆర్థిక, విద్యుచ్ఛక్తిశాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) ఎ.పి.యస్.ఇ.బి.కు కేంద్ర ప్రభుత్వ సంస్థలు 31-12-1991 నాటికి 50.44 కోట్ల రూపాయలు బాకీపడిన విషయము వాస్తవమేనా?

(ఆ) అయినచో, దానిని వసూలు చేయుటకు బోర్డు చేపట్టిన చర్యలేమి?

ముఖ్యమంత్రిగారి తరఫున విద్యుచ్ఛక్తి శాఖామంత్రి (శ్రీ కె. రోశయ్య):— (అ) ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న కేంద్ర ప్రభుత్వరంగ సంస్థలు రూ. 5,044.51 (యాభై కోట్ల నలుబది నాలుగు లక్షల యాభై ఒక్క వేల రూపాయల మొత్తాన్ని) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుత్ సంస్థకు 31-12-1991 నాటికి బాకీపడ్డాము.

(ఆ) 31-12-1991 నాటికి ఎటువంటి వివాదాం లేకుండా నిలిచియున్న రూ. 844.86 లక్షల మొత్తానికిగాను, దరిమిలా రూ. 471.09 లక్షల మొత్తాన్ని వసూలు చేయడం జరిగింది మిగిలిన రూ. 373.77 లక్షల మొత్తాన్ని రాబట్టడానికి అవసరమయిన అన్ని చర్యలను తీసుకోవడం జరుగుతున్నది. చెల్లింపులు ఏర్పాటు చేయ వలసిందిగా భారత ప్రభుత్వంలోని సంబంధిత అధికార వర్గాలను, సంబంధిత శాఖలను కోరడమవుతున్నది. కేంద్ర ప్రభుత్వరంగ సంస్థల ప్రాముఖ్యత దృష్ట్యా, బాకీపడిన కేంద్ర ప్రభుత్వరంగ సంస్థలకు నిబంధనావళి ప్రకారం డిస్‌కనెక్షన్ నోటీసులను పంపినప్పటికి విద్యుత్ సరఫరాను మాత్రం ఆపివేయడంలేదు. వివాదంలో ఉండి, నిలిచియున్న రూ. 4,199.65 లక్షల మొత్తానికి సంబంధించి, బకాయిలను గురించి ప్రశ్నిస్తూ, పెక్కు కేంద్ర ప్రభుత్వరంగ సంస్థలు ఆంధ్రప్రదేశ్ హైకోర్టులోను, సుప్రీంకోర్టులోను రిట్ పిటిషన్లు దాఖలు చేశాయి. అవి ఇంకా పెండింగులో ఉన్నాయి. కేసులు శీఘ్రంగా పరిష్కార మయ్యేటట్లు చూడడం కోసం కృషి జరుగుతున్నది.

Sri P. Ashoka Gajapathi Raju:- Sir, there are two aspects of this issue; one is an undisputed amount, and the other is the disputed amount due from these people. 9.50 ఉ.

As far as the undisputed amount is concerned, there are arrears and the department would collect. But with regard to the disputed amount of Rs. 4,199.6 lakhs, the Minister may inform about the nature of dispute, because when any consumer

gets into an agreement with the Board, tghey will have to pay according to the agreement entered upon. But raising a dispute in violation of the agreement will not be a good thing. So, what are the steps the Government have taken to recover this amount and see that dues do not increase?

శ్రీ కె. రోశయ్య:- రాజుగారు కోట్‌చేసిన ఫిగర్సు కరక్టు దీనిలో డిస్‌ప్యూటెడ్ ఎమోంటుతో కవర్ అయినవాటిలో నేచర్ ఆఫ్ ద డిస్‌ప్యూట్సు ఏమిటంటే క్లాసిఫికేషన్ ఒకటి. మనం ఛార్జిచేస్తున్న క్లాసిఫికేషనులో రేట్ ఆఫ్ క్లాసిఫికేషన్‌తో రావాలని వారు వాదిస్తున్నారు. ఇక రెండవది, డిలేడ పేమెంట్ ఉన్నచోట మనం కొంత ఇంటరెస్టు వేయడం, ఛార్జివేయడం కూడ ఉంది. ఇది కూడా వేవ్‌కావాలని ఈ రకమైనవి కోర్టులో ఉన్నాయి. అన్‌డిస్‌ప్యూటెడ్ అమోంట్సు రాబట్టడానికి, ఉదాహరణకి ఫెర్టిలైజర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా కేంద్ర ప్రభుత్వ సంస్థ. మనం పవర్ డిస్‌కనెక్టుచేస్తే ఫెర్టిలైజర్ ప్రొడక్షను ఎఫెక్టు అవుతుందనే భావంతో మనం కేంద్ర ప్రభుత్వ సంస్థ కాబట్టి వారిపై వత్తిడి తెస్తున్నాం. ఐ.డి.పి.ఎల్. ఉంది. వారు చాలా బకాయి ఉన్నారు. పవర్ డిస్‌కనెక్టుచేస్తే నిరుద్యోగం ఏర్పడుతుంది. అసలే ఇబ్బందుల్లో ఉన్న ఫ్యాక్టరీ అది. అధ్యక్షా, రాజుగారికి, ఈ సభకు మనవిచేసేదేమంటే ఇటీవల నేను ఢిల్లీ వెళ్ళినపుడు కేంద్ర ప్రభుత్వంలో ఆయా శాఖల మంత్రులను కలిసి, ఎన్.టి.పి.సి. వంటి వాటిల్లోగాని, మరొకదానిలో గాని మేము బాకీవుంటే మా బాకీలు రాబట్టడం కోసం మీరు స్టేట్‌కు యిచ్చే డానిలో మినహాయిస్తున్న సందర్భాలున్నాయి. అలాగే కేంద్ర ప్రభుత్వ అధీన సంస్థలు మనకు బాకీవున్నప్పుడు ఎట్లా వేయాలి? మాకు వారు బాకీవుంటే మాట్లాడటం లేదా వాటిని త్వరలోనే పరిష్కారం చేస్తామని చెబుతారు. రంగయ్యనాయుడుగారు ఎనర్జీ మినిస్టరు అయినాక వారికి పరిస్థితి వివరించి, ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ బోర్డుకు కేంద్ర ప్రభుత్వ సంస్థల నుంచి రావలసిన మొత్తాల గురించి వారికి వివరించి వారి సహాయం కోరడం జరిగింది. డబ్బు రాబట్టడం కోసం కోర్టులలో పెండింగులో ఉన్న కేసులను ఎక్స్‌పిడైట్ చేయడానికి ప్రయత్నిస్తున్నాం. మిగిలిన వాటిలో పర్సనల్‌గా సందర్భం వచ్చినపుడు నేను కూడా వారితో మాట్లాడి మీరు డబ్బు చెల్లించి సహాయపడమని కోరుతున్నాను.

## వివరణ నిమిత్తం కోరిన అంశం
## ప్రభుత్వం కొత్తగా 12 డిస్టిలరీలు, 12 బ్రూవరీలకు మంజూరు చేసిన అనుమతిని నిలుపుదల ప్రకటన గురించి.

Sri N.T. Rama Rao:- Mr. Speaker Sir, I have raised an issue which involves the privilege of the House. I have given notice. మీకు నోటీసు ఇచ్చి, దాని మీద మీరు తప్పకుండా కన్సిడర్ చేస్తామని చెప్పిన మీదట మీరు కన్సిడర్ చేయాలి. Please hear me. This is most important మీరు జీరో అవర్‌నే మరొకటినే దయచేసి ఈనాడు ముఖ్యమైన సమస్యను నేటజార్చేయ వద్దని మనవిచేస్తున్నాను. This concerns the privilege of the House. అసలు ప్రివిలేజెస్ పోయిన తర్వాత మనం ఎందుకండీ? Please allow our members to explain how the privileges of our members have been tempered.

మిస్టర్ స్పీకర్:- నేను ఎవరినీ ఎలా చేయలేదు. మీరు అడిగిన వెంటనే యివ్వాలంటే ఎలా?

శ్రీ ఎన్.టి. రామారావు:- మేము నోటీసు యిచ్చాం. దయచేసి కన్సిడర్ చేయండి. అందరి ప్రివలేజెస్ ఇందులో ఉన్నాయి. మన గౌరవం అంతా ఇందులో ఉంది సార్. అది కూడా ఆలోచించకపోతే ఎలా? దయచేసి అనుమతి యివ్వండి. మన గౌరవానికి ఏ విధంగా ఎఫెక్టు అయిందీ, ఎక్కడ న్యూనతపరచబడింది మేము తెలియజేస్తాం.

మిస్టర్ స్పీకర్:- జీరో అవర్ అయినాక రూలింగ్ తీసుకుంటారా అని అడుగుతున్నాను. మీరు ఇచ్చిన దానిని నేను చూడాలి.

శ్రీ ఎన్.టి. రామారావు:- క్వశ్చన్ అవర్ అయిపోయింది. ప్లీజ్, ఇది మా స్పెషల్ రిక్వెస్టు సార్?

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- మీరు అనుమతిస్తే ఒక విషయం సార్.

మిస్టర్ స్పీకర్:- దటీజ్ ద డిస్కషన్ యూ మేక్.

Sri D.K. Samarasimha Reddy:- Sir, if you permit me I would make one submission.

Mr. Speaker:- Let there be no discussion.

Sri D.K. Samarasimha Reddy:- No, Sir, if you permit me only one submission.

First of all we will have to see what constitutes a 'breach of privilege'. It is very much in the knowledge of Mr. Rama Rao, as he is an experienced person being Chief Minister for about seven years. He understands quite well the difference between a 'policy matter' and an 'administrative matter'. When the House is in session a policy matter is discussed or announced outside the House, perhaps it may come under privilege. But here it is an administrative matter.

There have been instance when by mistake, such matters were raised in Parliament, and where it has been decided such things neither constitute breach of privilege nor contempt of the House.

I invite your kind attention to Kaul & Shakder's commentary - page 235 : (It is from Lok Sabha Debates):

"No privilege of Parliament is involved if statement on matters of public interest are NOT first made in the House and made outside".

That is why, Sir, I wish to draw your attention to the fact that any administrative act of Government, cannot be taken as breach of privilege or contempt of the House. I hope Mr. Rama Rao knows this well. I do not know what prompted him to bring this issue here.

శ్రీ ఎన్.టి. రామారావు:– కేవలం తప్పించుకోవడానికి నాటకీయంగా వెళ్ళిపోయారు. గౌరవనీయులు మంత్రి బాపిరాజుగారు చెప్పారు. దీని విషయంలో నేను తెలిసో తెలియకో అవగాహన ఉండో ఉండకో సంతకం చేశానని వారు తప్పు ఒప్పుకున్నారు. తప్పు ఒప్పుకున్న తర్వాత మరి తప్పుకో, అజ్ఞానంతో, అవివేకంతో చేసిన జి.ఓ.ను ఎలా అట్టేబెడతారు? అదే విధంగా ఒక తప్పుచేశాక ఇదివరకు సిమెంటు ఫ్యాక్టరీలకు యిచ్చారు. ఆనాడు జి.ఓ. విత్‌డ్రా చేసుకున్నారు. డిస్‌మిస్ చేశారు. మిమ్మల్ని అడుగుతున్నాను. గౌరవ అధ్యక్షుల ద్వారా అడుగుతున్నాను. ఈనాడు ఎందుకు చేయలేదు? మీరెందుకు తప్పుచేసి ఇంకా ఈ సభలో కూర్చున్నారు? దీనిని గౌరవనీయులైన సోదరులు సహిస్తారా? వారే చెప్పారు. మీ మంత్రులే చెప్పారు. తెలిసో తెలియకో అవగాహన ఉండో లేకనో అన్నా మీరు సహిస్తారా? ఇక్కడ మేము చేయమని చెప్పి, బైట అడ్మినిస్ట్రేషన్ పేరిట సస్పెన్సులో ఉంచామని చెబుతారా? ప్రివిలేజ్ కాదా అని అడుగుతున్నాను.

శ్రీ ఎం. రఘుమారెడ్డి:– సార్, వన్స్ ది మాటర్ ఈజ్ సీజ్డ్ బై ది హౌస్...

శ్రీ ఎన్.టి. రామారావు:– ముఖ్యమంత్రిగారికి తెలియకుండా చేయకూడదని బిజినెసు రూల్సు చెబుతున్నాయి. ఏదైనా పాలసీ డెసిషన్ వచ్చినపుడు ముఖ్యమంత్రిగారికి తెలియాలి. కేవలం ఇది నాటకీయంగా....

మిస్టర్ స్పీకర్:– రామారావుగారూ....

10.00 ఉ. శ్రీ ఎన్.టి. రామారావు:– దయచేసి నన్ను చెప్పనివ్వండి. ఇది క్యాబినెట్ యొక్క కలెక్టివ్ రెస్పాన్సిబిలిటీ. కాబట్టి దీనికి ఏదో న్యాయమయిన మార్గంగా పరిష్కారం చేయాలి. మరి, మంత్రిగారికి సంబంధించి... కొంతమంది వారి కుటుంబీకులకు సంబంధించి.

మిస్టర్ స్పీకర్:– మీరు ఏ రూల్సు ప్రకారం చెప్పారో, వారికి ఆ అధికారం ఉంది.

శ్రీ యన్.టి. రామారావు:– లేదండి. దీని విషయంలో ఫైల్సు అయినా తెప్పించమనండి, తమ ఛాంబరులో పెట్టించమనండి. తగు విధమయిన న్యాయం ప్రజలకు, ప్రజాస్వామ్యానికి....

శ్రీ కె. రోశయ్య:– నేనుతమకు సబ్మిట్ చేసేది....

శ్రీ యన్.టి. రామారావు:– గౌరవనీయులు....

మిస్టర్ స్పీకర్:- ఎవరయినా మాట్లాడండి రూల్స్, రెగ్యులేషన్స్ అవసరం లేదనే వారిని ఏమీ చేయలేరు.

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా, మనం చర్చలు ఇక్కడ చేసేటప్పుడు, ఇక్కడ ఉన్నవారిని గురించి ప్రస్తావించవలసివస్తే నోటీసు యిచ్చి మాట్లాడవలసిన సంప్రదాయం ఉంది. అది తెలిసిన పెద్దలు కూడా విస్మరించారు. కుటుంబ సభ్యులను తీసుకురావడం ప్రారంభిస్తే, అందరినీ తీసుకురావడం జరుగుతుంది. అది సబబు కాదు. వారి చార్జి పెట్టారు. బాపిరాజు జవాబు చెప్పడానికి సిద్ధంగా ఉన్నారు. ఒక పద్ధతి ప్రకారం మీరుచెబితే చెప్పండి. వారు చెబితే కూడా వినాలి. వారు చెప్పిందే మిగతావారు వినాలి, మేము చెప్పిందే వేదం అంటే ఎవరూ ఏమీ చేయలేరు.

శ్రీ కె. బాపిరాజు:- స్పీకర్ సర్.

శ్రీ సి.హెచ్. విద్యాసాగర్‌రావు:- స్పీకర్ సార్...

మిస్టర్ స్పీకర్:- మీకు అన్నీ తెలుసు. నేను మీకు ఇచ్చిన తరువాతే రూలింగ్ ఇస్తాను. మీరు రూలింగ్‌కు కట్టుబడి ఉంటాను అంటే సంతోషిస్తాను. మీకు తెలుసు విద్యాసాగర్‌గారూ, కూర్చోండి. అందరూ రూలింగ్‌కు కట్టుబడి ఉంటే బాగుంటుంది.

ఎక్సయిజ్ శాఖామంత్రి (శ్రీ కె. బాపిరాజు):- సార్, రామారావుగారు, లీడర్ ఆఫ్ అపొజిషన్, తెలిసో తెలియకో ఏదో నేను చేశాను. తప్పు ఒప్పుకున్నాను అని అన్నారు. తప్పు ఒప్పుకోవడం కాదు. తప్పు ఒప్పుకోవడానికి, ఫ్యాక్ట్సు ఒప్పుకోవడానికి డిఫరెన్స్ తెలియకుండా...

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- అధ్యక్షా, ఆయన మాట్లాడేది...

శ్రీ కె. బాపిరాజు:- ప్లీజ్, నాకంటే చాలా వెనకాల ఎం.ఎల్.ఏ. అయ్యారు మీ మామగారు.

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్:- మాట్లాడనివ్వండి. మాట్లాడే అధికారం లేదా ఆయనకు. మరొకసారి చెబుతున్నాను. మాట్లాడనివ్వండి.

శ్రీ కె. బాపిరాజు:- అధ్యక్షా, ఇంకా ఏదో ఇంత తప్పుచేసి *** లేకుండా కుర్చీలో ఎందుకు కూర్చున్నావని ఆవేశంగా మాట్లాడారు. నేను ఆయనలాగా ఆవేశంతో మాట్లాడలేదు. ఆలోచనతో మాట్లాడే అలవాటు నాకుంది. ఎందుకంటే, దయచేసి...

*** Expunged as ordered by the Chair.

Sri N.T. Rama Rao:- Let me represent - let me say.

Sri K. Bapi Raju:- I have never told that Sir. మీ జీవితం లోనే పేషన్స్‌లేదు, ఆలోచనలేని వ్యక్తి· అధ్యక్షా, మీరు వినండి పూర్తిగా···

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్:- వారిని మాట్లాడనివ్వకపోతే అది రూల్స్‌కు వ్యతిరేకంగా అయి నట్లు అవుతుంది· మీరు వినండి పూర్తిగా·

శ్రీ కె· బాపిరాజు:- అధ్యక్షా, లెట్ మి కంప్లీట్· నిన్న ఇదే విషయంలో క్వశ్చన్ అవర్‌కు ముందు కావాలన్నారు· క్వశ్చన్ అవర్ అయిన తరువాత కావాలి, రాష్ట్రం అంతా ఎదురు చూస్తుంది అన్నారు· 12·30లకు టైమ్ ఇచ్చారు· 12·30కి వచ్చి కూర్చున్నాను· ఆ టైమ్‌కి ఆయన లేరు· కళ్ళలోకి చూచి మాట్లాడతాను అని చెప్పాను· దాని గురించి ఆయన మనసు అంతో ఇంతో బాధపడితే తప్పు····

(ఇంటరప్షన్స్)

దీనిని ఎక్స్‌ప్లెయిన్ చేయవలసిన దుస్థితి లేదని చెబుతున్నాను· అధ్యక్షా, 48 కోట్ల రూపాయలు అన్నారు· ఒక్కొక్క లైసెన్స్‌కు రెండు కోట్ల రూపాయలు అన్నారు· 5 లైసెన్సులలో ఒక లైసెన్సు వెనక్కుపోతే మిగిలిన 4 లైసెన్సులు వస్తే, వాటికి కేవలం రూ· 50 వేలు ఎక్సయిజ్ డిపార్ట్‌మెంట్‌కు లైసెన్స్ ఫీజు కట్టాలి? ఈ నలుగురూ· రూ· 50 వేల కట్టలేని లైసెన్స్ హోల్డర్స్ ఈ లెటర్ ఆఫ్ ఇంటెంట్స్ వాళ్ళు 10 కోట్లు ఎవరికి ఇచ్చారు? బాధ్యతలేని··· అధ్యక్షా····· అధ్యక్షా····

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్:- మీరు మాట్లాడినప్పుడు ఊరుకోవాలి· వారు మాట్లాడినప్పుడు అల్లరిచేయాలి· బాగాలేదు ఇది· వారికీ రైట్ ఉంది·

శ్రీ కె· బాపిరాజు:- అధ్యక్షా, ఆయనను··· నా జీవితంలో ఎవరినీ రెచ్చగొట్ట లేదు· రామారావుగారిలాగా రెచ్చగొట్టడం నాకు అలవాటులేదు· దయచేసి ఆవేశంతో, *** లేదు, అది లేదు, ఇది లేదు అన్నారు కాబట్టి ఆయనకు *** ఉందా అని తిరిగి నేను అనను· ఆయనలాగా కోర్టులలో నాకు ఎటువంటి కేసులు రాలేదు· స్ట్రివర్స్ పాస్‌చేయ లేదు· ఎడ్మినిస్ట్రేటివ్ మ్యాటర్స్‌ను హెడ్ ఆఫ్ కాన్‌స్టిట్యూషన్, ఈనాడు రాష్ట్ర పరిపాలనా బాధ్యత మాతే ఆయనను, ఆల్‌రడీ, సభాముఖంగా తమ ద్వారా కోరాను· హైకోర్టు

---

*** Expunged as ordered by the Chair.

ఫార్మర్ రిటైర్డు జడ్జి తీర్పును అనుసరించవలసిన బాధ్యత అక్షరాలా నా మీద ఉంది. కాకుండా 24 అప్లికేషన్స్‌లో ఏ ఒక్క అప్లికెంట్ అయినా సరే మీ ద్వారా...

(శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు మాట్లాడడానికి ప్రయత్నించసాగారు)

(ఇంటరప్షన్స్)

చంద్రబాబూ, నువ్వు మాట్లాడకయ్యా.. ***

(ఇంటరప్షన్స్)

(తెలుగుదేశం పార్టీకి చెందిన గౌరవ సభ్యుల నుండి తీవ్ర అభ్యంతరం)

శ్రీ కె. బాపిరాజు:- మంచిగా ఊరుకుంటే పిచ్చి పిచ్చిగా మాట్లాడుతున్నారు. మర్యాదకూ ఒక లిమిట్ ఉంది. ***

మిస్టర్ స్పీకర్:- ఇప్పుడు బాపిరాజుగారు మాట్లాడిన మాటలలో కొన్ని అన్ పార్లమెంటరీ పదాలున్నాయని చెబుతున్నాను. ఎవరయినా గానీ, అసభ్యకరంగా మాట్లాడితే అది రికార్డులోకి పోదు.

(ఇంటరప్షన్స్)

శ్రీ కె. బాపిరాజు:- నేను ఒప్పుకున్నాను నేను అన్నమాటలు వాస్తవం. వారేమి మాట్లాడారో నాకు...

(ఇంటరప్షన్స్)

అధ్యక్షా, ఈ యన్.టి. రామారావు, నేను కమర్షియల్ ట్యాక్సెస్ మినిస్టరుగా ఉండగా రూ. 20 లక్షలు ట్యాక్స్ సినిమాహాలుకు కట్టవలసి ఉందని సి.టి ఓ., నోటీసు ఇస్తే, సి టి.ఓ.చేత ఆపమని అడిగితే, నేను సి.టి.ఓ.ను అడగను, నాకు అలవాటులేదు. అప్లికేషన్ పెట్టండి, సాయం చేస్తాను అని ఆర్డర్ ఇచ్చాను వారి అబ్బాయి నా దగ్గరకు వస్తే చెప్పాను. సి.టి.ఓ.కు ఫోన్ చేయను. నేను ఇంటర్‌ఫియర్ కాను అది నా పాలసీ. కావాలంటే అప్లికేషన్ పెట్టుకోమని, ఎగ్జామిన్ చేస్తానని చెప్పి ఎగ్జామిన్ చేస్తే, కలక్టరు దాని మీద రికమండ్‌చేస్తే మళ్లీ ఇన్సూరెన్స్ వచ్చినప్పుడు కట్టుకోమన్నాను. ఎన్ని లక్షలు ఇచ్చారయ్యా?

(Repeated Interruptions)

***

*** Expunged as ordered by the Chair.

Mr. Speaker:- It is removed from the record.

(Repeated Interruptions)

10·10 మీరు కొద్దిగా ఆగితే చెప్పాలి· ఎట్లా చెప్పాలి? It will not go to the record. నేను ఇప్పుడే మాట్లాడతాను, కూర్చోండి· You are doing a wrong thing. నేను చెప్పినాను· ఆయనకు నేను ఏమి చెబుతానో వినండి·

(Repeated Interruptions)

నేను అదే చెబుతాను· Again I am saying I will tell the same. మీకు అర్థం అయితే అది ఏమి యాక్షనో చెబుతాను· రైట్· ఐ విల్ టెల్ యు·

(Repeated Interruptions)

Mr. Speaker:- The House is adjourned for half an hour.

(The House then adjourned at 10.12 A.M.)

సభ తిరిగి మధ్యాహ్నం 12·30 గం॥లకు సమావేశమైనది

(సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు)

**వివరణ నిమిత్తం కోరిన అంశం**

**ప్రభుత్వం కొత్తగా 12 డిస్టిలరీలు, 12 బ్రూవరీలకు మంజూరు చేసిన అనుమతిని నిలుపుదల ప్రకటన గురించి**

శ్రీ కె· బాపిరాజు:- అధ్యక్షా, సహజంగా ఎవరి మనస్సు బాధపెట్టకుండా ఇన్ని సంవత్సరాలు శాసనసభలోగానీ, బయటగానీ పది మందితో ప్రేమగా పోయే మనిషిని· ఇప్పుడు కొంతమంది హృదయాలను గాయపరచినట్లుగా నాకు నేను బాధపడ్తున్నాను· సభాముఖంగా నేను బాధపడ్తూ, తమరిని ఇంకో రకంగా భావించవద్దని మనవిచేస్తున్నాను·

శ్రీ ఎం· రఘుమారెడ్డి:- అధ్యక్షా, ఈ సభను ముందుకు హుందాగా నడప డానికి మా తోడ్పాటు ఉంటుందని మనవిచేస్తున్నాను·

రోడ్లు, భవనాలు శాఖా మంత్రి (శ్రీ జె·సి· దివాకరరెడ్డి):- అధ్యక్షా, ఇందాక సభలో జరిగిన సంఘటనలు చాలా విచారకరమయినటువంటివి· ఇకముందు అలాంటి సంఘటనలు జరగకుండా అందరూ మీతో సహకరించి, ఈ సభను హుందాగా జరపాలని మీద్వారా సభ్యులందరినీ కోరుకుంటున్నాను·

మిస్టర్ స్పీకర్:- నేను జరిగిన విషయాలను బాధాకరంగా భావిస్తూ, ఇంతకు ముందు జరిగిన విషయాలకు బాధ వ్యక్తపరుస్తున్నాను. ఒకరికి ఒకరు అన్న మాటలు రికార్డు నుంచి తొలగిస్తూ, ప్రివిలేజ్ మోషన్ ఇచ్చారు. దాని మీద మాట్లాడడానికి సమ్మతిస్తున్నాను. వారు మాట్లాడిన తరువాత పువ్వాడ నాగేశ్వరరావుగారు మాట్లాడతారు.

## ప్రకటన

### శాసనసభ్యులు శ్రీమతి కె. ప్రతిభా భారతి, శ్రీమతి పి. అరుణమ్మ, శ్రీమతి టి. సరస్వతమ్మల అరెస్టు, తిరిగి విడుదల గురించి

Mr. Speaker:- I am to announce to the House that Smt. K. Prathibha Bharathi, Smt. P. Arunamma and Smt. T. Saraswathamma at 11.00 A.M. on 15.2.1993 under Section 151 Cr. P.C. while they were staging dharna in connection with the anti-arrack agitation near Visweswaraiah Statue, Khairatabad, Hyderabad and they were released at 2.30 P.M. on the same day.

## వివరణ నిమిత్తం కోరిన అంశం

### ప్రభుత్వం కొత్తగా 12 డిస్టిలరీలు, 12 బ్రూవరీలకు మంజూరు చేసిన అనుమతిని నిలుపుదల చేసిన చర్చ గురించి

(అంతరాయం)

శ్రీ పి. నాగేశ్వరరావు:- అధ్యక్షా, నిన్న హౌస్‌లో బ్రెవరేజెస్, డిస్టిలరీస్‌కి పర్మిషన్ ఇచ్చిన పద్ధతి డిస్కస్ చేసిన తరువాత ముఖ్యమంత్రిగారు బయట ఇక్కడ ఒప్పుకోని అంశాన్ని మేమంతా అడిగాము విత్‌డ్రా చేయమని. మా కొలీగ్స్ కొంతమంది పెండింగ్ పెట్టమన్నారు. దో ఇట్ ఈజ్ నాట్ మై డిమాండ్. అదీ లేదు, ఇదీ లేదు, ఇక్కడి నుంచి వెళ్ళిపోయారు. తరువాత సాయంత్రం అది అబెయన్స్‌లో పెడుతున్నామని రేడియో వార్తల ద్వారా విన్నాము. ఇక్కడ హౌస్‌లో మాట్లాడిన అంశాల తరువాత, ఆ అంశం మీద ఇంకా అభిప్రాయాలు చెప్పాల్సినవి మిగిలి వుండగా, సభను కాన్ఫిడెన్స్‌లోకి తీసుకోకుండా బయట అనౌన్స్‌మెంట్ చేశారు. మేము ప్రివిలేజ్ మోషన్ కాదు, ఇంకొక మోషన్ ఇచ్చాము. కంటెమ్ట్ ఆఫ్ ది హౌస్ క్రిందకు వచ్చే అభిప్రాయంతో ఉన్నాము. ఎందుకంటే ఈ సభను అగౌరవపరచి, సభ నడుస్తూ ఉండగా బయట విధాన ప్రకటనలు చేసే పరిస్థితిమైత ప్రయాణము కాకూడదనే అభిప్రాయంతో ఇచ్చాము. దాని ఎడ్మిసిబిలిటీ మీద ఆలోచిస్తున్నాము. కాబట్టి 4, 5 నిముషాల సేపు పాయింట్స్ చెబుతాను. ఇది కంటెమ్ట్ మీద లేకపోతే ప్రివిలేజ్ మోషన్ మీద మీరు రూలింగ్ ఇచ్చే ముందు మా వాదనలు వినాలి. సో, ఇట్ ఈజ్ ఎ కంటెమ్ట్. ముఖ్యమంత్రిగారు నిన్న రిప్లయి చెబితే మేము బాధపడ్డాము. నాకు

ఆలస్యంగా తెలిసింది అన్నారు. If it is a correct thing what has been done by Hon'ble Bapiraju మీరు బాధపడవలసిన అవసరం ఏమిటంటే: మీకు బాధ పడవలసిన అవసరం లేదు. బాధపడ్డానని ముఖ్యమంత్రిగారు చెప్పిన దానిలో, if it is not something wrong లేకుండా ఉండి, ముఖ్యమంత్రిగారు బాధపడాల్సిన అవసరం లేదని భావిస్తున్నాను. అందుకని మీ బాధను వ్యక్తం చేయడంలో నాకు ఆలస్యంగా తెలిసిందని అనడంలో ఏదో తప్పు జరిగిందని మీరు బాధపడ్డారని ముఖ్యమంత్రిగారు, నేను భావిస్తున్నాము. ఇర్రెగ్యులర్‌గా జరిగిందని భావిస్తున్నాను. నేను చెప్పాను వెన్ ది మ్యాటర్ ఈజ్ డిస్కస్డ్, ఇన్ని లైసెన్స్‌లు ఒక్కసారి ఇవ్వడం పాలసీ మ్యాటర్‌గా ప్రభుత్వపరంగా ముఖ్యమంత్రి దగ్గర వెళ్లి ఉండాల్సింది. ఆయన పూర్తి బాధ్యత వహించి ఉంటే బాగుండేదని భావించిన వాళ్ళల్లో నేను ఒకణ్ణి. అందుకని ముఖ్యమంత్రిగారి మాటలవల్లనే బాపిరాజుగారు తొందరపడ్డారనే అంశం అర్థమవుతోంది. అందుకని ముఖ్యమంత్రిగారు బాధపడ్డారు, ఆలస్యంగా తెలిసింది, లేదా సరయిన సమయంలో తెలిస్తే ఇది జరగనిచ్చేవారు కాదనే అర్థం ఈ సభకు ఇచ్చినట్లు భావిస్తున్నాను. అందుకని ఇది ఏమయినా సరే, రూల్స్‌కి, పాలసీకి వ్యతిరేకంగా జరిగిన అంశంగా భావించి ముఖ్యమంత్రిగారు బాపిరాజు గారిని రాజీనామా అడిగితే బాగుండేది. ఇప్పుడు సమస్య మరింత జటిలమయింది. బాపిరాజు గారి గురించి నాకు బాగా తెలుసు. కానీ ఎందుకు ఆయన సంతకం చేశారో నాకు తెలియదు. What forces have driven you to sign it. You have to answer that. The whole Government is under cloud. Because of the C.M's remarks something has gone wrong. ఓపెన్‌గా చెప్పక పోయినా నాకు తెలుసు. ఆలస్యంగా తెలిసినందున బాధపడ్డానని చెప్పడం ద్వారా బాధపడాల్సిన అవసరం లేదని, దే హావ్ టు వోన్ ది రెస్పాన్సిబిలిటీ. జీ.వో.లు ఎబెయెన్స్‌లో పెట్టడం మా కోర్కె కాదు. జుడీషియల్‌గా కమిటీ, జడ్జి వేసిన తరువాత ఆటోమాటిక్‌గా ఎబెయెన్స్‌లోకి పోతాయి. మా డిమాండ్ అది కాదు. మొత్తం జీ.వో.లు విత్‌డ్రా చేయాలని. ఒకసారి మంత్రిమీద, మంత్రిగారి ప్రవర్తన మీద జ్యుడీషియల్ విచారణకి మీరు ఆర్డర్ చేసిన తరువాత మన స్నేహితుడయినా ఆయన మంత్రి పదవిలో కొనసాగడం న్యాయం కాదు. ఆయన అంతగా పౌరుషంతో మాట్లాడారు. నాకు అప్పుడప్పుడు బాధ కలుగుతుంది. అంశాన్ని లేవనెత్తను. ఎందుకంటే వారే చెప్పారు కాబట్టి. బాపిరాజుగారి గురించి నేను ఊహించేది ఏమంటే, మీకు మళ్ళీ మంచి రోజులు వస్తే, రావలసివస్తే పదవులు వస్తూ వుంటాయి. మీకు మీరు పదవికి రాజీనామా చేస్తే మంచిదని – with all respects,

12.40 మ. as a friend I am suggesting. ముఖ్యమంత్రిగారైనా సరే ఆయన రాజీనామా తీసుకొని ఉండవలసినది. లేకపోతే మీరు బాధపడవలసిన అవసరం లేదు. మీ కొలీగ్స్‌ని మీరు బలపరచాలి. నాకు లేటుగా తెలిసిందనే చెప్పడానికి రీజన్ లేదనే అభిప్రాయంతో నేను ఉన్నాను సార్. ఇట్ ఈజ్ సంతింగ్ ఫిషీ సార్. ఇప్పుడు చీఫ్ మినిస్టర్‌గారు బాధపడుతున్నారు, ఒకళ్లే అంత ధైర్యం చేస్తారా అని ఎందుకో అనుమానంగా ఉంది. సమ్ ఫోర్సెస్ మస్ట్ హావ్ డ్రివెన్ హిమ్, అధికారులా? మీ కొలీగ్స్? ఇంకా ఎక్స్‌ట్రా కాన్స్టిట్యూషనల్ అథారిటీస్ ఉన్నాయా? నో బడీ నోస్ దట్ ఈజ్ వై మీ జుడీషియల్ ఎంక్వయిరీ

కంటే ఆ ఫైల్స్ స్పీకర్‌గారి దగ్గర పెట్టించి మేము చూడడానికి అవకాశం కల్పించమని, హౌస్ కమిటీ వేయడం ద్వారా మీరు ఫ్లోయింగ్ కలర్స్‌తో బయటకు రాదలచుకొన్నా సరే మార్గం ఇది ఒక్కటే తప్ప, మరొక మార్గం లేదు. ఇక్కడ 294 మంది సభ్యులు కాన్ఫిడెన్స్ లేకుండా ఎక్కడో బైట మాకు అధికారం ఉంటే ఉంది, మీకు అధికారం ఉంది, ఐ అగ్రీ, మీకు ప్రజలు అధికారం ఇచ్చారు, మంచి చేస్తారో, చెడు చేస్తారో, మంచి చేయమని మా కోరిక. మీకు అధికారం ఉంది కాబట్టి ఎన్ని లైసెన్సులు అయినా ఇస్తామంటే I have got my own doubt. ప్రజలకు చెప్పకొంటాము తప్ప మెమ్ముల్లను అపు చేస్తామన్న అభిప్రాయంతో కాదు, అనుభవం కలిగిన ముఖ్యమంత్రిగారు వచ్చారు. చాలా దీర్ఘకాలిక రాజకీయ జీవితం ఉంది కాబట్టి వారు స్పందిస్తారు అన్న అభిప్రాయంతో అడిగాము తప్ప, నిన్న కూడా, ఎవరి మీద కోప తాపాలతో కాదు. రాష్ట్ర ప్రజలు చూస్తున్నారు and everybody is expecting..... బాపిరాజుగారు ఒప్పకున్నారు. ఇట్ ఈజ్ ఆల్‌సో ఏ గుడ్ థింగ్. ఎందుకంటే, చేసే చేయలేదనే దాని కంటే, బాపిరాజుగారు అనుభవించాలి ప్రాయశ్చిత్తం దాని మంచితనం భావనలు బయటపడతాయని నేను విశ్వాసంతో ఉన్నాను. ఎందుకంటే వాట్ ఎవర్ ఇట్ ఈజ్ నా ఆర్గ్యుమెంట్ వారిని కన్విన్స్ చేస్తాయా, చేయవా అనే సమస్య కాకుండా - There is a breach of privilege involved in this. Contempt of the House is there, because something has been announced by the Chief Minister behind our back. మా మోషన్ అనౌన్స్ చేస్తే ఇంకా తరువాత అంశాలు డిస్కస్ చేయడానికి అవకాశం ఉంటుంది అని భావిస్తున్నాను చీఫ్ మినిస్టర్‌గారికి విజ్ఞప్తి చేసేది, ఎందుకంటే, నాలుగు నెలలు అయినా ఇంకా కాలేదు చట్టప్రకారంగా ఇంకా ఎన్నికలు జరగలేదు, వారు పాల్గొనాలి. విధానపరమైన ఒక మేజర్ నిర్ణయం ఈరోజు రాష్ట్ర ప్రజల ముందు చర్చనీయాంశంగా ఉంది, ప్రతి ఒక్కరూ వాళ్ళ యొక్క సిన్సియారిటీని ప్రశ్నించే పరిస్థితి కూడా ఉన్నది. నేను మరీ మరీ విజ్ఞప్తి చేస్తున్నాను ప్రిస్టేజీకి తావు లేదు రెగ్యులర్‌గా ఉంటే, రెగ్యులర్‌గా ఇచ్చుకోవలసిన అవసరం ఉంటే ఇచ్చుకోండి. ఫ్లయింగ్ కలర్స్‌తో వారు బయటకు వస్తే మళ్ళీ మంత్రిగా తీసుకోవచ్చు. నెల రోజులలో చేయండి. రెండు నెలల్లో చేయండి ఇది ఇంతటితో సుఖాంతం కావాలంటే మేము కోరిన కోరికలు అత్యంత న్యాయమైనవి అని భావిస్తున్నాను. ఈ మోషన్‌ను అలో చేయాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- అధ్యక్షా, మేము కూడా బ్రీచ్ ఆఫ్ ప్రివిలేజ్ అదే విధంగా కంటెంప్ట్ నోట్ ఇచ్చాము. నిన్న సి.ఎం. గారు హౌస్‌లో ఉన్నారు. జుడీషియల్ ఎంక్వయిరీ ఆర్డర్ చేయడం జరిగింది, అదేవిధంగా చేసినప్పుడు గౌరవ సభ్యులు శ్రీ విద్యాసాగర్‌రావుగారు క్లియర్‌గా కనీసం అటేయన్స్‌లో పెట్టమని ఆయన అడగడం జరిగింది. అప్పుడు కూడా ముఖ్యమంత్రి సమాధానం చెప్పకుండా వెళ్ళిపోయి నిన్న సాయంత్రం పేపరులో ఒక ప్రెస్ రిలీజ్ చేశారు, అది టి.వి.లో, పేపర్లలో, వార్తలలో వచ్చింది. దానిపైన ఒక నిర్ణయం తీసుకొని పాలసీ డెసిషన్ ఇంతకు ముందు శ్రీ సమరసింహారెడ్డి చెప్పారు ఏదో అడ్మినిస్ట్రేటివ్ డెసిషన్ అని, నిన్న హౌస్‌లో డిస్కషన్ జరిగింది- హౌస్‌లో

డిస్కషన్ జరిగిన తరువాత ఆ మాటర్ పెండింగ్‌లో ఉన్నప్పుడు వారు అడ్మినిస్ట్రేటివ్ డెసిషన్ తీసుకోవడానికి వీలులేదు. అదీ కాకుండా ఈ రోజు ప్రభుత్వం అసెంబ్లీనే రెస్పెక్ట్ చేయలేని పరిస్థితి ఉంటే, రేపు ఈ హౌస్ ఏవిధంగా రన్ ఔతుంది, మీరు ఒకసారి ఆలోచించవలసి నదిగా నేను కోరుతున్నాను. దానిపైన డెసిషన్ తీసుకోవాలని కోరుతున్నాను. అదేవిధంగా అధ్యక్షా, నిన్న సభలో మంత్రి బాపిరాజుగారు చెప్పారు, 12 డిస్టిలరీలకు, 12 బ్రూవరేజి లకు నేను ఇచ్చిన మాట వాస్తవమే అని ఆయన ఒప్పుకోవడం జరిగింది. ఈరోజు ఒప్పు కొన్న తరువాత కూడా ఆయన పదవిలో కొనసాగడానికి ఏమాత్రం నైతిక హక్కు లేదు అని మీకు తెలియజేస్తున్నాను. అంతేకాకుండా ఆయన మాట్లాడినప్పుడు నాకు తెలిసో తెలి యకనో, అవగాహన ఉండో లేకనో నేను ఈ డెసిషన్ తీసుకొన్నాను అని ఆయన చెప్పారు. అంతే కాకుండా నేను లిబరల్ మనిషిని కాబట్టి, నేను లిబరల్‌గా డెసిషన్ తీసుకున్నాను అన్నారు. ఇంతకు ముందు ఈ హౌస్‌లో రెండు మూడు డెసిషన్స్ తీసుకొంటే జి.ఓ.లు కాన్సిల్ చేయించాము. గతములో ఎక్సైజ్ రాయితీలు రెట్రాస్పెక్టివ్ ఎఫెక్ట్‌తో సుమారు 175 కోట్ల రూపాయలు ఆ రోజు రాయితీ ఇవ్వడం జరిగింది కమర్షియల్ టాక్స్‌లో సేల్స్ టాక్స్ మీద జి.ఓ.లను కాన్సిల్ చేయించాము. అంతకు ముందు సిమెంటు ఫ్యాక్టరీల మీద.....

శ్రీ కె. రోశయ్య:– పాయింట్ ఆఫ్ క్లారిఫికేషన్ ఇది యాక్చువల్ ప్రివిలేజ్ మోషన్ ఇచ్చారు. కంటెంట్ ఆఫ్ ది హౌస్ ఇచ్చారు. దానికి పరిమితంగా మాట్లాడాలి ప్రివిలేజ్ మోషన్‌ని ప్రక్కకు పెట్టి. జనరల్ ఉపన్యాసాలు, ఆ జి.ఓ.లు అవి, ఇవి వస్తే కాంప్లికేటెడ్ ఔతుంది. యాక్చువల్‌గా మనము నడుపుకునే పద్ధతిలో మనమందరము కూడా అంగీ కారానికి వచ్చిన పద్ధతి ఏమిటంటే, ప్రివిలేజ్ మోషన్ మీద మాట్లాడతాం అన్నారు. దానిని డీవియేట్ కావద్దు. డీవియేట్ కాకుండా చూడవలసినదిగా తమరిని అడుగుతున్నాను.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– నేను ముందే చెప్పాను, మీకు మరియు లీడర్ ఆఫ్ ది హౌస్‌కి ఈ రోజు ఎక్కడా డీవియేట్ కావడం లేదు. నేను అక్కడ ప్రివిలేజ్ మోషన్ మీద మాట్లాడతాను అని చెప్పిన మాట వాస్తవం కాదు.

శ్రీ కె. రోశయ్య:– ప్రివిలేజ్ మోషన్ మీద మాట్లాడతాను అనే మాట చెప్పలేదంటే, ఇక మీరు చెప్పాలి, వాళ్ళు చెప్పాలి. మాట్లాడ గల్గింది ఏమీ లేదు. అధ్యక్షా, ప్రివిలేజ్ మోషన్ మీద మాట్లాడేటప్పుడు మేము ఇదిగో ఈ పద్ధతిలో ఇట్లాగు అని చెప్పకుండా డెమా క్రటిక్ పద్ధతిలో అన్నారు. ఐ వాంట్ ఎ రూలింగ్ ఫ్రం యు. ప్రివిలేజ్ మోషన్ మీద మీ డెసిషన్‌వల్ల నాకు అవకాశం ఉంటుంది. తమరు అనుమతి ఇస్తున్నారా? I want a ruling from you. ఎందుకంటే, Can any Member of this House make a general speech, make a general reference to any other incident. I want a ruling from you.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- నేను దాని గురించే మాట్లాడుతున్నాను. నేను లిబరల్ మనిషిని కానని.....

Sri K. Rosaiah:- I want a ruling from you. సేల్స్ టాక్స్ కన్సెషన్ అన్నారు. ఇంకా ఏమి మాట్లాడుతాడో నాకు తెలీదు. ఇవన్నీ మాట్లాడడానికి దీనిలో అవకాశం ఉంటుందా?

మిస్టర్ స్పీకర్:- లెట్ మీ టెల్ ఫస్ట్. ఎప్పుడైనా ప్రివిలేజ్ మీద అనవాయితే కానీ... ఐ అప్పీల్ టు ఆల్ ది మెంబర్స్... ప్రివిలేజ్ మోషన్ మీద మాట్లాడండి. అది కాకుండా వేరే దాని మీద మాట్లాడడం భావ్యం కాదు. ప్రివిలేజ్ మోషన్ తప్ప వేరేది నేను అలో చేయను.

Sri D.K. Samarasimha Reddy:- Point of Order, Sir.

Mr. Speaker:- I said there cannot be any point of order.

Sri D.K. Samarasimha Reddy:- I am not questioning your ruling Sir. Under the rule a privilege motion has to be taken up in a manner which is made clear under the rules. You cannot deviate from the rules. My point of order is very simple.

Sri Ch.Vidyasagar Rao:- You have already given a ruling. You have allowed the discussion because he is questioning. Where we are going to land?

మిస్టర్ స్పీకర్:- పరిధిని దాటిపోకుండా మాట్లాడితే బాగుంటుంది. అలా అని నేను రూలింగు యిచ్చాను. మీరు రూల్స్ ప్రకారమే పోవాలి.

Sri Ch. Vidyasagar Rao:- I request the Hon'ble Speaker to give a comprehensive ruling.

మిస్టర్ స్పీకర్:- నేను నాకున్న అధికారాల పరిధిలో మీకు మాట్లాడడానికి అవకాశం యిచ్చాను. మీరు పరిధి దాటకుండా మాట్లాడాలి.

Sri D.K. Samarasimha Reddy:- Sir, there is a method, which is prescribed under the Rules. I would like to invite your attention to Rule 151 of our business rules.

Mr. Speaker:- I have seen it.

Sri D.K. Samarasimha Reddy:- Rule 151 of RULES OF PROCEDURE AND CONDUCT OF BUSINESS IN THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY reads as--

"(1) The Speaker, if he gives consent under rule 148 and holds that the matter proposed to be discussed is in order,

shall after the questions and before the list of business is entered upon, call the member concerned, who shall rise in his place and, while asking for leave to raise the question of privilege, make a short statement relevant thereto:

PROVIDED that where the Speaker has refused his consent under rule 148 or is of opinion that the matter proposed to be discussed is not in order, he may, if he thinks it necessary, read the notice of question of privilege and state that he refuses consent or holds that the notice of question of privilege is not in order." What I am trying to convince you is if you want to give your consent or if you want to refuse the consent, first we would like to have your ruling whether this is being allowed or rejected. Once you have given permission, there is no question of rejecting it. That is how, I interprete it.

మిస్టర్ స్పీకర్:- చంద్రబాబునాయుడుగారూ మీకు అవకాశం యిస్తున్నాను· మీరు పరిధి దాటకుండా మాట్లాడండి·

శ్రీ ఎన్· చంద్రబాబునాయుడు:- అధ్యక్షా, ఇప్పుడు ఇష్యూ కాంప్లికేటెడ్‌గా తయారైంది· వాళ్ళు చెప్పిన దాని ప్రకారం, వాళ్ళు ఒప్పుకున్న మీదటే ఈ ప్రివిలేజ్ మోషన్ మీ ద్వారా సభా దృష్టికి తెస్తున్నాను· బిజినెస్ రూల్స్ చూసినట్లయితే అందులో క్లియర్‌గా వున్నాయి· రూల్ 32 సబ్ క్లాజ్ 4 సెక్రటేరియట్ రూల్స్ ప్రకారం·····

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:- చంద్రబాబునాయుడుగారూ యిది మాట్లాడడానికి రీజన్ చెప్పండి· మీరు పరిధి దాటి మాట్లాడుతున్నారు· మీరు దీని మీద యిచ్చిన నోటీసు వుంది· అసెంబ్లీ రూల్స్ ప్రకారం చెప్పండి·

Sri N. Chandrababu Naidu:- Under Sub-Rule 4 of Rule 32 fo Secretariat Rules clearly says that cases relating to question of policy and cases of administrative importance, not already covered by the II Schedule, (2) Case No. 5 and cases which affected or likely to affect any other.....

(Interruptions)

అధ్యక్షా, నేను వాస్తవాలు చెపుతున్నాను· నేను ఓరల్‌గా చెపితే నేను చేసినవంటారు· యివి నేను క్రియేట్ చేసినవికాదు·

మిస్టర్ స్పీకర్:- మన అసెంబ్లీ రూల్స్ ఒక పుస్తకం వుంది· దానిని బట్టి నేను చెప్పేది వినండి· యిది ప్రివిలేజ్ ఎట్లా అయింది? దీనికి దానికి పొసగదు· నేను అసెంబ్లీ రూల్స్ చూస్తాను· సెక్రటేరియట్ రూల్స్ అవసరం లేదు·

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- అధ్యక్షా, అసలు బిజినెస్ రూల్స్ ప్రకారం ఈ ఫైలు ముఖ్యమంత్రిగారికి పోయి వుండాలి.

మిస్టర్ స్పీకర్:- ఏ రూల్స్ ప్రకారం? సెక్రటేరియట్ రూల్స్ యిక్కడ లేవు.

శ్రీ కె. రోశయ్య:- ఎందుకు భయపడాలి? భయపడతారు? మీరు ప్రివిలేజ్ మోషన్ గూర్చి మాట్లాడాలి. వేరే విధంగా మాట్లాడకూడదు. అందుకు యిది సమయం కాదు. యింకో అవకాశం తీసుకున్నప్పుడు అప్పుడు మీరు చెప్పండి. నాగేశ్వరరావుగారు మాట్లాడి నట్లు మాట్లాడండి.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- నాగేశ్వరరావుగారు మాట్లాడినట్లే మాట్లాడు తున్నాను. నేను డీవియేట్ కావడం లేదు. టి.డి.పి. సభ్యులు ఎలా మాట్లాడాలో చెప్పండి, మేము అలా మాట్లాడతాము.

మిస్టర్ స్పీకర్:- మీరు పరిధి దాటిపోకుండా మాట్లాడండి. వట్టిగా ఏదో హడావిడి చేసి మీరు మాట్లాడడం కాదు. మీరు స్పెసిఫిక్‌గా అది ప్రివిలేజ్ మోషన్ ఎందుక్కైందో చెప్పండి. రూలింగు యిచ్చిన విధంగానే చెప్పండి.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- అధ్యక్షా, ఈ ఫైలు ముఖ్యమంత్రిగారికి పోయే వుంటుంది. ఇది మేజర్ పాలసీ డెసిషన్. అలా ఆయన దృష్టికి పోకుండా మంత్రిగారు డెసిషన్ తీసుకున్నారు. ఆలస్యంగా నాకు ఈ విషయం తెలిసిందని ముఖ్యమంత్రిగారు అన్నారు. అయితే తెలిసిన తరువాత ఏమి యాక్షన్ తీసుకున్నారు? అదీ యిప్పుడు మన ముందున్న సమస్య.

(అంతరాయం)

శ్రీ కె. రోశయ్య:- ప్రివిలేజ్ మోషన్ మాకు కూడా తెలుస్తుంది. కాపీ వుందా? లేదా? మళ్లీ బిజినెస్ మూవ్‌మెంట్ ఆఫ్ ది ఫైల్. మేమందరం అర్థం చేసుకున్నాము. తరువాత నిన్న ముఖ్యమంత్రిగారు యిక్కడ న్యాయం చేయలేనేమోనని యిక్కడ ఆపివేస్తూ ఆర్డరు చేస్తూ, బయటకి వెళ్లిన తరువాత వారు దాని మీద ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకుని నిర్ణయం తెలిపారు. వారు అపోజిషను వారు ఆపర్చ్యునిటీ తీసుకుని గవర్నమెంటు మీద డిమాండ్సు గూర్చి మాట్లాడమనండి. మీకు ఏదో నాలెడ్జి వుంది కదాని ఏదో ఒకటి మాట్లాడవచ్చు.

మిస్టర్ స్పీకర్:- ఐ విల్ ఎగైన్ అపీల్ టు ది మెంబర్స్, ప్రివిలేజి మోషన్ పరిధి దాటి మాట్లాడకండి.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- అధ్యక్షా, నాగేశ్వరరావు ఏవిధంగా మాట్లాడారో అదేవిధంగా మాట్లాడమని అంటున్నారు. నేను కూడా తు.చ. తప్పకుండా అవిధంగానే

మాట్లాడతాను. దయచేసి అర్థం చేసుకోండి, మీరు చెప్పిన మాటే కదా, ముఖ్యమంత్రి గారికి పోవలసిన ఫైలు పోకుండా ఈ హౌస్‌లో ఈ విషయం...... ఎందుకు భయ పడడం.....

మిస్టర్ స్పీకర్:- స్టేట్‌మెంటు మేడ్ ఔటుసైడ్ ఆర్ ఇన్‌సైడ్ ది హౌస్ ఎట్లా ప్రివి లేజ్ అయిందో చెప్పండి.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- అధ్యక్షా, ఎందుకంటే ఈ విషయం మీద ఈ హౌస్‌లో వచ్చినప్పుడు మేము కొన్ని డిమాండ్స్ చేశాము. ఒకటి ఇమీడియట్‌గా మంత్రి గారిని డిస్‌మిస్ చేయమని, రెండు ఏవి అయితే జి.ఓ.లు ఇష్యూ చేశారో..... లెటర్ ఆఫ్ ఇంటెంటు కూడా వినండి సర్.....

మిస్టర్ స్పీకర్:- పరిధి దాటి మీకు చెప్పవలసిన అవసరం లేదు.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- అధ్యక్షా, ఏ పరిస్థితిలో బ్రీచ్ ఆఫ్ ప్రివిలేజి ఇచ్చామో చెప్పాము కదా! నిన్న 4, 5 డిమాండ్స్ చేశాము. ప్రభుత్వం కొన్ని ఎనౌన్స్ చేసింది. ఇట్ ఈజ్ క్లియర్ బ్రీచ్ ఆఫ్ ప్రివిలేజ్. ఆ విషయాలు చెబుతున్నాను (1) ఏవైతే లెటర్ ఆఫ్ ఇంటెంటు 12 ఉన్నాయో, అవి అన్నీ కూడా క్యాన్సిల్ చేయమని చెప్పాము. (2) మంత్రి ఎవరైతే రెస్పాన్సిబుల్‌గా ఉన్నారో ఆయన తక్షణమే రాజీనామా చేయాలని, (3) రాజీనామా చేయకపోతే ముఖ్యమంత్రిగారు డిస్‌మిస్ చేయాలి. (4) ఈ వ్యవహారంలో నిన్నే చెప్పాము హోమ్ మంత్రి డా. ఎం.వి. మైసూరారెడ్డిగారి సోదరునకు ఒక లైసెన్సు ఇచ్చినట్లు ఉన్నది, మంత్రి రోశయ్యగారి యొక్క ఇన్‌ఫ్లూయన్సుతో 3, 4 ఇప్పించినారు. ఇవి అన్నీ వాస్తవాలు బయటకు రావలసిన అవసరం ఉంది.

Sri K. Rosaiah:- Is it pertaining to privilege motion?

మిస్టర్ స్పీకర్:- అందరూ ఒప్పుకొన్నది చెప్పా-

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా, నేను చెబుతున్నాను రామారావుగారికి తెలిసిన వాళ్ళు 50 మంది ఉన్నారు అందులో, ఆయన బాధ్యత వహిస్తారా? ప్రివిలేజ్ మోషన్‌కు పరిమి తంగా మాట్లాడండి, మరల ఆరోపణలు చేయడం మొదలు పెడితే ఇది ఎక్కడికి పోతుందో ఆలోచించండి. ఇది పద్ధతా? నిబంధనల ప్రకారం నడుచుకొనేది పద్ధతి.

Mr. Speaker:- That does not come under privilege. I have given my ruling. Nothing will go on record if it is other than privilege motion. ఇప్పటికి ప్రివిలేజ్ మోషన్ గురించి చెప్పకండి, చెప్పి నప్పుడు ఎవరైనా చెప్పండి ఆ పరిధి దాటి పోవద్దు.

Minister for Law and Courts (Sri A. Dharma Rao):- Sir, Irrelevant matters should be expunged. When consistently, the Chair is defied, the only remedy is expunging the matter.

మిస్టర్ స్పీకర్:- నేను విన్న తరువాత కదా, మీరు నన్ను విననిస్తే నేను అదే పని చేస్తాను.

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా, మీ దృష్టిలో ఇర్రెలవెంట్ ఏది అనుకొంటే దానిని - నేను మాట్లాడినా, వారు మాట్లాడినా దానిని రికార్డు నుంచి తొలగించండి. మీ దృష్టిలో ఏది అయితే కాదు అనుకొంటారో -

మిస్టర్ స్పీకర్:- నేను ఒకటి చెబుతున్నాను. మీరు ఇచ్చిన ప్రివిలేజ్ మోషన్, If you do not have the copy of privilege motion. I have to circulate it to the Members.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- అధ్యక్షా, మేము నిన్న అడిగిన డిమాండ్స్ బయట కన్సిడర్ చేశారు. ఆ పరిస్థితులలో, మేము బ్రీచ్ ఆఫ్ ప్రివిలేజ్ చెబుతున్నాము. ఈ రోజు బ్రీవరీస్ 12, డిస్టిలరీస్ 12 ఇచ్చారో వాళ్ళ పేర్లు అన్నీ మాకు తెలియాలి. అందులో ఎవరెవరి ఇన్‌వాల్వ్‌మెంటు ఉందో అవి అన్నీ బయటకు వస్తాయి అని మీకు తెలియచేస్తున్నాను. 4-5 డిమాండ్లు నిన్న అడిగింది. ఆ ఫైల్లో ఎన్నో అవకతవకలు జరిగాయి. ముఖ్యమంత్రిగారికి రావలసిన ఫైలు ఆయనకు రాకుండా.....

మిస్టర్ స్పీకర్:- అది ప్రివిలేజి ఎట్లా అయిందో చెప్పండి. మోర్ దాన్ ప్రివిలేజ్ వచ్చింది కూడా రికార్డులోకి పోదు.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- అధ్యక్షా, మేము అడిగినవి అన్నీ బయట కన్సిడర్ చేశారు అని చెబుతున్నాను. అందువల్ల ప్రివిలేజి మోషన్ ఇచ్చాం. మేము ఒక్క సెంటిన్స్ కూడా డీవియేట్ కావడం లేదు. ఏమాత్రం కూడా డీవియేట్ కావడం లేదు.

మిస్టర్ స్పీకర్:- మీకు కోపం వచ్చినా ఏమి వచ్చినా.....

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- అధ్యక్షా, ***

Mr. Speaker:- It will not go on record.

***Expunged as ordered by the Chair.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- అధ్యక్షా, ఎందుకు పోదు?

మిస్టర్ స్పీకర్:- ప్రివిలేజి ఎందుకు కాదో చెప్పండి. ఈ సబ్జక్టు మీరు కాని వ్వడంలేదు.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- అధ్యక్షా, మేము నిన్న చెప్పాము. ***

Mr. Speaker:- It does not go on record. ప్రివిలేజి మోషన్ పరిధి దాటితే రికార్డులోకి పోదు అని చెప్పినాను నేను.

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా, శాసనసభా కార్యక్రమాలు నడుపుకొనేదానికి ఈ పద్ధతి దోహదం ఇస్తుందా? దయచేసి ఆలోచించండి. లోపల మాట్లాడుకొన్నాము. ఎన్నో గంటలు చర్చ చేసుకొన్నాము. ఇప్పుడు జరుగుతున్నది ఏమిటి. ఈ రకమైన ధోరణి శాసన సభా కార్యక్రమాలు సాఫీగా కొనసాగడానికి ఏమాత్రం దోహదం చేస్తుంది తమరు నిర్ణ యించాలి.

మిస్టర్ స్పీకర్:- నాకు మీరు చెప్పింది ఒకటి, ప్రివిలేజ్ మోషన్ పరిధి దాటితే దానిని ఎలౌ చేయకు అని వెంటనే దానిని ఎక్స్‌పంజ్ చేసి, దానిని ఎక్స్‌పంజ్ చేసే ఆ సమయం కూడా మీరు ఇవ్వకుండా నేను ఏమి చేయాలి. ఐ నో ఎలా చేయాలో?

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా, మీ మాట మేము వినకపోతే మమ్ములను కూర్చో బెట్టే హక్కు కూడా ఛైర్‌కు ఉంటుంది. మీరు నాకు ఏదో సలహా ఇస్తారు. నేను విన కుంటే, పదే పదే డిస్టర్బ్ చేస్తూ ఉంటే తమరు అలాగే కొనసాగిస్తూ ఉంటే ఎట్లా?

మిస్టర్ స్పీకర్:- నేను మళ్ళీ చెబుతున్నాను. ఆ ఫైలు ప్రివిలేజ్‌కి సంబంధం లేదు. ఔటుసైడు ఇన్‌సైడు మాటలకు ప్రివిలేజ్ ఎట్లా అవుతుందని. రూల్సుకు సంబంధించినంత వరకు అసెంబ్లీ రూల్సు ప్రకారం మాట్లాడాలి. చెప్పిన తరువాత నేను ఎక్స్‌పంజ్ చేస్తే,, దానికి బాధపడకండి. చెప్పినా మళ్ళా మాట్లాడితే..... రాజుగారు మీకు తెలియకుంటే నోటీసు ఒకసారి చదివి చూడండి.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- అధ్యక్షా, ఆ ఫైలు మీ దగ్గర పెట్టమనండి. ఆ ఫైల్లో అవకతవకలు జరిగాయో అని అన్నీ ఎంక్వైరీ చేయవలసిన అవసరం ఉంది. అవి అన్నీ మాకు చూపించమని నాలుగు డిమాండ్సు అడిగాము.

మిస్టర్ స్పీకర్:- ఇట్ విల్ నాట్ కం ప్రివిలేజ్ అని నేను చెప్పాను. మీరు ఇద్దరూ మాట్లాడింది ప్రివిలేజ్ కూడా ఇబ్బంది అవుతుంది.

***Expunged as ordered by the Chair.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు – అధ్యక్షా, ఇక్కడ హౌస్‌లో చెప్పకుండా బయటకుపోయి డిమాండ్సు అన్నీ కన్సిడర్ చేశారు అని చెప్పి, ఒక్క డిమాండు మాత్రమే.....

మిస్టర్ స్పీకర్:– పత్రికల్లోకి పోదు ఇది రికార్డుల్లోకి పోదు అని చెప్పినాను. మీకు వినవలసి వస్తూలేదు, నాకు చెప్పవలసి వస్తూలేదు.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– అధ్యక్షా, నేను ఏమి మాట్లాడానో చెప్పండి.

మిస్టర్ స్పీకర్:– మీకు బిజినెస్ కావాలని ఉంటేనేమే బాగుంటుంది. నేను ఎలా వేయడంలేదు.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు.– అధ్యక్షా, మేము హౌస్‌లో 4 డిమాండ్సు గురించి అడిగితే సమాధానము చెప్పకుండా గవర్నమెంటు మాత్రం బయటకు వెళ్ళి ఏది అయితే ఈ ఆర్డర్సు ఉన్నాయో దీనిని అబెయెన్సులో పెడతామని చెప్పడం జరిగింది. ఇది క్లియర్‌గా బ్రీచ్ ఆఫ్ ప్రివిలేజ్. కంటెంప్టు ఆఫ్ ది హౌస్ కాబట్టి ఇమ్మీడియేట్‌గా యాక్షన్ తీసుకోవలసిందని మీ ద్వారా డిమాండు చేస్తున్నాను. మంత్రిగారిని డిస్మిస్ చేయాలి. జి.ఓ.లు మీ ముందర పెట్టాలి. ఇవి అన్నీ చేయవలసిందిగా మీ ద్వారా డిమాండు చేస్తున్నాను.

Mr. Speaker:- Other than the privilege motion, nothing will go on record. ప్రివిలేజి పరిధి దాటి మాట్లాడితే అది రికార్డులోకి పోదు. మళ్ళీ మళ్ళీ చెబుతున్నాను.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:– అధ్యక్షా, సభా హక్కులకు భంగం జరిగిందనే తీర్మానం మీద సంతకం పెట్టిన వారిలో నేను ఒకడిని. నిన్న చర్చ జరిగింది. 12 డిస్టిలరీస్‌కు, 12 బ్రీవరీస్‌కు లైసెన్సు యివ్వడం జరిగింది. ఇంత అవసరం లేకపోయినా ఇంత పెద్ద ఎత్తున యివ్వవలసిన అవసరం ఎందుకు వచ్చిందో... అధ్యక్షా, తమరు వినాలి. 1.10 మ.

(ఇంటరప్షన్స్)

రోశయ్యగారు, మాకు మాట్లాడే హక్కులేదా? ఇదేమి అన్యాయం, నాకర్థం కావడం లేదు. నేను సూటిగా అడుగదలచుకున్నాను, ఎక్కువ వివరాల్లోకి పోను. ఎందుకంటే, ఎక్కువ బిజినెస్ ఉంది. నిన్న మంత్రి బాపిరాజుగారు, తమ సమాధానములోనే చాలా స్పష్టంగా ఎందుకు ఇచ్చారో, ఏ సమస్య పురికొల్పిందో వివరాలన్నీ చెప్పారు. ఇచ్చిన మాట వాస్తవం అని ఒప్పుకున్నారు. అదొకటి. రెండవది, ముఖ్యమంత్రిగారు తరువాత స్పందించి, దీనిలో నేను బాధపడ్డాను అని చెప్పారు.

(ఇంటరప్షన్స్)

మీకు రూల్సు తెలియవు, నా హక్కుకు ఎట్లా భంగం జరిగిందో చెప్పదలచుకున్నాను. అది చెప్పనీయండి, మీకు వినడానికి ఓపికలేదంటే ఏమి చేయాలి? మీకు ఏమి సహనం లేదని చెప్పవలసివస్తుంది. అందరు మాట్లాడుతున్నారు. నా హక్కుకు ఎలా భంగం జరిగిందో చెబుతాను.

అధ్యక్షా, నిన్న తమ ద్వారా మనవిచేశాను. దీనికి సంబంధించినంతవరకు, మంత్రిగారు తమకు తాను, నైతిక బాధ్యతవహించి రాజీనామా యిచ్చి ఉంటే బాగుండేది. నిన్న చెప్పాను ఇవాళ చెబుతున్నాను. లేకపోతే ముఖ్యమంత్రిగారు ఆయనను తొలగించాలి. ఇందులో ఏ రకమ్మైనటువంటి ఎవరి బాద్యత ఎంత ఉందనేది తెలుసుకునే హక్కు శాసన సభ్యుడిగా నాకు ఉంది. ఈ జి.ఓ. వచ్చింది. అది యధార్థం. గజం మిథ్యా, పలాయనం మిథ్య అన్నట్లు కాదు. జి.ఓ. ఉంది యథార్థం. ఇచ్చింది, నిజమా కాదా అంటే మంత్రిగారే చెప్పారు యిచ్చి ఉన్నామని – నిన్న మేము చెప్పాము. ముఖ్యమంత్రిగారిని మా సహచరులు డిమాండు చేశారు. దానిని రద్దు చేయండి అని చెప్పారు. కాని, వారు, దానిని రద్దుచేసే ప్రసక్తిలేదని చెప్పారు. రద్దుచేసే ప్రస్తకిలేదని చెబుతూ – నిన్న రేడియోలో చివరన, యిప్పుడే అందిన వార్త అని, – దీనిని ఎబేయన్స్ పెట్టమన్నారు.. ఇది నా హక్కులకు భంగం కలిగినట్లు కాదా? సభ జరుగుతున్నప్పుడు ఈ సభలో చెప్పని విషయము, బయట చెప్పడం సభా హక్కులకు భంగం కాదా? అందులో భాగస్వామిగా నా హక్కులకు భంగం కాదా? అందుకని సంతకం పెట్టాను. మంత్రి బాపిరాజుగారు ధైర్యంగా చెప్పారు ఉన్న పరిస్థితిని – ఫ్యాక్ట్ చెప్పాను అని చెప్పారు – ఆ ఫ్యాక్ట్ అయినా, దానిలో లోపం ఉందని ముఖ్యమంత్రిగారు చెప్పడం ద్వారానే అది సరైనది కాదని అర్థం అవుతున్నది. కాబట్టి ఇన్ని రకాల బాధ్యతవుంది గాబట్టి యిప్పటికైనా మంత్రిగారు వెంటనే రాజీనామా యివ్వాలి, లేకపోతే ముఖ్యమంత్రిగారు వారిని తప్పించాలి. లేకపోతే నిన్న నేను మనవిచేసినట్లుగా – క్లీన్‌గా ఉండాలంటే, గతంలో వరల్డ్ బ్యాంకు ఫైల్లు పెట్టినట్లుగా, తమ సమక్షములో ఈ ఫైళ్లను కూడ పెట్టమనండి, మేము చూడడానికి. అది క్లీన్‌గా ఉంటుందని నా అభిప్రాయం. ఇది నేను చెప్పిన విషయం. దీని మీద చర్చ తీసుకోవాలని కోరుతూ ముగిస్తున్నాను.

---

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– అధ్యక్షా, నాకు అవకాశం యిచ్చారు. మన రూల్సులో, మీకు ఉన్నటువంటి అధికారాలు నిక్షిప్తంగా, అనిర్వచనీయమ్మైనటువంటివి – నాకు, సమరసింహారెడ్డిగారికి మిగతా సభ్యులకు కనబడనటువంటివి – కొన్ని ఉన్నవి. రూల్సు ఉన్నవి, అధికారాలు ఉన్నవి. ఆ అధికారాలన్నింటిని ఉపయోగించి మాకు మాట్లాడే అవకాశం యిచ్చారు. మీకు ధన్యవాదాలు.

మిస్టర్ స్పీకర్:– దాని పరిధిలో మాట్లాడాలని రూలింగు యిచ్చాను. ఆ పరిధిలోనే మాట్లాడండి.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- ఆ అధికారాన్ని మళ్ళీ మీరు తీసుకునే అవకాశం లేదు.

మిస్టర్ స్పీకర్:- దాని మీద రూలింగు కూడ యిచ్చాను.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా, మీ ఛాంబరులో కొన్ని నిర్ణయాలు తీసుకున్నారు. ముఖ్యమంత్రిగారు లేరు. సభా నాయకుడు. రోశయ్యగారు ఉన్నారు. మనం తీసుకొనివచ్చిన తరువాత మొదట, ఐ వాంట్ టు బి వెరీ క్లియర్ బికాస్ మోస్ట్ ఆఫ్ ది మెంబర్సు – చాలామంది సభ్యులకు ఐడియా లేదు మనము ఏమి మాట్లాడుతున్నామో – కాబట్టి మిగతా సభ్యులు మాట్లాడుతున్నప్పుడు కొంతమంది అభ్యంతరాలు చెబుతున్నారు. అసలు మనము, లోపల ఏ నిర్ణయాలు తీసుకున్నామో వాటి గురించి మొదట ఎనౌన్స్ చేసి ఉంటే బహుశ: సభలో దీనికి అబిక్షను చెప్పే వారు కాదు.

మిస్టర్ స్పీకర్:- మీరు పొరపాటు పడుతున్నారు. చేసినవి అన్ని చెప్పినా కూడ అట్లాగే జరుగుతుంది మీరు మాట్లాడండి.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- ఎందుకంటే, మీ చాంభరు గంగా ప్రవాహం లాంటిది. పాపాలుచేసుకున్నవారు పాప ప్రక్షాళన కొరకు గంగలో మునుగుతారు. గంగలో మునిగిన తరువాత ఆ మునిగినంతసేపు ఆ పాపాలు అన్ని దగ్గరలో ఉన్న చెట్టు మీ నిల్చుంటాయి. ఆ గంగ నుండి బయటకు వచ్చిన తరువాత మళ్ళీ ఎవరి పాపాలు వారికి వస్తాయి. మీ ఛాంబరులో చాలా స్పష్టంగా మాట్లాడుతాము. అన్ని నిర్ణయాలు తీసుకున్నాము. మళ్ళీ యిక్కడికి వచ్చిన తరువాత ఎవరి మాట వారు మాట్లాడుతున్నారు. ఎందుకు మీరు సమావేశం పెట్టారో ఆ సభ్యులకే వర్తిస్తుంది మిగతా సభ్యులకు వర్తించదు అనే విషయం కూడ మీకు తెలుసు.

ఒక గౌరవ సభ్యుడు:- అయోధ్యకు....

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అయోధ్యకు అందరం కలిసిపోదాము 25నాడు అది వేరే విషయముHe is very eager to attend the meeting on the 25th at Ayodhya or at Delhi దీనిలో మూడు అంశాలకు మీరు అనుమతించారు. చాలా స్పష్టంగా మిగతా సభ్యులు చెప్పడం జరిగింది – బ్రీచ్ ఆఫ్ ప్రివిలేజ్ గురించి – ముఖ్యమంత్రిగారు నిన్న జ్యుడిషియల్ ఎంక్వయిరీ కొరకు ప్రకటించారు. దానికి ధన్యవాదాలు కూడ చెప్పాము. దాని తర్వాత వారికి మళ్ళీ ఏదో ఆలోచన వచ్చింది. ఈ జి.ఓ.లను ఎబేయన్స్‌లో పెడుతామన్నారు. కాని నిన్న సభలో సభ్యులందరు దయచేసి ఎబేయన్స్‌లో పెట్టండి అన్నప్పుడు ముఖ్యమంత్రిగారు ఇది ఎబేయన్స్‌లో పెట్టడానికి వీలు

లేదన్నారు· రికార్డులో పోయారు· శాసనసభ నడుస్తున్నప్పుడు విధానపరమైనటువంటి నిర్ణయాన్ని బయట ప్రకటిస్తే అది బ్రీచ్ ఆఫ్ ప్రివిలేజ్ అవుతుంది అందుకని, వారు ఈ సభా హక్కులకు భంగంవాటిల్లే విధంగా ప్రకటించారా లేదా అనే అంశాన్ని మీరు నిర్ణయం చేయాలి· సభా హక్కుల భంగం వాటిల్లితే అదేదో మానభంగం చేసినంత పనిష్మెంటు ఉండదు మీ అందరికి తెలుసు – ఇదివరలో ఎన్నోసార్లు ఈ విధంగా తీసుకువచ్చారు· అదొక కన్వెన్షన్ దానికి క్రిమినల్ యాక్షను ఏమీ లేదు ఇది సాంప్రదాయానికి సంబంధించిన విషయము· దాని మీద మీరు యిచ్చిన రూలింగుకు కట్టుబడి ఉండాలి ప్రభుత్వం· ఇదివరలో యిలాంటివి ఎన్నో జరిగినవి· మీరు యిచ్చే రూలింగు పైన ఆధారపడి ఉంటుంది· మీరు చూడడంలేదు, వినడంలేదు, విని విననట్లు ఉంటే సమస్య పరిష్కారంకాదు·

**Mr. Speaker:-** I have to give a Ruling. I have to note all the points.

**శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:–** మీరు నోటు చేయవలసిన అవసరంలేదు మీ స్టాఫ్ నోట్ చేస్తున్నారు· టేప్‌లో రికార్డు అవుతున్నది· సభా హక్కుల గురించి మాట్లాడు తున్నప్పుడు, ముఖ్యమంత్రిగారు నిన్న చెప్పినటువంటి విషయం సభా సాంప్రదాయానికి విరుద్ధం కాదా చెప్పండి· దానికి కౌల్ అండ్ షక్దర్ కోట్ చేయడమో, లేకపోతే రూల్సు చదవడమో, లేకపోతే రోశయ్యగారు పదేపదే లేచి అడ్డు తగలడమో, ఇవి అన్ని అవసరమైన విషయాలు కావు· ఇది సాంప్రదాయానికి సంబంధించిన విషయం· ఇది సరైనదా కాదా? శాసనసభ నడుస్తున్నప్పుడు ఒక విధానపరమైనటువంటి నిర్ణయం శాసనసభలో వ్యతిరేకించి మళ్ళీ బయట ప్రకటించడం సమంజసం కాదనే విషయం చెబుతున్నాము అదే విధంగా యిక్కడ వచ్చి బూతులు తిట్టుకున్న తరువాత లోపల ఏదో కాంప్రమైజ్ అయిన తరువాత సర్దుబాటు చేసుకుని మళ్ళీ యిక్కడికి వచ్చి మళ్ళీ అదే కార్యక్రమాన్ని చేసుకుంటున్నాము నేను మనవిచేసేది – రికార్డులో ఉండే విషయాలను రికార్డులో ఉంచండి అవి రికార్డులో ఉంచితే పత్రికలవారు మనలను అదుకుంటారు· ఎందుకంటే వారు కూడ యివి అన్ని వ్రాయలేరు, మొత్తం అన్నవి అన్ని – వారు కూడ కొంత నియంత్రణచేసి అనరానిమాటలు అన్నారని వ్రాస్తారు·

**Mr. Speaker:-** I have given my Ruling. రికార్డు నుండి తొలగించాను·

**Sri Ch. Vidyasagar Rao:-** Only to attract and to draw your attention, Mr. Speaker Sir ఎంతవరకు ఉంటుంది బ్రీచ్ ఆఫ్ ప్రివిలేజ్ అనే విషయం – ఇది కేవలం సాంప్రదాయానికి కన్వెన్షన్స్‌కు సంబంధించిన విషయం· దీనిని మీరు నిర్ణయం చేయండి ఇది ఖచ్చితంగా కాంట్రావేన్ అయిందని మనవి చేస్తున్నాము· రెండవది, అది ముఖ్యమైనటువంటి విషయము· అక్కడ లోపల అగ్రీ అయినారు – ఇది కేవలం బ్రీచ్ ఆఫ ప్రివిలేజ్ – సాంప్రదాయం· ముఖ్యమంత్రిగారి మీద

బాపిరాజుగారి మీద మాకు చాలా గౌరవం ఉంది. I and my party want to go on record.బాపిరాజుగారి మీద నేను ఏ విధమ్మైనటువంటి డబ్బు లాలూచీ గాని మిగతా ఎలాంటి అభియోగముగాని చేయడంలేదు. ముఖ్యమంత్రిగారి గురించి కూడ పేపర్లలో వచ్చాయి. అవి అన్ని కూడ మా పార్టీ తరఫున ఆపాదించడానికి సిద్ధంగా లేనని మనవి చేస్తున్నాను. అయితే ఇది కేవలం ఇంటికి సంబంధించింది కాదు. రాజ్యాంగబద్ధంగా ఉన్నటువంటి ప్రభుత్వం. This is answerable to the people. ప్రజలకు మనం జవాబుదారిగా ఉన్నప్పుడు మనం నీతివంతమ్మైన ప్రభుత్వాన్ని ఇవ్వాలని అన్నాము. ఒకవేళ ఆ మార్గాన్ని తప్పితే చూడడానికి మనం లోకాయుక్త పెట్టుకున్నాము. దానిని మనం చట్టబద్ధంగా పెట్టుకున్నాము. శ్రీ బాపిరాజుగారు ఏదైతే నిర్ణయం చేశారో అది వారు నిన్న చాలా స్పష్టంగా శాసనసభలో చెప్పడం జరిగింది. గతంలో గౌరవనీయులైన శ్రీ కోనేరు రంగారావుగారి మీద కొన్ని అభియోగాలు వస్తే జుడీషియల్ ఎంక్వయిరీ అయింది, వారు మంత్రి పదవి నుంచి తప్పుకున్నారు. గౌరవనీయులైన శ్రీ కోనేరు రంగారావుగారు ఎప్పుడూ బి.జె.పి.ని కాని ఎవరినీ కాని ఒక్కమాట అనలేదు. వారు ఖచ్చితంగా ఉన్నారు, జుడీషియల్ ఎంక్వయిరీ అయింది. జుడీషియల్ ఎంక్వయిరీలో స్పష్టంగా వారిది క్లియర్ రికార్డు అని వచ్చింది. తరువాత వారు మంత్రి అయినారు. వారిని మేము గౌరవిస్తున్నాము, ఇంతకుముందు కూడా గౌరవించాము. వారు ఎప్పుడూ ఎవరినీ పల్లెత్తు మాట అనలేదు. కానీ నిన్న The Hon'ble Minister for Excise he want on record. It was just a confession statement. మేము స్టేటుమెంటు ఇమ్మని అనలేదు. శ్రీ బాపిరాజుగారు ఏ ఉద్దేశంతో స్టేటుమెటు ఇచ్చారో కాని చాలా స్పష్టంగా చెప్పడం జరిగింది. నేనే విచిత్రపడ్డాను, నాకు బాధ అనిపించింది, 12 బ్రెవరేజెస్‌కు, 12 డిస్టిలరీస్‌కు నేను ఏవిధంగా పర్మిషను ఇచ్చాను అనే ఆలోచన, అనుమానం నాకే కలిగిందని శ్రీ బాపిరాజుగారు చెప్పారు. అంతేకాదు, బాధ కలిగిందని అన్నారు. ఇది మంచో, చెడో నిర్ణయం చేసుకునే పరిస్థితిలో ఉన్నాననిఅన్నారు వారికి బాధ అనిపించింది, ముఖ్యమంత్రిగారికి బాధ అనిపించింది. మీరు ఎందుకు సంతకం పెట్టారు అని ముఖ్యమంత్రిగారు కూడా మంత్రిగారిని అన్నారు. మాకు బాధ అనిపించింది ప్రజలకు బాధ అనిపించింది. ఇంతమందికి బాధ అనిపించింది. అటువంటప్పుడు ఇంకా మంత్రిగా ఎందుకు ఉండాలి? ఇంత మందికి బాధ అనిపించిందని రికార్డులోకి వెళ్ళిన తరువాత ఇదేమి ప్రివిలేజి? ఇదేమి కథ? దేనిని గురించి ఆలోచిస్తున్నారు? ఈ పుస్తకాలు చదవడం ఎందుకు? ఛాంబరులో డిస్కస్ చేయడం ఎందుకు?It is a clear thing. పదవిని మీరు తృణప్రాయంగా తిరస్కరించినప్పుడే మీకు గౌరవం పెరుగుతుంది. శ్రీ బాపిరాజుగారు ఎక్కడ ఉన్నా రాజే. ఆయన ఎమ్.ఎల్.ఏ.గా ఉన్నా రాజే, మంత్రిగా ఉన్నా రాజే. He is a very good charactered gentleman. వీటికి మీరు లైసెన్సు ఇచ్చిన వార్త గ్రామగ్రామానికి పోయింది. ఇందులో ఏదో కుంభకోణం ఉందనే విషయం చాలా స్పష్టం అవుతున్నది. జుడీషియల్ ఎంక్వయిరీ అయిన తరువాత ఏమీ లేదని అంటే we will appreciate. రికార్డ్సులో ఉన్నాయి, రికార్డ్సులో ఉన్నవి మనం ఏమీ చేయలేము. జుడీషియల్ ఎంక్వయిరీ వేశారు. జుడీషియల్ ఎంక్వయిరీ వేసినప్పుడు ఆ

ఫైల్సు అన్నీ ఖచ్చితంగా జడ్జి దగ్గరకు పోతాయి. ఆ జుడీషియల్ ఎంక్వయిరీకి రిటైర్డు జడ్జిని నియమిస్తామని అన్నారు. సిటింగ్ జడ్జి అంటే బాగుండేది - It is left to the discretion of the Hon'ble Chief Minister. ముఖ్యమంత్రిగారు జుడీషియల్ ఎంక్వయిరీ ఎందుకు వేశారు? కేవలం మేము అన్నామనేకాదు. ముఖ్యమంత్రిగారికి కూడా బాధ అనిపించింది. ఇవన్నీ వారు పరిశీలిస్తున్నారు. ఇందులో పొరపాటు జరిగిందని, ప్రయిమాఫసీ కేసు ఉందని అనుకున్నారు కనుక జుడీషియల్ ఎంక్వయిరీ వేసారు. కనుక ఆ సంబంధిత మంత్రిగారు మంత్రి పదవిలో కొనసాగడం సమంజసమా? ఇవన్నీ ఉన్నప్పుడు, రాజ్యాంగ బద్ధంగా ఉన్నటువంటి ప్రభుత్వం నాలుగు కాలాలపాటు ఉండాలంటే, ప్రజాస్వామ్య విలువలను పరిరక్షించుకోవాలంటే శ్రీ బాపిరాజుగారు రాజీనామా చేయడం సమంజసంగా ఉంటుంది. అన్నింటికన్నా శ్రీ బాపిరాజుగారు వ్యక్తిగతంగా తనకు క్యారెక్టర్, క్యాలిబర్, కెపాసిటీ బ్రహ్మాండంగా ఉన్నాయని మళ్లీ ఇంకొకసారి పునరుద్ఘాటన చేసుకోవాలంటే వారికి వారే రాజీనామా చేయడం చాలా సమంజసమైన విషయమని మనవిచేస్తున్నాను.

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా, ఈ విషయం 1-00 గంటలకు పూర్తిచేస్తే 1-00 నుంచి గవర్నరుగారి ఎడ్రస్‌మీద డిస్కషను టేకప్ చేద్దాము, 3 గంటలకు చీఫ్ మినిస్టరుగారు రిప్లయి చెబుతారు అని చెప్పాము.

మిస్టరు స్పీకరు:- మీరు అందరికీ అవకాశం ఇమ్మని అన్నారు.

శ్రీ కె. రోశయ్య:-టైం లిమిట్ చెప్పానా లేదా మీరే చెప్పండి. ఒంటి గంట వరకు అని చెప్పాను.

మిస్టర్ స్పీకరు:- మీరు ఏమి అన్నారంటే - టైం లిమిట్‌లో కాకుండా అందరికీ ఇమ్మని అన్నారు.

శ్రీ కె. రోశయ్య:- నాకేమీ అభ్యంతరం లేదు. డిస్కషను 3 గంటలకు క్లోజ్ చేసి చీఫ్ మినిస్టర్‌గారిని రిప్లయి చెప్పమని అంటే నాకేమీ అభ్యంతరం లేదు.

శ్రీ ఎమ్. రఘుమారెడ్డి:- అధ్యక్షా, మేము టైం బౌండుకు ఒప్పుకోలేదు.

మిస్టరు స్పీకరు:- శ్రీ రోశయ్యగారు ఫ్లోర్ లీడర్సును 3 గంటలకు మీటింగుకు రమ్మని అన్నారు. ముఖ్యమంత్రిగారి రిప్లయి ఉంది కనుక అది 5 గంటలకు పోస్టుపోన్ చేద్దాము.

శ్రీ కె. రోశయ్య:- ముఖ్యమంత్రిగారి జవాబు అయిన వెంటనే ఇక్కడినుంచి ఆ మీటింగుకు వెళదాము.

శ్రీ సి. నర్సిరెడ్డి:- అధ్యక్షా, 12 బ్రెవరేజెస్‌కు, 12 డిస్టిలరీస్‌కు గవర్నమెంటు ఏ పర్మిషను అయితే ఇచ్చిందో దానిపైన నిన్న మేమంతా చాలా విపులంగా మాట్లాడాము. అయినా మేము మాట్లాడిన మాటలకు గవర్నమెంటు పక్షాన సమాధానం చెప్పలేదు. శ్రీ బాపిరాజుగారు ఏమి చెప్పారంటే – నేను ఇచ్చిన మాట వాస్తవం, ఈ విషయం ముఖ్యమంత్రిగారికి తెలియదు, నేను తెలిసో తెలియకో ఇవి ఇచ్చి వేసాను అనే మాట చెప్పారు. దీనిలో మా ప్రతిపక్షంలో ఉన్నటువంటివారు నేరారోపణ చేయడం జరిగింది దీనిలో ముడుపులు మారాయని, రకరకాలైనటువంటి నేరారోపణలు చేయడం జరిగింది. శ్రీ బాపిరాజుగారు అంటే నాకు చాలా గౌరవం. ఆయన నీతిపరుడని, నిజాయితీ పరుడని నాకు తెలుసు. కానీ ఈ ఫైల్సులో సంతకం పెట్టిన తరువాత, నేరారోపణలు అన్నీ ఆయనమీద వచ్చిన తరువాత ఎంత బాధ పడుతున్నాడో నేను కూడా అంతే బాధ పడుతున్నానని ఈ సందర్భంలో మనవిచేస్తున్నాను. ఎందుకంటే – ఒక మంచి వ్యక్తి బాపిరాజు అనిపోయి పాపిరాజు అయినాడా అనే అనుమానం నాకు కలుగుతున్నది – వారంతా ఈ నేరారోపణలు చేయడంవల్ల. ఆ పేరు ఆయనకు రాకూడదనే ఉద్దేశం-నాకు ఉంది. అందువల్ల నేను ఆయనను ఒకటి కోరుతున్నాను. నిర్ణయం ఆయనకే వదిలి పెడుతున్నాను. ఇప్పుడు మంచికో చెడుకో, తెలిసో తెలియకో ఒక నిర్ణయం చేసానని అన్నారు. తెలియక చేసినా తన బాధ్యతను సక్రమంగా నిర్వహించలేదనే మాట ఆయన వ్యక్తం చేసుకున్నారు. అటువంటప్పుడు ఆ పదవిలో కొనసాగే హక్కు ఆయనకు లేదనే విషయాన్ని గమనిస్తే బాగుంటుంది. ఆ పదవిలో ఆయన ఉండడానికి వీలుదేదని మనవిచేస్తున్నాను. అది ఆయన గుర్తిస్తే బాపిరాజుగారి పేరు బాపిరాజుగారిగా ఉండిపోతుంది. పాపిరాజు కాదని వారికి సలహా చెబుతున్నాను. ఇందులో ప్రయిమాఫెసీ ఉందని, ఇందులో అవకతవకలు ఉన్నట్లు ఈ హౌసు గుర్తించిందని ముఖ్యమంత్రిగారు భావించి దీనికి తప్పకుండా ఒక ఎంక్వయిరీ అవసరం అని తెలుసుకొని జుడీషియల్ ఎంక్వయిరీ వేసారు. చాలా సంతోషం. వారు దీనికి తగిన నిర్ణయం తీసుకున్నారని నేను భావిస్తున్నాను. వారికి అభివందనములు తెలియజేయడంలో నాకెటువంటి అభ్యంతరం లేదు. ఈ జుడీషియల్ ఎంక్వయిరీ వేసిన తరువాత వారిని శ్రీ విద్యాసాగరరావుగారు ఇక్కడ అడిగారు. లైసెన్సులు ఏవైతే ఇచ్చారో వాటిని మీరు ఇంతటితో ఆపుతారా, రద్దు చేస్తారా అని అడగడం జరిగింది. వారు లేదన్నట్లుగా చేయి ఊపుతూ బైటకు వెళ్ళిపోయారు. అంటే అవి అలాగే కొనసాగుతాయి అని మేము అనుకున్నాము. కాని వారు హౌస్ నుంచి బయటకు వెళ్ళిన తరువాత ప్రెస్‌కు 1-30
వచ్చినది జి.ఓ లు ఎబెయన్సులో పెడుతున్నామని చెప్పారు. ప్రెస్‌లో (పత్రికలలో) మ
వచ్చినది. హౌస్ కాదని చెప్పి – హౌస్ బయట చెప్పారు కాబట్టి హక్కులకు భంగము కలిగింది. కాబట్టి దీనిని ప్రివిలేజ్‌గా తీసుకోవాల్సిందిగా కోరుతున్నాము.

శ్రీ యం. ఓంకార్:- ప్రయిమాఫెసి కేసు ఉన్నదనే బ్రెవరీస్, డిస్టిలరీస్ విషయంలో జుడిషియల్ ఎంక్వైరీ వేయిస్తానని ముఖ్యమంత్రిగారు హౌస్‌లో చెప్పారు. అప్పుడు మేము కోరినది ఏమిటంటే కనీసం జి.ఓ.లను రద్దు పరచండి అని అడగడం జరిగింది. రద్దు పరిచే సమస్య లేదని స్పష్టంగా చెప్పారు. మళ్ళీ పత్రికారంగా

చూసినప్పుడు - ఎక్కడైతే జుడిషియల్ ఎంక్వైరికి పంపినప్పుడు అపరేషను కూడా ఆగిపోతుంది· మేము రద్దు చేయమని అడిగినప్పుడు చీఫ్ మినిష్టరుగారు ఉద్రేకముతో, ఆవేశముతో లేదు అని చెప్పారు· వారు ఒప్పుకుంటే సరెండరు అయినట్లవుతుందను కున్నారో మరేమో వారు అప్పుడు ఒప్పుకోలేదు·

ముఖ్యమంత్రి (శ్రీ కె· విజయభాస్కరరెడ్డి):- నేను చేయను అని అనలేదు····

శ్రీ యం· ఓంకార్:- మీరు అన్నది, చెప్పినది అంతా టేప్‌లోకి వెళ్ళుతుంది

(ఇంటరప్షన్)

లేదు అని స్పష్టంగా ఫేయి ఉపడం కనిపించింది· కాని తరువాత కాన్సిక్వన్షియల్‌గా రావలసినటువంటి నిర్ణయం రానే వచ్చింది· జి·ఒ·లు అమలు జరగకుండా ఎబెయన్సులో పెట్టడం జరిగింది· కాన్సిక్వెన్షియల్ ఏక్షను· దాని గురించి అభ్యంతరం లేదు· మీరు తీసుకున్న నిర్ణయానికి జి·ఒ·లు ఎబెయన్సులో పెట్టడం అనేది అనుగుణంగానే ఉంది· ఈ సమస్య పట్ల మంచిచెడ్డలు తేలే దాకా ఆగాలి· అక్కడ అంగీకరించారు· సభలో సభ్యులకు ఉన్నటువంటి హక్కుకు భంగము కలిగినదనే భావము వస్తున్నది· మాటరు ఆఫ్ ప్రివిలేజ్ క్రింద వస్తుంది· మినిష్టరు రాజీనామా యివ్వడం యివ్వకపోవడం అనే విషయం వచ్చినప్పుడు పట్ల ప్రకారంగా కమీషనులో తేలిన తరువాత వారు రాజీనామ యివ్వవచ్చు, యివ్వకపోవచ్చు అది వారి స్వంత నిర్ణయం· యింత రభస అయినాక వారే నైతిక బాధ్యత వహించాలి· ప్రతిపక్షాలనుంచి రాజీనామ యివ్వాలని అందరూ అడుగుతున్నారు· మిగతాది వారి యిష్టం·

Mr. Speaker:- Now Sri Samarasimha Reddy.

Sri D.K. Samarasimha Reddy:- Sir....

Sri P. Ashoka Gajapathi Raju:- Is it on behalf of the Government?.

Sri D.K. Samarasimha Reddy:- As a Member of the Business Advisory Committee, I am seeking the permission of the Chair. It is for the Chair to permit me or not.

Sri P. Ashoka Gajapathi Raju:- You can permit any Member to speak. We are getting confused because in certain cases the Ministers are speaking as Ministers and in certain other cases they are speaking in their individual capacities creating an illusion of joint irrespensibility This is the problem with us. We have no objection if the Hon. Minister speaks, but we want to know whether he is speaking in the capacity of an individual Member or as a Member of the

- Council of Ministers, which is responsible to this August House.

Mr. Speaker:- As a Member of the Assembly.

Sri D.K. Samarasimha Reddy:- I am consicious of the fact as to what is joint responsibility and what is not, but what is joint irresponsibility, probably the Hon. Member alone is aware of.

Sir, I invite your attention. తమరు చూడకపోతే స్పందన రాదు ప్రివిలేజ్ ఇష్యూస్ మీద చాలా పర్యాయములు ఈ శాసనసభలో చాలా పుస్తకాల నుండి ప్రిసిడెంట్స్ కోట్ చేయడం జరిగింది· చాలా పుస్తకాల నుంచి చెప్పడం జరిగింది ఈ నాడు పేపరు మీద ఈ శాసనసభలో ప్రివిలేజ్ ఇష్యూ రైజ్ చేసినప్పుడు What constitutes a privilege and what does not constitute a privilege; what makes a breach of privilege and what makes a contempt of the House. అని ఈ ఇష్యూ గురించి డిటెయిల్డ్‌గా చర్చించడం జరిగింది· Fortunately or unfortunately, the fact remains that in this country privileges are not codified. What is the main pitch and substance of breach of privilege? If any person knowingly or deliberately makes a false statement before this House, then alone it constitutes a breach of privilege, otherwise anything done with a good intention or with an intention to upkeep the rule of law in the administration capacity, cannot be termed as breach of privilege or contempt of the House. This is the pitch and substance behind the entire privileges. I invite your kind attention because I have to submit certain precedents.

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:- పాయింట్ ఆఫ్ ఆర్డరు... I am on my two legs. Sometimes, Sri Samarasimha Reddy will be on one leg.

Sri D.K. Samarasimha Reddy:- Whenever necessary to be on one leg, we have to be.

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:- మీకు ఉన్న ఇన్‌పార్టెంట్ పవర్సు తీసుకుని మీరు చాంబరులో ఎలా చేసినారు రామారావుగారు స్పష్టంగా చెప్పినారు· It is left to the Hon. Speaker. We said about the privilege and the Hon'ble Speaker has to give his ruling. We need not hear something from Sri D.K. Samarasimha Reddy. అధ్యక్షా, బాపిరాజుగారి ఏ విషయంలోనూ

కేవలం ప్రివిలేజు క్రింద కాకుండా రెండు ఇష్యూల గురించి చర్చించడానికి అనుమతి యిచ్చారు. మరల యిక్కడ కాల్ అండ్ షక్దర్ అని తీసుకుని వచ్చి చదువుతారేమో మంత్రి గారు......

మిస్టర్ స్పీకర్:- ... రూల్సు ఉన్నాయి.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- ప్రభుత్వపరంగా మంత్రిగారి గురించి స్పష్టమైన ప్రకటన కావాలి. నైతిక బాధ్యత వహించి మంత్రిగారు కూడా సభలో చెబితే బాగుంటుంది. With that we can finish it of and go to the discussion on Governor's Address.

Sri D.K. Samarasimha Reddy:- Sir, I would like to invite your attention to Practice and Procedure of Parliament by Kaul and Shakder, page 234.....

Sri Ch. Vidyasagar Rao:- It is only to kill time.

Sri D.K. Samarasimha Reddy:- Let me say. It is a question which has to be thrashed out once for all. It is not a breach of privilege. I am trying to draw your attention. Precedents have gone to the extent of saying that even if an assurance given on the floor of the House is not kept up, it is not a breach of privilege. Parliament in 1974 has decided in the Import Licences case that non-implementation of the assurance given by the Minister on the floor of the House is neither a breach of privilege nor a contempt of the House.

As I have stated in the morning, we have to draw a subtle distinction between an administrative act and a policy matter. Every action taken by the Minister or the Chief Minister sitting in the Secretariat pertaining to the distribution of business within the regulated business and the Business Rules cannot be termed as a policy matter. It is completely an administrative matter. Brining administrative matters within the ambit of privileges will not arise as it amounts to allowing things to take wrong proportions. That is my respectful submission.

Sri N.T. Rama Rao:- When the House is in session, without brining it to the notice of the House, the policy of the Government was announced outside. That is a breach privilege.

Mr. Speaker:- I have to give the ruling on that.

శ్రీ కె. రోశయ్య:- ఈ ఇష్యూ చాలా సింపుల్. ప్రివిలేజ్ లేకపోతే కంటెమ్ప్ట్ ఆఫ్ ది హౌస్ క్రింద నోటీసు ఇచ్చారు. ప్రతిపక్ష నాయకులందరూ వారి వారి వాదనలు విని పించడం జరిగింది. అలాగే ప్రభుత్వం పక్షం నుండి కూడా ఇది బ్రీచ్ ఆఫ్ ప్రివిలేజ్ కాదనే మాట తమరికి మేము సబ్మిట్ చేసిన తరువాత, తమరు ఫయినల్ డెసిషన్ ఇవ్వడం, అది

పద్ధతి, అది వాంఛనీయం. అంతేగానీ, మేము చెప్పేది చెప్పాము, ప్రభుత్వము నుండి సమాధానము అక్కరలేదు, మీరు డెసిషన్ తీసుకోవాలి అని అనడం సబబు కాదు.....

(ఇంటరప్షన్స్)

నేను న్యాయవాదిని కాను. పెద్దగా తెలియకపోయినా, నాకున్న అనుభవంతో, శాసన సభ్యుడిగా నాకు తెలిసిన 1-2 విషయాలను మనవిచేస్తాను.

(Interruptions)

Mr. Speaker:- Allow the Government to say.

Sri K. Rosaiah:- Statements made by the Ministers at party meetings are not privileged. No privilege of Parliament is involved if a statement on matters of public interest is not first made in the House and is made outside. Such actions are against conventions and propriety, but do not constitute any basis on which breach of privilege can be formed. అంటే అధ్యక్షా, పాలసీకి సంబంధించి కాదనే మాట అన్నారు. ఇక్కడ ఇప్పుడు జరిగింది పాలసీకి సంబంధించింది ఏమీ జరగలేదు. నిన్న చర్చ జరిగిన తరువాత, ముఖ్యమంత్రిగారు చర్చలో జోక్యము చేసుకొని, జుడీషియల్ ఎంక్వయిరీకి ఆర్డర్ వేశారు. ఆర్డరు వేసిన తరువాత, అనేక మంది సభ్యులు అనేక అభిప్రాయాలను చెప్పారు. అబేయన్స్‌లో పెట్టమని చెప్పిన వారున్నారు. కాన్సెల్ చేయమని చెప్పినవారున్నారు. సస్పెండ్ చేయమని చెప్పినవారున్నారు. ముఖ్యమంత్రిగారు దానికి సమాధానము చెప్పే సందర్భంలో నేను జుడీషియల్ ఎంక్వయిరీకి వేశాననే మాట అన్నారు. సభలోనే ముఖ్యమంత్రిగారు వున్నారు. వారు ఏ రకమైన పరిశీలన చేశారనే మాటను వారి దగ్గర నుండే మీరూ, నేనూ వినడం సబబుగా వుంటుంది. ఈవాళ మీ కోరికకు భిన్నంగా బయట నిర్ణయం ఏమీ జరగలేదు. మీరు ఏదయితే సస్పెన్షన్‌లో పెట్టమని అంటూ వచ్చారో, అబేయన్స్‌లో పెట్టమని అన్నారో, అబేయన్స్‌లో పెట్టడమే బయట జరిగినప్పుడు, దీన్ని ఒక నేరంగా పరిగణించి, బయట ఎందుకు చెప్పారు, ఇక్కడ చెప్పకుండా, మాకు చెప్పివుండవలసింది అని అంటే, అధ్యక్షా, మీ కోరిక ఏదయితే వుందో అబేయన్స్‌లో పెట్టమని, మీరు కోరిన కోరికకు సంబంధించి, అల్టిమేట్‌గా జరిగింది ఏమిటి? ముఖ్యమంత్రిగారు ఆమోదించారు. దానికి కూడా పేచీనేనా? దానికి కూడా తప్పు పట్టడమేనా? దయచేసి, సభకు, లేదా సభా హక్కులకు భంగం కానీ, లేదా మరొకటి కానీ వాటిల్లడం జరగలేదని మనవి చేస్తున్నాను. నా కంటే ఇంకా హెచ్చుగా తెలిసిన ప్రతిపక్ష నాయకులున్నారు. A statement reported to have been made by a Chief Minister for appointment of Parliamentary Committee to study the situation in a prat of the State would amont to

interference in the affairs of the State has not been held to constitute breach of privilege and contempt of the House. ఇలాగే చెప్పాలంటే అనేకం వున్నాయి. వాస్తవంగా చెప్పాలంటే ఇది ఒక ఎగ్జిక్యూటివ్ ఆర్డరు మాత్రమే. జుడీషియల్ ఎంక్వయిరీని వేయడం అనేది ప్రధాన నిర్ణయం. ఆ నిర్ణయాన్ని శాసనసభ జరుగుతున్నప్పుడు, శాసనసభలో కాకుండా, బయట ముఖ్యమంత్రిగారు ప్రకటించలేదు. దాని తరువాత కాన్సిక్వెన్షియల్‌గా జరిగినా, ఒక ఎగ్జిక్యూటివ్ ఆర్డరును తీసుకోవడం జరిగింది. వారి దగ్గర నుండి నేను వినబోయే ముందు, నాకున్న అనుభవం, నేను శాసనసభ్యుడిగా నాకున్నటువంటి పరిమితిలో వున్నటువంటి, అనుభవంలో తెలిసింది – ఎక్కడయినా సరే ఒక జుడీషియల్ ఎంక్వయిరీ వేయగానే, ఆటోమాటిక్‌గా ఏ నిర్ణయం అయితే తీసుకున్నారో అది అబేయన్స్‌లోకి వెళ్ళుతుంది. ఇది నాకు తెలిసింది. ఒకవేళ అది కాదు. అది కంటిన్యూ అవుతుందని పెద్దలు, మిత్రులు సలహా ఇస్తే నేను తెలుసుకుంటాను వారి నుండి. It is only an executive order. That is only a consequential order.

Sri K. Vijayabhasker Reddy:- I would like to say a few words. అధ్యక్షా, నేను చేసిన కార్యం ప్రివిలేజ్ క్రిందకు రాదు. కంటెంప్ట్ ఆఫ్ ది హౌస్ క్రిందకు కూడా రాదు. షగ్దర్ అండ్ కౌల్ విషయం గురించి చక్కగా చెప్పారు. అందరం అనుభవం వున్న శాసన సభ్యులమే. ప్రివిలేజ్ అంటే ఏమి ప్రివిలేజ్ కాదంటే ఏమి– నేను నిన్న తీసుకొన్న నిర్ణయం సభ ముందు చెప్పాను. రాజుగారి స్టేట్‌మెంట్ అయిన తరువాత, నేను దీన్ని ఒక రిటైర్డ్ హైకోర్టు జడ్జికి పంపించి, దానిపైన చర్యలు తీసుకొంటాననే విషయం కూడా తెలుసు మీకు. నేను పాస్ చేసిన ఆర్డర్సులోనే ఇది వుంది. ఇది నేను సాధారణంగా అందరూ కూడా గౌరవిస్తారని, అభినందిస్తారని అనుకొని వచ్చాను. దీన్ని వేరే విధంగా తీసుకొంటారని అనుకోలేదు. హైకోర్టు జడ్జికి దీన్ని అప్పగించిన తరువాత, బ్రూవరీస్ అందరిని మీరు కట్టుకోండి, ముందుకు పొమ్మని ప్రభుత్వముగానే, నేను గానీ, ఎట్లా ఎలా చేస్తానని అనుకుంటారు? కాన్సిక్వెన్షియల్‌గా నేను చేయవలసిన పనిని చేశాను. ఇది ఎగ్జిక్యూటివ్ ఆర్డరు. It is not a policy statement. నేను జుడీషియల్ ఎంక్వరీనో, యింకొకటినో ఏదో బయట చెప్పి వుంటే మీరంతా నా మీద వచ్చినా బాగుండేది. ఒక డెసిషన్ తీసుకొని హౌస్ ముందు చెప్పిన తరువాత, ఏ ఆర్డరు కానీ నేను పాస్ చేయకపోతే, నా మీద అసెంబ్లీ తప్పుపట్టి వుండేది; జుడీషియల్ ఎంక్వరీకి వేసి, మరల బ్రూవరీస్ కట్టుకొమ్మని అనుమతిస్తున్నారని. కనుక ఇప్పుడు పాలసీ మ్యాటర్ ఎనౌన్స్ చేసి, దానికి అనుగుణంగా చేయవలసిన కార్యక్రమం చేశాను. ఇది పాలసీ మ్యాటర్ కాదు. ఎగ్జిక్యూటివ్ ఆర్డరు. ఇది ఈవిధంగా అయితే, మంత్రులు వందలాది ఎగ్జిక్యూటివ్ ఆర్డర్సు దినాం పాస్ చేసుకొంటూ వుంటారు; అసెంబ్లీ జరిగే సమయంలో. అవన్నీ హౌస్ ముందు రాకపోతే కంటెంప్ట్ ఆఫ్ ది హౌస్‌నో, ప్రివిలేజి మోషనో అవి అంటే, ఇక ప్రభుత్వాన్ని నడపడానికి వీలులేదు. కనుక, నేను ఏవిధంగానూ, హౌస్‌కు వ్యతిరేకంగా పోలేదు.....

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్:- నన్ను రూలింగ్ ఇవ్వనీయండి.

(ఇంటరప్షన్స్)

రూలింగ్ మీద మరల ఛాన్స్ ఇచ్చుదు వుంటుంది. ఒక పద్ధతిగా పోతే బాగుంటుంది. సౌమ్యంగా కూర్చోండి. దానికి విలువ వుంటుంది.

శ్రీ ఎన్.టి. రామారావు:- మా డిమాండ్స్‌ను వినండి.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా, పాయింటాఫ్ ఆర్డర్ రెయిజ్ చేస్తున్నాను.

(ఇంటరప్షన్స్)

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా, ఇష్యూ ఈజ్ వెరీ సింపుల్. తమరు అన్నివైపుల నుంచి వాదనలు విన్నా, ప్రతిపక్షం నుంచి ప్రివిలేజ్ నోటీసు ఇచ్చిన వారి నుంచి విన్నారు, ప్రభుత్వం వైపు నుంచి మేము చెప్పిన సమాధానం విన్నారు, ముఖ్యమంత్రిగారు చెప్పింది కూడా విన్నారు. ఇప్పుడు పాయింట్ ఏమిటంటే తమరు రూలింగ్ ఇవ్వాలి. తమరు రూలింగ్ ఇచ్చేముందు ప్రతిపక్ష నాయకులు మళ్లీ మాట్లాడడానికి ప్రయత్నం చేస్తే మరొక రవుండ్ తిరగవలసి వస్తుంది తప్ప మరొకటి కాదు. ప్రివిలేజ్ మోషన్ మీద వారు ముందే మాట్లాడి వుంటే మేము అభ్యంతరపెట్టి వుండేవాళ్ళం కాదు. ఇప్పుడు మళ్లీ సెకండ్ రవుండ్ అవుతుం దేమోనన్న భయం తప్ప మరొకటి కాదు. వారు మాట్లాడాలంటే మేము అడ్డుకోవడం కాదు కాని మీరు సెకండ్ రవుండ్ అనుమతించి వారికి అవకాశం ఇస్తే ఇటువైపు కూడా ఇవ్వాలి.

మిస్టర్ స్పీకర్:- నేను సెకండ్ రవుండ్‌కు అనుమతించడం లేదు. వారు ఏమైనా చెపితే చెప్పనివ్వండి, రూలింగ్‌కు కట్టుబడి వుండాలని చెపుతాము.

Sri Ch. Vidyasagar Rao:- Sir, point of order.....

Mr. Speaker:- Why do you need a point of order on the statement of Chief Minister? Do you want to get the point of order on the statement of Chief Minister?

(Interruptions)

Sri Ch. Vidyasagar Rao:- I am not going to second round of discussion, Sir. నేను రెండో రవుండ్ డిస్కషన్‌కు పోవడం లేదు, You reserve your ruling. బి.ఏ.సి.లో మేము అన్ని విషయాలు చెప్పాం, ముఖ్య మంత్రిగారు చెప్పారు. మీరు రూలింగ్ రిజర్వ్ చేయండి. కాని, About the second aspect the Leader of Opposition is telling something. It may be heard.

శ్రీ కె. రోశయ్య:- మీరు రిజర్వ్ చేయవలసిన అవసరం ఉన్నటువంటి రూలింగ్ కానే కాదు ఇది. మీరు వాదనలన్నీ విన్నారు కాబట్టి ఫైనల్ రూలింగ్ ఇస్తే నెక్స్టు బిజినెస్‌కు వెళ్ళడానికి వీలు వుంటుంది. కాని విద్యాసాగరరావుగారు చాలా లౌకికంగా ఏమంటున్నారంటే మీరు రూలింగ్ ఇచ్చేది ఇవ్వండి, కాని ఈలోపల మేము మళ్ళీ మొదలుపెడతామంటున్నారు. ఇది పద్ధతి కాదు.

మిస్టర్ స్పీకర్:- సౌమ్యంగా సబ్జెక్టుకు పోదలచుకొంటే రూలింగ్ ఇస్తాను, లీడర్ ఆఫ్ అపోజిషన్‌కు ఒక్క సెకండ్ పర్మిషన్ ఇచ్చి రూలింగ్ ఇస్తాను.....

(ఇంటరప్షన్స్)

(శ్రీ టి. జీవన్‌రెడ్డి, శ్రీ పి. నరసింహారెడ్డి మొదలైన గౌరవసభ్యులు లేచి నిలుచున్నారు)

Mr. Speaker:- I am not going to allow anybody.

(ఇంటరప్షన్స్)

మీ పోట్లాట అట్లాగే వుంటుంది. I appeal to the Government also..... నేను ఎవరికీ ఇవ్వడంలేదు.

Sri N.T. Rama Rao:- Consequent to the statement given by the Chief Minister, I am pressing my demands..... వారు ఏదో బాధ పడ్డానన్నారు. గౌరవ మంత్రివర్యులు అవగాహన లేకో, ఉండో చేశానన్నారు. తెలిసో, తెలియకో చేశానన్నారు. So, he has no right to continue as a Minister. I appeal to the Leader of House..... ఒక వైపున జుడీషియల్ ఎంక్వయిరీ వేశామంటున్నారు, అలాంటప్పుడు ఆయనను మంత్రివర్గంలో ఎట్లా పెట్టు కొంటారు? జుడీషియల్ ఎంక్వయిరీ వేస్తే మంత్రిగా ఆయన ఎట్లా కొనసాగుతారు?

(అధికార పక్షం వైపు నుంచి అభ్యంతరం)

శ్రీ కె.రోశయ్య:- ఇది ప్రివిలేజ్ కానేకాదు; ఇతరత్రా ప్రసంగాలకు వెడుతున్నారు దయచేసి అనుమతించకండి. ప్రివిలేజ్ మోషన్ మీద రూలింగ్ ఇవ్వండి.

(తెలుగుదేశం పార్టీకి చెందిన గౌరవ సభ్యుల నుండి అభ్యంతరం)

మిస్టర్ స్పీకర్:- విద్యాసాగరరావుగారూ, మీరు పాయింట్ ఆఫ్ ఆర్డర్ అని మాట్లాడతానని అంటే మీరు సబ్జెక్టులోకి పోతే అనుమతిస్తానని, మీకు అనుమతి ఇవ్వ డానికి రోశయ్యగారికి చెప్పి పర్మిషన్ తీసుకొంటే మీరేమో వేరే మాట్లాడుతున్నారు.

(అంతరాయము)

శ్రీ ఎన్·టి· రామారావు:- అధ్యక్షా, నేను కాన్షియస్నెస్షియల్‌గానే మాట్లాడుతున్నాను· వారెందుకు బాధపడడం? మంత్రివర్యుల్ని తొలగిస్తామని చెప్పమనండి, లేకపోతే తొలగించమని చెప్పమనండి· What is the validity of the judicial enquiry when the Minister is allowed to continue?

(అంతరాయము)

మిస్టర్ స్పీకర్ (కాంగ్రెస్ సభ్యులను ఉద్దేశించి):- I appeal to every member to resume their seats.

శ్రీ టి· జీవన్‌రెడ్డి:- వాళ్ళకు చెప్పండి·

మిస్టర్ స్పీకర్:- I appeal to all the members.... ఆల్ ది మెంబర్స్ అన్నాను· "ఆల్ ది మెంబర్స్" అంటే అందరికీ వర్తిస్తుంది·

శ్రీ ఎన్·టి· రామారావు:- లెటర్ ఆఫ్ ఇంటెంట్ ఉంది· దాన్ని అబెయెన్స్‌లో పెట్టడం కాదు· తప్పని తెలిసిన తరువాత కేన్సిల్ చేయవలసిందిగా కోరుతున్నాను·The letters of intents should be cancelled. Files must be kept in your chamber for verification. మేమందరం చూడాలి· వారిపై చాలా అభియోగాలు ఉన్నాయి, అవినీతితో డబ్బులు తీసుకొన్నారన్న అభియోగాలు ఉన్నాయి· అందువల్ల ఫైల్స్ అన్నీ మీముందు పెట్టాలి·

శ్రీ ఏ· నరేంద్ర:- అధ్యక్షా, పాయింట్ ఆఫ్ క్లారిఫికేషన్·····

మిస్టర్ స్పీకర్:- మీరు కూర్చోండి· I have allowed everything. It should not go much more than that. ఇంతకంటే ఎక్కువ అప్పీల్ చేయాలంటే బాగుండదు· మీరు కూర్చోండి, మీ లీడర్స్ మీకు చెప్పలేకుంటే మేము ఏమీ చేయలేము· అక్కడ తీసుకొన్న డెసిషన్ ప్రకారం క్లారిఫికేషన్‌కుగాని, ఇంకా దేనికిగానీ ఎవరినీ ఎలో చేయడం లేదు· కూర్చోండి·

Sri A. Narendra:- Sir, point of clarification.....

Mr. Speaker:- No point of clarification. Please resume your seat..... I request all the members to resume their seats. I am not allowing anything.

Sri A. Narendra:- Before your ruling, I want a clarification.....

Mr. Speaker:- Certain members raised a point stating that a breach of privilege was committed by the Government in making an announcement regarding withdrawal of letters of intent outside the House while Assembly is in Session. That was the notice given. There have been earlier decisions on similar matters in the Lok Sabha as well as in this House that even when policy statements are made outside the House it would not constitute a breach of privilege, and contempt of House but impropriety. In this case also after going through the Andhra Pradesh Legislative Assembly Privileges Digest - one can go through afterwards also p. 114, wherein ruling by the Hon'ble Speaker is given, and Shakdar and Kaul 235, which said no privilege of parliament was caused - it is marked in p. 235 in this case, it is only a case consequential act on the part of the Government in furtherance of the decision made by the Chief Minister in the House yesterday. Government will be taking daily routine administrative decisions. It is not necessary to announce all such routine administrative decisions in the House first. I do not go much more than the subject. On the other hand, as held in the Lok Sabha ruling, dt. 17-12-1959 and also in this Assembly on 3-8-1965, it cannot be construed as constituting a breach of privilege or contempt of House though it has been observed that it is neither proper nor desirable for any Minister to make a policy statement outside the House when it is in session. For the above reasons it is disallowed. Therefore, there is neither impropriety nor any breach of privilege nor any contempt committed.

Sri N.T. Rama Rao:- Then what about our demand? It is my right to ask you. It is my privilege also. Once a Minister has accepted, he has no right to continue. Is it the sanctity of the Cabinet?

మిస్టర్ స్పీకర్:- అది అడ్మినిస్ట్రేటివ్ మేటర్. ముఖ్యమంత్రిగారు తొమ్మంటారా, ఇవ్వరా అన్నది అడ్మినిస్ట్రేటివ్ మేటర్..... That is an administrative matter.

శ్రీ ఎన్.టి. రామారావు:- అమాత్యం నైతిక బాధ్యత వహించలేరా అండీ?

Mr. Speaker:- 304s are postponed and posted tomorrow. Now discussion on the Governor's Address.

Sri N.T. Rama Rao:- What about our demands? We press our demands again.

Mr. Speaker:- I have given my ruling. You cannot go against the ruling.

(Interruption)

(తెలుగుదేశం పార్టీ సభ్యులు నిలుచున్నారు)

మిస్టర్ స్పీకర్:- మీరు అనేది అడ్మినిస్ట్రేటివ్ మాటర్ - మినిస్టరుగారిని ఉంచడమా తీయడమా అనేది వారి యిష్టం·····

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- మినిస్టరుగారిని బర్తరఫ్ చేయాలి.

మిస్టర్ స్పీకర్:- అది నాకు సంబంధం కాదు అని మీకు తెలుసు·····

Sri N.T. Rama Rao:- He is the Leader of the House. So I am demanding. How can he continue him as a Minister?

మిస్టర్ స్పీకర్:- అది ఎడ్మినిస్ట్రేటివ్ సబ్జెక్టు····· మీరు హౌసులో ఏమైనా తీసుకోవచ్చా?·····

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- మీరు ఛాంబర్‌లో ఎగ్రీ అయ్యారు. యిది చర్చకు వస్తుందని, ప్రభుత్వం జవాబు యివ్వాలని అనడం జరిగింది. రోశయ్యగారు వున్నారు. యివన్నీ అడిగారు - ఒప్పుకున్నారు. That is the main demand. As far as the ruling is concerned, it is left to you. Our main issue was about Hon'ble Minister. How can he continue?

మిస్టర్ స్పీకర్:- నా రూలింగుకు సంబంధం లేదు.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- ఆ అంశాన్ని లేవదీసినప్పుడు దాని మీద మాట్లాడాలి అనుకున్నాము - రికార్డులో వున్నది. ముఖ్యమంత్రిగారు కూడా నిన్న రికార్డులోకి పోయారు. నాకు కూడా బాధ అనిపిస్తున్నది·····

(ఇంటరప్షన్)

మిస్టర్ స్పీకర్:- తీసేశారా, లేదా అనే దానికి నాకు ఏమి సంబంధం?····· That is an administrative matter. I cannot help.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- సంబంధం లేదు - మీరు చెప్పింది విన్నారు - ముఖ్యమంత్రిగారిని చెప్పమనండి? మీరు అడగాలి.

మిస్టర్ స్పీకర్:- రూలింగు మీద కాదు కదా·····

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- మీ ద్వారా అడగాలి - రోశయ్యగారిని అడిగాము. మీ ద్వారా ముఖ్యమంత్రిగారిని అడుగుతున్నాము. మీ ద్వారా గౌరవనీయులైన బాపిరాజు గారిని కూడా గౌరవప్రదంగా అడుగుతున్నాము. ప్రతిపక్ష పార్టీ కాదు, కాంగ్రెసు పార్టీకి చెందిన తోటి శాసనసభ్యులు అందరూ అనుకుంటున్నారు·····It is not only the

opposition, everybody is talking everywhere. మంచి ఉద్దేశ్యంతో చెప్తున్నాను. దురుద్దేశ్యంతో కాదు – నేను ఆపాదించడం లేదు. రికార్డుల్లోకి పోయారు. మా పార్టీగా బాపిరాజుపై ఆపాదించడానికి సిద్ధంగా లేము. జుడీషియల్ ఎంక్వయిరీ తరువాత వస్తుందని మీ ద్వారా ఛాంబర్‌లో చేశారు యీ డిస్కషన్. కేవలం ప్రివిలేజ్ కాకుండా, రాజీనామా గురించి ప్రస్తావన చేస్తాము అని రికార్డుల్లో వున్నది. దానిపై ప్రభుత్వ స్పందన కావాలి. సరైన జవాబు కావాలి. మీ రూలింగుకు కట్టుబడివున్నాం.

మిస్టర్ స్పీకర్:– ఈ సబ్జెక్టును వారు లేవదీస్తున్నారు. మీరు అడిగిన దానికి...

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– మీ ద్వారా బాపిరాజుగారిని అభ్యర్థిస్తున్నాను. Because he has committed and he has gone on record..... It is just like a confessional statement. దీనివల్ల, తొలగిపోతే బాగా వుంటుంది గౌరవప్రదంగా వుంటుంది. జుడీషియల్ ఎంక్వయిరీ తరువాత మళ్ళీ ఆయన మినిస్టరుగాని ముఖ్యమంత్రి అవ్వనీ, గవర్నరు అవ్వనీ మాకు అభ్యంతరం లేదు. వుయ్ విష్ హిం బెస్టు ఆఫ్ లక్..... నైతిక విలువలను పరిరక్షించి, నైతిక బాధ్యత వహించి రాజీనామా చేయాలి. మేము కాదు అందరు అనుకుంటున్నారు. కాంగ్రెసు సభ్యులు అనుకుంటున్నారు మరీ మరీ చెప్తున్నారు. బాపిరాజుగారి జీవితం మరింత గౌరవప్రదంగా వుండాలంటే, వారు రిజైన్ చేస్తే బాగుంటుంది.

Mr. Speaker:– That is not the matter concerned here. You raised that point. ఆయన కూడా లేచారు – హీ వాజ్ ఆన్ హిజ్ లెగ్స్..... చెప్ప నీయకుంటే ఆయన కూర్చున్నారు. నేను ఎలా చేయలేదు.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:– ఒక్కమాట దయచేసి వినండి. ప్రతిపక్షాలకు సంబంధించి నంతవరకు అందరం అడిగాము. ఇది నైతిక ధర్మమని అడిగాము. ముఖ్యమంత్రిగా వారి యొక్క బాధ్యత వారికి వున్నది. వారు తీసేస్తారో, ఉంచుతారో వారే నిర్ణయం తీసు కుంటారు. నైతిక బాధ్యత అని మాత్రం చెప్తున్నాను. వారు యివ్వడం, యివ్వక పోవడం వారి మీద ఆధారపడి వున్నది తప్ప మేము డిమాండు చేయడం తప్ప వారే నైతిక బాధ్యతను గుర్తించి వారే రిజైన్ చేస్తే అది ఆంధ్రప్రదేశ్ ప్రజల ముందు ఆయన విలువ పెరుగుతుంది. కాని, వారు అనుకున్నా, అది ప్రజలకు వదిలేస్తాము – ఏమి చేస్తారనే సంగతి – యిది మాత్రం పొరపాటు చేశామని వారే అంగీకరించారు కనుక యిది ప్రజలకు వదిలేద్దాము – వారే సమాధానం చెప్తారు.....

మిస్టర్ స్పీకర్:– మీరు చెప్పింది నేను చెప్పాను – ఇది హౌసు మాటర్ కాదు.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:– నైతిక ధర్మం చేయండని – చేయలేకపోతే వారికి సంబం ధించిన విషయం ప్రజలకు వదిలేస్తామని మనవిచేస్తున్నాను..

శ్రీ కె. రోశయ్య:— నిన్న, యీరోజు కూడా శాసనసభలోనూ, వెలుపలా కూడా యీ డిస్టిల్లరీస్, బ్రూవరీస్ పైన తీవ్రమైన చర్చలు, అనేకమైన వాదనలు కూడా వింటున్నాం. రాఘవరెడ్డిగారు చక్కగా చెప్పారు. మేము డిమాండు చేశాము, నైతికంగా మీరు బాధ్యత తీసుకుని చేయాలి అనే మాట చెప్పారు. చేయాలని కంపెల్ చేయలేము. కంపెల్ చేయడం మా బాధ్యత కాదు.....

(ఇంటరప్షన్)

ఆల్‌ర్నేట్ — వారు కూడా చేయమని చెప్పుతున్నారు. వారి అభిప్రాయాలు వారు వ్యక్తం చేశారు. తమరు వింటూనే వున్నారు. ప్రజలు కూడా వింటున్నారు. స్టేట్‌మెంటు చేసే టప్పుడు ఫ్యాక్ట్స్ అరమరికలు లేకుండా వుంచారు. ఉంచి ఒక మాట చెప్పారు. బిజినెస్ రూల్సు ప్రకారం నడుచుకోవడం తప్ప ఏమీ లేదు. ఇంత పెద్ద సంఖ్యలో యివ్వండి అనడం సబబు కాదు అని వారు ఒక మాట అన్నారు. ఆరోపణలు కొన్ని చేశారు నా పైన — ఒకటి డిస్టిలరీస్ మీద, ఒక బ్రూవరీస్ మీద అని చెప్పారు. 48 గంటల్లో నాకు వేరే జుడీషియల్ ఎంక్వయిరీ — వేరే విచారణ అక్కరలేదు — రామారావు దగ్గర నుంచి మిగిలిన ప్రతిపక్షాల వారుగాని, కలిసి గాని, విడివిడిగా గాని, మీరు యీ 24 మంది కనుక నాకు ఒక్క రూపాయి యిచ్చినట్లుగా సమాచారం వస్తే — అధ్యక్షా, మీరు విన్నారు కదా? ఇందాక నుంచి వారు చెప్పేది.....

(ఇంటరప్షన్)

శ్రీ ఏ. మాధవరెడ్డి:— ఇచ్చినవాడు ఇచ్చినట్లుగా చెప్పడని జుడీషియల్ ఎంక్వయిరీ వేశారు.

(ఇంటరప్షన్)

శ్రీ కె. రోశయ్య:— అధ్యక్షా, నేను మొదలు పెట్టకుండానే,......

మిస్టర్ స్పీకర్:— క్లియర్ చేసినా, రూలింగు మీద అందరు ఎగ్రీ అయిన తరువాత, రూలింగు మీద కాకుండా రెండవ ఇష్యూ మీద సమాధానం చెప్పాలని కోరు తున్నారు. సమాధానం చెప్పే అవసరం కూడా లేదు. అసలు, మాగ్నానిమస్‌గా అప్రిషియేట్ 2.10 చేయడానికి బదులుగా ఇంకోదారి పోతున్నారు. నేను చెప్పిన తరువాత కూడా అడ్డుపడితే మ. ఎట్లా?

శ్రీ కె. రోశయ్య:— అధ్యక్షా, కేవలం ఆరోపణలు చేస్తాము. ఆ ఆరోపణలకు తగిన సాక్ష్యాధారాలు వుండవు. ఆరోపణ చేయగానే తప్పుకోండి అనే మాటను ప్రతిపక్షాల నుండి ఏ మిత్రుడు చెప్పినా, ఏ ప్రభుత్వం కొనసాగదు అనే మాట మనవిచేస్తున్నాను.

(ఇంటరప్షన్స్)

అధ్యక్షా, అనేకమంది మిత్రులతో మాట్లాడాను. నేను ఉదయం వెంకటేశ్వరరావుగారితో, నాగేశ్వరరావుగారితో కూడా చెప్పాను. పశ్చిమ బెంగాల్‌లో ముఖ్యమంత్రి పైన కొన్ని ఆరోపణలు వచ్చాయి. ఆరోపణలు వేయగానే ఆయన దిగిపోతే పరిపాలన సాగుతుందా? అది పద్ధతేనా? మీరు అంగీకరిస్తారా? మీరు ఆరోపణలు చేసిన వాటి మీద ముఖ్యమంత్రిగారు న్యాయ విచారణ వేశారు. విచారణ తరువాత తీర్పు ఏదయితే వస్తుందో, ఆ తీర్పుకు బద్ధులమై ఉంటామనే మాట ప్రత్యేకంగా పునరుద్ఘాటించవలసిన అవసరం లేదు. అధ్యక్షా, బాపిరాజుగారి సంగతి వదలిపెట్టండి. నా గురించి ఆరోపణలు వేశారు.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:- అధ్యక్షా, చిన్న విషయం మనవి చేస్తాను. పశ్చిమ బెంగాల్‌లో ప్రభుత్వం పాటించే అనేక ఆదర్శాలను ఈ ప్రభుత్వం పాటించిందా అని అడుగుతున్నాను. ఇక్కడ ఆ రిఫరెన్సు అవసరం లేదు. చెప్పదలచుకున్నదేదో చెప్పమనండి.

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా, ఒకానొక సందర్భంలో ఉదాహరణలు చెప్పవద్దనేది మీ వాదన అయితే తీసివేద్దాము. మేము ఆచరణలో అనుసరించలేదు అనేటట్లయితే అట్లాగే నడుచుకుందాము.

శ్రీ పి. నాగేశ్వరరావు:- అధ్యక్షా, ప్రతి వారికీ రెస్పాన్సిబిలిటీ వుంది. ప్రభుత్వానికి రెస్పాన్సిబిలిటీ వుంటే జనం దగ్గరకు వెళ్ళి తేల్చుకుంటారా? లేదా వీరు వెళ్ళి (టి.డి.పి. వారిని వుద్దేశించి) తేల్చుకుంటారా? అధ్యక్షా, మాకు కావలసింది ఒక్కటే.....

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా, నాగేశ్వరరావుగారు చక్కగా చెప్పారు. ప్రజానీకం సమయం వచ్చినప్పుడు తీర్పు యిస్తారు. నేను కోరేది ఒక్కటే.....

శ్రీ పి. నాగేశ్వరరావు:- అధ్యక్షా, వారు పొద్దున చెప్పిన మాటే చెప్పాము. విత్ ఆల్ యువర్ ఇంటరెస్ట్స్..... మీ మంత్రులు, శాసనసభ్యులు కూడా యిస్తే బాగుంటుందని బయట కామెంట్స్ వేస్తున్నారు. ఆ విషయం కూడా తెలుసు. చీఫ్ మినిస్టర్‌గారు బాధపడ్డారని చెప్పారు. Everybody is knowing it and you are hiding. మోరల్ రెస్పాన్సిబిలిటీ వుంటే రాజీనామా యివ్వండని అడుగుతున్నాము. 'మాకు గుచ్చుకోదు' అని వారు అనుకుంటే అది వారి యిష్టం. It is left to them.

శ్రీ ఎన్.టి. రామారావు:- అధ్యక్షా, టరమ్స్ ఆఫ్ రిఫరెన్సు చెప్పలేదు. తెలిసో, తెలీకో చేశానని ఒప్పుకుంటున్నారు.

(ఇంటరప్షన్స్)

How is he eligible to continue? I am asking. I am asking all the Cabinet Members. With what right he wants to continue?

I am asking straight. ఈ మాత్రం నైతిక బాధ్యత మీకు లేదా? I am asking straight. What are the terms of reference?

(ఇంటరప్షన్స్)

శ్రీ టి· జీవన్‌రెడ్డి (జగిత్యాల):- అధ్యక్షా, తగు సాక్ష్యాధారాలు వుంటే చూప మనండి·

మిస్టర్ స్పీకర్:- మీకు పర్మిషన్ యివ్వలేదు, మీరు మాట్లాడుతున్నారు· మనం దరికి శాసనసభ రూల్స్ తెలుసు కదా·

శ్రీ కె· రోశయ్య:- అధ్యక్షా, మరొక రాష్ట్రంలో జరిగిన విషయాలను ఉదాహరణగా తీసుకోవాలనేది నా వుద్దేశం కాదు· ఆరోపణలు వచ్చినప్పుడు ఎట్లా డిస్పోజ్ చేసుకోవాలో నాగేశ్వరరావుగారు చెప్పారు· 'యిట్ ఈజ్ లెఫ్ట్ టు యు· మీ యిష్టం, ప్రజలే తీర్పు యిస్తారు' అని వారన్నారు· సమయం వచ్చినప్పుడు ఆంధ్రప్రదేశ్ ప్రజానీకం తీర్పు యిస్తారు· తీర్పు యివ్వడానికే వారు వున్నారు· కానీ దానికి పీరియడ్ వుంది· ఆ ప్రకారంగా వెడదాము· ఐదేళ్లకు ఒకసారి ఓటింగ్ ద్వారా ప్రజలు తమ భావాలు తెలుపుతారు· అంతదాకా ఓపికపట్టండనే నేను చెప్పేది· ప్రతిరోజూ వచ్చి తప్పుకోండి అనడం పద్ధతి కాదు· మీరు ఆలోచన చేయండని మనవిచేస్తున్నాను·

(ఇంటరప్షన్స్)

అధ్యక్షా, చూడండి· ఇందాకటి నుండి వారు మాట్లాడుతూ వుంటే నేను ఊరుకున్నాను· ప్రతిపక్షనాయకుడు లేవగానే కూర్చున్నాను· మాట్లాడేవాడిని కూడా· నేను మాట్లాడుతూ వుంటే చంద్రబాబునాయుడు, సీతారాం విషయానికి రాకుండా తప్పుదారి పట్టిస్తే ఎలా? కొంచెం ఓపిక పట్టమనండి· అధ్యక్షా, ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి సంబంధించినంతవరకు ప్రత్యేకంగా నీతులు చెప్పనక్కరలేదు· ప్రతిపక్ష నాయకులు ఒక మాట అన్నారు· ఆయనగారే, మంత్రిగారు లేచి ఒక స్టేట్‌మెంట్ చేశారు, ఇంకా అట్లాగే అట్టిపెట్టుకుంటారా అని అంటున్నారు· బాపిరాజుగారు 'నేను దోషం చేయలేదు, తప్పు చేయలేదు' అన్నారు· ఉన్న ఫాక్ట్స్‌ను ఆయన ప్రెజెంట్ చేశారు·

(ఇంటరప్షన్స్)

శ్రీ ఎన్· చంద్రబాబునాయుడు:- అధ్యక్షా, ఇది పద్ధతేనా?

(ఇంటరప్షన్స్)

అధ్యక్షా, ఇదంతా ఏమిటి?

శ్రీ కె. రోశయ్య:— అధ్యక్షా, వారు మాట్లాడినప్పుడు గౌరవంగా కూర్చున్నాను. నేను మాట్లాడేటప్పుడు వినే ఓపిక తెచ్చుకోమనండి. ఒకరిపట్ల ఒకరం గౌరవం పెంచుకుందాము.

(ఇంటరప్షన్స్)

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:— అధ్యక్షా, .....

మిస్టర్ స్పీకర్:— కూర్చోండి.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:— అధ్యక్షా, నాకు అవకాశం యివ్వండి.

మిస్టర్ స్పీకర్:— రఘుమారెడ్డిగారికి అవకాశం యిస్తాను. ఆ తరువాత వేరే సబ్జెక్టుకు వెడదాము.

శ్రీ కె. రోశయ్య:— అధ్యక్షా, గౌరవసభ్యులు నా మీన ఆరోపణలు చేశారు. నాగేశ్వరరావుగారు, రాఘవరెడ్డిగారు ఒక మాట అన్నారు. 'మీకు వుండే అవగాహనను బట్టి ఒక నిర్ణయం తీసుకోండి' అని వారన్నారు. నామీన వ్యక్తిగతంగా ఆరోపణలు చేశారు కాబట్టి నేను ప్రత్యేకంగా, వ్యక్తిగతంగా స్పందిస్తూ వున్నాను. నా రాజీనామా పత్రం మీ దగ్గరకు పంపిస్తాను, మీ దగ్గిరే పెట్టుకోండి. తేలేవరకు శాసనసభ సమావేశాల కొరకు సభలో కాలుపెట్టను. అదేవిధంగా చంద్రబాబునాయుడు, ముద్దుకృష్ణమనాయుడు, మాధవరెడ్డి, ఈ ముగ్గురి రాజీనామా పత్రాలను కూడా మీదగ్గర పెట్టుకోండి. జ్యుడీషియల్ ఎంక్వయిరీ పూర్తి అయిన తరువాత నేను, నా బంధువులు వున్నారని రుజువైతే నాకు నోటీసు యివ్వకుండానే నా రాజీనామాను ఆమోదించండి. శాశ్వతంగా తప్పుకుంటాను రాజకీయాల నుండి. జ్యుడీషియల్ ఎంక్వయిరీలో రోశయ్య బంధువులు లేరు అని వస్తే వారి ముగ్గురి రాజీనామాలను ఆమోదించండి. ఆ ముగ్గురు శాసనసభలో కాలు పెట్టకుండా వుండడానికి, ఆ నైతిక ధైర్యం వుందా? ఇప్పుడే రాజీనామాలు యివ్వమనండి. వీరా నీతులు చెప్పేది? ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో ఒకానొక సమయంలో రామారావుగారి మీద 192 నేరాలు చేసినట్లుగా ఆరోపణలు వస్తే, 7 సందర్భాలలో రామారావుగారు అవినీతికి పాల్పడ్డారని, తగు సాక్ష్యాధారాలు వున్నాయని తీర్పు వస్తే, గౌరవించకుండా సుప్రీం కోర్టుకు వెళ్లారు.

(ఇంటరప్షన్స్)

వారా మాకు నీతులు చెప్పేది? మాకా వారు చెప్పేది? నువ్వు పాటించు నీతి, మేమూ పాటిస్తాము. మవాళ్ళ నీతులు చెప్పేది. హైకోర్టు తీర్పు వచ్చింది. నువ్వు నిజాయితీగా తప్పుకోవలసింది ఆనాడు. నాకు లేదు అంటున్నావు. మీకు నీతులు అక్కరలేదా? ఎదుటి

వాటికి చెబుతారా? మా స్టాండర్డ్స్ మాకు వున్నాయి. మా పద్ధతులు మాకు వున్నాయి. మా అవగాహన మాకు వుంది.

శ్రీ ఎం. రఘుమారెడ్డి:- అధ్యక్షా.....

(ఇంటరప్షన్స్)

శ్రీ కె. బాపిరాజు:- అధ్యక్షా,.....

శ్రీ ఎం. రఘుమారెడ్డి:- అధ్యక్షా, వారు పేర్లు చెప్పారు. పేరు వున్న వారికి అవకాశం యివ్వండి.

మిస్టర్ స్పీకర్:- మీరు కూర్చోండి తరువాత అవకాశం యిస్తాను.

శ్రీ కె. బాపిరాజు:- అధ్యక్షా, నాయకులు చాలా మంది మాట్లాడారు. వారంతా నా రిజిగ్నేషన్‌ను ప్రయారిటీగా తీసుకోవడం జరిగింది. వారిలో మెజారిటీ సభ్యులు నాయందు మంచితనం వుందని, కరెక్టు మనిషి అని అంటూ లౌక్యంగాను, రకరకాలుగాను అందరు నాయందు అభిమానం చూపించి, రాజీనామా యిస్తే యింకా గౌరవం పెరుగుతుంది అని చెప్పడం జరిగింది. వారి ఉద్దేశంలో దురుద్దేశం కనబడలేదు. చాలా మంచి సలహా యిచ్చారు. స్టార్టింగ్‌లో ఎన్.టి. రామారావుగారు పత్రికల ద్వారా, నా ద్వారా ఏదో కుంభకోణం జరిగినట్లు అన్నారు. డబ్బు విషయం ఆయన నోటితో అనలేదు. మిగతా వారు అన్నారు. నైతిక విలువల గురించి మాట్లాడి, నైతిక బాధ్యత వహించి రిపోర్టు వచ్చే దాకా రాజీనామా చేసి రిపోర్టు వచ్చిన తరువాత మరలా రావడం ఎందుకు? పర్మనెంటుగా పోతే గౌరవంగా వుంటుంది. పర్మనెంట్‌గా అంటే అసెంబ్లీ కారిడార్స్‌లోకి మాత్రమే రాకుండా కాదు, పార్టీలో జీవితాంతం దాకా రాకుండా వుండాలి. ఎన్.టి. రామారావు గతంలో రాష్ట్రాన్ని పరిపాలించినవాడు, మరలా పరిపాలించాలనే కోరిక వున్నవాడు. ఆయన రాజీనామాను, నా రాజీనామాను తమ దగ్గర పెట్టి.....

(ఇంటరప్షన్స్)

అధ్యక్షా, నా రాజీనామా పత్రం యిప్పుడే యిస్తాను. జ్యుడీషియల్ ఎంక్వయిరీ అయిన తరువాత నా మీద నింద లేకపోతే - అడ్మినిస్ట్రేషన్‌లో తప్పు లేదు అధ్యక్షా - వారు రాజీనామా చేస్తారా? ముఖ్యమంత్రిగారు తప్పు చేసినట్లుగా అనలేదు. అయినా గ్రేవ్ మిస్టేక్ If a little percentage, not 90 or 50, a grade of percentage is proved in judicial enquiry, permanently I will get out. అటువంటి ఆరోపణలు చేసిన వారు కంటిన్యూ కావడం దేశానికి మంచిది కాదు. ఒకేసారి

రాష్ట్రానికి మేలు చేసిన వారము అవుతాము· రెండు రాజీనామా పత్రాలను తమ దగ్గర పెట్టుకోండి· మా మేలు కోరిన వారు అవుతారు· మా ఇద్దరి రాజీనామాలు తీసుకోండి·

శ్రీ ఎన్·టి· రామారావు:– అధ్యక్షా, జరిగిన విషయాన్ని సభ దృష్టికి తెచ్చాము· అంతే తప్ప దీనిలో వారి రాజీనామా, వీరి రాజీనామా అని కాదు· జరిగిన విషయాన్ని మీ దృష్టికి తెచ్చాము· మీ ద్వారా న్యాయం జరగాలని కోరుకున్నాము· దాని విషయంలో ఇది ఎవరయితే చేసారో మంత్రివర్యులు వారే స్టేట్‌మెంట్ ఇచ్చారు· నేను కొత్తగా సృష్టించడం లేదు· నేను తెలిసో, తెలియకో, అవగాహన ఉండో లేకో పర్మిషన్ ఇచ్చారని వారే చెప్పారు· నేను ఏమీ చెప్పలేదు· నా రాజీనామా, వారి రాజీనామా దీనికి సంబంధం లేదు·

(అంతరాయం)

నైతిక బాధ్యత వహించి – ఏదయితే నేను తెలిసో, తెలియకో చేసానని వారన్నారు· దానికి గౌరవ ముఖ్యమంత్రిగారు బాధపడ్డారు· దాని విషయంలో మేము అడుగుతున్నాము తప్ప వారికి, వీరికి పోలికలు తెచ్చి వారు రాజీనామా చేస్తే, మేము చేస్తాము అన్నమాట లేదు· నైతిక బాధ్యత వహించి, ఫార్మాలిటీ మీద వారి స్టేట్‌మెంట్ మీద, వారు ఈ హౌసులో చెప్పిన విధానం మీద, వారు అన్న మాటల మీద వారు నిలబడాలని చెప్పి కోరుతున్నాను· దాని మీద ప్రెస్ చేస్తున్నాము మా డిమాండ్స్ మీద·

(అంతరాయము)

మీకు నైతిక విలువ ఉంటే రాజీనామా చేయండి· మా డిమాండ్స్ కనుక అంగీకరించకపోతే మేము అందరమూ కూడా ఒక్కటే మాట మీద మొత్తం హౌసు డిజాల్వ్ చేస్తారా? కమాన్· ఎలక్షన్‌కి వెళదాము· ఐ యామ్ ఆస్కింగ్· లెటజ్ గో టు ది పీపుల్· ప్రజల దగ్గరకు వెళదాము రండి·

(అంతరాయం)

మీకు ధైర్యం ఉంటే రండి· చిత్తశుద్ధి ఉంటే రండి· నైతిక విలువ ఉంటే రండి·

(అంతరాయం)

శ్రీ ఎం· రఘుమారెడ్డి:– అధ్యక్షా, బాపిరాజుగారు ఇప్పుడు ఇక్కడ అన్నది ఎట్లా ఉందంటే నక్కకు, నాగ లోకానికి పోల్చారు· ఆయన ఎన్·టి·ఆర్·తో పోల్చుకోవడం అంత తేలిక కాదు· ఆయనతో ఏ శాసనసభ్యుడు సరిపోడు· ఆయన ఎన్·టి·ఆర్·ను అనడం కాదు· అందరమూ ఎలక్షన్‌కు పోదాము· హౌసు డిజాల్వ్ చేసి పోదాము రండి· దానికి

మేము తయారుగా ఉన్నాము. హౌసు డిజాల్వ్ చేయండి. ఛాలెంజ్. ఎలక్షనుకు పోదాము. ధైర్యం ఉంటే, హౌసు డిజాల్వ్ చేయండి. ఎలక్షన్సు పెట్టండి.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:– మాట్లాడే వాళ్లను మాట్లాడనివ్వండి. మీరు కూర్చోండి. Now I appeal to all the Members to resume their seats. సభను సరిగా నడవ నివ్వండి. ఈ విధంగా చేస్తే ప్రజలు సహిస్తారా? మొదలు కూర్చోండి. నిలబడే అలవాటు పెట్టుకోకండి. కూర్చోండి.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:– అధ్యక్షా, .....

మిస్టర్ స్పీకర్:– సమరసింహారెడ్డిగారు మీరు కూర్చోండి. ఎవరు రాజీనామా చేస్తారు? ఎవరూ చేయరు. అవన్నీ ఎందుకు ఇక్కడ? ఎవరూ రాజీనామా చేయరు.

(అంతరాయం)

మీరు కూర్చోండి. మీకు మామూలుగా అవసరం లేదు. ఎందుకు ఇవ్వాలి? కూర్చోండి నౌ ది మ్యాటర్ ఈజ్ క్లోజ్డ్. (టి.డి.పి. సభ్యుల నుద్దేశించి) మీకు డిప్యూటీ లీడర్ ఉన్నారు. విప్ ఉన్నారు. వాళ్లను లేవనిద్దాము. మీరు ఎందుకండి లేచి నిలబడేది?

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు:– మా పేర్లు తెచ్చారు.

మిస్టర్ స్పీకర్:– 4 గంటల వరకూ ఇచ్చినా రాజీనామా గురించే చెబుతారు. రామారావుగారు చెప్పారు. వారి నైతిక బాధ్యత అని వారు చెప్పినప్పుడు ఈ సబ్జక్టు క్లోజ్ చేయాలి. మళ్లీ నాలుగు పేర్లు తెచ్చే అవసరం లేదు. ఇది ఇక మీరు చెప్పవలసిన అవసరం లేదు. అసెంబ్లీ సమావేశాలలో ఇది కాదు ఇప్పటి సబ్జక్టు. అసలు సబ్జక్టు విడిచి పెడితే ఎట్లా? అందరూ చూస్తున్నారు. రేపు పేపర్లు వ్రాస్తాయి మీవి.

(అంతరాయం)

నౌ ఐ యామ్ గోయింగ్ టు గవర్నర్స్ అడ్రస్.

శ్రీ ఏ. మాధవరెడ్డి:– నో, నో.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:– నాగేశ్వరరావుగారూ, మీరు ఇప్పుడు గవర్నరుగారి అడ్రసు మీద మొదలు పెట్టాలి. ఈ సబ్జక్టు ఇక్కడితో అయిపోయింది. ఎవరూ ఏమి అనుకున్నా,

డిస్కషన్ చేసారు. రూలింగు ఒప్పుకున్నారు. వేరే సమస్య తెచ్చారు. ఆ సమస్య కూడా మాట్లాడారు. రెండవ సమస్య అయినాక మీరు మాట్లాడారు. పేరు తెచ్చారు అంటే ఎవరి పేరూ తిట్టలేదే.

శ్రీ పి. నాగేశ్వరరావు:- అధ్యక్షా, మీ ఆదేశం ప్రకారంగా గవర్నరుగారి అడ్రసు మీద చర్చించడానికి సిద్ధంగా ఉన్నాము. అట్లాగే సమాధానం కూడా చెప్పాలి సర్.

శ్రీ ఏ. నరేంద్ర:- సర్, మాకు అవకాశం ఇవ్వరా? మా నాయకులు మాట్లాడితే సరిపోతుందా?

మిస్టర్ స్పీకర్:- అది మీ నాయకులను అడగాలి. ఇచ్చిన సమయాన్ని ఉపయోగించుకోవాలి. నరేంద్రగారూ అంత కోసం ఉంటే లాభం లేదు.

శ్రీ ఏ. నరేంద్ర:- మా నాయకులు మాకు ఇవ్వవద్దు అన్నారా? లేదే.

శ్రీ పి. నాగేశ్వరరావు:- సర్, ఐ వాంట్ టు స్పీక్. గవర్నరుగారి అడ్రసు మీద మేము మాట్లాడేది ఉంది. మేము మోషన్ ఆఫ్ థాంక్స్ ఎట్లా కాదో చెప్పాలని ఉంది. కానీ వారు పరస్పర ఆరోపణలు – వీరూ, వారూ రాజీనామాలు ఇవ్వమని, జనరల్ ఎలక్షన్సుకు పోదామని అన్నారు. వారు ఏమి చెబుతారో? మాకు అవకాశం ఇవ్వాలి కదా? ముగ్గురి రాజీనామా పెట్టి మీ దగ్గర ఉంచితే క్లీన్ చిట్‌తో వస్తే ఉంచండి, లేదా వారి రాజీనామా యాక్సెప్ట్ చేయమన్నారు. వారు మొత్తం ఎలక్షన్సుకు పోదామన్నారు. జనం దగ్గర తేల్చుకుందామన్నారు. ఏమి తేల్చుకుంటారో సర్. మాకు గవర్నరు అడ్రసు మీద అవకాశం కల్పించండి. మాకు మాట్లాడాలని ఉంది. ప్రొసీడింగ్ యువర్ ప్రొటెక్షన్ టు అజ్.

మిస్టర్ స్పీకర్:- ఈ ప్రొటెక్షన్ అనేది శాసనసభ్యులు సహకరిస్తేనా? మేము అందరమూ లేచి మాట్లాడతాము అంటే, మాట్లాడనివ్వడం లేదంటే ఎవరి మీద ఆరోపణలు పెడదామని? స్పీకర్ మీద ఆరోపణలు పెడదామనా? మీరు అన్నది నాకు సరిగా చెప్పండి. నాగేశ్వరరావుగారూ అసెంబ్లీ అందరికీ లేదా?

శ్రీ పి. నాగేశ్వరరావు:- వారికి 180 మంది ఉన్నారు. మా దగ్గర 100 మంది ఉంటే చెప్పేవాళ్ళం.

మిస్టర్ స్పీకర్:- ఛాంబర్‌లోకి వచ్చి నా మండలిని బాగు చేయమని, నా సమితి బాగోలేదని, నా గ్రామ పంచాయతీ బాగోలేదని పైన చూసేవాళ్ళ చెబుతున్నారు. దానికి బాధ పడి మళ్ళీ చెబుతున్నాము.

Sri P. Nageswara Rao:- You give me protection. I am ready to start discussion on the Governor's Address.

మిస్టర్ స్పీకర్:— వాట్ ప్రొటెక్షన్ యు నీడ్? ఇక్కడ లోపలికి వచ్చే పోలీసులా? మీరు మాట్లాడమన్నప్పుడు శాసన సభ్యులందరికీ సంబంధించి ఉంది. నేను నిన్న మీకు చెప్పాను.

శ్రీ పి. నాగేశ్వరరావు:— ఏమి చెప్పారు?

మిస్టర్ స్పీకర్:— పైన మీరు పాస్‌లు ఇచ్చిన వాళ్ళు అబ్జర్వ్ చేసి శాసన సభ ఇట్లా కాదు, ఇది ఇట్లా ఎందుకు నడుస్తోంది అన్న బాధను వెలిబుచ్చారు. మీరు మాట్లాడితే నేను వద్దనలేదు. ఛాలెంజ్ చేసుకునేది సబ్జక్టు కాదు. ఇది సబ్జక్టు కాదు. సబ్జక్టు డీవియేట్ అయింది. కానీ నేను ఇదే మాట్లాడుతూ పోతాను అంటే శాసనసభను నడవనివ్వము అంటే బాగాలేదు.

శ్రీ ఏ. మాధవరెడ్డి:— రోశయ్యగారు ఛాలెంజ్ చేశారు.

(అంతరాయం)

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:— సి.ఎం. గారు చెప్పారు. వారు ఒప్పుకున్నారు.

మిస్టర్ స్పీకర్:— వారు ముగ్గురిని రాజీనామా ఇవ్వమంటే 300 మందిని ఇవ్వమని మీరు అడిగారు. సమస్య అంత తీవ్రమయినది అని కాకుండా దానికి సమాధానం తిరిగి రాఘవరెడ్డిగారు చెప్పినా, నాగేశ్వరరావుగారు చెప్పినా ఇది అడ్మినిస్ట్రేటివ్ మ్యాటర్. మంత్రిగారు తీసుకోవలసి ఉంది. ప్రజలు తేలుస్తారు, అన్నప్పుడు దానిని విడిచి పెట్టాలి. అసెంబ్లీ ఉన్నది రాజీనామాలకా? లేక ప్రజల సమస్యలు తేల్చడానికి లేదా?

శ్రీ ఏ. మాధవరెడ్డి:— ఇది ప్రజల సమస్య కాదా?

మిస్టర్ స్పీకర్:— ప్రజల సమస్యలు మీ రాజీనామాలా?

శ్రీ ఏ. మాధవరెడ్డి:— సర్, రోశయ్యగారు మా పేర్లు తెచ్చారు. మా ముగ్గురికీ అవకాశం ఇవ్వండి.

మిస్టర్ స్పీకర్:— మీ ముగ్గురికీ అవకాశం ఇస్తే 4 గంటల దాకా నడిచిపోతుంది. మీకు సబ్జక్టు వద్దా? మీకు కూర్చునేది రాకుంటే ఏమి చేయాలి?

శ్రీ పి. నాగేశ్వరరావు:— అధ్యక్షా, నేను గవర్నరుగారి అడ్రస్సు మీద మాట్లాడే దానికి రెడీగా ఉన్నాను. మోషనాఫ్ థాంక్స్ చెప్పే అవసరం లేదని మేము చెప్పాలి.

మిస్టర్ స్పీకర్:- మీరు రెడీగా ఉన్నారు. మీరు శాసనసభ్యులకు అప్పీల్ చేయండి. మీరు ఫ్లోర్ లీడర్స్. Is it not responsibility of yours?

Sri P. Nageswara Rao:- I am ready to speak on Governor's Address. ఈ లోపల అందరూ పరస్పరం ఛాలెంజీలు తీసుకున్నారు. మాకు ఛాలెంజీలతో అవసరం లేదు. ఓన్లీ మోరల్లీ ఆస్కింగ్ దెయిర్ రిజిగ్నేషన్. వారు ఏమి చెప్పారో విన్న ప్రజలు వారికి సమాధానం చెబుతారని మేము చెప్పాము.

మిస్టర్ స్పీకర్:- నైతికంగా వారి మీద ఉందని చెప్పారు. అది కాదని వారు అందరమూ రాజీనామా పెడదామని వారు సమాధానం చెప్పారు. ఇంక ఆ సబ్జెక్టు కాకుండా లెటజ్ కమ్ టు ది బిజినెస్.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- నా పేరు తెచ్చారు.

(అంతరాయం)

శ్రీ పి.నాగేశ్వరరావు:- 2 1/2 గంటలయింది. నేను ఒక అరగంట మాట్లాడతాను.

శ్రీ ఏ. మాధవరెడ్డి:- మేము సమాధానం చెప్పుకోవాలి కదా?

మిస్టర్ స్పీకర్:- మీరు మాట్లాడేది ఉంది. సమాధానం చెప్పేది ఉంది. మీ ముగ్గురికీ అవకాశం ఇస్తే మూడు గంటలు దాటిపోతుంది.

శ్రీ ఏ. మాధవరెడ్డి:- వారు ఛాలెంజ్‌గా అన్నారు. మా ముగ్గురికీ అవకాశం ఇవ్వండి.

మిస్టర్ స్పీకర్:- మీ ముగ్గురికీ అవకాశం ఇచ్చిన తరువాత దానికి సమాధానం...

శ్రీ ఎం. ఓంకార్:- ప్రధాన ప్రతిపక్ష సభ్యులకు విజ్ఞప్తి చేస్తున్నాను. మాకు 5 నిముషాలయినా ఇవ్వరా? మేము మాట్లాడాలా వద్దా? 4 గంటలకు పూర్తి చేద్దాము అంటున్నారు. మేమందరమూ మాట్లాడాలి.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:- నేను ఏమి చేయాలి? కొద్దిగా సభ్యులను అడగండి. మీరు అడగండి. నేను తెలుసుకోదలచుకున్నాను.

(అంతరాయం)

శ్రీ ఎం. ఓంకార్:- మీరు ప్రభుత్వంలో వున్నా (టి.డి.పి. సభ్యులను వుద్దేశించి) కాంగ్రెస్ వారు ప్రభుత్వంలో వున్నా, నేను ఒక్కడినే అయినప్పటికీ నాకు అదే అవకాశం వుంది. ఆ ఈర్ష్య వారికి వుంటే (టి.డి.పి.) వారి ముఖాన వారే బూడిద చల్లుకున్నట్లు అవుతుంది. 2·3

శ్రీ పి. నాగేశ్వరరావు:- అధ్యక్షా, అధ్యక్షా.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- అధ్యక్షా, వారు నా పేరు తెచ్చారు కనుక రూల్స్ ప్రకారం నాకు అవకాశం యివ్వాలి.

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా, తమరు గవర్నర్‌గారి ప్రసంగం మీద చర్చకు ఉపక్రమించండి. ముందుగా వారు నా పేరు తెచ్చారు కనుక నేను అవకాశం తీసుకున్నాను ముందు నేను తీసుకోలేదు. నాకు ఆ అవసరం లేదు. వారు ప్రస్తావన చేసిన తరువాత జవాబు చెప్పవలసిన అవసరం నాకు వుంది. జవాబు చెప్పాను. నా అంతట నేను వారి పేరు తీసుకురాలేదు. రికార్డు చూడండి. నాకు అలవాటు కూడా కాదు. వారు నిన్న, ఈరోజు మాట్లాడారు. రెండు రోజులు వరుసగా ఆరోపణలు చేస్తే, చెవిలో పువ్వు పెట్టుకొని, నోట్లో వేలు వేసుకుని కూర్చోమంటారా చెప్పండి. అధ్యక్షా, కిరోసిన్‌లో గుడ్డ తడిపి, కాల్చి ముఖాన వేస్తే నేను కూర్చోవాలా?

(ఇంటరప్షన్స్)

అనుకున్న ప్రకారం గవర్నర్‌గారి ప్రసంగంపై చర్చ మొదలు పెట్టవలసిందిగా కోరుతున్నాను. లేనట్లయితే, You will have to run the House according to your wish.

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్:- మీరందరూ ఒకేసారి మాట్లాడితే ఎలా? సభ ఎలా నడపాలో చెప్పండి.

(ఇంటరప్షన్స్)

ఈ శాసనసభలో ఎంత చెప్పినా ఎవరూ వినడం లేదు. (టి.డి.పి. సభ్యులను వుద్దేశించి) మీరు నడవాలనుకుంటే సభ నడుస్తుంది, లేకపోతే నడవదు. సభ నడపవలసిన అవసరం వుందంటారా, లేకపోతే లేచి గొడవ చేస్తారా?

శ్రీ ఎన్. యతిరాజారావు:- అధ్యక్షా, ఒక్కమాట వినండి.

మిస్టర్ స్పీకర్:- మీరు రికమెండ్ చేయవలసిన అవసరం లేదు. అవకాశం యిస్తాను. తరువాత పరిస్థితి ఏమిటి? మీరు రెస్పాన్సిబిలిటీ తీసుకుంటారా?

శ్రీ పి. నాగేశ్వరరావు:- అధ్యక్షా, డెమోక్రాటిక్ పద్ధతిలో ప్రారంభించండి. వారు ఏదో చెప్పారు. హౌస్ నడిపించే పవర్స్ మీకు వున్నాయి. You have got inherent power. They have got the power; Let them come. Let them move a resolution. But you are asking me how to give me protection గవర్నర్‌గారి అడ్రస్ మీద నేను మాట్లాడతాను.

Mr. Speaker:- Once again I appeal to them to resume their seats. నేను ప్రొసీజర్ ప్రకారం గవర్నర్‌గారి అడ్రస్ మీద చర్చ తీసుకుంటాను. నేను సభ్యులందరినీ తమ తమ సీట్లలో కూర్చోవలసిందిగా మరలా కోరుతున్నాను.

శ్రీ ఎన్. యతిరాజారావు:- అధ్యక్షా, ఒక్క నిముషం.

మిస్టర్ స్పీకర్:- యతిరాజారావుగారూ, మీరు చెప్పేది వినదలచుకున్నాను. మీరు రెస్క్యూకి వస్తారా? ముగ్గురిని మాట్లాడించిన తరువాత మీరు రెస్క్యూకి రావాలి. ఆ రెస్పాన్సిబిలిటీ తీసుకుంటారా?

శ్రీ ఏ. మాధవరెడ్డి:- అధ్యక్షా, మేము మీకు గౌరవం యిస్తున్నాము. మీరు ఎప్పుడూ మరో విధంగా అనుకోవద్దు.

శ్రీ ఎన్. యతిరాజారావు:- అధ్యక్షా, వన్ సబ్‌మిషన్.

మిస్టర్ స్పీకర్:- ఇంకా సబ్‌మిషన్ ఏమిటి?

శ్రీ ఎన్. యతిరాజారావు (చెన్నూరు):- అధ్యక్షా, రోశయ్యగారు వారిపై వచ్చిన ఆరోపణలకు సమాధానం చెప్పారు. రోశయ్యగారు మా పార్టీ వారిపైన ఛాలెంజ్ చేయడం జరిగింది. ముగ్గురి పేర్లను ప్రస్తావించారు. వారి పేర్లను ప్రస్తావించినప్పుడు తప్పని సరిగా సమాధానం చెప్పవలసిన బాధ్యత మా వారిపైన వుంది. ఒక్క నిముషం లేదా రెండు నిముషాలు టైమ్ ఫిక్స్ చేసి వారికి సమాధానం చెప్పుకునే అవకాశం కల్పించండి.

మిస్టర్ స్పీకర్:- మీరు రెస్పాన్సిబిలిటీ తీసుకోండి.

శ్రీ ఎన్. యతిరాజారావు:- నేను ఎందుకు తీసుకోవాలి?

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా, నిన్న వారు నా పైన ఆరోపణ చేయడము, దానికి నేను జవాబు చెప్పడమే కాకుండా, ఈనాడు చంద్రబాబునాయుడు నాపైన ఆరోపణ చేశారు.

ఆరోపణ చేశారో, లేదో రికార్డులో చూడండి. రికార్డులోకి లేకపోతే, నిన్న కాదు, ఈరోజు, ఈరోజు మళ్లీ చంద్రబాబు నా పేరు చెప్పి ఆరోపణ చేసినట్లు రికార్డులో లేకపోతే నేను మాట్లాడిన ప్రతి మాటను విత్‌డ్రా చేయడానికి సిద్ధంగా ఉన్నాను. పెద్ద మనుషులు, పెద్దమనుషులుగా వ్యవహరించండి.

(ఇంటరప్షన్స్)

ఇదా పెద్దమనుషులు చెప్పేది? ఈరోజు నాపైన ఆరోపణ చేశారో లేదో మీరే చూడండి. ఆరోపణ చేయకపోతే, రికార్డులో లేకపోతే నేను విత్‌డ్రా చేసుకుంటాను.

(ఇంటరప్షన్స్)

శ్రీ యస్. యతిరాజారావు:– దానికి వారు సమాధానం చెప్పారు

శ్రీ కె. రోశయ్య:– అధ్యక్షా, మరలా ఇదంతా ఏమిటి?

శ్రీ యస్. యతిరాజారావు:– వీరు కూడా చెప్పాలి కదా.

శ్రీ ఎ. నరేంద్ర:– అధ్యక్షా, మేము మాట్లాడవద్దా?

మిస్టర్ స్పీకర్:– మీరు కూడా మాట్లాడండి.

శ్రీ ఎ. నరేంద్ర:– వారు, వీరు పోట్లాడుతూ ఉంటే మా సంగతి ఏమిటి? మేము కేవలం ప్రేక్షకుల వలె హౌస్‌లో వ్యవహరించాలా?

మిస్టర్ స్పీకర్:– మాట్లాడండి.

శ్రీ ఎ. నరేంద్ర:– అధ్యక్షా, మేము యిప్పటివరకు నోరుమూసుకుని ఉన్నాము. అధ్యక్షా, తమరు దయవుంచి మాకు అప్పుడప్పుడు అవకాశం యిస్తూ ఉండాలి. కేవలం సభా నాయకులకు, ప్రతిపక్ష నాయకులకు మాత్రమే అవకాశం యివ్వడం న్యాయం కాదు. సభ్యులకు కూడా యివ్వాలి. అధ్యక్షా, నేను నిన్నటి నుండి వింటూ ఉన్నాను. నాకు మాత్రం ఒకటి అర్థం కావడంలేదు. వాస్తవంగా చెబుతున్నాను అధ్యక్షా.

(అధికార పార్టీ సభ్యుల నుండి నవ్వులు)

నవ్వులాట కాదు అధ్యక్షా ఇది వాస్తవ విషయం. అనుభవజ్ఞులు ముఖ్యమంత్రిగారు ఉన్నారు. రోశయ్యగారు ఉన్నారు అనేకమంది పెద్దలు ఉన్నారు ఇంతమంది పెద్దవారు

ఉండగా, ఒక చిన్న విషయం మీద యిన్ని గొడవలు రెండు రోజుల్నైనా ఇంకా సమాప్తం కాకుండా నడుస్తున్నాయి.

(ఇంటరప్షన్స్)

చెప్పే విషయం వినండి. అంతమాత్రం ఓపికలేకపోతే ఎలా? అధ్యక్షా, మనం అందరం కలిసి సభా సమయాన్ని దుర్వినియోగం చేస్తున్నాము. ఎంతో హుందాగా సభను నడుపుకోవాలనుకుంటూ ఈమాత్రం హుందాగా నడుపుకోగలుగుతున్నాము. చిన్నపిల్లవాడిని అడిగినా చెబుతాడు. అది ఏమంటే, బాపిరాజుగారు నిన్న ఒప్పుకున్నారు, తెలిసో తెలియకో నేను సంతకం పెట్టాను అని ఆయన అన్నారు. రైట్. జీవోలు వెళ్ళిపోయాయి. నిన్న ముఖ్యమంత్రిగారు సభలో జి వో.లు వెళ్ళడం నాకు బాధగా ఉంది, నాకు తెలియకుండా వెళ్ళాని అని అన్నారు. ఒక మంత్రిగారు యిచ్చిన జీ.వో.లను ముఖ్యమంత్రిగారు సభలోనే ఖండించారు. అంతటితో అయిపోయింది కదా అధ్యక్షా. దాని అర్థం ఏమిటి? వెంటనే మంత్రిగారు రాజీనామా చేయాలి. మంత్రిగారి రాజీనామాను అడగాలి, లేదా బర్తరఫ్ చేయాలి. అప్పుడే సభ హుందాగా నడుస్తుంది. ఇదంతా జరిగినా మాట్లాడకండి అంటే ఎలా?

(ప్రతిపక్ష సభ్యులు బల్లలు చరిచారు)

నాకు ఏమీ అర్థం కావడంలేదు. నిన్నటి నుండి వింటూ ఉంటే ఏమీ అర్థం కావడంలేదు.

(ప్రతిపక్షాల నుండి షేమ్, షేమ్ అంటూ కేకలు)

ఒక్క రాజీనామాను కోరడానికి, ఒకరిని బర్తరఫ్ చేయడానికి యింత ఆలోచిస్తే ఎట్లా ప్రభుత్వాన్ని నడుపుతారు? ఏమి నడుపుతారు? నేను మనవిచేసేది ఏమిటంటే హుందాతనంతో
2.40 సభను నడపాలంటే వెంటనే మంత్రిగారు రాజీనామా చేయవలసిన అవసరం ఉన్నది. లేకపోతే
మ. ముఖ్యమంత్రిగారే మంత్రిగారిని బర్తరఫ్‌చేస్తే సభ హుందాగా నడుస్తుంది. అది ఒక్కటే మార్గం. హుందాగా నడపండి అని ఉపన్యాసాలు చెబితే ఎట్లా నడుస్తుంది?

మిస్టర్ స్పీకర్:- మీరు చెప్పదలచుకున్నది అంతా అందరూ చెప్పారు.

శ్రీ ఎ. నరేంద్ర:- నాకు అర్థం కావడంలేదు. ఎందుకు చేయడానికి జంకుతున్నారు? హుందాతనంగా ఉంటుంది. ప్రజలలో గౌరవం పెరుగుతుంది. అందరూ మెచ్చుకుంటారు. ఆలోచన ఎందుకు?

మిస్టర్ స్పీకర్:- నేను మిమ్ములను ఎలౌచేస్తే .మీరు సమయం ఇట్లా తీసుకుంటున్నారు. అందరూ చెప్పినదే చెబుతున్నారు అంతకు మించి ఏమీ లేదు. మీరు చెప్పిందే చెబుతున్నారు.

శ్రీ ఎ. నరేంద్ర:- ఒక మంత్రిగారు ఇచ్చిన జీ వో.లను ముఖ్యమంత్రిగారు దానిని అబేయన్స్‌లో పెడితే దాని అర్థం ఏమిటి?

మిస్టర్ స్పీకర్:- మీరు మళ్లీ మొదటికే వచ్చారు. కనుక ఐ షుడ్ నాట్ ఎలౌ సచ్ థింగ్స్.

శ్రీ ఎ. నరేంద్ర:- సభను నడపడానికి ప్రధానమయిన సమస్య అదే

మిస్టర్ స్పీకర్:- మీరు చెప్పినదే మళ్లీ చెబుతున్నారు. అందరూ అదే చెప్పారు మీరేదో కొత్తగా చెబుతారేమో అనుకున్నాను.

శ్రీ ఎ నరేంద్ర:- అయ్యా కొత్తది అంటే ఉన్న మాటను చెప్పడానికి ప్రయత్నం చేస్తున్నాను.

Mr. Speaker:- Nageswara Rao Garu, I would like to go to the subject now. I am not allowing anybody also. It does not look noice.

శ్రీ ఎ. నరేంద్ర:- కంప్లీట్ చేయలేదు.

మిస్టర్ స్పీకర్:- మీరు చెప్పారు కదా, ఇంకా ఏమిటి?

శ్రీ ఎ. నరేంద్ర:- నేను ముఖ్యమంత్రిగారిని కోరేది వారిని ఒక స్టేట్‌మెంట్ ఇవ్వమని. దాని ద్వారా సమస్య పరిష్కారం అవుతుంది. సభ సాఫీగా నడుస్తుంది. లేకపోతే మార్చి 31 వరకూ ఇదే నడుస్తుంది.

మిస్టర్ స్పీకర్:- మీరు కూర్చోండి. మీరే 4 గంటలయ్యేదాకా చెప్పేటట్లు ఉన్నారు. ఏ బిజినెస్ కాదు. మూడు గంటలవుతున్నా గవర్నర్ అడ్రసు మీద రాకపోయే. Now I am going to the business.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- అధ్యక్షా, నా పేరు తెచ్చారు.

మిస్టర్ స్పీకర్:- మీరు పేరు తీసుకున్నందుకు వారు మీ పేరు తీసుకున్నారు. ఇప్పటికే 3 00 గంటలయిపోయింది.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- నా పేరు తెచ్చారు సర్. నేను చెప్పాలి.

మిస్టర్ స్పీకర్:- అదే చెప్పాను. ఒకసారి తీసినా రెండుసార్లు తీసినా ఒకటే. నౌ ఐ యామ్ గోయింగ్ టు ది బిజినెస్. మీరు కొన్ని గంటలు తీసుకున్నారు. రెండు నిముషాలు అన్నారు. యతిరాజారావుగారు మీరు చెప్పండి. మీరు మాట మీద ఉండాలి. మీరు పీల్ చేయాలి.

(తీవ్రంగా అంతరాయం)

ఇట్ షుడ్ నాట్ గో టు ది రికార్డ్స్? మీకు ఎంత చెప్పినా అంతే. ఏమీ వినేది లేదు. పర్సనల్ అక్విజిషన్ ఉండకూడదు. ఇక్కడ అంతకన్నా ఎక్కువ నడవడంలేదు. నేను నిజంగానే ఎంత రిమార్క్సు పాస్‌చేసినా కూడా మీరు ఫీల్ చేయకుంటే నేను ఏమి చేయాలి. నాకయితే అర్థం కావడంలేదు. ఒకరి పేరు ఒకరు తెచ్చారని అంతేకానీ అంతకన్నా ఎక్కువ మాట్లాడడం లేదు. 5 గంటలదాకా సమయం ఇచ్చినా అంతకన్నా ఎక్కువ మాట్లాడేది లేదు. చూడండి. నేను గ్యారంటీ ఇస్తాను. ఐ గివ్ ఏ ఛాలెంజ్.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- రోశయ్యగారు నా పేరు తెచ్చారు. ఇంతకు మునుపే రోశయ్యగారి పేరు చెప్పినప్పుడు ఆయనగారు లేచి అప్పుడే దానికి క్లారిఫై చేశారు. అయినప్పటికీ కూడా మళ్ళీ ఇంకోసారి లేచి ఛాలెంజ్ చేయడం జరిగింది. ఆయన ఛాలెంజ్‌లోకి నేను పోవడంలేదు. మా లీడర్ చెప్పారు. మీకు ఏమాత్రం కానీ ధైర్యం ఉంటే మళ్ళీ ప్రజల దగ్గరకు పోదాము. ధైర్యం ఉంటే ముందుకు రండి. మొత్తం హౌసుని డిజాల్వ్‌చేయండి. ఈరోజే. ఇక్కడే. అందరమూ కలసి ఎన్నికలకు పోదాము. మీరు ఏమి చెబుతారో, ప్రజలు ఏమి చెబుతారో తేలిపోతుంది. లేకపోతే రోశయ్యగారు చెప్పినదానికి ఏకీభవిస్తాను. నరేంద్రగారు ఏదయితే చెప్పారో ఈ హౌసు వాకౌండాగా జరగాలంటే మంత్రిగారు రాజీనామా చేయాలి. ఒకవేళ మంత్రిగారు రాజీనామా చేయకపోతే ముఖ్యమంత్రిగారు మంత్రిగారిని తొలగించాలి. ఈ హౌసు వాకౌండాగా జరుగుతుంది. మంత్రిగారిని డిస్మిస్ చేయాలి. ఆ ఫైల్సు మీ దగ్గర పెట్టాలని మిమ్ములను కోరు తున్నాము. మేము ఇంతకు మునుపే డిమాండ్సు ఏవయితే పెట్టామో - లెటరాఫ్ ఇంటెంట్స్ పెట్టారో అవన్నీ కూడా కాన్సిల్ చేయవలసిందిగా మరొకసారి మీ ద్వారా ముఖ్యమంత్రిగారిని గవర్నమెంట్‌ని డిమాండ్ చేస్తున్నాను.

Mr. Speaker:- Within a minute you have closed. It is one of the wonders.

శ్రీ ఎ. మాధవరెడ్డి:- గత మూడు సంవత్సరాలుగా మాస్తే మేము ఏ ఆరోపణలు చేసినా కూడా ఆధారం లేకుండా ఏ ఆరోపణ చేయలేదు. ఆరోపణలు చేయడమే కాదు. వాటిని రుజువు చేయించి జి.ఓ.లను రద్దు చేయించాము. ముఖ్యమంత్రిని కూడా పదవి నుంచి దింపించిన ఘనత మా శాసనసభ్యులకే దక్కింది. అదే విధంగా గత రెండు రోజుల క్రితం ఏవయితే 12 బ్రేవరేజెస్‌కు, 12 డిస్టిలరీస్‌కు ప్రభుత్వం పర్మిషన్ ఇచ్చినప్పుడు ఈ విషయాన్ని తెలుసుకుని ఆరోపణ చేయడమే కాదు ఆ ఆరోపణలను నిరూపించడం కూడా

జరిగింది అందులో కొందరు మంత్రులకు, ముఖ్యంగా బాపిరాజుగారికి ప్రధానపాత్ర ఉంది. మిగిలిన కొందరు మంత్రులకు కొంత పాత్ర ఉందని చెప్పడం జరిగింది. దానికి రోశయ్యగారు ఛాలెంజ్ చేశారు. ఏమాత్రం కూడా వెనుకంజ వేయడంలేదు. మా నాయకుడు చెప్పారు నిజంగా మీరు ఛాలెంజ్‌కు నిలబడి ఉంటారా? విచారణ చేయండి. మేము 72 మందిమి రాజీనామా చేస్తాము. మీరు హౌసు డిజాల్వ్ చేయండి. అందరమూ రాజీనామాచేసి ఎన్నికలకు పోదాము. సర్ హౌసు హుందాగా నడవాలంటే మీకు కూడా తెలుసు. మీరు శాసనసభ సభ్యులుగా ఆరున్నర సంవత్సరాలు మీరు కూడా ఇక్కడ ఉన్నప్పుడు ఇక్కడ ఎంత హుందాగా ఉన్నారో ఈ 3 సంవత్సరాల కాలంలో మేము ప్రతిపక్షంగా ఉంటూ ఎంత హుందాగా ఉన్నామో గతంలో ఎన్ని మైకులు విరగకొట్టారో ఎంత గొడవచేశారో అందరికి తెలుసు. అందుకని ఇప్పుడు మా డిమాండ్ బాపిరాజుగారు రాజీనామా చేయాలి. వారు రాజీనామా చేయకపోతే ముఖ్యమంత్రిగారు వారిని డిస్మిస్ చేసేంతవరకూ మా పట్టుదల వదిలేదిలేదు. శాసనసభ హుందాగా జరగాలన్నా, ప్రజల సమస్యలు చర్చించాలన్నా వారు వెంటనే రాజీనామా చేయాలి. మేము కూడా ఛాలెంజ్‌లో వెనుకకు పోయేదిలేదు రుజువు చేశాము ఎప్పుడు కూడా వెనుకకు పోలేదు.

**Mr. Speaker:-** I can't help.

శ్రీ జి ముద్దు కృష్ణమనాయుడు (పుత్తూరు):- రోశయ్యగారు చెప్పినట్లు ఈ సభను హుందాగా జరపాలని అంటూ నామీద ఆరోపణ చేశారు. నేను రాజీనామా చేస్తాను. వాళ్ళు ముగ్గురూ చేస్తారా అన్నారు. నేను కూడా చెబుతున్నాను. ఈ సభ హుందాగా జరగాలా లేదా? మంత్రిగా ఉండి ఆయన ప్రభుత్వంలో బాధ్యత కలిగివుండి ఆయన ఈ సభలోకి ఉరితాడు తేవడం, సభా ప్రాంగణంలో నిరాహారదీక్ష చేయడం ఏ విధంగా రూల్సు పర్మిట్ చేస్తాయో? మీరు చెప్పాలి ఆయన ఏమన్నారంటే నేను రూల్సు ప్రకారం ఇచ్చాను అని బాపిరాజుగారు చెప్పినట్లు రోశయ్యగారు చెబుతున్నారు. ఆయన ఏ రూల్సు ప్రకారం అప్లికేషన్స్ పిలిచారు? ఏ రూల్సు ప్రకారం ప్రయారిటీ ఇచ్చారు? 1982లో 10 అప్లికేషన్స్ పెండింగు ఉన్నాయి. ముగ్గురిలో ఒకరికి లైసెన్సు ఇచ్చారు. వారు మళ్ళీ అర్జీ పెట్టు కున్నారు. పాతవారయిన మదనమోహనరెడ్డికి, ప్రభాకరరావుకు మొదలయిన వారికి ఇవ్వకుండా కొత్తవాళ్ళకు ఎందుకు ఇచ్చారు? ప్రభుత్వానికి అధికారం ఉందని అసెంబ్లీని అమ్మే హక్కు సెక్రటేరియట్‌ను, చిరాన్‌ప్యాలెస్‌ను అమ్మే హక్కు ఉందని అమ్మేస్తారా? అమ్మేయండి. మొత్తం రూల్సు ప్రకారంగా చేశామని చెప్పమనండి. ప్రభుత్వానికి హక్కు ఉందని అధికారం ఉందని ఎవరికయినా దానం చేయమనండి. మొత్తం కూడా దారాదత్తం చేస్తారా? ప్రభుత్వానికి అధికారం ఉందని సెక్రటేరియట్‌ను, అసెంబ్లీని అమ్మేస్తారా? మాకు ఉన్న అధికారం ప్రకారం ఇచ్చేస్తామంటున్నారు. ఎప్పుడు కానీ ఏ ముఖ్యమంత్రిగానీ, మంత్రిగానీ 12 బ్రెవరేజెస్‌కు ఇవ్వలేదు.

(అంతరాయం)

మొత్తం భారతదేశం మీద 155 డిస్టిలరీస్, 55 బ్రెవరేజెస్ ఉంటే ఒకటేసారి 24కి పర్మిషన్ ఇచ్చారు. ఎట్ ఏ టైం రికార్డ్ – గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్ కూడా లేదు. ఇంత పెద్ద రికార్డు పోయే అంశాన్ని చూసి నేను ఏమీ చేయలేదు నిరూపించండి అంటే డబ్బులు ఇచ్చిన వాళ్ళు మేము డబ్బు ఇచ్చామని చెబుతారా? వాళ్ళు కూడా జైలుకి పోతారు. లంచం ఇచ్చినా, పుచ్చుకున్నా నేరమే. లంచం ఇచ్చిన వాళ్ళు ఇచ్చామని చప్పరు. చెబితే జైలుకు పోతారు. న్యాయబద్ధంగా చేశారా, లేదా అన్నది వారు నిరూపించడానికి ప్రూఫ్ అవుతుంది కానీ నిరూపించడానికి వీలుకాదు. ఏ ప్రాతిపదిక మీద ఇచ్చారు? డబ్బులు ఇచ్చారంటే ఎందుకు ఇచ్చారని, ఎందుకు ఇవ్వవలసి వచ్చిందని? కాబట్టి మంత్రిగారు వెంటనే రాజీనామా చేయాలి.

Mr. Speaker:- I am not allowing anything. Nageswara Rao Garu, take the subject.

శ్రీ డి. ముద్దుకృష్ణమనాయుడు:- ఒక్కటే సార్. మా నాయకులు కూడా ఛాలెంజ్ చేశారు మేమంతా రాజీనామా చేస్తాము. మీరు చేసినది మేము నిరూపిస్తాము. సుప్రిం కోర్టు ముందు ...

మిస్టర్ స్పీకర్:- మీరు కూర్చోండి. నేను మీకు 10 నిముషాలు ఇచ్చాను Now, I want to go to the subject of discussion on Motion of Thanks to Governor's Address.

మిస్టర్ స్పీకర్:- నాగేశ్వరరావుగారూ, గవర్నర్‌గారి అడ్రస్‌మీద మాట్లాడండి.

50

(తెలుగుదేశం పార్టీ సభ్యులు లేచి అభ్యంతరం తెలిపారు)

ప్రొసీజర్ ప్రకారం నేను స్ట్రిజెంట్ యాక్షన్ తీసుకోవలసి వస్తుంది.

(తెలుగుదేశం పార్టీ సభ్యులు 'తీసుకోండి' అన్నారు)

ఇట్ డజంట్ లుక్ నైస్. ఐ అపీల్ అగేన్ అండ్ అగేన్ – ప్లీజ్ రెస్యూమ్ ది సీట్స్.

(తెలుగుదేశం పార్టీ సభ్యులు ఇంకా తమ తమ స్థానాలలో నిలబడే ఉన్నారు)

అలా అయితే, మీ పేర్లను పిలిచి, సభ నుండి విత్‌డ్రా కావలసిందిగా కోరవలసి వస్తుంది. నేను మొదటిసారిగా సభ్యులందరిని కూర్చోమని అడుగుతున్నాను. బిజినెస్ కానివ్వమని

అడుగుతున్నాను. అది కాకుండా అడ్డు తగిలితే నిలబడిన వారి పేర్లు పిలిచి హౌస్ నుండి విత్‌డ్రా కమ్మని చెప్పవలసివస్తుంది. ఇది మంచిది కాదు.

(తెలుగుదేశం పార్టీ సభ్యులు ఇంకా తమ తమ స్థానాల్లో నిలబడివున్నారు)

Now the Governor's.....

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి "నో...నో" అనే నినాదాలు)

I shall have to name....

శ్రీ పి. అశోకగజపతిరాజు:- సార్ మా నాయకుడికి ఇవ్వండి.

మిస్టర్ స్పీకర్:- మీది అదే డిమాండ్ అయితే, ప్రభుత్వం తయారుగా లేదు. అది అడ్మినిస్ట్రేటివ్ మ్యాటర్ అని చెప్పినప్పుడు.... ఐ హావ్ టు నేమ్.

శ్రీ పి. నాగేశ్వరరావు:- సార్ నా టైమ్ అంతా అయిపోతున్నదండీ.

శ్రీ యం. రఘుమారెడ్డి:- అధ్యక్షా, మా డిమాండ్ న్యాయమైన డిమాండ్. మామూలు ఉద్యోగస్తుడు.....

మిస్టర్ స్పీకర్:- నో.. దటీజ్ నాట్ ది కేస్, యూ హావ్ ఆల్‌రెడీ సెడ్.

శ్రీ యం. రఘుమారెడ్డి:- మామూలు ఉద్యోగస్తుడు చిన్న తప్పుచేస్తే, ప్రైమా-ఫేస్ అనిపిస్తే, అతన్ని సస్పెండ్‌చేస్తాం. కాని ఇక్కడ ప్రైమా-ఫ్రైస్ ఉందనే న్యాయ విచారణకు ఆదేశిస్తే, న్యాయ విచారణ జరిగేటప్పుడు ఆ మంత్రి అధికారంలో ఉంటే న్యాయ విచారణ సవ్యంగా జరుగుతుందా?

మిస్టర్ స్పీకర్:- మళ్ళా మీరు మొదటికే వచ్చారు. అగేన్ ఐ యామ్ సేయింగ్ - టిబిజినెస్‌లో వెళ్ళండి.

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా, తమరికి పదేపదే విజ్ఞప్తి చేస్తున్నాము. మనం 12 గంటల నుండి ఒక అంశం మీద మాట్లాడుతున్నాం. ఇప్పుడు మూడు గంటలు

కావస్తున్నది. మూడు గంటలకు గవర్నర్‌గారి అడ్రస్ మీద మనం చర్చ ప్రారంభించుకొని, గౌరవనీయులైన ఇతర సభ్యులు కూడ మాట్లాడవలసిన అవసరం ఉంది. సరిగ్గా మూడు గంటలకు ముఖ్యమంత్రిగారు కూడ రిప్లయి చెప్పవలసివుంది. అసలు ప్రారంభం కాక ముందే, ఈ సభ ఎలా కొనసాగడం? ఎంతసేపు ఇలా సాగడం? 12 గంటల నుండి 3 గంటల వరకు ఒకే అంశం మీద చర్చ జరుగుతున్నది. ఐ అప్పీల్ టు యు టు క్వైండ్లీ డిస్పైడ్ అండ్ రన్ ది హౌస్.

శ్రీ ఎం. మాధవరెడ్డి:– మీ మొండి వైఖరి మానుకోండి.

మిస్టర్ స్పీకర్:– అశోక్‌గజపతిరాజు, చంద్రబాబు, మాధవరెడ్డి మీరందరూ కోపరేట్ చేయండి. లేకపోతే మిమ్మల్ని హౌస్ నుండి విత్‌డ్రాకమ్మని చెప్పవలసి వస్తుంది

శ్రీ ఎం. మాధవరెడ్డి:– వారికి చెప్పండి. వారి గౌరవాన్ని కాపాడుకోమనండి. మేము న్యాయమైన డిమాండ్స్ అడిగాం. మేము అడిగిన దాంట్లో తప్పు ఉందా? మీరు చెప్పండి.

మిస్టర్ స్పీకర్:– నాగేశ్వరరావుగారు మీరు ఇప్పుడు మాట్లాడండి.

(తెలుగుదేశం పార్టీ సభ్యులు ఇంకా నిలబడి ఉన్నారు. తరువాతి అంశం చేపట్టడానికి అభ్యంతరం తెలిపారు)

మీరు ఈ విధంగా సభను నడిపించకుండా చేయడం బాగోలేదు

శ్రీ పి. నాగేశ్వరరావు:– అధ్యక్షా, నన్ను మాట్లాడనివ్వండి.

మిస్టర్ స్పీకర్:– మీకు కావలసినంత సమయం ఇచ్చాను.

(తెలుగుదేశం పార్టీ సభ్యులు ఇంకా తమతమ స్థానాలలో నిలబడి ఉండటంతో)

అగేన్ ఐ విల్ హేవ్ టు నేమ్. ఐ రిక్వెస్ట్ ది మెంబర్స్ టు సిట్ డౌన్... ప్లీజ్ శ్రీ యం. రఘుమారెడ్డి, అశోకగజపతిరాజు అండ్ ఆల్ అదర్స్ ప్లీజ్ సిట్ డౌన్... నౌ, ది లెజిస్లేచర్ మినిస్టర్ విల్ మూవ్ ది మోషన్.

## తీర్మానము

### తెలుగుదేశం పార్టీ సభ్యుల సస్పెన్షను గురించి

Sri Kudupudi Prabhakara Rao:- Mr. Speaker, Sir Under sub-rule (2) of Rule 300 I move:

"That the following Members belonging to the Telugu Desham Party, who are obstructing the Proceedings of the House, and also the other Members, belonging to the same Party, who are standing may be suspended from the service of the House, for a period of one week."

1. Sri M. Raghuma Reddy
2. Sri N. Chandrababu Naidu
3. Sri P. Ashoka Gajapathi Raju
4. Sri T. Sitaram
5. Sri G. Muddu Krishnama Naidu
6. Sri Y. Ramakrishnudu
7. Sri D. Sivarama Raju,

and all the other Members (TDP) who are standing.

Mr. Speaker:- The motion is adopted. I have named all the Members standing.

(మోషన్ ఆడాప్ట్ చేసినప్పటికీ తెలుగుదేశం పార్టీ సభ్యులు సభ నుండి నిష్క్రమించక పోవడంతో సభలోకి మార్షల్స్ ప్రవేశించి తెలుగుదేశం పార్టీ సభ్యులను సభ నుండి బయటకు తీసుకొని వెళ్ళుతుండగా.... "ఎక్సయిజ్ శాఖ మంత్రి రాజీనామా చేయాలి", "అవినీతి ప్రభుత్వం నశించాలి" అని నినాదాలు ఇచ్చారు)

శ్రీ పి. నాగేశ్వరరావు:- అధ్యక్షా, దురదృష్టకరమైన పరిస్థితులలో గవర్నరు 3.00
ప్రసంగం మీద మాట్లాడవలసివచ్చినందుకు విచారిస్తున్నాను. ము.

మిస్టర్ స్పీకర్:- మేము కూడ మిమ్ముల్ని బలపరుస్తున్నాం. వారికి చాలా సమయం యిచ్చి చూశాం.

శ్రీ పి. నాగేశ్వరరావు:- అధ్యక్షా, వారం రోజులు సస్పెండు చేయడం న్యాయం

మిస్టర్ స్పీకర్:- 23 తేదీ సాయంత్రం వరకు.

Sri P. Nageshwara Rao:- I am appealing to the Chair and through you to the Government, Sir, with all sincerity and responsibility that as tomorrow is budget presentation, it is not good that the main Opposition will not be here. I am only requesting the Leader of the House to consider my appeal.

మిస్టర్ స్పీకర్:- వాళ్ళు ఈ సమస్య తేలేదాకా చూస్తాం అన్నందుకు చేశాం.

శ్రీ పి. నాగేశ్వరరావు:- నేను మాట్లాడాలని, వారు వెళ్ళిపోయినా గవర్నరు అడ్రసు మీద చెప్పే అభిప్రాయంతో వున్నాను. ఈ రోజు సాయంత్రం వరకు చేస్తే చాలని నా రిక్వెస్టు. I hope the Leader of the House will consider favourably.

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా, ప్రభుత్వానికి ప్రధాన ప్రతిపక్షాన్ని బ్యటకు పంపాలనే ఆలోచన ఏ కోశానా లేదు. We were compelled. మరొక మార్గం లేక..... 12 గంటల నుంచి 3 గంటల వరకు గవర్నరు ప్రసంగం మీద ప్రసంగించే అవకాశం లేకుండా చేస్తే మమ్మల్ని ఏం చేయమంటారు? సభను నడిపించుకోవాల్సిన అవసరం వుంది. బాధతో యిష్టం లేకపోయినా సభను నడుపుకోవాలని చేసిన కార్యక్రమం. ఇది ఒక రోజు చెయ్యమంటే, మీరు వారితో మాట్లాడి ఆ ఎష్యూరెన్సు స్పీకరు గారికి యిప్పించండి. తెల్లారేసరికి మీ మాట వినరు, వెంకటేశ్వరరావుగారి మాట వినరు. వాళ్ళ యిష్టం వచ్చినట్లు నడుస్తారు. మీరు ఎంత ప్రయత్నం చేసినా నిస్సహాయతతో కూర్చుంటే, సభా కార్యక్రమాలు నడవకుండా ఎంతకాలం యిలా కూర్చోమంటారు? మాకు యిష్టం వుందా?

శ్రీ పి. నాగేశ్వరరావు:- ఎంతకాలమైనా కూర్చోమని అనలేదండి.

శ్రీ కె. రోశయ్య:- మరొకమాట అధ్యక్షా, నాగేశ్వరరావుగారి ప్రసంగానికి కూడ లేకపోతే బాధపడి నేమ్ చేయండి, ఎందుకు కూర్చుంటున్నారు అన్నారు.

Sri P. Nageshwara Rao:- I have no objection. వారం రోజులు వద్దు సార్. Again I am appealing to the Leader of the House.

శ్రీ టి. వెంకటేశ్వరరావు:- సభలో ఒకేసారిగా ప్రధాన ప్రతిపక్షం మొత్తాన్ని సస్పెండు చేయాల్సిన పరిస్థితి రావడం చాలా విచారకరం. ఇది ఇంతకంటే చెప్పడానికి ఏమీ లేదు. వారం రోజులపాటు పద్ధతి బాగాలేదు.

(ట్రెజరీ బెంచీల వైపు నుంచి పలువురు గౌరవ సభ్యులు లేచి మాట్లాడటానికి ప్రయత్నించారు)

శ్రీ బి. వెంకటేశ్వరరావు:- వినండి. వినే సహనం కూడా ఏమాత్రం లేదా? ప్రతి పక్షం వాళ్ళు చెబితే వినే అంత సహనం ఎక్కడ వుందో అర్థం అవుతోంది

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:- చీఫ్ విప్‌గారూ, వాళ్ళని కూర్చోబెట్టండి. వీళ్ళను చెప్పనివ్వండి, విన్న తర్వాత మళ్ళీ మాట్లాడవచ్చు.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:- కాంగ్రెసు సంస్కృతిలో ఒక భాగం అందరూ నేడర్ను కావడం. వచ్చిన చావది. నేను మనవి చేసేది దయచేసి పునరాలోచించండి రేపు బడ్జెట్ సెషన్ ప్రారంభమవుతుంది. ఈ సాయంత్రం వరకే దానిని పరిమితం చేయాలని సభా నాయకుడుగా స్పందించి, రేపటినుంచి రివోక్ చేయాలని తమ ద్వారా కోరుతున్నాను.

Mr. Speaker:- I am appreciating your appeal.

శ్రీ ఎం. నర్సింహులు:- అధ్యక్షా,.....

మిస్టర్ స్పీకర్:- నర్సిములూ, అదే అపీల్. వాళ్ళు చెప్పిన అపీల్‌నే మళ్ళీ మీరు చెబుతున్నారు కదా? I am not allowing anybody now.

శ్రీ ఎం. నర్సింహులు (ఆలేరు):- మా అభిప్రాయం చెప్పనివ్వండి వారం రోజుల పాటు అంటే సరైనది కాదు. ఈ రోజు వరకే దానిని పరిమితం చేసి రేపు బడ్జెటు ప్రధాన ప్రతిపక్షం లేకుండా ప్రవేశపెట్టారనే అపవాదు అధికార పక్షానికి వుండకూడదు. ఒకరోజు వరకే పరిమితం చేయాలని కోరుతున్నాను.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి (కార్వాన్):- సార్, ప్రధాన ప్రతిపక్షం లేనప్పుడు బడ్జెట్ ప్రవేశపెట్టడం భావ్యం కాదు.

మిస్టర్ స్పీకర్:- అదే అపీల్. వాళ్ళను కూర్చోబెడదామని మీరు అనలేదు. I want to hear from the other floor leaders.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- దీనిమీద మాపార్టీ అభిప్రాయం మీ ముందు ఉంచుతాను అధ్యక్షా. ఇంతకుముందు బాల్‌రెడ్డిగారు మాట్లాడారు. రోశయ్యగారు చెప్పి నట్లు చాలా సమయం అయింది; వాస్తవమే. దీనికి బాధ్యత అంతా ప్రభుత్వందే కానీ, ఎవరిమీదో పెట్టడం సమంజసం కాదు. నైతికంగాకానీ, ఎడ్మినిస్ట్రేటివ్‌పరంగా కానీ ఆలోచించాలని కోరుతున్నాను. ఇంతకుముందు మంత్రిగారు ఇచ్చిన స్టేట్‌మెంట్ మీద, వారు వారి వాదన మీదే ఉంటే బాగుండేది. ప్రభుత్వం ఒక మంచి నిర్ణయం తీసుకుంటే ప్రతిపక్ష పార్టీ దానిని ప్రొవోక్ చేసిందన్నారు. అయినా, అధ్యక్షా, వారం రోజుల పాటు సస్పెండ్ చేయడం ఈ బడ్జెట్ సెషన్‌లో, ఇది సరైన సంప్రదాయం కాదు. ఇది పునరాలోచన 3-10 మ.

చేయాలి. రెండవది, మంత్రిగారు ఇప్పుడయినా రాజీనామా చేయలేదు కాబట్టి దానికి నిరసనగా, మీరు మీ ఛాంబర్‌లో ఖచ్చితంగా డెసిషన్ తీసుకున్నారు. అది కొనసాగనివ్వ కుండా, సభలో రామారావుగారు ఏదో మాట్లాడారని విషయాన్ని డైవర్ట్ చేసే ప్రయత్నం మంచిది కాదు. నిన్న మీరు చెప్పిన ప్రకారం స్టేట్‌మెంట్ చేయడంలేదు. నైతిక విలువలు కాపాడడంలోను, నీతివంతమయిన ప్రభుత్వాన్ని, రాష్ట్రప్రభుత్వానికి ఇస్తామని మీరు చెప్పిన దానికి విరుద్ధంగా మీరు ప్రవర్తించినందుకు నిరసనగా మేము వాకౌట్ చేస్తు న్నాము.

(భారతీయ జనతాపార్టీకి చెందిన గౌరవ సభ్యులు వాకౌట్ చేశారు)

శ్రీ ఎన్.వి. క్రిష్ణయ్య (సిరిసిల్ల):- అధ్యక్షా, నిన్నటి నుండి చర్చ జరుగు తోంది. కాంగ్రెస్ పార్టీవారే నేతిమంతులయినట్లు, తెలుగుదేశం వారు మొత్తం స్కాల్ చేసినట్లు జరిగిన విషయం నూటికి నూరుపాళ్ళు సర్వైనది కాదు. అసెంబ్లీ జరగకుండా పోవడానికి కారణం, తప్పు చేసింది కాంగ్రెస్ పార్టీకి చెందినవారు. నూటికి నూరుపాళ్ళు తప్పు చేసింది కాంగ్రెస్ పార్టీ వాళ్ళే. అయినా తెలుగుదేశం వారిని బయటకు పంపిన దానికి నిరసనగా మేము వాకౌట్ చేస్తున్నాము.

(వాకౌట్ చేశారు)

శ్రీ పి. నాగేశ్వరరావు:- సర్, గవర్నర్‌గారి ప్రసంగం 30 పేజీలు ఉంది. ప్రసంగం తరువాత ఆనవాయితీ ప్రకారం గవర్నర్ ప్రసంగానికి - సర్ ఒక 15 నిముషాలు విరామం యిస్తే, మేము కొంచెం భోజనం చేసి వస్తాము.

శ్రీ కె. రోశయ్య:- ఆకలితో కూర్చోబెట్టి ఇబ్బంది పెట్టడం మా ఉద్దేశ్యం కాదు. ఇప్పుడు ఎడ్జర్న్ చేసి తిరిగి 3.30లకు ప్రారంభించుదాము తమకు అంగీకారం అయితే.

మిస్టర్ స్పీకర్:- ఈ సమావేశాన్ని 15 నిముషాల సేపు వాయిదా వేస్తున్నాను. తిరిగి 3.30లకు సమావేశమవుదాం.

(సభ మ. 3.14 గం॥లకు వాయిదా పడినది)

(సభ తిరిగి మధ్యాహ్నం 3.48 గం॥లకు సమావేశమైనది)

(శ్రీ టి. పురుషోత్తంరావు అధ్యక్ష స్థానంలో వున్నారు)

## గవర్నరుగారి ప్రసంగమునకు ధన్యవాద తీర్మానముపై చర్చ

శ్రీ పి. నాగేశ్వరరావు:- అధ్యక్షా, గవర్నరుగారు ప్రసంగ పాఠం 30 పేజీలు చెప్పారు. ప్రభుత్వం తరఫున అభినందనలు తెలియజేస్తూ, అధికారపక్ష సభ్యులు మాట్లా డారు. ఈ గవర్నరు ప్రసంగం చూసిన తరువాత నాకు ఒక విషయం చెప్పాలని ఉంది.

నాకు నవ్వాలో, ఏడవాలో తెలియడంలేదు. ఎందుకంటే, అభినందనలు తెలియజేయమన్నారు. అభినందనలు, సంతోషకరమైన పరిస్థితిలో తెలియజేస్తారు. ఏదైనా మంచి జరిగి, ప్రభుత్వం గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం మరింత మెరుగైన పరిస్థితి ఆంధ్ర దేశ ప్రజలకు ఇచ్చే పరిస్థితి ప్రభుత్వ విధానం ద్వారా వచ్చి ఉంటే, అభినందనలు తెలియచెయ్యవచ్చు. దురదృష్టవశాత్తు, ఈ ప్రసంగర పాఠం మొత్తం చూస్తే, నాకు అసంతోషం కలిగింది. అన్నింటికంటె ముందు నేను ఆఖరు పేజీ నుంచి వస్తాను 30వ పేజీలో My Government is conscious of the feelings expressed in various uarters about the need for a radical change in the excise policy. This is a complex problem which has social, economic and financial implications. Wide ranging consultations are necessary with a cross section of people and organisations to arrive at a meaningful decision. My government has initiated this process and will come out with a policy statement shortly. అధ్యక్షా, దీని ద్వారా నేను అర్థం చేసుకున్నదే, దీనిలో వున్న ఇంప్లికేషన్స్ అన్నీ పరిశీలన చేసి చూస్తే, ప్రొహిబిషన్‌వైపు ప్రయాణం చేస్తున్నామని సహజంగా అందరికీ అనిపిస్తుంది. అయితే ఈ గవర్నమెంటు దీనికి సిద్ధంగా లేదని ఈరోజు, నిన్నా జరిగిన చర్చల ద్వారా తెలుస్తున్నది. అరక్ మీద ఆంధ్రదేశం అంతటా నిషేధం విధించాలని మహిళలు, స్వచ్ఛంద సంస్థలూ, స్వాతంత్ర్య సమరయోధులూ, కాంగ్రెసు పార్టీలో చాలామందీ, ప్రతిపక్షాలూ, అంతా ముక్తకంఠంతో అంటూ వుంటే, ఈ శాసనసభా సమావేశంలో దీనికి (సారాకు) చరమ గీతం పాడతారన్న తరుణంలో, డిస్టిలరీస్ నిర్ణయం తీసుకుని, ప్రస్తుతం దానిని ప్రక్కకు పెట్టినా కూడా ఈ డిస్టిలరీస్ స్పిరిట్‌ను అరక్‌గా మార్చడానికి మరింత ఉపయోగపడుతుంది. ఆ పరిస్థితులందరికీ కనపడుతోంది. ప్రభుత్వం తాను చెప్పే దానికి కట్టుబడి వుండడం లేదని సుస్పష్టంగా తెలుస్తోంది. కనుక ఈ ప్రొహిబిషన్ పాలసీ మీద స్పష్టమైన నిర్ణయం చేపట్టాలని, గవర్నరు ప్రసంగం చూసిన తరువాత నా నిరసనను మొట్టమొదటిసారిగా మీ ద్వారా తెలియజేస్తున్నాను. నేను ఈ ప్రసంగంపై అభినందన తెలిపితే అది మభ్యపెట్టడమే తప్ప మరొకటి కాదు. మేము అమెండ్‌మెంట్స్ యిచ్చాము. అనేక అంశాలపై ప్రభుత్వానికి మనం ఈ అరకు కారణంగా మాట్లాడకుండా వదలి వేయవలసి వస్తున్నది. కనుక నాకు తెలిసినంతలో నేను ఈ అన్ని అంశాల మీద నా అభిప్రాయాలు చెప్పాలి కనుక నాకు 20, 25 నిమిషాల సమయం యివ్వమని మిమ్ములను కోరుతున్నాను. ఈ ప్రభుత్వంలో లా అండ్ ఆర్డరు పరిస్థితి చాలా బాగుందని అన్నారు.

ఛైర్మన్:- 5 గంటల దాకా మీరు చెప్పవచ్చును.

శ్రీ కె. రోశయ్య:- వాగేశ్వరరావుగారూ మీరు మీ అభిప్రాయాలను 15 నిమిషాలలో ముగించండి.

శ్రీ పి. నాగేశ్వరరావు:- అధ్యక్షా, 15 నిమిషాలలో పూర్తి చేస్తాను. అవసరమైతే మరో 2, 3 నిమిషాలు ఎక్కువ యివ్వండి. అధ్యక్షా, యిందులో దేశం సుభిక్షంగా వుంది అన్నారు. పచ్చగా పంటలతో వుండి, ప్రతి మనిషి జీవన ప్రమాణం పెరిగి వుంటే సంతోషించాలి. ఇకపోతే శాంతి భద్రతల పరిస్థితి కూడా సవ్యంగా వున్నదని గవర్నరుగారి ప్రసంగంలో అన్నారు. అయితే నిజంగా అలా వుంటే సంతోషించాలి. కానీ దురదృష్టవశాత్తూ మనం గమనించినట్లయితే లా అండ్ ఆర్డరు పరిస్థితులు సవ్యంగా లేవు. ఉదా:- శ్రీ కె.ఎస్. వ్యాస్‌గారి హత్యా సంఘటన, కొయ్యూరు ప్రాంతంలో మన తోటి శాసన సభ్యుడి కిడ్నాప్‌లు చూస్తే, పరిస్థితులను మనం అవగాహన చేసుకోవచ్చు. అనేక ప్రాంతాల్లో బస్సు ఎక్కితే చివరిదాకా వెళ్తామన్న గ్యారంటీ లేదు. డెకాయిట్స్ బస్సులో ఎన్ని దోచుకునే పరిస్థితులు వున్నాయి. రైళ్లు కూడా చివరిదాకా వెళతాయన్న గ్యారంటీ లేదు. ఏ ప్రాంతంలో బాంబు పెడతారో, ఏ పెట్టెలో బాంబు పెడతారో, ఎక్కడ ఆవి వేస్తారో అన్న భయాలున్నాయి. కనుక ఈ పరిస్థితులలో లా అండ్ ఆర్డరు పరిస్థితి విషయంలో అభినందన తెలియజేయడం సాధ్యం కాదని నేను మీ ద్వారా ప్రభుత్వానికి తెలియచేస్తున్నాను. మరో పాయింటు గత సంవత్సరం చివర్లో, అంటే డిసెంబరు, 6వ తేదీన జరిగిన అయోధ్య సంఘటనతో ప్రైం మినిస్టరును తొగిడే పరిస్థితి ఆయన కోల్పోయారనీ, అందుకు కారణం ఆయన ఆ సమస్యను జటిలం కాకుండా చూస్తామని చెప్పినా మత సామరస్య సాధనలో, శాంతి భద్రతల సంరక్షణలో మాట నిలుపుకోలేక పోయారన్నది స్పష్టంగా కనపడుతోంది. అప్పుడు దాదాపు 3 వేల మంది హత్యలకూ, ఏమతం వారైనా సరే హత్యలకు గురి అయ్యారనే ఏమతానికి సంబంధించిన వారిదైనా సరే, దేశంలో 3 రోజుల బందులతో ఉత్పత్తులు ఆగిపోయి 1800 కోట్ల రూపాయలు నష్టం వచ్చిందనీ, కోట్లాను కోట్ల రూపాయల ఆస్తి నష్టం, ధ్వంసం జరిగాయనీ శ్రీ పి.వి. నరసింహారావుగారు మత సామరస్యాన్ని కాపాడలేకపోయారనీ చెపుతున్నాను. ప్రైం మినిస్టరుగారు అయోధ్య సంఘటన జరుగకుండా, ఎటువంటి అరమరికలూ లేకుండా బాబ్రీ మసీదును పరిరక్షించడం కోసం తగు చర్యలు తీసుకోవడంలో విఫలమయినందున మేము విచారం ప్రకటిస్తున్నాము. దీనివల్ల బి.జె.పి., ఎ.డి.ఎం.కె. తప్ప తక్కిన పార్టీలన్నీ మీటింగులో (ఎన్.ఐ.సి.) తీర్మానం చేశాము. దురదృష్టవశాత్తూ ఎన్.ఐ.సి. మీటింగులో చేసిన తీర్మానాన్ని కాపాడటంలో కేంద్ర ప్రభుత్వం విఫలమై శాంతి భద్రతల పరిస్థితి సవ్యంగా వుందని, అవాస్తవిక ప్రకటనలు మాత్రమే చేస్తోందని విదితమవుతోంది. "The law and order situation in the State is by and large peaceful". This is not a fact. ఆవిధంగా చివరకు చెప్పారు. కానీ, రాష్ట్రంలో అలాంటి పరిస్థితులు లేవనీ, అలాగే అయోధ్యలో జరిగిన 26 గంటలపాటు సాగిన విధ్వంసకాండ దేశ శాంతి భద్రతలను సుస్పష్టం చేస్తున్నాయనే చెప్పడానికి నేను విచారిస్తున్నాను. ఈలాంటి పరిస్థితులలో నేను అభినందనలు ఎలా చెప్పాలి? మన రాష్ట్రంలో కూడా అయోధ్య సంఘటన అనంతరం కొద్ది మందే చనిపోయినా యిదివరలో లేనంతగా చాలా ప్రాంతాలలో కర్ఫ్యూలూ, బందులూ పెట్టడం జరిగింది. హైదరాబాదు, కర్నూలు, నల్గొండ ప్రాంతాలే కాక దాదాపు 22 పట్టణాలలో కర్ఫ్యూ పెట్టడం జరిగింది. అయితే ప్రివెంటివ్‌గా ఈ చర్యలు చేపట్టినట్లు

చీఫ్ మినిస్టరుగారు చెప్పారు. కానీ, మనం కాంప్రహెన్సివ్‌లో ప్రయాణమై రాష్ట్రంలో 4..
విధ్వంసకాండ తక్కువ జరిగింది. విధ్వంసకాండ వైపు ప్రయాణము కావడానికి వీలులేదు స
అంటే, ఈ రాష్ట్రంలో ప్రజల యొక్క మనోభావాలు, నష్టాలకు, కష్టాలకు దీర్ఘకాలిక
మైన పరిష్కార మార్గం మనం చూపడం లేదు. ఈ మనస్సులలో ఏర్పడిన గాయం
హిందువులలో కానీయండి, ముస్లింలలో కానీయండి, మసీదులు, దేవాలయాలు కూల
గొట్టడంలోనూ, ఈ పరిష్కారమార్గం చూపేదాంట్లో రాష్ట్ర ప్రభుత్వం ఇప్పుడు ఉన్న
పద్ధతులలోనే ఇది అంతా అయిపోయింది. భవిష్యత్తులో వదలిపెట్టడం సుప్రీం కోర్టుకి
అనే అటువంటి ధోరణిలో ఉంటే మాత్రం ఏర్పడిన గాయం మాన్పడం కష్టమనే అభిప్రాయం
నాకు కల్గింది. అందుకని ప్రభుత్వం అత్యంత జాగ్రత్తతో కష్టనష్టాలను బేరీజు వేసి
భవిష్యత్తులో ఈ మతసామరస్యాన్ని, వివిధ కులాల, మతాల ప్రజల మధ్యన సామరస్యం
ఏర్పాటు చేయడానికి కావలసినటువంటి ప్రభుత్వ ప్రకటన ఇందులో నాకు కనిపించలేదు,
అందుకని అసంతోషం కల్గినోంది.

అలాగే డ్రౌట్ సిట్యుయేషన్ గురించి కరువు కాటకాల గురించి.... ఆంధ్రప్రదేశ్‌లో దురదృష్టవశాత్తు వర్షాలు ఆలస్యంగా రావడం, అనేక జిల్లా పరిషత్‌ల వారు తీర్మానాలు చేసి పంపించారు మంచి నీళ్లు లేవని, పశుగ్రాసం లేదని, వేసిన విత్తనం చేతికి రాని పరిస్థితి వచ్చిందని దాదాపు 14 జిల్లాలు పూర్తిగా కానీ, లేక పార్షియల్‌గా కాని, కరువు కాటకాలకు గురి అయిన పరిస్థితి మనము చూస్తున్నాము. దానిని మీట్ అవడం కోసం ఈ ప్రభుత్వం చిత్తశుద్ధితో ప్రయత్నం చేసే విధాన ప్రకటనలో చేయలేదని నేను ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. మన రాష్ట్రం వ్యవసాయ రాష్ట్రం. వ్యవసాయంపైన ఆధారపడి జీవించే రైతులు, పేద ప్రజలు ఎట్లా ఉన్నారనే విషయం పరిశీలన చేయాలి. ప్రధానమంత్రిగారు వచ్చినప్పుడు మన సి.ఎం.గారు ఉన్నారు. ఆల్ పార్టీ డెలిగేషన్ ద్వారా వారికి చెప్పాము ఒకవైపు పంటలు లేవు. పండిన పంటలకు గిట్టుబాటు ధర లేనటువంటి పరిస్థితి కని పిస్తోంది. పోయిన సంవత్సరం మిర్చి రేటు వేరండి. 18 వందలకు కొనే దిక్కు లేదండీ. బయట బియ్యము రేటు పెరుగుతోంది కానీ, బస్తాకు 220 రూపాయలకు కొనే పరిస్థితి కనిపించడం లేదు. మినిమం సపోర్టు ప్రైస్ ఇచ్చాము అని చెప్పడం తప్ప గతము కంటే ఈ ధాన్యం ధరలు పడిపోతూ ఉంటే, కాంప్రహెన్సివ్‌తో కనిపిస్తోంది. అట్లాగే పొగాకు పండించేటటువంటి రైతుకు గిట్టుబాటు ధర ఉండదు. మార్కెట్ ఇంకా ఓపెన్ కాలేదు అని వింటున్నాము. ఎక్స్‌పోర్టు ఆర్డర్స్ లేవనే లాస్ట్ ఇయర్ మిగిలినటువంటి స్టాక్స్ ఉన్నా యనే, ఈ సంవత్సరం పండించే పంట అమ్ముడుపోయే పరిస్థితిలో లేదని అర్థమౌతోంది. అందుకని పొగాకు పరిస్థితి అట్లా ఉంది. కాటన్ ప్రైస్ 8 వందల నుండి 7 వందలకు పడిపోయిన పరిస్థితి చూస్తున్నాము. అందుకని అనేక పంటలు పండించే రైతాంగం కూడా చాలా నిస్సహాయమైన పరిస్థితులలో అప్పులు చేస్తూ, తీరుస్తూ, భార్య బిడ్డలను ఎలా పోషించుకోవాలని ఆలోచన చేస్తూ ఉండే వ్యవసాయంపైన ఆధారపడిన ప్రజల మీద ఈ ప్రభుత్వం స్పష్టమైన వైఖరి కానీ మినిమం సపోర్టు ప్రైస్, కాటన్ కోసం కావీ, చిల్లీస్ కోసం కానీ మేము చేపడతాము అనే విధాన ప్రకటన కొన్ని కోట్ల మంది ప్రజలకు సంబం ధించి, వ్యవసాయదారులకు సంబంధించిన అంశాన్ని ప్రభుత్వం చెప్పలేదు. కనీసం

గిట్టుబాటు ధరలను రైతాంగానికి ఇచ్చి నిలబెట్టడానికి కూడా ప్రభుత్వ విధాన ప్రకటన ఏమీ చేయలేదని నా అసంతోషాన్ని మీ ద్వారా ప్రకటన చేస్తున్నాను. శ్రీ రోశయ్యగారు పవర్ సెక్టార్‌కి ప్రియారిటీ ఇస్తున్నాము అని చెపుతున్నారు. నిజమే గతములో కంటే కొంచెము వెసులుబాటు కల్పించి బడ్జెట్ అలకేషన్ పెంచారు. కానీ అదృష్టవశాత్తు శ్రీశైలం, నాగార్జునసాగర్ నిండడం వల్ల తప్ప లేకపోతే ఇప్పటికి పవర్ కట్ అన్నది రాష్ట్రాన్ని వేధించే సమస్య. దానిమీద ఈ ప్రభుత్వం స్పష్టముగా స్పందించినట్లు కనబడడం లేదు. ఈ పవర్ కట్‌లో ఇబ్బంది పడే పరిస్థితి రైతాంగానికి 13 గంటలు అన్ ఇంటరప్‌టెడ్ సప్లయి ఇస్తున్నాను. చిన్న చిన్న చేతిపని వారికి, పరిశ్రమలకు గ్యారంటీ చేస్తామనే ఆలోచన లేనటువంటి పరిస్థితి కనబడుతోంది. అజంజాహీ మిల్లు క్లోజ్ అయి బజారున పడిపోయి నారు. దిక్కులేని పరిస్థితి కనబడుతోంది. అలాగే గుంతకల్లు స్పిన్నింగ్ మిల్లు ఉంది. అది మూతపడితే ఆదుకొనే దిక్కులేదు సార్. పాలవంచ ఏ.పి. స్టీలు క్లోజ్ చేసే పరిస్థితి వచ్చింది. ఏదో ఒక ఆల్టర్‌నేటివ్ కార్మికవర్గానికి, పనివారికి, ఉద్యోగస్థులకు, అట్లాగే ఉత్పత్తి ఆగకుండా చర్యలు తీసుకోవడంలో విఫలం కాతోంది. మేము ఇప్పుడు ఇంటున్నాము ఆల్విన్, ఆర్.ఎఫ్.సి. ఇవి అన్నీ క్లోస్ అయిన తరువాత రాష్ట్రములో పారిశ్రామికాభివృద్ధి కుంటుపడే పరిస్థితి వచ్చిన తరువాత రాష్ట్రం బాగుందని చెప్పలేని పరిస్థితి ఉంది సార్. ప్రభుత్వం ఒకవైపు బాగుచేస్తామని చెపుతూ, మరొకవైపు రాష్ట్రంలో ఉన్న ఆర్థిక పరిస్థితి చూస్తే మనకు అర్థమౌతుంది. ఒకసారి బస్సు ఛార్జీలు పెంచారు. కాంగ్రెసు గవర్నమెంటు కూడా నెవర్ ఇన్ ది హిస్టరీ ఆఫ్టర్ ఇండిపెండెన్స్ ఈ పబ్లిక్ సెక్టర్‌లో బస్సులు తెలంగాణాలో ఉండేవి ఇప్పుడు ఆంధ్రప్రదేశ్‌లో మన ఆర్.టి.సి. మంచి సంస్థగా చెప్పుకొంటాము కానీ, దురదృష్టవశాత్తు అది కూడా రెడ్‌లైన్‌లోకి పోయింది. ఛార్జీలు పెంచిన తరువాత ప్రజలు సంతోషముగా ఉండరు. అందుకని ప్రభుత్వం ఆనంద దాయకంగా నడుపుతున్నాము అని చెప్పడంలో వాస్తవమైన పరిస్థితి లేదు అని చెపు తున్నాను. తరువాత ఎలక్టెడ్ బాడీస్ లేక జిల్లా ప్రజా పరిషత్తులు అయిపోయింది, మండల ప్రజా పరిషత్తులు అయిపోయింది, ఇక పంచాయితీలు ఉన్నాయి, మార్చి నెలలో.... నేను అడుగుతున్నాను, లోకల్ బాడీస్‌కి ఎన్నికలు కండక్టు చేస్తాము ఈ అసెంబ్లీ సమావేశాలు అయిన తరువాత అయినా విధాన ప్రకటనలో చెప్పలేదు. ప్రజా స్వామ్యానికి విలువ ఇచ్చి స్థానిక స్వపరిపాలన నెరవేరాలంటే, గాంధీగారి కోరిక తీరాలంటే, రామరాజ్యం కావాలంటే క్రింద నుంచి ఎలక్టెడ్ బాడీస్ ఉండాలంటే దానికి ఈ ప్రభుత్వం కట్టుబడి ఉండాలన్, ఎన్నికలు పెట్టవలసిన బాధ్యత ఉంది. ఈ విషయం కూడా ఇందులో చోటు వేసుకోలేదు. నాకు భయము వేస్తోంది. భవిష్యత్తులో ఇట్లాగే కొంతకాలం నడిస్తే, ఎలక్టెడ్ బాడీస్‌కి బదులు అథాక్ బాడీస్ ప్రతి దానికి నామినేషన్ వారికి అనుకూలమైన వ్యక్తులను వేసుకొని ఈ విషయం చివరకు వాళ్ళకే డిసిడెంట్స్ పెరగడానికి ఉపయోగపడు తుంది తప్ప ఎవరు ఎలక్టయితే వాళ్ళకు ఆ బాడీ అప్పజెప్పడానికి అవకాశం ఉండాలి. ఒక్క కలం పోటుతో రాజీవ్‌గాంధీ హత్యను మేము ఖండించాము. ఒక దేశ నాయకుడు హత్యకు గురవ్వడంతో నష్టం జరిగింది. ఈ దేశానికి, జాతి జీవన ప్రవంతికి నష్టం, కష్టం కలిగించే ఎల్.టి.టి.ఈ. తీవ్రవాద శక్తులు ఈ దేశంలో ఇటువంటి కార్యకలాపాలను చేస్తున్నాయి. వాటిని ఖండించే బాధ్యత మనందరి మీద ఉందని భావిస్తున్నాను. ఎవరయితే

రాజీవ్‌గాంధీ హత్య తరువాత అల్లర్లు సృష్టించారో, ఇతర పార్టీలవారి ఆస్తులు హైదరాబాదులోనూ, ఇతర జిల్లాల్లోనూ ధ్వంసం చేశారో, ఎవరు ఆ చర్యల్లో పాల్గొన్నారో వారిని స్కాట్‌ఫ్రీగా వదలి కేసులు విత్‌డ్రా చేసింది ఈ ప్రభుత్వం. ఇది న్యాయమయినది కాదు. ఎవరయినా తప్పు చేస్తే, దండన చేసే పరిస్థితి ఉండాలి కానీ, సంఘ వ్యతిరేక శక్తులను ప్రోత్సహించే విధంగా ప్రభుత్వ విధానాలు ఉన్నాయి. అందుకు నా అసంతృప్తిని ఈ సందర్భంగా వ్యక్తపరుస్తున్నాను. రాబోయే ఎన్నికలకు వోటర్స్ లిస్ట్ తయారు చేస్తున్నారు. చాలాచోట్ల వింటున్నాము. అనేక నియోజకవర్గాల్లో ఉన్న జనాభా కంటే అత్యధిక వోటర్స్ లిస్ట్ నమోదు అయ్యాయని రిపోర్ట్‌లు వచ్చాయి; వింటున్నాము. ఎటువైపు మన ప్రజాస్వామ్యం ప్రయాణం సాగుతోంది? ఎలక్షన్స్ తరువాత ఎలక్షన్స్ వస్తూ ఉంటే జనాభా కంటే వోటర్స్ లిస్ట్ అధికంగా ఉండే పరిస్థితి ఉంటే మన యంత్రాంగం ఎటుపోతున్నదనే విషయం మీద్వారా మనవిచేస్తున్నాను. భూసంస్కరణలు కావాలని అంతా అన్నాము. నిజమయిన కాంగ్రెస్ ప్రభుత్వానికి సంబంధించిన పి.వి. నరసింహారావే ఈరోజు హెడ్ ఆఫ్ ఎఫైర్స్‌లో ఉన్నారు. ఆయనే ఈ చట్టాన్ని తీసుకువచ్చారు. అందులో లూప్‌హోల్స్ ఉన్న దానిని చూడాలని మేము కోరాము. మాకు బాధ కలుగుతోంది. వారు ఇచ్చిన భూములను కూడా పొందలేదనీ, క్రితం సంవత్సరం నక్సలైట్స్ ఆ పొలాన్ని ఆక్రమించిన తరువాత మాకు అర్థం అయ్యింది. ఇప్పుడు మేము విన్నాము. సుప్రీం కోర్ట్ రెఫర్ చేసిన ఆ 200 ఎకరాల తెలంగాణా ప్రాంతం నిజంగా కొన్ని సంవత్సరాలుగా రిజిస్ట్రేషన్ లేని మాట వాస్తవమా? రిజిస్ట్రేషన్లు చదువులేనివారు అంటే, లంబాడా, గిరిజనులు మొ॥న ప్రజలు రిజిస్ట్రేషన్ చేయించుకోలేదంటే అది వేరు. కానీ రిజిస్ట్రేషన్ లేదనే పేరు మీద సుమారు 200 ఎకరాలు ప్రధానమంత్రి వారి కుటుంబ సభ్యులు కలిగి ఉన్నారనే విషయం తెలిసిన తరువాత నాకు ఆందోళన కలుగుతోంది. ఈ ప్రభుత్వం చిత్తశుద్ధితో సుప్రీం కోర్ట్ తీర్పు ప్రకారంగా తెల్లకాగితంపై వ్రాసుకొన్న బినామీ ట్రాన్స్‌ఫర్స్ చెల్లవు. కేసులన్నీ రీ-ఓపెన్ చేయండి, దానికి సరయిన ఎమెండ్‌మెంట్ తీసుకువచ్చి, మళ్ళీ పేద ప్రజలకు పంపిణీ చేయించడానికి అవకాశం కలిగించమని ఒకవైపు అందరూ కోరుతూ ఉంటే, కాంగ్రెస్ పార్టీ కూడా మేము ల్యాండ్ రీఫార్మ్స్ విషయంలో కమిట్ అయ్యామని చెబుతూ ఉంటే, మరొక ప్రక్క ఈ వాస్తవాలు చూస్తూ ఉంటే, మాకు ఆందోళన కలుగుతోంది. ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉందా లేదా అన్న అంశాన్ని, అందులో అత్యున్నత స్థానంలో ఉన్నవారు ఇటువంటి భూములు దాచుకొనే పరిస్థితి ఉంటే ఈ ప్రభుత్వ చర్యలు ఎటు పోతున్నాయో ఆలోచించాలి. మొన్ననే తమిళనాడు ముఖ్యమంత్రి, మన ముఖ్యమంత్రితో మాట్లాడడానికి వచ్చారు. వాటా డబ్బులు రాబట్టడానికి, త్వరగా తెలుగుగంగ ప్రాజెక్ట్ పూర్తి చేయడానికి ముఖ్యమంత్రిగారు తీసుకున్న చర్యలూ మేము బలపరుస్తున్నాము. కానీ దురదృష్టవశాత్తు, 1995 నాటికి మంచినీరు మద్రాస్‌కి ఇవ్వడానికి అంగీకారం కుదిరింది. కొన్ని వందల కోట్ల రూపాయల ప్రజాధనము పెట్టి తెలుగుగంగ ప్రాజెక్ట్‌ని పూర్తి చేసుకుంటామన్న సందర్భంగా, నిత్యం కరువు కాటకాలకు గురయ్యే రాయలసీమకు 1995 నాటికి ఎన్ని ఎకరాల పంటకు నీరు ఇస్తారు? లక్షోపలక్షల ఎకరాలు విడిచిపెట్టండి. కడప, కర్నూలు, కొద్దిగా అనంతపురం, చిత్తూరు, శ్రీకాళహస్తి ప్రాంతాల్లో ఉన్న భూములకు నీళ్ళు ఇవ్వకుండా, ఇక్కడ ప్రజలకు అనుమానం కలిగించే విధంగా వ్యవసాయానికి నీరు లేకుండా మద్రాస్‌కి

ఇస్తారనే అపవాదు కాకుండా ఇప్పటికయినాసరే మీరు ఖర్చుపెట్టే డబ్బు వ్యవసాయానికి కూడా నీరు ఇవ్వడానికి ఉపయోగపడేవిధంగా చేయండి. మద్రాస్‌కి నీళ్ళు ఇవ్వవలసినదే మా పార్టీ కూడా ఒప్పుకుంటోంది. మూడు రాష్ట్రాలు ఇచ్చిన 15 టి.ఎం.సి. నీరు పోవలసిందే. అదే సందర్భంగా ఈ నీళ్ళు రాయలసీమలోని కరువుకాటకాలకు గురయిన ప్రాంతాలలో ఇవ్వకుండా మద్రాస్‌కి నీళ్ళు తీసుకువెళ్ళే పరిస్థితి ఉంటే, గవర్నర్‌గారి ప్రసంగం ద్వారా, కనీసం ఇన్ని లక్షల ఎకరాలకు, రాయలసీమకు నీరు ఇచ్చి మద్రాస్‌కి నీరు తీసుకువెళ్తాము అని చెబితే బాగుండేది. ముఖ్యమంత్రుల మీటింగ్ తరువాత కూడా ఇందులో ఒక్కమాటా చోటుచేసుకోకపోవడానికి నా విచారాన్ని వ్యక్తపరుస్తున్నాను. అలాగే పెండింగ్ ప్రాజెక్ట్స్ చాలా ఉన్నాయి. వాటి జోలికి పోను. రాయలసీమలోను, నార్త్ కోస్టల్ ఏరియాలోనూ, తెలంగాణాలోను తమరి జిల్లా నుంచి శ్రీరాంసాగర్ క్రిందకు రావాలి అంటే ఖమ్మం జిల్లాకి రావాలి. ఆ స్టేజ్ – II అనేదాన్ని గురించి నేను మర్చిపోతున్నాను. ఎక్స్‌టెండెడ్ స్టేజ్ – II వరకూ వచ్చింది. వరల్డ్ బ్యాంక్ నిధులు ఆగిపోయాయి. ఎస్.ఆర్.బి.సి.కి., ఎస్.ఆర్.ఎస్.పి.కి ఇప్పించడానికి ప్రయత్నం చేశారు. కానీ ఎన్ని వందల సంవత్సరాలు పడుతుంది? ఇప్పటికే మూడు దశాబ్దాలు అయ్యింది. అయినా ఇంకా నాగార్జునసాగర్ ప్రాజెక్టు టేల్ ఎండ్ భూమికి గతి లేదు. కృష్ణా జిల్లాలో కాలువలు త్రవ్వాలి పంటకాలువలు లేని పరిస్థితి చూస్తున్నాం నెహ్రూగారు 1956లో శంకుస్థాపన చేశారు. ఇవన్నీ చూస్తూ వుంటే నేను ఈ ప్రభుత్వం గురించి చెప్పడం లేదు. సక్‌సెసివ్ గవర్నమెంట్స్ వచ్చినా ఈ పెండింగ్ ప్రాజెక్ట్స్ పూర్తి చేయడానికి చిత్తశుద్ధితో కూడిన చర్యలు తీసుకోవాలి. తరువాత మన హైదరాబాద్ హౌస్ ఢిల్లీలో దానికి సున్నం వేయడానికి డబ్బులు లేవు. వారు ఇచ్చే కొద్దిపాటి లీజ్ అమౌంట్ ఆ అద్దె, నాకు తెలిసినంతవరకూ మున్సిపల్ టాక్స్ కట్టడానికి సరిపోతుంది. మన హైదరాబాద్ హౌస్ పేరు మీద ఉంచండి, ఎందుకంటే ప్రధానమంత్రి మనవారే కాబట్టి ఫేస్‌వాల్యూ కట్టండి. దాదాపు ఒక నాలుగు లేక ఐదు వందల కోట్లు వస్తుంది, దాన్ని పేద....

శ్రీ కె. విజయభాస్కరరెడ్డి:– ఈ ప్రయత్నం ఎన్నో సంవత్సరాల నుంచి జరుగుతోంది. మీరు ఇంత వరకూ చెప్పినట్లు ఇది కూడా జరిగేది కాదు. కేంద్ర ప్రభుత్వ స్వాధీనంలో ఉంది ఇది. దాన్ని మనం వేరే అమ్మడానికి వీలులేదు. ధర వాస్తవ మార్కెట్ రేట్ అని మనమూ అంటున్నాము, బుక్ వాల్యూ ఇస్తామని వారు అంటున్నారు. ఈ సంవాదం చాలా సంవత్సరాల నుంచి జరుగుతోంది. అందువల్ల దీని నుంచి 400, 500 కోట్లు వస్తుందని ఆశిస్తే అది పొరపాటు అవుతుందని చెబుతున్నాను.

శ్రీ పి. నాగేశ్వరరావు:– సబ్జెక్ట్ టు కరెక్షన్. ఏదయినా సరే నాకు ముఖ్యమంత్రిగారి మీద నమ్మకం ఉంది మనకు అన్యాయం చేయరనే అభిప్రాయం ఉంది. అందుకని మనకు ఉపయోగంలేని బిల్డింగ్ ఎలా అయినా సెంట్రల్ గవర్నమెంట్‌కు లాంగ్ లీజ్ ఉంది. మనకు ఉపయోగపడేది కాదు. ఎంత వస్తే అంత మాగ్జిమమ్ రాబట్టి ఆ డబ్బును పెండింగ్ ప్రాజెక్ట్సుకి ఉపయోగించాలని, అలాగే కరువుకాటకాలకు గురయిన ఈ రాయలసీమ ప్రాజెక్టులకు వెచ్చించి మన హౌస్ పేరు ఉంచి కేంద్ర ప్రభుత్వానికి

మనకు కావలసిన డబ్బును సమకూర్చడానికి ప్రయత్నం చేయాలని కోరుతున్నాను. బ్లూ రివల్యూషన్ అని రొయ్యలకి, చేపలకి చెబుతున్నారు మంచిదే. ఇది ప్రపంచ ప్రమాణ క్రమంలో ఒక భాగం అని నాకు తెలుసు కానీ కోస్టల్ ఏరియాలో ఎక్కడకు వెళ్ళినా ఫిషర్‌మాన్ గోలచేస్తున్నారు పెద్ద పెద్ద టెక్నోక్రాట్స్‌కే ఈ పర్చస్‌టేజ్ ఇచ్చి, భూములిచ్చి దీనిని చేయిస్తున్నారు. అక్కడున్న మత్స్య కార్మికులకు 20 శాతం ఇచ్చాము. మెజారిటీ భూములు మత్స్య కార్మికులకు ఇచ్చే ఆలోచన చేయాలి. అంతేగానీ మాది బ్లూ రెవల్యూషన్ అనే గొప్పలు చెప్పుకునే విధంగా ఉండరాదని, నాకు తెల్సినంతవరకూ గవర్నమెంట్ డిపార్ట్‌మెంట్‌లో 60 వేల పోస్ట్‌లు ఉన్నాయి బ్యాన్ లిఫ్ట్ చేశామని అనేక సందర్భాలలో చెప్పారు పాఠశాలల్లో ఉపాధ్యాయులు లేరు, ఆసుపత్రులలో డాక్టర్స్ లేరు. ఈ పోస్ట్‌లు భర్తీ చేసి డెమోక్రాటిక్ ప్రాసెస్‌లో కాకుంటే మనకు ఉద్యోగాలు ఏర్పడతాయి. అదేవిధంగా ప్రజలకు సౌకర్యాలు కల్పించడానికి అవకాశం కల్పించే పరిస్థితి కల్పిస్తే బాగుంటుంది. రైస్ పాలసీకి ఒక విషయం చెప్పారు. రూ. 3.50 పై.కి సెంట్రల్ గవర్నమెంట్ ఇష్యూ ప్రైస్ పెంచింది. అసెంబ్లీలో లాస్ట్ టైమ్ ప్రభుత్వమే తీర్మానం పెట్టింది. సబ్సిడీ రూ. 1.25పై. కిలోకి అని. దానికి కట్టుబడి ఉన్నారా, అయితే ఇప్పటి రేట్ ఏమిటి? ఎంతకాలం తరువాత మీరు ఆలోచన చేస్తారు? ధర ఏ రేట్ పెరిగినా ప్రభుత్వ విధాన ప్రకటన చేయదలచుకుంటే మేము రూ 3.50కి ఇస్తామని మీరు చెప్పండి సంతోషిస్తాను. ఇంత అన్యాయంగా కొన్ని విషయాలు మభ్యపరచి భవిష్యత్తులో ఈ అసెంబ్లీ సమావేశాలు అయిన తరువాత భారాన్ని ప్రజల మీద మోపడం కోసం ఆలోచిస్తున్నారు. ఏమయినా పేద ప్రజల మీద అదనపు భారం వెయ్యము, రూ. 3.50కే కిలో బియ్యం ఇస్తామని చెప్పమనండి. అధ్యక్షా, రోశయ్యగారు నవ్వుతున్నారు. నేను సజెస్ట్ చేస్తున్నాను. సలహా ఇస్తున్నాను అరమరికలు లేకుండా చెబుతాను. 1989లో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినప్పుడు కమిట్ అయి వచ్చారు. కిలో రూ. 2౦౦కే సబ్సిడీ బియ్యం పథకం కొనసాగిస్తామన్నారు. కనుక సబ్సిడీ భారం ఎంతయినా కానీ దానికి కట్టుబడి ఉండాలి. ఇప్పుడు కిలో రూ. 3.50 అయింది. దీనికయినా ప్రభుత్వం కట్టుబడి ఉండాలని కోరుతున్నాను. సమాధానం కావాలి.

ఈ రాష్ట్రంలో కరువు కాటకాలతో నీరు లేక, పశుగ్రాసం లేక రైతులు ఇబ్బంది పడుతున్నారు. చాలా వస్తువుల ధరలు పెరుగుతున్నాయి. లా అండ్ ఆర్డర్ పరిస్థితి చూస్తే అధ్వాన్నంగా ఉంది. స్త్రీల ఆర్తనాదాలు ఎక్కువయినాయి. అసంతోషం కలుగుతోంది. సంతోషం కాదు. అయినా కానీ వారి ప్రభుత్వం బాగానే పనిచేస్తోంది, మూడు పువ్వులు ఆరు కాయలుగా ఉంది అని గవర్నరుగారి ప్రసంగంపై చెప్పి మేము అభినందించలేము. మేము నిరసన వ్యక్తం చేస్తున్నాము. ఇప్పుడయినా పునరాలోచన చేసి సరైన మార్గాన్ని అన్వేషించి, పరిశీలన చేయాలి. క్రొత్త ముఖ్యమంత్రిగారున్నారు. వారికి సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉంది. రాష్ట్ర ప్రజల సమస్యలను పరిష్కారం చెయ్యడంలో వారి వంతు కర్తవ్యం వారు నిర్వర్తించి, నిజాయితీని రుజువు చేసుకోవాలి. గవర్నరు ప్రసంగం బాగానే ఉందని నేను అనను. దానిపై నిరసన తెలియజేస్తూ, నాకీ అవకాశం ఇచ్చినందుకు తమరికి ధన్యవాదాలతో సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- అధ్యక్షా, గవర్నరుగారి ప్రసంగం ఈ సంవత్సరం అనుసరించబోయే పాలసీని చెబుతుందని అనుకున్నాను. కానీ అది నిరాశనే మిగిల్చింది. ముఖ్యమంత్రిగారు గతంలో ఈ రాష్ట్రానికి ఆర్థిక మంత్రిగా ఉండగా మన రాష్ట్రం అన్నపూర్ణగా, ధాన్యాగారంగా ఉండేది. ఇక్కడ నుంచి, మంత్రులుగానీ, ముఖ్యమంత్రి కానీ ఇతర రాష్ట్రాలకు వెడితే, ధాన్యాగారం నుంచి వచ్చారనీ, అన్నం పెడతారనీ బ్రహ్మాండంగా చూసేవారు. అటువంటిది ఇప్పుడు ఆ రాష్ట్రాలలోనే వరి బాగా పండిస్తున్నారు. మనం వెనకబడిపోయాము. వరి ఉత్పత్తి తగ్గిందని గవర్నరుగారి ప్రసంగంలోనే చెప్పారు. అయినా ఆంధ్రప్రదేశ్‌లో ఈనాటికీ 70 శాతం ప్రజలు వ్యవసాయం మీదనే ఆధారపడి ఉన్నారు. ఈ విషయం ప్రభుత్వం, అందరమూ కూడా గుర్తించాము. ఇటువంటి రంగాన్ని బాగు చెయ్యకుండా ఈ సమస్య ఎట్లా పరిష్కారం అవుతుందో ఆలోచించాలి. వ్యవసాయం పైన అధ్యయనం చేశారా? ఇదివరలో మన రాష్ట్రం వరి ఉత్పత్తిలో ప్రథమంగా ఉండేది. ఇప్పుడు నాలుగవ స్థానంలో ఉంది. జొన్న ఉత్పత్తిలో 5వ స్థానంలోనూ, వేరుశెనగ ఉత్పత్తిలో 5వ స్థానంలోనూ, ప్రత్తి ఉత్పత్తిలో 7వ స్థానంలోనూ ఉన్నాము. వ్యవసాయానికి సంబంధించి తలసరి ఆదాయం స్థానంలో 12వ స్థానం ఉంది. కష్టపడి పనిచేసే దానిలో మొదటి స్థానం, ఫలితాలలో మాత్రం వెనుకబడి ఉన్నాము. ఎరువుల వాడకంలో రెండవ స్థానంలో ఉన్నాము. కారణం ఏమిటి? ఆర్థిక పరిస్థితి బాగుకు ఏం ప్రయత్నాలు చేస్తున్నారు? ఏం ఆలోచిస్తున్నారో ఇప్పటికీ అర్థం కాని పరిస్థితి ఉంది. ప్రభుత్వానికీ అర్థం కాలేదు. మాకూ అర్థం కాలేదు. గవర్నరుగారి ప్రసంగంలో చెప్పారు. "ఈ సంవత్సరం రాష్ట్రంలో రుతు పరిస్థితులు కొంత ఆందోళనను కలిగించాయి. నైరుతి రుతు పవనాలు ఆలస్యంగా ప్రవేశించాయి. వర్షపాతం రాష్ట్రమంతటా సమానంగా లేదు. ఫలితంగా దీర్ఘ వర్షాభావ పరిస్థితులు ఏర్పడ్డాయి. అయినప్పటికీ వేటివల్ల మొత్తం మీద నిలువ-పంటలకు కొంత మేలు చేకూరింది. ప్రతికూల రుతు పరిస్థితుల మూలంగా నా ప్రభుత్వం అభివృద్ధి వ్యూహాలను గురించి పునరాలోచించాల్సి వచ్చింది. అంతేకాకుండా, ప్రాధాన్యత ఇవ్వవలసిన ఈ క్రింద రంగాలను గుర్తించింది. వాటి విషయంలో అన్వేషణ జరిగి, అమలు పరచవలసిన అవసరమున్నది" అన్నారు. అంటే ఇంకా ఒకటి, రెండు సంవత్సరాలు అన్వేషణ చేస్తారు. అప్పుడు అమలు చేసే ప్రయత్నం చేస్తారనే పద్ధతిలో ఉంది. అంతేకానీ ఈ పని మొదలుపెట్టాలి అన్నది లేదు. వ్యవసాయం అభివృద్ధి కావాలంటే రైతాంగానికి ప్రధానంగా ఉన్న రెండు, మూడు సమస్యలను పరిష్కరించాలి. రాష్ట్రంలో అన్ని పంటలకు ఎకరా ఉత్పత్తి పెరగాలి. దానికి కావలసిన నీటివనరులు ఉండాలి. భూసంస్కరణలు అమలు చేసి, వందలాది, వేలాది ఎకరాల భూమి ఒకేచోట ఉంచే దానికంటే దానిని పంచాలి. ఎక్కడున్నాయి ఆ భూములు, మాకు లెక్క ప్రకారం కనిపించడం లేదు అని అంటారు. కొన్ని మేము ప్రత్యక్షంగా చూపాము. ఇదే శాసనసభలో గతసారి ఒక గౌరవ మంత్రిగారికి సీలింగ్ కంటే మించి భూమి ఉందని ఆధారాలతో చెబితే, 15 రోజులలో ఈ విషయాన్ని విచారించి, సభకు చెబుతామని ముఖ్యమంత్రిగారన్నారు. 60, 70 రోజు లయినా దిక్కులేదు. భూసంస్కరణలు లేవు. ప్రభుత్వం చిత్తశుద్ధితో విచారించేట్లయితే వందలాది, వేలాది ఎకరాలను చూపడానికి మేము సిద్ధంగా ఉన్నాము. నాగార్జునసాగర్ క్రింద 15 వందల ఎకరాలున్న భూస్వాములున్నారు. ఒక్కొక్క కుటుంబానికి ఒక్కొక్క

ఎకరం చొప్పున పంచకుండా ఉంటే, ఉత్పత్తి పెరగదు అని గుర్తించాలి. ముఖ్యమైంది ఇది. ఎరువుల వాడకం కూడా ఎక్కువగా ఉంది. వీటి ధరలు పెంచుతున్నారు. ఈ సంవత్సరం పెంచిన తరువాత రైతు పరిస్థితి మరింత దెబ్బతిన్నది. రైతులకు ఎరువుల వాడకం పెరిగింది. అటువంటప్పుడు వాటి ధరలు విపరీతంగా పెరిగితే ఉత్పత్తి ఎట్లా ఉంటుంది? అనవసరంగా ఎరువుల వాడకాన్ని కూడా అరికట్టాలి. 14 జిల్లాలలో కరువు ఉంటే ఇంత వరకూ అక్కడ కరువు జిల్లాలుగా ప్రకటించలేదు. కేవలం డ్రాట్‌ప్రోన్ అన్నారు. కరువు ప్రాంతాలుగా వాటిని ప్రకటించి రైతులకు ఏమయినా సహాయం చేశారా అంటే అదీ లేదు. వాళ్ల అప్పులను వాయిదా వేశారా అంటే అదీలేదు. రీషెడ్యూల్ చేశారా, చేసి తిరిగి అప్పు తీసుకునే అవకాశం ఇచ్చారా అంటే అదీ లేదు. ముఖ్యమంత్రిగారు మా జిల్లాకు వచ్చినప్పుడు చెప్పారు. కలెక్టర్ల కాన్ఫరెన్స్ కాగానే ప్రకటిస్తామన్నారు. కలెక్టరును అడిగాము. ముఖ్యమంత్రిగారు ప్రకటిస్తారన్నారు. ఇప్పటి వరకూ లేదు. రైతులకు కలిగిన ప్రయోజనం సున్న. అట్లాగే అన్ని జిల్లాలలోనూ ఇదే పరిస్థితి ఉందేమో. ప్రభుత్వం ఏమీ చెప్పలేదు. ఒక కోటి మందికి పైగా వ్యవసాయ కార్మికులున్నారు. వారికి కనీస వేతనాలు లేవు. దాని గురించి గవర్నరుగారి ప్రసంగంలో ఎక్కడా లేదు. ఎందుకు? ఎక్కువగా అట్టడుగునవున్న హరిజన, గిరిజన రైతులు దీని క్రిందకు వస్తారు. వారి కిచ్చిన సౌకర్యాలేమిటి? కనీసం మినిమం వేజెస్ అమలు చెయ్యడానికి కానీ, వారికి కావలసిన వైద్య, విద్య తదితర సౌకర్యాలకు కానీ ప్రభుత్వం ఎంత వరకూ ప్రయత్నిస్తున్నదో చెప్పండి. వీరికి కాంప్రెహెన్సివ్ యాక్టు తీసుకురావాలి. ముసలివారయితే పెన్షను సదుపాయం, ఇల్లు వంటివి ఇవ్వాలి అనే విధంగా చట్టం తీసుకురండి అంటే అదీ లేదు. ఎట్లా?

నీటి వనరులు: దీని గురించి నాగేశ్వరరావుగారు చెప్పారు. 50 ఏళ్ల క్రితం మొదలుపెట్టిన నాగార్జునసాగర్ ఇంకా పూర్తి కాలేదు. ప్రభుత్వానికి వచ్చే ఆదాయమంతా తీసుకున్న అప్పులకు వడ్డీ కట్టే పరిస్థితి ఉంది. ఏది మొదలు పెట్టినా, చెరువులు, కుంటలకయినా డబ్బు ప్రపంచ బ్యాంకు అప్పుగా ఇవ్వాలి. ప్రాజెక్టుల నుండీ చీపురుకట్ట వరకూ ప్రపంచ బ్యాంకు అప్పు కావాలి. అన్నిటికీ అదే. స్కూల్ బిల్డింగ్స్ కూడా ప్రపంచ బ్యాంకు అప్పే. అప్పు తేవడం, వడ్డీలు కట్టడం. పోనీ చేసిన అప్పయినా సరిగ్గా ఉపయోగిస్తున్నారా అంటే అదీ లేదు. ఎస్.ఆర్.బి.సి. పనులకు తెచ్చింది ఫలానా టైం లోగా ఖర్చు చెయ్యలేదు కనుక ప్రపంచ బ్యాంకు ఇవ్వము అంటే ఏదో విధంగా గడువు పొడిగించాము అన్నారు. ఇది పద్ధతా? ఇచ్చిన డబ్బు ఎందుకు ఖర్చు చెయ్యలేదు? స్కెలేషన్ పేరుతో అప్పు ఇస్తే, రూ. 100కి రూ. 170, రూ. 190 వరకూ అంటే 80 నుండి 90 శాతం వరకూ కొన్నిసార్లు 100 శాతం వరకూ కూడా పెంచి కాంట్రాక్టర్లకు ఇచ్చి కూడా లిష్టులో గల వర్క్సును అమలు చెయ్యకుండా వదిలేశారు. వాటికి దిక్కూ దివాణం లేకుండా పోయింది. సగం కాలవ తవ్వి సగం కాలవ అట్లాగే వుంచితే మళ్లీ వరద వచ్చేసరికి మొత్తం అంతా పోతుంది. అప్పు మాత్రం మిగులుతుంది. అదేమీ కనబడడం లేదు. ఆ విధంగా యిప్పటికే యీ పరిస్థితి చాలా తీవ్రముగా వుంది – అప్పుల పరిస్థితి – ఎప్పటికి యీ ప్రాజెక్టులు పూర్తి అవుతాయి? రెండవ వైపున పెట్టే దానితో కూడ పూర్తిగా పక్షపాతం కూడుకొని వుందని చెప్పక తప్పదు. ఎందుకంటే మీరు చేసినంతవరకు అయినా 4.30 సా.

చూడండి – తెలుగుగంగ, శ్రీశైలం ఎడమ కాలవకు ఒకేరోజు పునాదిరాయి వేసి మొదలు పెట్టారు. తెలుగుదేశము ప్రభుత్వం పోయే నాటికి 52 కోట్లు ఖర్చు అయింది. ఈ మూడు ఏండ్లలో ఏమి ఖర్చు అయిందనేది రోశయ్యగారు చెప్పాలి. 5 కోట్లు కేటాయించి అందులో ఒకటి, రెండు కోట్లు వుద్యోగుల మీద ఖర్చు పెట్టి మిగతాది అక్కడ పెట్టి కూర్చున్నారు, మొత్తం పని మూల పెట్టారు. ఇప్పటికే ఏడు డివిజన్లను ఎత్తి వేశారు. ఇప్పుడున్న మూడు డివిజన్లు కూడ ఎత్తి వేయడానికి కావలసిన పనులు చేస్తున్నారు. ఎస్.ఎల్.బి.సి. అక్కడ పడుకొని వుంది. ఎందుకు పడుకొని వుంది? మీకు పక్షపాతం లేకుంటే ఆ ప్రాజెక్టు మీద ఏమి శ్రద్ధ తీసుకుంటున్నారు? ఈ సభలో మూడు నాలుగుసార్లు ప్రశ్నించినప్పుడల్లా, టన్నల్ ద్వారా తెస్తాము, గ్లోబల్ టెండర్సు పిలిచామన్నారు, ఆ గ్లోబల్ టెండరు ఎటు పోయింది, టన్నల్ ఎటు పోయింది, మీరు ఎటు పోతున్నారు? అసలు ఎక్కడిది అక్కడే పడుకొని వుంది. ఒక ఇంచ్ కూడ కదల్లేదు. అంటే దాని మీద శ్రద్ధ ఆ విధంగా వుంది. శ్రీరాంసాగర్ రెండవ దశ అంటున్నారు, మొదటి దశకు దిక్కులేదు. ఎగువ కాలవకు వూరు లేదు, పేరు లేదు. అది అక్కడే పడి వుంది, అట్లాగే వంశధార అక్కడనే వుంది – సెకండ్ ఫేజ్ – అదేవిధంగా పోలవరం, ఇచ్చంపల్లి మొదటికే నోచుకోలేదు. ఒక్కొక్క సంవత్సరం గడచినకొద్దీ కాస్ట్ ఆఫ్ కన్‌స్ట్రక్షను పెరిగిపోతూ వుంది. ఇక ముందు యివి మా వల్ల కావు, వదిలిపెడతామనే పరిస్థితి వచ్చింది – నీటి వనరులకు సంబంధించినంతవరకు –

ఇకపోతే పక్షపాతం లేకుండా ప్రజాస్వామికంగా ఈ ప్రభుత్వం నడుస్తున్నదా అంటే నేను యిదివరకే మనవి చేశాను. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత ఒక విషయాన్ని మరిచి పోయింది. ఇదివరలో కనీసం జనం నుండి ఏదైనా వస్తే, దానికి రిప్లయి వచ్చే పద్ధతి ఉండేది. అది పోయింది. ఇప్పుడు శాసనసభ్యుడు మంత్రిగారికి వ్రాసినా అది బావిలో వేసినట్లే. దానికి జవాబు రాదు, ఏమైందని అడిగితే, మీరు ఏమి వ్రాశారు, ఆధారం ఏదీ అనే వరకు వచ్చింది. దిక్కూ దివాణం లేదు. రెండవ వైపు ప్రైవేటు కంపెనీలుగా చేసుకుంటున్నారు. ఎందుకంటే మీ శాసనసభ్యులకు ప్రైవేటు కంపెనీలుగా చాటుగా మంజూర్లు ఇమ్ముకుంటున్నారు అదో ఇదో – ప్రజా ప్రతినిధులుగా వేరే పార్టీల నుండి ఎన్నిక కావడమే తప్పు అనే స్థితికి తీసుకువస్తున్నారు. నేను చెప్పదలచుకున్నది, ఇతర చోట్ల కూడ అదే పరిస్థితి వస్తుంది – భారతదేశములో అన్ని రాష్ట్రాల్లో మీ ప్రభుత్వాలు లేవు, మీకు అదే పరిస్థితి ఏర్పడుతుంది. రేపు మీరే గ్యారంటీగా వుంటారని లేదు. అందుకని ఎప్పటికైనా డెమొక్రాటిక్ ప్రిన్సిపల్స్ అందరికీ రక్షణ వుంటుంది, ఆ సూత్రాలను పాటించండి అని మనవిచేస్తున్నాను.

పోతే పోలీసు పరిపాలన చాలా దుర్మార్గంగా తయారు అయింది. ఎందుకు? చాలా మంది అధికార పార్టీలో వున్నవారు నాతోపాటు ప్రతిపక్షములో కూర్చున్నారు మొన్నటి వరకు. ప్రతిపక్షములో కూర్చున్నప్పుడు మాట్లాడిన దానికి యిప్పుడు మాట్లాడుతున్న దానికి పోలిక లేదు. ఎందుకు యీ మార్పు? ఇవాళ లాకప్ డెత్స్ ఆగాయా? బస్సు దోపిడీలు ఆగాయా? బందిపోటు దొంగతనాలు ఆగాయా? కిడ్నాప్‌లు ఆగాయా? వరకట్న చావులు ఆగాయా? రేప్స్ ఆగాయా? ఏదీ ఆగింది లేదు. లెక్కలు చెప్పమనండి. తెలుస్తుంది.

ఇక వెల్ఫేరు విషయానికి వస్తే, బియ్యం గురించి యిందులో చెప్పారు. ఇంతవరకు 15 లక్షల టన్నులు సేకరించామని – కాని యీనాడు రైస్ మిల్లులు మూతపడి పోతు న్నాయి. ఎన్ని మిల్లులు మూతపడిపోయాయో లెక్కలు చెప్పమనండి. రేపు మీరు అనుకున్న విధంగా బియ్యపు సేకరణ పూర్తి చేస్తామనుకుంటే అది భ్రమ తప్ప మరొకటి లేదు. అసలు జరిగింది ఏమిటి? రైతాంగము నెత్తి కొట్టడానికి సిద్ధం అయినారు. గత సంవత్సరము వున్న ధరలు యీ సంవత్సరం లేవు. ఎరువుల ధరలు విపరీతంగా పెరిగాయి, కాని రైతుకు గిట్టుబాటు ధర లేకుండా పోయింది. నీది నీకే నైవేద్యం అనే పరిస్థితి వచ్చింది. రైతాంగం పరిస్థితి చాలా నికృష్టంగా వుంది. వారు పండించిన పంటకు ధర లేదు. పత్తి, వేరుసెనగ, మిగతా ధాన్యాలకు గిట్టుబాటు ధర లేదు రైతుకు. కాని రైతు వాడుకునే వస్తువుల ధరలు మాత్రము రెండు రెట్లు, మూడు రెట్లు పెరిగాయి. ఇది ఇవాళ ఉన్న బాధ.

పోతే కరంటు విషయం తీసుకోండి. రోశయ్యగారు మూడు ఏండ్ల నుండి పూల పెడుతున్నారు – ఎంతో చేస్తానని చెబుతూ – ఈ మూడు ఏండ్లలో ఏ ప్రాజక్టు మొదలు పెట్టారు? మొన్న జేగురుపాడు వద్ద పెట్టింది కృష్ణారెడ్డిగారికి యిచ్చారు – ప్రైవేటు వారికి – విశాఖపట్టణములో యింకొక ప్రైవేటు వ్యక్తికి, కృష్ణపట్టణం వద్ద మరొక ప్రైవేటు వ్యక్తికి యిట్లా అన్ని ప్రైవేటు వారికి యిస్తున్నారు కాబట్టి ప్రభుత్వంలో వున్న డిపార్టుమెంటులను కూడ ఒక్కొక్క డిపార్టుమెంటును ఒక్కొక్క ప్రైవేటు వ్యక్తికి యిచ్చి ఎట్లా నడుపుతారో చూడండి, తెలుస్తుంది. రాను రాను ప్రభుత్వాన్నే కాంట్రాక్టుకు యిచ్చే పరిస్థితి కనబడుతున్నది. ఎందుకంటే మాకు అర్థం కావడం లేదు. ఈ ప్రైవేటుకు యిచ్చే పద్ధతి ఏమిటి? ఈ ప్రభుత్వాన్ని కూడ ప్రైవేటు-వారికి అప్పగిస్తే బాగా ఎఫిషియంట్‌గా నడుపుతారనే మాటలు మేము విన్నా వినవచ్చునేమోననిపిస్తున్నది. ఎందుకంటే రోజు రోజుకు పరిస్థితి అట్లాగే కనబడుతున్నది. అమెరికాలో ఏద్కైనా కేసు జరిగితే ఎస్.ఐ. వుంటాడట, పోలీసులను అప్పటికప్పుడు కూలికి తీసుకుపోయి నేరస్తులను పట్టుకున్న తరువాత వారిని వదిలిపెడుతారట. అలాంటి పద్ధతి ఏద్కైనా ప్రవేశపెడుతారేమో తెలియదు. అందుకని ప్రతిది ప్రైవేటు అనే ఆలోచన వదులుకోండి. మీ చేతిలో ఏదీ వుండకుండా పోతుంది. రేపు ఎలక్ట్రిసిటీ బోర్డు కూడ వారికే యివ్వవలసిన పరిస్థితి వస్తుంది. కారణం? ఎలక్ట్రిసిటీ బోర్డు కన్సెషను యిచ్చే వారికి యివ్వాలి, అసలు వారు లాభాలు కొట్టుకుపోతారు. అందుకని దివాళా తీశామని ఎలక్ట్రిసిటీ బోర్డు పడుకుంటుంది. అప్పుడు, మీరే దీనిని నడపగలిగిన సామర్థ్యం కలిగి వున్నారని వారికే యిచ్చే పరిస్థితి ఏర్పడుతుంది. ఈ సంవత్సరము, ముఖ్యమంత్రిగారు వచ్చిన తరువాత, వ్యవసాయం కొరకు, యిదివరలో వున్న 50 వేలు గాక కొత్తగా మరో 50 వేల కనక్షన్లు యిస్తామని చెప్పారు. మా నల్లగొండ జిల్లాలో యిదివరకు వున్న 3500 గాక మరో 3500 యిస్తా మన్నారు. కరువు వుందంటే యింకో 1500 యిస్తామన్నారు. మొత్తం 8,500 అవుతాయి. ఇప్పుడు మనం ఫిబ్రవరిలో వున్నాము. తీరా రెవ్యూ చేస్తే రెండు వేలు మాత్రమే అమలు జరిగాయి, యింకా ఆరు వేలు అమలు జరుగలేదు. కారణం ఏమిటి అని అడిగితే,

ట్రాన్స్‌ఫార్మర్స్ లేవు. పనిముట్లు లేవు, మెటీరియల్ లేకుండా ఎట్లా చేస్తామని అంటున్నారు. కనక్షన్స్ ఎట్లా యిస్తాము అని అడుగుతున్నారు. ఇర్రిగేషను కనక్షన్స్ యిచ్చేటప్పుడు కట్టవలసిన నాలుగు వేలు, ఆరు వేలు కూడ రైతులు కట్టారు. డబ్బు కట్టిన వారికి అయినా ట్రాన్స్‌ఫార్మర్స్ ప్రొవైడ్ చేయగలిగారా? మెటీరియల్ ప్రొవైడ్ చేయగలిగారా? ఏమీ లేదు. చేతులు ఎత్తి కూర్చుంది ఎలక్ట్రిసిటీ బోర్డు. ఎందుకు యిట్లా జరిగిందనేది ప్రభుత్వం ఆలోచించాలని మనవిచేస్తున్నాను.

అలాగే ఒక దాని తరువాత ఒక పరిశ్రమ మూతపడుతున్నాయి – పెద్ద పరిశ్రమలు అన్నీ – రాయలసీమలో వుండే ఒకే ఒక పేపరు మిల్లు పోయింది; ఎ.పి కార్బయిడ్స్‌కు దిక్కు లేదు, అది తెలుగు దేశము ప్రభుత్వంలో బందు అయింది ఆ తరువాత సెంట్రల్ గవర్నమెంటుకు యిస్తున్నాము, ఆ తరువాత ప్రభుత్వం నడుపబోతున్నదని అన్నారు. ఆ తరువాత ప్రైవేటు వ్యక్తికి యిస్తున్నాము, నడుపబోతున్నామని అన్నారు. ఇప్పటికీ ఏదీ దిక్కులేదు సర్‌సిల్కు సర్‌సిల్కుగావుంది డి బి ఆర్ డి.బి.ఆర్ గానేవుంది ఆజంజాహి మిల్లు వాటితో చేరబోతున్నది. రోజుకు ఒక పరిశ్రమ యీ లిస్టులోకి వస్తున్నది. కాని మీరు పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతున్నామని సంతోషపడుతున్నారు. కాని ఎక్కడ జరుగుతున్నది పారిశ్రామికాభివృద్ధి? ఎన్ని పరిశ్రమలు వచ్చాయో లెక్క చెప్పమనండి. ఎన్నో పరిశ్రమలు మూతపడిపోతున్నాయి. అవి మూతపడడం వల్ల ఎంతో మందికి పని లేకుండా పోయింది. కాబట్టి పారిశ్రామిక రంగములో కూడ ప్రభుత్వం గర్వించదగింది ఏమీ లేదని గుర్తు పెట్టుకోవలసిన అవసరం వుందని మనవిచేస్తున్నాను.

40 అధ్యక్షా, అన్నింటికన్నా ముఖ్యమైన విషయం ఒకటి ఉంది. మన రాష్ట్రంలో సుమారు 40 లక్షల మంది నిరుద్యోగులు ఎంప్లాయిమెంటు ఎక్స్చేంజీలలో నమోదై ఉన్నారు వారికి మనం ఇచ్చింది ఏమిటి? ఏమీ లేదు. వారు ఇంటర్వ్యూకు వస్తే బస్ ఛార్జీలు అయినా లేకుండా చేస్తారా అంటే అది కూడా ఇవ్వడం లేదు. కనీసం బస్ ఛార్జీలు అయినా ఇవ్వండి, వారు ఇంటర్వ్యూలకు వచ్చిపోతారని చెప్పాము. ఒక పోస్టుకు 100, 200 మంది వస్తే, 20 వేలు, 30 వేల రూపాయలకు చాటున అమ్ముకొంటున్నారు. అసలు మీరు చేస్తున్నది ఏమిటి? అట్లాగే మా మంత్రిగారు చెప్పారు. ఆర్డర్సు ఇష్యూ చేసాను, డిస్ట్రిక్టు సెలక్షను కమిటీలు పిలుస్తున్నాయి, పంతుళ్లకు ఉద్యోగాలు వస్తున్నాయని అన్నారు. ఆ డి.ఎస్.సి.లు ఇంతవరకు జరగలేదు, ఇంతవరకు సెలక్షన్సు లేవు. పంతుళ్ల పోస్టులన్నీ ఖాళీగా ఉన్నాయి, స్కూల్సులో పిల్లలు చదివే దిక్కు లేదు. అది ఒక వైపున ఉంది. అట్లాగే మనం కనీసం ప్రయిమరీ విద్యను అయినా ప్రొవైడ్ చేసే పరిస్థితిలో ఉన్నామా అంటే అది కనిపించడం లేదు. ఇప్పటికీ పంతుళ్లు లేని స్కూల్సు చాలా ఉన్నాయి. 5 – 14 ఏళ్ల మధ్యన ఉన్నవారికి కంపల్సరీ ఎడ్యుకేషను అని మనం రాజ్యాంగంలో వ్రాసుకున్నాము. ఇప్పుడు ఆ రాజ్యాంగానికి ఏగతి పట్టిందో మనం చూస్తున్నాము. ఇప్పుడు పంచాయతీలకు, మండలాలకు, జిల్లా పరిషత్‌లకు ఎన్నికలు ఆగి ఉన్నాయి. ఇప్పుడు పంచాయతీల దగ్గరకు వచ్చింది. శ్రీ డి.కె. సమరసింహారెడ్డిగారు అప్పుడప్పుడు ఊరి [illegible] – మే లో ఎన్నికలు పెడతామని అంటున్నారు. ఎట్లాగ పెడతావయ్యా

అంటే నేను ఆలోచిస్తున్నాను, బెంగాల్‌కు పోయి చట్టం చూసి వచ్చాను, ఇక్కడికి పోయి ఇది చూసి వచ్చాను, ఢిల్లీలో ఒక చట్టం వచ్చింది, అదీ, ఇదీ కలిపి వేయబోతున్నాను అని చెప్పారు. దీనిలో ఒక్క మాట చెప్పకుండా మీరు ఎట్లాగ చేస్తారో మాకు అర్థం కావడం లేదు. మీరు నిజంగా ఢిల్లీలో చేసిన చట్టానికి కట్టుబడి ఉండి 5 సంవత్సరాలకు ఒకసారి ఎన్నికలు జరపడానికి పూనుకుంటారా? ఎందుకంటే మాకు అనుభవం ఉంది. ఇదివరకు హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషనుకు 18 సంవత్సరాలు ఎన్నికలు జరపకుండా మీ పరిపాలనలో ఉంది అనే విషయం గుర్తుంచుకోవాలని మనవిచేస్తున్నాను. అలాగే సంవత్సరాల తరబడి పంచాయతీ ఎన్నికలు జరపకుండా ఉన్నటువంటి రాష్ట్రాలు ఉన్నాయనే విషయం కూడా తీసుకోండి. మనం అక్షరాస్యతలో చాలా అన్యాయంగా ఉన్నాము. అడల్టు ఎడ్యుకేషనులో కూడా మనం వెనుకబడి ఉన్నాము. మనం ఏ ఒక్కదానిలో కూడా ముందున్నామనే పరిస్థితి లేదు. ఆంధ్రప్రదేశ్‌లో అక్షర క్రమం తప్ప మిగిలిన దేనిలోను ముందున్నామనే పరిస్థితి లేదు.

అధ్యక్షా, ఇంకొక ముఖ్యమైన విషయం ఉంది. అది సారా ఉద్యమం. సారా ఉద్యమం మీద మీరు చెప్పినది చూస్తే ఇది మనసులేని ముచ్చట కాకపోతే మనసు ఉన్న ముచ్చట ఏమో కాస్త చూడండి. మీరుక్యాబినెట్ సబ్ కమిటీ వేసారు. జనాభిప్రాయం తీసుకున్నారు. నిషేధం ఉన్న రాష్ట్రాలలో చూసి వచ్చారు. ఇప్పుడు ఏమి అంటున్నారు – ఆబ్కారీ విధానంలో తీవ్రమైన మార్పులు తీసుకొని రావలసిన అవసరం గురించి వివిధ వర్గాలవారు వ్యక్తపరచిన అభిప్రాయాలను మా ప్రభుత్వం దృష్టిలోపెట్టుకున్నది, ఇది జటిలమైన సమస్య, ఇందులో సాంఘిక మరియు ఆర్థికపరమైన ఇబ్బందులు ఉన్నాయి అని అంటున్నారు. ఇదంతా నిజమే. తమరు కూడా తమ ఉపన్యాసంలోచెప్పారు మొన్న. ఇవన్నీ ఉన్నాయి. ఇవన్నీ ఉంటే ఎప్పుడైనా అమలు జరుగుతాయా? మీరు అమెరికాను ఉదాహరణగా తీసుకున్నారు. అమెరికాలో ఆర్థిక పరిస్థితి బ్రహ్మాండంగా పెరిగినా అక్కడ ఎందుకు త్రాగుడు ఉంది? అందుకని అది కాదు. చిత్తశుద్ధిగా మనం చేసే ప్రయత్నం మీద ఆధారపడి ఉంది. అసలు ఆ ఆలోచన మనకు లేకపోతే, మనసు లేకపోతే మార్గమే లేదు. మనసు ఉంటే మార్గం లేదు అని అనడానికి అవకాశం లేదు. ఇంకొక విషయం నేను చెప్పదలచుకున్నాను. అసలు దొంగ సారా ఎవరు పెడుతున్నారు అంటే మీ పెద్దలు. అంటే కాంగ్రెస్ పార్టీ నాయకులు అని చెబుతున్నాను. మొన్న నకిరేకల్‌లో దొంగసారా పాకెట్లు తయారుచేసే మెషీన్‌ను పట్టుకున్నారు. అది కాంగ్రెస్ నాయకులది. అక్కడికి ఎస్.ఐ. పోతే చెయ్యి విరగగొట్టారు. వారు అసలే సారా దుకాణం మీద దాడిచేసి నీవే చెప్పావు మా సంగతి అని అతనిని కొట్టి అతని దగ్గరున్న లక్ష రూపాయలు పట్టుకొనిపోయారు. అయినా వారిమీద కేసు లేదు. ఈవేళ దొరికే వాదుడు లేదు. కేసు రిజిస్టరు చేసామని చెబుతున్నారు. అట్లాగే నిన్న ప్రధాన ప్రతిపక్షం వారుచెప్పారు. కడప నుంచి కార్లలో తీసుకొనిపోయి నెల్లూరు దగ్గర దొంగ సారా అమ్ముతున్నారని చెప్పారు. ఈవిధంగా ఎన్ని ఉదాహరణలు చెప్పాలన్నా చెప్పడానికి అవకాశం ఉంది. అందుకని దొంగ సారా ఎట్లాగ పోతుందని మీరే మమ్ములను ప్రశ్నిస్తారా? అమ్మేది మీరే, అమ్మేది పట్టుకోకుండా ఉండేది మీరే. అసలు జనం పట్టుకుంటారు మీరు అవకాశం ఇవ్వండి. లా అండ్ ఆర్డరు

మీ చేతిలోకి తీసుకున్నారు అనే వాదం వదలిపెట్టండని నేను చెబుతున్నాను. ఇంత జనం బజారులోకి వచ్చి చైతన్యం పొందిన తరువాత అసలు దొంగ సారా అమ్మితే ఊరుకుంటారా? ఈవేళ ప్రభుత్వ సారానే అమ్మనీయడానికి సిద్ధంగా లేని జనం రేపు దొంగ సారా అమ్మితే కళ్ళు మూసుకొని కూర్చుంటారని మనం అనుకుంటే వారిని చైతన్యపరచే భాగం మనం పోగొడుతున్నామనే అర్థం తీసుకోవలసిన అవసరం ఉందని నేను మనవిచేస్తున్నాను.

అధ్యక్షా, బియ్యం పథకం గురించి మనవిచేస్తాను. మీరు 20 కిలోలు ఇచ్చామని అన్నారు, 20 కిలోలు ఇస్తున్నారు, అంతవరకు కరక్టు. రేపు వాటి ధర పెంచరని ఏమిటి శ్రీ పువ్వాడ నాగేశ్వరరావుగారు చెప్పారు. అందుచేత చర్వితచరణంగా నేను చెప్ప వలసిన అవసరం లేదు. అందుచేత ఆ అవకాశం ఉంది. రెండవ వైపున ఇప్పటికీ కార్డులు లేని అర్హత కలిగిన పేదలు చాలామంది ఉన్నారు. వారికి ఇవ్వడం లేదు. అయితే ఏమి అడుగు తున్నారు? ఉన్నవాటిలో ఎవరెవరివి ఎక్కడ ఉన్నాయో చూపించమని అడుగుతున్నారు. మేము నచ్చి వెతికి ఎక్కడ చూపిస్తాము, అసలు నీ పని ఏమిటి అనేది చెప్పవలసి వస్తున్నది. ఫుడ్ అడ్వయిజరీ కమిటీలు, ఇతరత్రా ఉన్న కమిటీల గురించి నిన్న మంత్రి శ్రీ రోశయ్య గారు చెప్పారు. సోషల్ వర్కర్సు అని చాలా పనిచేసేవారిని వేస్తున్నారని చెప్పారు. మీరు పోయి అక్కడ పని చేసేవారు ఉన్నారేమో చూడండి. ఎవరినో ఒకరిని మీ కార్యకర్తలను ఎకామడేట్ చేస్తున్నారు. ఆ కార్యకర్తలు పొద్దుటే పోయి చేద్దామనే దానికన్నా డీలరును బెదిరించి కొంత లాక్కోవాలనే ఆలోచన చేయడం జరుగుతున్నది. తప్పు జరిగినచోట యాక్షను తీసుకోవడంలో కఠినంగా ఉండటం లేదు. ఒకచోట బాహాటంగా అమ్ముకున్నాడని కేసు పెడితే మినిస్టరుగారు స్టే ఇస్తున్నారు. పంచాయతీల దగ్గర కూడా ఇదే పరిస్థితి. మొత్తం రోజ్‌గార్ నిధులు తిన్నాడని అతనిని సస్పెండు చేస్తే అతనికి స్టే ఇచ్చారు. అదే విధంగా ఒకాయన గవర్నమెంటు సొంత స్థలం మొత్తం అమ్ముకున్నారు. అమ్ముకుంటే కలెక్టరు ఆయనను ఊడబెరికాడు. మంత్రిగారు స్టే ఇచ్చారు. స్టే ఇస్తే ఊరికే ఎందుకు ఉండాలని ఇంటికిపోయి పంచాయతీ బోర్డులోని స్థలం అమ్మాడు. ఇటువంటి పరిస్థితులలో మనం ఉండి, అవినీతిని అరికడతామని అంటే ఎట్లాగ అరికడతారు? అవినీతి పెరుగుతున్నది, దౌర్జన్యం పెరుగుతున్నది, ఇది ఎందుకు అరికట్టకూడదని మీరే అంటున్నారు. దౌర్జన్యం పెరగకపోతే ఏమి పెరుగుతుంది? గవర్నమెంటే దానిని ప్రోత్సహిస్తున్నది. ఒకసారి మనం హృదయం మీద చేయి వేసుకొని ఆలోచిస్తే మనలో ఎంతమంది అవినీతిపరులు, ఎంత మంది దౌర్జన్యం చేసేవారు ఉన్నారో మనకు అర్థం అవుతుంది. వారిని తీసుకొని వచ్చి మనం అందలం ఎక్కించాక అదికాకపోతే ఇంకేమి ఉత్పన్నం అవుతుంది? ఇత్తు ఒకటి పెట్టి చెట్టు ఒకటి మొలవాలంటే ఎట్లాగ మొలుస్తుందో నాకు అర్థం కాలేదు. వీటన్నింటికీ మూలంగా మొట్టమొదట ప్రభుత్వం ఏలేవారి మనసు శుభ్రంగా ఉండవలసిన అవసరం ఉంది. చిత్తశుద్ధిగా దీనిని చేస్తే ఇది అవుతుంది అని అనుకుంటే దానిని చేయగలుగుతాము. డెమోక్రసీని మీరు నిలబెట్టిన మేరకు అది నిలబడుతుంది, చెడగొట్టిన మేరకు అది చెడు తుందని మాత్రమే నేను చెప్పదలచుకున్నాను. అందుచేత ప్రభుత్వం ప్రధానంగా ఈ విష యాలు గుర్తించి ఇప్పటికైనా దానిని బాగుచేసే వైపు ప్రయాణం చేస్తుందని ఆశిస్తూ ఈ అవకాశం ఇచ్చినందుకు మీకు అభివందనములు తెలియజేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా, గవర్నరుగారు వారి ప్రసంగంలో మై గవర్నమెంటు, మై గవర్నమెంటు అని ఎన్నో సందర్భాలలో చాలా చక్కగా చెప్పారు. ఎన్ని సార్లు ఈ ప్రభుత్వం గురించి చెప్పినా ప్రభుత్వానికి వారి ఆలోచనా విధానానికి ఎంత వ్యత్యాసం, వైరుధ్యం ఉందా అనే విషయంలో చాలా స్పష్టంగా గవర్నరుగారి ప్రసంగంలో కనిపిస్తున్నది. రిపబ్లిక్ డేన గవర్నరుగారు చేసిన ప్రసంగం గురించి కాని గవర్నరుగారు ఈ రాష్ట్రానికి వచ్చినప్పటి నుంచి ఎన్నో సందర్భాలలో చేసినటువంటి ప్రసంగాల గురించి కాని మీకు తెలుసు. ఒక ప్రసంగం గురించి మీరు వాదించడం జరిగింది. ఇవన్నీ ఉన్నప్పటికి ఒక విస్తారమైన ప్రసంగం చేయడం జరిగింది. ఎటువంటి ఉత్సాహం లేకుండా నిరుత్సాహ పరుస్తూ ఈ రాష్ట్రానికి భవిష్యత్తులో నా ప్రభుత్వం ఏమీ చెయబోదు అనే విషయాన్ని చాలా స్పష్టంగా వారి ప్రసంగంలో చెప్పడం జరిగింది. గతంలో ఓట్ ఆన్ అక్కౌంటు బడ్జెటు మీరు చూసారు. దానిలో రాష్ట్ర ప్రభుత్వం చాలా స్పష్టంగా చెప్పింది. ప్రతి నియోజక వర్గానికి మేము 50 లక్షల రూపాయలు కేటాయిస్తున్నాము, ఇది ఈ బడ్జెటు యొక్క ప్రత్యేకత అని చెప్పబడింది. ఆ బడ్జెటుకు, ఈ బడ్జెటుకు మధ్య రెండు సెషన్సు అయి నాయి. ఈ రెండు సెషన్సులో కూడా ఈ 50 లక్షల రూపాయల గురించి ప్రస్తావించడం, ఆ జి.ఓ.లో మార్పు చేయడం జరిగింది. ఇంతవరకు దానిలో ఒక్క నయాపైసా కూడా ఖర్చు చేయలేదంటే పోయిన ఓట్ ఆన్ ఎక్కౌంటు బడ్జెటు నుంచి ఈ బడ్జెటు వరకు రాష్ట్ర ప్రభుత్వం ఎటువంటి అభివృద్ధి కార్యక్రమం చేబట్టలేదనే విషయం చాలా స్పష్టంగా కనిపిస్తున్నది. గవర్నరుగారు తన ప్రసంగంలో మై గవర్నమెంటు, he said. But, it is not people's Government. My Government is functioning as a private limited company consisting of Ministers and their family members with the assistance of I.A.S. and I.P.S. Officers. అంటే సరిపోయేది. భవిష్యత్తులో ఈ రాష్ట్రాన్ని ఎలాగ అభివృద్ధి చేస్తామనే అంశం ఏ ఒక్కదానిని కూడా వారు తన ప్రసంగంలో టచ్ చేయలేదు. ప్రభుత్వం భవి ష్యత్తులో చేయబోయే విషయాల గురించి గవర్నరుగారి ప్రసంగంలో చాలా స్పష్టంగా చెప్పాలి. ముఖ్యమైనటువంటి ఇండస్ట్రీస్ గురించి వాటికి కావలసినటువంటి వనర్ల గురించి ఏవిధంగా సమీకరించుకోవాలనే విషయంలో ఏమీ ప్రస్తావించలేదు. వ్యవసాయదారుల గురించి, ఉద్యోగస్తుల గురించి, నిరుద్యోగుల గురించి, విద్యాధికుల గురించి గాని, భావి భారత పౌరులైన విద్యార్థుల గురించి, వికలాంగుల గురించి, వృద్ధుల గురించి వీరందరి గురించి గవర్నరుగారి ప్రసంగంలో ఒకమాట కూడా ప్రస్తావించలేదు. గత మూడు సంవత్స రాలుగా ఈ కాంగ్రెసు ప్రభుత్వము వికలాంగుల గురించి, వృద్ధుల గురించి గాని, గవర్నరుగారి ప్రసంగంలో ప్రస్తావించలేదు. రాష్ట్రములో కొన్ని లక్షల మంది అనాథలైన బాలబాలికలు ఉన్నారు. వీరి గురించి ఎటువంటి బృహత్ ప్రణాళికలు లేవు. ప్రకాశం జిల్లాలో పలకల ఫ్యాక్టరీలో అక్కడున్నటువంటి ఛైల్డ్ లేబరు గురించి వారి రీహాబిలిటేట్ చేయడానికి ఛైల్డ్ స్కూలు పెట్టి, తరువాత దానిని విత్‌డ్రా చేయడం జరిగింది. మొదట్లో ఈ ప్రభుత్వం స్కూలు నడిపింది. తరువాత దానిని విత్‌డ్రా చేయడం జరిగింది. అయితే ఆ స్కూలు సరిగా లేదు. పని చేయడం లేదు. కేంద్ర ప్రభుత్వము ఒక పథకం తయారు చేసింది. కాని గవర్నరుగారి ప్రసంగంలో ఎటువంటి పథకాల గురించి చెప్పకపోవడం

4-1 సా.

అనేది చాలా విచారకరమైన విషయమని మనవిచేస్తున్నాను. గవర్నరుగారి ప్రసంగంలో పై గవర్నమెంటు అంటూ – యిచ్చినటువంటి 12 బ్రెవరీస్ గురించి గానీ, 12 డిస్టిలరీస్ గురించి గాని యిచ్చిన సంగతి గవర్నరుగారి ప్రసంగంలో చెప్పలేదు. అరక్ గురించి ప్రస్తావన చేయడం జరుగలేదు. ఎన్నో ప్రభుత్వములు గత 30, 40 సంవత్సరాల నుంచి మారుతున్నాయి. గత ప్రభుత్వములు చేపట్టిన కార్యక్రమాలు ఈ ప్రభుత్వము చేపట్టడం లేదు. కాంగ్రెసు ప్రభుత్వములో ఒక్కొక్క ముఖ్యమంత్రి మారినప్పుడు గత ప్రభుత్వము చేపట్టిన కార్యక్రమాలు చీఫ్ మినిస్టరు మారిన తరువాత ఈ ప్రభుత్వములు ఆ కార్య క్రమాలు చేపట్టడం లేదు. ముగ్గురు ముఖ్యమంత్రులు మారారు. ముగ్గురు ముఖ్య మంత్రులు వచ్చిన తరువాత ఈ ముఖ్యమంత్రి పోవడం, యింకొక ముఖ్యమంత్రి రావడం సమీక్షా మండలులు జరగకపోవడం, ఈలోగా ఇన్‌ఛార్జ్ మంత్రులు మారిపోవడం, ఆ ఇన్ ఛార్జ్ మంత్రి వెళ్లిన తరువాత యింకొక ఇన్‌ఛార్జ్ మంత్రి ఆరు నెలలైనా రాకపోవడం, ఈ విధముగా గత మూడు సంవత్సరాలుగా రాష్ట్రములో ఎటువంటి అభివృద్ధి లేకుండా పోవడం జరిగింది. రాష్ట్రములో ఏ నిర్మాణాత్మకమైన అభివృద్ధి చేయలేదు. ఇండస్ట్రీస్ గురించి ఈ ప్రభుత్వము ఏమీ ఆలోచించడం లేదు. షుగర్ ఇండస్ట్రీ గురించి ఆలోచించారా? ప్రక్క రాష్ట్రమైన మహారాష్ట్రలో మెయిన్ ఇన్‌కం సోర్సు షుగర్ ఇండస్ట్రియే. మన రాష్ట్రానికి షుగర్ ఇండస్ట్రీ మినిస్టరుగా శ్రీ మహ్మద్ జానీగారు అయిన తరువాత షుగర్ ఇండస్ట్రీ మూత పడిపోతున్నది. సరియైన అవగాహన లేదు. ప్రభుత్వము ఈ షుగర్ ఇండస్ట్రీ గురించి ఆలోచించే పరిస్థితి లేదు. మన రాష్ట్రములో షుగర్ ఇండస్ట్రీని చక్కగా రూపొందించుకున్నట్లయితే రాష్ట్ర వనరులు ఎక్కువ అయ్యే అవకాశం తద్వారా మన రాష్ట్ర బడ్జెట్ ఎక్కువ అయ్యే అవకాశం ఉంది. దీని గురించి ఎటువంటి బృహత్ ప్రణాళిక లేదు. గవర్నరుగారి ప్రసంగంలో రైతుల గురించి గాని, రైతు కూలీల గురించి గాని ఎటువంటి ప్రస్తావన చేయలేదు. రాఘవరెడ్డిగారు చెప్పినట్లుగా మన రాష్ట్రములో ఒకటిన్నర కోట్ల వ్యవసాయ కూలీలు ఉన్నారు. మన రాష్ట్రములో ఎక్కువగా ఉన్నటువంటి ఈ రైతుల గురించి గానీ, వ్యవసాయ కూలీల గురించి గాని ఆలోచించడం లేదు. వనరుల సమీకరణ గురించి ఇండస్ట్రీస్ ద్వారానే కాకుండా – వ్యవసాయదారుల, వ్యవసాయ కూలీల విషయంలో మన రాష్ట్ర వనరుల అభివృద్ధిపరచుకునేందుకు వీరి శ్రమ శక్తిని ఏవిధంగానూ ఉపయోగించుకోవడం లేదు. ఎంతసేపూ ప్రపంచ బ్యాంకు నుంచి అప్పు తెద్దామా, లేక పెద్ద పెద్ద వ్యాపారస్థుల తిజోరీలలో ఎంత ధనము ఉంది, ఏవిధముగా నల్లధనము తెద్దామా అని ఆలోచించడమే తప్ప, వీరి యొక్క శ్రమశక్తిని ఉపయోగించుకుని ప్రాజె క్టుల నిర్మాణము చేసి, కుంటల నిర్మాణము చేసి ఆ విధంగా ఆర్థిక వనరుల ఎక్కువ చేసుకోవడానికి ఈ ప్రభుత్వము ఆలోచించడం లేదు. తెలుగుదేశం ప్రభుత్వ హయాములో శ్రీ రామారావుగారు మండలాలు ప్రవేశపెట్టారు. కావలసినటువంటి ఇన్‌ఫ్రాస్ట్రక్చరు ఉంది. యిక్కడ నిధులు యిచ్చి, ప్రతి గ్రామంలో ఎన్ని కుంటలు ఉన్నాయో, ఎన్ని చెరువులు ఉన్నాయో చూచి వాటి ద్వారా మైనరు ఇరిగేషను చేసుకోవడానికి నిర్మాణాలు చేపట్టి ఇరిగేషను సౌకర్యములు కల్పించి వీటి గురించి వీరి శ్రమశక్తిని ఉపయోగించుకుంటే రాష్ట్రములో వనరుల పెరిగి ఆ విధముగా రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఎంతో మెరుగుపడడానికి వీలు అవుతుంది. ఆ విధముగా వ్యవసాయోత్పత్తులు పెరిగే అవకాశం ఉంది. ఆ విధముగా

కార్యక్రమాలు చేపట్టినట్లయితే రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగుపడుతుంది. వ్యవసాయ కూలీలు, సన్నకారు రైతుల గురించి శాసనసభలో కాంప్రెహెన్సివ్ బిల్లు తీసుకుని రావాలని కోరడం జరిగింది. మేము ఒకసారి దీని విషయంలో నాన్-అఫీషియల్ బిజినెస్ రోజున యిటు వంటి బిల్‌ను తీసుకుని రావడం జరిగింది. ప్రక్క రాష్ట్రమైన మహారాష్ట్రలో వేరి గురించి రూరల్ ఎంప్లాయిమెంటు స్కీము అని ఒకటి ఉంది. ఈ స్కీము ప్రకారము ప్రతి గ్రామంలో రైతు కూలీలకు ఎవరికి భృతి దొరకుతుందో, ఎవరికి దొరకడం లేదో అటువంటి వారిని చూసి ఒక లిస్టు తయారు చేస్తారు. వారికి పని కల్పించడం జరుగు తుంది. 15 రోజుల వరకు పని లేని వారికి భృతి యివ్వడం జరుగుతుంది. వారికి కొన్ని రూపాయలు, కొంత బియ్యం ఈ స్కీము ద్వారా యివ్వడం జరుగుతుంది. అటువంటి చట్టాన్ని ఈ ప్రభుత్వం కూడా ఈ రాష్ట్రములో తీసుకుని రావాలని కోరుతున్నాను. నేను అప్పట్లో ఈ శాసనసభలో ప్రయివేటు బిల్లు ప్రవేశపెట్టడం జరిగింది. దాని గురించి ఆలోచించలేదు. ప్రతి బడ్జెట్ సమావేశము వచ్చినా కుంభకోణాలు తయారుచేస్తారు. మూడు కుంభకోణాలలో ప్రభుత్వము చిక్కుకున్నది. వాటి గురించి చర్చలు తీసుకున్నది. యిటువంటి కార్యక్రమాలు తప్ప మరొక కార్యక్రమాన్ని చేపట్టడం లేదు. గవర్నరుగారి ప్రసంగంలో గవర్నరుగారు అయోధ్య సంఘటన గురించి మెన్షన్ చేశారు. అందుకు వారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. డిశంబరు, 6వ తేదీన జరిగిన సంఘటన పట్ల విచారము వ్యక్తము చేశారు. అందుకు ముఖ్యమంత్రిగారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. కాని, ఆ తరువాత కూలగొట్టిన కట్టడాల గురించి గవర్నరుగారి ప్రసంగంలో తెలియచేయలేదు. డిశంబరు, 6వ తేదీన జరిగిన సంఘటన గురించి మేము ఖండించడం జరిగింది. దీనిని మేము అందరం ఖండించడం జరిగింది. డిశంబరు, 6వ తేదీ తరువాత కూలగొట్టినటువంటి ఎన్నో వందల దేవాలయాల గురించి ఎండోమెంటు మినిస్టరుగారుగాని, ఎండోమెంటు డిపార్టుమెంటుగాని, తత్సంబంధిత జిల్లా కలెక్టర్లుగాని ఈ కూలిపోయిన దేవాలయాల వైపు చూడలేదు. వాటికి మరమ్మత్తులు చేయలేదు. ప్రభుత్వము సెక్యులర్ అని చెప్పు కుంటున్నది. కాని డిశంబరు ఆరవ తేదీ తరువాత జరిగినటువంటి సంఘటనలలో జరిగిన నష్టాల గురించి ప్రభుత్వము ఒప్పుకునే అభిప్రాయంలో లేదు. సామాన్య మానవుని నాడిని గురించి ఈ ప్రభుత్వము ఏమీ ఆలోచించడం లేదు. బేస్ పెట్టి వందల మందిని జైళ్ళల్లో పెట్టినారు. గవర్నరుగారి ప్రసంగంలో శాంతి భద్రతల విషయంలో అయోధ్య గురించి వారు చేసిన ప్రసంగంలో తరువాత భారతదేశంలో జరిగిన పరిణామాల గురించి ఆలోచించారా? వివాదాస్పదమైన కట్టడం కూల్చినప్పుడు భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 356 ప్రకారం 3 ప్రభుత్వాలను కూల్చింది. అట్లాగే వెంటనే ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని కూడా 356 ఆర్టికల్ ప్రకారం రద్దు చేయాలని గవర్నరుగారు కేంద్ర ప్రభుత్వానికి రిపోర్టు పంపితే సరి పోయేది. గవర్నరుగారి ప్రసంగంలో రైతుల గురించి ప్రస్తావించలేదు. పట్టాదారు పాసు పుస్తకాల గురించి, వైట్, పింక్ కార్డుల గురించి ఒక మాట కూడా గవర్నరుగారి ప్రసంగంలో ప్రస్తావించలేదు. రైతులకు పట్టాదారు పాసు పుస్తకాలు యిస్తామని చెన్నా రెడ్డిగారు ముఖ్యమంత్రి కాగానే చెప్పారు. రామారావుగారు దీని గురించి పట్టము చేశారు. ఆ తరువాత చెన్నారెడ్డిగారు ముఖ్యమంత్రిగా వచ్చారు. రామారావుగారు పట్టము చేశారు. ఆ తరువాత పాస్‌బుక్స్ మీద రామారావుగారి ఫోటోలు ప్రింట్ చేశారు. ఆ తరువాత

శ్రీ చెన్నారెడ్డిగారు ముఖ్యమంత్రిగా వచ్చారు. తరువాత ఈయన బొమ్మ ప్రింటు చేసి పంపిణీ చేశారు. ఒక ఏడాదికి ఆయన వెళ్ళిపోయారు. ఆ తరువాత శ్రీ జనార్ధన్‌రెడ్డిగారు వచ్చారు. వీరి ఫోటో ప్రింట్ చేయడం జరిగింది. ఆ తరువాత వీరు వచ్చారు. వారి వారి ఫోటోలు ప్రింట్ చేసి పంపిణీ చేయడం జరిగింది, కొంతవరకు. ఈ పథకం చాలా ఘోరంగా విఫలమైనది. పట్టాదారులకు పాసుబుక్కులు యివ్వకపోతే ఐడెంటిఫై కారని తెలుసు. పెరిగిన ఎరువుల ధరలకు గవర్నమెంటు అదనంగా 200 కోట్ల రూపాయలు ఖర్చు పెట్ట వలసిన అవసరం ఏర్పడింది. 42 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టినప్పటికి యిప్పటివరకు పూర్తిగా రైతులకు పట్టాదారు పాసు బుక్కు యివ్వలేకపోయాము. పోయినసారి ఉన్నటు వంటి రెవిన్యూ మినిస్టరుగారు లాండు రీసర్వే చేయించుతామన్నారు. యింకా రెండు సంవత్సరాలు కాంగ్రెసు పార్టీ అధికారంలో ఉండాలి కాబట్టి — రాబోయే రెండు సంవత్స రాలలోపుగా పట్టాదారు పాసు బుక్కు యివ్వడం గురించి గవర్నరుగారి ప్రసంగంలో ఎక్కడా మెన్షను చేయలేదు. ఫెర్టిలైజర్సు గురించి మార్క్‌ఫెడ్‌కు కేంద్ర ప్రభుత్వము శ్రీ పి.వి. నరసింహారావుగారి హయాములోనే 68 కోట్ల రూపాయలు సబ్సిడీ గురించి యిస్తే ఆ ఎమౌంట్‌ను పంచడంలో రాష్ట్రంలో ఘోరంగా విఫలమైనది. సబ్సిడీ కోఆపరేటివ్స్ ద్వారా యివ్వాలని అన్నారు. కాని వారి దగ్గర పాసు బుక్కు లేని కారణంగా వారికి రీఇంబర్సు కాలేదని అన్నారు. ఈ డబ్బును రీఇంబర్సు చేయడంలో సరియైన అవగాహన లేదని తెలిసింది. రైతులు అప్పట్లో ఎక్కువ ధరలకు ఎరువులు కొన్నారు, వాటి రసీదులు ఉన్నాయి, అయినా కూడా వారి దగ్గర పాసు బుక్కులేని కారణంగా వారికి రీఇంబర్సు చేయలేకపోయినారు. ఈవిధముగా రైతులు యివ్వవలసిన కొన్ని కోట్ల రూపాయలు మోసము చేశారని మనవిచేస్తున్నాను.

00 ముఖ్యంగా ఈనాడు రైతులకు కావలసింది ఎరువులు. అందులో డై అమ్మోనియా ఫాస్ఫేటు ఒకటి తీసుకొని వచ్చారు. రాష్ట్ర ప్రభుత్వానికి డైరక్షన్ ఇచ్చారోగాని, ఇతర దేశాల నుండి షిప్స్ ద్వారా కొన్ని వేల టన్నులు డై అమ్మోనియా ఫాస్ఫేటు వస్తే, కోట్లాది రూపాయలు అందులో కుంభకోణము చేశారు. ఈనాడు డై అమ్మోనియా ఫాస్ఫేటు అమ్మే పరిస్థితిలో లేదు. అధికారులు విదేశాలను టూర్‌చేసి, విదేశాల నుండి ఎరువులను ఇక్కడ భారతదేశానికి షిప్స్‌లో తీసుకొని రావడం వల్ల, ఎన్నో రోజులు అక్కడ నిలిచిపోవడం, సీజన్ అయిన తరువాత, ఇక్కడకు ఎరువులు రావడం, మరల ఎరువులను ఇతర రాష్ట్రా లకు ఏవిధంగా అమ్మాలనే ఆలోచనలో ఈ రాష్ట్ర ప్రభుత్వముంది. కానీ రాష్ట్ర రైతాం గానికి మార్క్‌ఫెడ్ ద్వారా ఎరువులు ఇచ్చే ప్రయత్నం చేశారు. అందులో ప్రతి జిల్లాలో మార్క్‌ఫెడ్ ద్వారా వున్న ఎరువులలో వాటిని పాత ధరలకు కొన్నట్లుగా చూపి, పెంచిన ధరలకు అమ్మినట్లుగా చూపి, మిగిలిన లక్షలాది రూపాయలను, ప్రతి జిల్లాలో నాయ కులు పంచుకొన్నారు. ఈ వ్యవహారాన్ని సి.బి.సి.ఐ.డి. చేత ఎంక్వయిరీ చేయించండి. మొత్తం మార్క్‌ఫెడ్‌లో వున్న అధికారులందరూ సస్పెండ్ అయ్యే అవకాశముంది. డై అమ్మో నియా ఫాస్ఫేటు గురించి వార్తలు వచ్చినా, ముఖ్యమంత్రిగారు స్పందించలేదు. కోట్లాది రూపాయల కుంభకోణము రాష్ట్రాన్ని నిర్వీర్యం చేసింది. దీనిపై చర్యలు తీసుకోవాలని మనవిచేస్తున్నాను.

శాంతి భద్రతల పరిరక్షణ అనేది ఇంతకు ముందు చెప్పినట్లుగా, ప్రతి ముఖ్య మంత్రి గారికి వేరు వేరు అభిప్రాయాలు, స్వంత అభిప్రాయాలు వున్నాయి. ఈనాడు మొత్తం రాష్ట్రములో ఐ.ఏ.ఎస్., ఐ.పి.ఎస్. అధికారుల మధ్యన ఒక సరియైన అవగాహన లేదు. In every district you find confrontation. ఒక శాసనసభ్యుడిని కిడ్నాప్ చేశారు. శాసనసభ్యులు కిడ్నాప్ కానప్పుడు, మీకు తెలుసు, మత సంఘర్షణలు జరిగినప్పుడు, అప్పుడు ముఖ్యమంత్రిగా చెన్నారెడ్డిగారు అందరి ప్రతిపక్ష నాయకులతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ రాష్ట్రములో కాంగ్రెసు పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత, ముఖ్యమంత్రిగారు ప్రతిపక్ష నాయకులతో సమావేశాన్ని ఏర్పాటు చేయడం, అందులో వారిని అడుగుతూ వుంటే, అంటే పాత బస్తీలో 230 మంది చనిపోయిన విషయాన్ని ప్రస్తావించినప్పుడు, అప్పుడు డా. చెన్నారెడ్డిగారు ఏమన్నారో తెలుసా? ఇది అసలు హిందూ ముస్లిమ్ సంఘర్షణ కాదు. కేవలం విజయవాడ నుండి 200 మంది గుండాలు వచ్చి, ఇక్కడ కల్లోలాలను సృష్టించారని ముఖ్యమంత్రిగా వారన్నారు. నేను అడిగాను, అయ్యా, ముఖ్యమంత్రిగారూ, 200 మంది విజయవాడ నుండి వచ్చి, మిమ్మలను కదిలించడానికి అల్లర్లు సృష్టిస్తే, భారతీయ జనతాపార్టీ, మజిలిస్ వాళ్లను ఎందుకు జైళ్లలో పెట్టారని అంటే, అది సెక్యులరిజమ్ అని అన్నారు. ఇది రాష్ట్రములో కాంగ్రెసు ప్రభుత్వము వచ్చిన తరువాత, ఒక ముఖ్యమంత్రి ఆంధ్ర దేశాన్ని పాలిస్తున్న ముఖ్యమంత్రిగారు చేసిన ప్రకటన అది.

క్రిష్ణప్రసాద్ అని ఒక ఇంటెలిజెన్స్ ఆఫీసరు చనిపోయారు. పోలీసు వారు ఎవరు చనిపోయినా, కానిస్టేబుల్స్ కాని, వారి అధికారులు కాని, చనిపోయినా, ఎక్స్‌గ్రేషియా ఇవ్వడం లేదు. వారికి సరియైన ఆయుధాల సమీకరణ లేదు. వారికి కావలసిన డే టు డే ప్రొవిజన్స్ గాని, సి.ఆర్.పి. వారు డ్యూటీ చేస్తున్నారు. వారికి కావలసిన లీవు పీరియడ్ కానీ, ఇవ్వకుండా, వాళ్లను పీల్చుకుంటున్నది ఈ ప్రభుత్వము. నక్సలైట్లను అణచ డంలోగాని, శాంతి భద్రతల పరిరక్షణకు వాళ్లను పెట్టుతూ వుంటే, వాళ్లు పడే అనేక బాధలను మాకు వ్యక్తము చేస్తున్నారు. ఏ రోజు ఒక రోజు ఈ కాంగ్రెసు పార్టీ హయాంలోనే వాళ్లందరూ ఎదురు తిరిగే ప్రమాదముందని నేను హెచ్చరిస్తున్నాను. మేము వాళ్లను ఎక్కడ కలిసినా, ఓపన్‌గా వాళ్ల బాధలను చెబుతున్నారు. ఇంతమంది ఐ.పి.ఎస్. ఆఫీసర్లు పోతే, దానికి స్పందన లేదు. వ్యాస్ గారు చనిపోతే, నిందితులను అరెస్టు చేయడంగాని, ప్రభుత్వపరంగా ఎవరికీ సంబంధమున్నట్లుగా లేదు. వంద సంవత్సరాలు కాదు, 200 సంవత్సరాలు బ్రతుకుదామని కాంగ్రెసు పార్టీ వారు అనుకొంటున్నారు. అయితే ఏ ఒక్కదాన్ని ఖండించరు. శాసనసభ్యుడు కిడ్నాప్ అయితే ప్రభుత్వము నుండి స్పందన లేదు. చెన్నారెడ్డిగారు కమ్యూనల్ టెన్షన్ గురించి ఆ విధంగా మాట్లాడితే ఈ రాష్ట్రములో వందలాది మందికి స్వేచ్ఛా వాతావరణాన్ని కల్పించి, నక్సలైట్లు సందర్భంగా కోట్లాది రూపాయలు వారు వసూలు చేసి, ఈనాడు రాష్ట్ర ప్రజలను, పోలీసు వాళ్లను; నక్సలైట్లు చంపే అవకాశాన్ని కల్పించారు. దానికి కాంగ్రెసు పార్టీ పూర్తి బాధ్యత వహించ వలెనని నేను కోరుతున్నాను. పాతబస్తీలో ఒక పోలీసు అధికారి ఏ.సి.పి. సత్యయ్య

చనిపోతే, దాన్ని గురించి కూడా మేము ముఖ్యమంత్రిగారిని అడిగాము. అయ్యా సత్యయ్య అనే ఏ.సి.పి. ఆయన అఫీషియల్ డ్యూటీ డిస్‌ఛార్జ్ చేసేటప్పుడు వెనుకన వున్న కానిస్టేబుల్ ఫయిర్ చేశారు సార్. దానికి కారణం ఏమిటని అంటే, అది కూడా కమ్యూనల్ కాదండి. వెనుకన వున్న పోలీసు కానిస్టేబుల్ పొద్దున్న నుండి సాయంత్రం వరకు డ్యూటీ చేసీ, చేసీ విసిగిపోయి, ఫయిర్ చేశారని ముఖ్యమంత్రిగారు అన్నారు. ఇది రికార్డులో వుంది. ఇటువంటి దుస్థితి, ఒక అవగాహన, శాంతి భద్రతల అవగాహన లేకుండా – ఈనాడు పంజాబు తరువాత, మరల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ఒక హింసాయుత రాష్ట్రంగా కాంగ్రెసు పార్టీ చేసింది. జనార్ధనరెడ్డి తరువాత, విజయభాస్కరరెడ్డిగారు వచ్చారు. వారికి నేను మనవి చేసేది ఏమంటే, నక్సలైట్ల సమస్యను పరిష్కరించడంలో ఖచ్చితంగా మేము మీ వెనుక వున్నాము. అన్ని పార్టీలు మీ వెనుక వున్నాయి. మీకు పూర్తి సహకారము ఇస్తాము. ఈనాడు మనం యునానిమస్‌గా ఒక రెజల్యూషన్ పాస్ చేద్దాం. ఒక ఎం.ఎల్.ఏ. కిడ్నాప్ అయి అడవిలో వున్నాడు. అతనికి ప్రమాదం జరిగే అవకాశముంది; వెంటనే వెనక్కి రప్పించకపోతే, అందుకోసం మీరు ఎవరిని పంపారు? సివిల్ లిబర్టీ నాయకుడిని పంపారు. అర్జునరావుగారిని పంపారు. ఈ అర్జునరావుగారు బహుశా వెనుకబడిన తరగతులకు చెందినవారు, ఏదో చేస్తారనే అభిప్రాయం కావచ్చు. ఈ అభిప్రాయం కావడానికి వీలు లేదని మనవిచేస్తున్నాను. లా అండ్ ఆర్డరు అనేది It is the duty of the Government, but it is not the policy of the Government. దాన్నొక విధానంగా మార్చారు. విజయభాస్కరరెడ్డిగారు వచ్చినప్పుడు మేము వారికి వ్రాసి ఇచ్చాము. ఖచ్చితంగా దీన్ని, పోలీసు వారికి ఫ్రీ హాండ్ ఇచ్చి, పోలీసు వాళ్ళలో నమ్మకమున్న వారిని తీసుకొని, అదేవిధంగా రాష్ట్రములో వున్న మిగతా ప్రతిపక్ష నాయకులు వాళ్ల నమ్మకం తీసుకొని, సక్రమంగా ఆయనను విడుదల చేసే అవకాశముంటుందనే భావన మాకు వుండింది. కానీ వారు కూడా కొంత మంది స్వార్థపరుల వత్తిడితో మరల దాన్ని ఒక విధానంగా మార్చారు. ఈనాడు వాళ్ళందరిని అక్కడకు పంపడంవల్ల, అక్కడ కాంగ్రెసు పార్టీ వాళ్ళు, మీవాళ్లే మీకు వ్యతిరేకంగా స్టేట్‌మెంట్ ఇస్తున్నారు. కొందరు రాజీనామా చేస్తున్నారు. మీరు ఒకసారి రాజీనామాలను యాక్సెప్ట్ చేయండి. You said that law and order is not the duty of the Government but the policy of the Government. You accept resignations. After all, you have to rule the State. రాజీనామా కేవలం తాత్కాలికమైనది కాదు. తరతరాలుగా ఒక ప్రజాస్వామ్య జీవితం మీద ప్రజలకు నమ్మకం కల్గించాలంటే, మీరు నమ్మకమైన చర్యలు తీసుకోవలెను. అక్కడ జరుగుచున్నది ఏమిటి ఈనాడు? లక్షలాది టెలిఫోన్ కాల్స్ అవుతున్నాయి. ఏమైనా యాక్షన్ తీసుకున్నారా? ప్రజలలో నమ్మకం పోయింది. ప్రభుత్వమంటే ఎవరు? ప్రభుత్వము కేవలం ఐ.ఏ.ఎస్., ఐ.పి.ఎస్. ఆఫీసర్లేనా, లేక నక్సలైట్లా? అసలు ఏమిటి ఇది అనే అనుమానం వచ్చింది?

(బెల్)

బాలరాజుగారిని విడుదల చేసే విషయంలో మీరొక రెజొల్యూషన్ పాస్ చేయండి. కనీసం నక్సలైట్ల సమస్య మీద మన అవగాహన ఏమిటి? నాక్కు, తెలుగుదేశం పార్టీ యొక్క

అవగాహన కూడా పరస్పరం ద్వంద్వ వైఖరి అవలంభించారని నేను స్పష్టంగా చెబుతున్నాను నక్సలైట్లు కే.శే. వ్యాస్‌గారిని మట్టుపెట్టారు. ప్రభుత్వంలో కూడా ఒకవేళ నక్సలైట్ల గురించి ఫేవరబుల్ ఎట్‌మాస్ఫియర్ వస్తే, దాన్ని శాశ్వతంగా ఎదుర్కొనడానికి ఖండించడం లేదు. ప్రతి జిల్లాలో కూడా తెలుగుదేశం పార్టీకి చెందిన వారు ఈ నక్సలైట్లు చేసిన దౌర్జన్యకాండను ఖండించలేని పరిస్థితి వచ్చింది. కాంగ్రెసు నాయకులు కూడా ఖండించడం లేదు. జెడ్.పి.పి.లో కూడా కాంగ్రెసు నాయకులు చనిపోయినా – రికార్డు తెప్పించుకొని యాక్షన్ తీసుకోండి. మా కరీంనగర్ జిల్లాలో ఒకాయన పీపుల్స్ వార్ చేత హత్య గావించ బడితే, శాసనసభ్యులు, ఎలెక్టెడ్ రిప్రజెంటేటివ్స్ అందరూ కలిసి, ఆయనకు నివాళులు, సంతాప తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ చేసే ప్రసంగాలు ఏమిటంటే, 'అకాలమరణం' చెందారు పాపం శంకర్, ఎం.పి.పి. అధ్యక్షులు చనిపోతే అకాల మరణం He was brutally killed by the P.W.G. people. అక్కడున్న మంత్రులుగానీ, శాసనసభ్యులుగానీ, ఎం.పి.పి. సభ్యులుగానీ, ఇటువంటి మౌలికమైన విషయాన్ని చాలా స్పష్టంగా ప్రజా స్వామ్య పద్ధతిలో చెప్పే ధైర్యములేని పరిస్థితి, చెన్నారెడ్డి కాంగ్రెసు ప్రభుత్వములో వచ్చింది. ముఖ్యంగా చెన్నారెడ్డిగారు వచ్చిన తరువాత, ఈ వాతావరణం అంతా సర్వ నాశనం అయిపోయింది. దాన్ని మీరు సరిదిద్ది, భవిష్యత్తులో మీరు ధైర్యంగా ఎదుర్కోవా లంటే, మీరు వెంటనే రాష్ట్ర శాసనసభలో ఒక తీర్మానాన్ని ప్రవేశపెట్టండి. బాలరాజు కిడ్‌నాప్‌ను నిర్ద్వంద్వంగా ఖండిస్తున్నాము. ఈ రాష్ట్రములో నక్సలైట్లు సృష్టిస్తున్న దౌర్జన్యకాండను యునైటెడ్‌గా మేము ఎదుర్కొంటాము అని ఒక రెజొల్యూషన్ మీరు మూవ్ చేయండి. మేము మద్దతు ఇస్తాము. దీన్ని మీ శాసనసభ్యులే వ్యతిరేకిస్తారు. ప్రాణానికి భయపడి. దీనిలో వెనుకంజ వేయడం మంచి పద్ధతి కాదు. ప్రజాస్వామ్య పద్ధతికి వ్యతిరేకంగా ఒక శాసనసభ్యుడు కిడ్‌నాప్ అయి వున్నప్పుడు, తాపీగా సమావేశం జరుపుకోవడం మంచి పద్ధతి కాదు. ఎందుకంటే ముఖ్యమంత్రి విజయభాస్కరరెడ్డిగారు 5.H ప్లానింగ్ కమీషన్ ముందు చాలా స్పష్టంగా చెప్పడం జరిగింది. మేము ఎలక్ట్రిసిటీ సా. ఛార్జీస్‌ను పెంచుతామని ప్లానింగ్ కమీషన్ ముందు అన్నారు. ఇదివరకు మూడుసార్లు మీరు ఎలక్ట్రిసిటీ ఛార్జీస్‌ను పెంచారు. రోశయ్యగారి పేరు నేను తీసుకోను, ఎందుకంటే రోశయ్యగారు చాలా మందిని ప్రొవోక్‌చేసి అమావాస్య గురించి, ఇంక దేని గురించో చెప్పారు. అందువల్ల వారిని విమర్శించను. నేను ముఖ్యమంత్రిగారికి ఒక సలహా మాత్రం ఇస్తాను. అదేమిటంటే ప్రైవేటు రంగంలో థర్మల్ స్టేషన్స్ వచ్చేట్లు కృషిచేయాలి. ఎలక్ట్రి సిటీ ఛార్జీస్‌ను మళ్లీ పెంచుతామని చెప్పి మీరు ప్రణాళికా సంఘం ముందు చాలా స్పష్టంగా చెప్పడం జరిగింది. ఈ ప్రభుత్వం వచ్చాక మూడుసార్లు ఎలక్ట్రిసిటీ ఛార్జీస్ పెరగడం జరిగింది. రైతులు అసలే ఫెర్టిలైజర్స్ ధరలు పెరగడంవల్ల, అలాగే కరువు వల్ల బాధపడుతున్నారు. వారికి రెమ్యునరేటివ్ ప్రైసెస్ లేవు. ఇప్పటికే వీటివల్ల బాధపడుతున్న రైతులపై అదనపు భారం వేయవద్దు. మీరు ప్లానింగ్ కమీషన్ ముందు చెప్పిన దానివల్ల మన రాష్ట్రానికి నష్టం రాకుండా చూడాలి. ఇదివరకే రైతులు దాదాపు 750 కోట్ల రూపా యల మేరకు ఎలక్ట్రిసిటీ ఛార్జీస్ కట్టే దుస్థితి ఏర్పడింది. మీరు ఇచ్చిన హామీ యొక్క పరిణామం ఏ విధంగా వుంటుందో వివరించాలి. ఇప్పటికే 4 లక్షల ఎలక్ట్రిసిటీ కనెక్షన్స్

పెండింగులో ఉన్నాయి. బకాయీలు వసూలుచేసే పరిస్థితి లేదు. ఎందుకంటే విద్యుత్ బోర్డు స్వావలంబన విద్యుత్ బోర్డుగా లేదు. కాని మీరేమో అక్కడ ఎస్యూరెన్స్ ఇచ్చారు. 1983లో 32 కోట్ల రూపాయల బకాయీలు ఉంటే, 1990 నాటికి బకాయీ 367 కోట్ల రూపాయలకు పెరిగింది. ఇప్పుడు బకాయీలు దాదాపు 450 కోట్ల రూపాయల మేరకు ఉన్నాయి. దీని గురించి మీరు ఏమి ఆలోచిస్తున్నారో తెలియదు. ఇక పోయిన వేసవిలో 2400 మెగా వాట్ల విద్యుచ్ఛక్తి ఉంటే అది స్పీడ్‌గా అతి దారుణంగా క్రిందికి పడిపోయింది. 250 మెగా వాట్లకు పడిపోయింది. సింగరేణి కాలరీస్ నుంచి వచ్చే కోల్ ఇతర రాష్ట్రాలకు, సిమెంట్ ఫ్యాక్టరీలకు అక్రమంగా రవాణా అవుతోంది. మనకు సరిగా విద్యుత్ ఉత్పత్తి అంటూ లేదు. మరోవైపు నైవేలి, కల్పాకంలో వున్న నేషనల్ ప్రాజెక్టుల నుంచి మనం విద్యుచ్ఛక్తిని తీసుకోవడంలో విఫలం చెందుతున్నాం. ఎన్.టి.పి.సి. నుంచి విద్యుచ్ఛక్తిని తీసుకోవడంలో కూడా విఫలం చెందుతున్నాం. ఈ మూడు సంవత్సరాలలో ఒక్క యూనిట్ కూడా తీసుకోలేదు. థర్మల్, హైడల్ ప్రాజెక్టులలో మెగావాట్ల సంఖ్య గణనీయంగా దిగజారిపోతున్నది. విద్యుదుత్పాదనను పెంచి రోశయ్యగారికి వెలుగులు ప్రసాదించి వారి ముఖం దేదీప్యమానంగా వెలిగేవిధంగా చేయడానికి ఏమి చేస్తారో ఒక ఎస్యూరెన్స్ ఇవ్వాలని ముఖ్య మంత్రిగారిని కోరుతూ మిమ్మల్నిగాని, గౌరవ సభ్యులనుగాని ఇంకా విసిగించకుండా గవర్నరుగారు చేసిన ప్రసంగానికి హృదయపూర్వకంగా ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ సి. నర్సిరెడ్డి:- అధ్యక్షా, గవర్నరుగారు ఈ సభలో 11వ తేదీన ప్రసంగించిన తరువాత గవర్నరుగారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలియజేసే తీర్మానాన్ని ప్రవేశపెట్టి దానిని ఏకగ్రీవంగా ఆమోదించాలని కోరిన తమరు ఇప్పుడు అధ్యక్ష స్థానాన్ని అలంకరించారు కాబట్టి ఈ తీర్మానాన్ని మేము వ్యతిరేకిస్తే తమరినే వ్యతిరేకించినట్లు అవుతుందేమోనని నా అనుమానం. అందువల్ల నేను ఈ తీర్మానాన్ని వ్యతిరేకించడం లేదు. కాని ఈ సందర్భంలో మనవిచేసేది ఏమిటంటే, ప్రభుత్వం తన విధానాలను ప్రజలకు తెలియజేయాలనే ఉద్దేశంతో ప్రతి సంవత్సరం మొట్టమొదటిసారిగా అసెంబ్లీ సమావేశమైనప్పుడు గవర్నరుగారి ప్రసంగం ద్వారా తెలియజేయడం అనేది పరిపాటిగా వస్తున్నది. ఇదొక మంచి సాంప్రదాయం, దీనిని నేను కాదనడం లేదు. కాని కేవలం ఇది ఒక సాంప్రదాయంగా మాత్రమే మిగిలిపోయింది. వాస్తవంగా ఈ సంవత్సరంలో మనం ఏమేమి కార్యక్రమాలు చేపట్టబోతున్నాం, రాష్ట్రం ఎదుర్కొంటున్న సమస్యలను ఏవిధంగా పరిష్కరించబోతున్నాం, ప్రజలకు ఏవిధమైన సౌకర్యాలను కల్పించబోతున్నాం అన్న అంశాలను ప్రసంగంలో చేర్చి సభ ద్వారా ఆ ప్రసంగాన్ని అందించినట్లయితే బాగా వుండేది. కాని ఆవిధమైన పనిచేయడం లేదనే భావన మనకు కలుగుతున్నది. మన సమస్యలను ఈ ప్రసంగంలో ఎక్కడా చేర్చినట్లు కనిపించడం లేదు. నిజంగా ఈ ప్రభుత్వానికి ప్రజల సమస్యల గురించి ఒక మంచి ఆలోచన ఉన్నట్లయితే అందుకు ఒక సలహా ఇస్తున్నాను. అదేమిటంటే ప్రసంగాన్ని తయారుచేసేటప్పుడు ప్రతిపక్ష నాయకులనుగాని, ఈ సభలోవున్న ఇంకెవరికైనాగాని ఒకచోట సమావేశపరచి రాష్ట్రాభివృద్ధి కొరకు తీసుకోవలసిన చర్యలపై వారితో చర్చించి, అన్నింటి ఆధారంగా ప్రసంగాన్ని తయారుచేసినట్లయితే అది చాలా ఉపయోగకరంగా

వుంటుందని నేను అభిప్రాయపడుతున్నాను. ఇక ప్రభుత్వ విధానాలను తెలియజేస్తూ రూపొందించినట్లుగా చెప్పబడుతున్న గవర్నరు ప్రసంగంలో పేర్కొన్న విషయాల గురించి చెప్పవలసి వుంది. ఈనాడు భారతదేశానికి రైతే వెన్నుముక అని మనం ఎప్పుడూ చెప్పు కొంటుంటాం. కాని ఈనాడు రైతు పరిస్థితి నానాటికీ దిగజారిపోతున్నది, చాలా అధ్వాన్న స్థితికి చేరుకొంటున్నది. మీకు తెలుసు, ఈ సంవత్సరం రాష్ట్రంలో దాదాపు 13 జిల్లాలలో వర్షాలు లేక చెరువులలో నీళ్లు లేక, కుంటలలో నీళ్లు లేక, బావులలో వున్న నీరు చాలా లోతుకుపోయి రైతులు ఇబ్బందిపడడమే కాకుండా ఫర్టిలైజర్స్, పెస్టిసైడ్స్ ధరలు కూడా విపరీతంగా పెరిగిపోయి వాటిని వాడుకొనే అవకాశం లేకపోవడం వల్ల రైతులు చాలా తక్కువ పంటను పండిస్తున్నారు. మన రాష్ట్రంలో పండేటటువంటి పంట చాలావరకు తగ్గి పోయిందని నేను ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ఈవిధంగా పంట తగ్గిపోవడంవల్ల మన రాష్ట్రానికి నష్టం వాటిల్లడమే కాక రైతు కూడా బక్కచిక్కి పోతున్నాడు. రైతు ఆర్థిక పరిస్థితి చాలా దిగజారిపోతున్నదనే విషయాన్ని ప్రభుత్వం గమనించిందా లేదా అన్న అనుమానం ఈ ప్రసంగం చూసినప్పుడు కలుగుతోందని మనవిచేస్తున్నాను. ఈరోజున ఫెర్టిలైజర్స్ ధరలు పెరిగిపోయాయి, పెస్టిసైడ్స్ ధరలు పెరిగిపోయాయి. చెరువులలో, నీరు లేకుండా పోయింది. బావుల్లో నీరు బాగా లోతుకుపోయింది. లోతుకు పోయిన నీటినైనా తోడుకొని అందుబాటులో వున్న నీటినైనా వాడుకొందామంటే విద్యుచ్ఛక్తి కోత విధిస్తున్నారు. 24 గంటలలో కేవలం 10 గంటలు మాత్రమే ఈరోజు విద్యుత్తును అందిస్తున్నారంటే దీనివల్ల రైతులు ఎంత ఇబ్బందులపాలు అవుతున్నారో ప్రభుత్వం గమనించలేదా అని తమ ద్వారా ప్రశ్నిస్తున్నాను. రైతులకు కావలసిన ఎరువులు, పురుగు మందులు మొదలైనవి కొనుగోలు చేయడానికి సహకార సంఘాల ద్వారా ఋణాలు అంద జేయాలనుకొన్నాం. కాని అది కూడా ఈరోజు లేకుండా పోయింది. ఈనాడు సహకార సంఘాల ద్వారా లభించే పరపతి కూడా తగ్గిపోవడంతో పంటలు పండించడం కూడా వెనుకబడిపోతున్నదన్న విషయాన్ని ప్రత్యేకంగా నేను చెప్పవలసిన అవసరం లేదు. ఈ విష యాన్ని ప్రభుత్వం గుర్తించిందా లేదా అన్న అనుమానం మాత్రం తప్పనిసరిగా కలుగు తోందని మనవిచేస్తున్నాను. పోతే కరువు విషయానికి వస్తే దాదాపు 13 జిల్లాలలో కరువు ఏర్పడింది. ముఖ్యంగా మహబూబ్‌నగర్ జిల్లాలో విపరీతమైన కరువు ఏర్పడింది. 10, 12 సంవత్సరాలుగా మహబూబ్‌నగర్ జిల్లా పరిస్థితి గమనిస్తే ఈ జిల్లా దినదినానికీ ఎడారిగా మారిపోయే పరిస్థితులు ఏర్పడుతున్నాయి. ఎటుచూసినా చెట్లు ఎండిపోతున్నాయి. అలాంటి జిల్లాలో జూరాల ప్రాజెక్టు అని ఒక ప్రాజెక్టును మొదలుపెట్టారు. ఆ ప్రాజె క్టును దాదాపు 11, 12 ఏళ్ల క్రితం మొదలుపెట్టారు. 1981లో ఆ ప్రాజెక్టును మొదలు పెట్టారు. ఆ సంవత్సరంలో ప్రాజెక్టు అంచనా 204 కోట్ల రూపాయలు, కాని 12 సంవత్సరాలలో అందులో ఎంత ఖర్చుపెట్టారంటే ఖర్చుపెట్టింది కేవలం 112 కోట్ల రూపాయలు మాత్రమే. 1992 జూన్ వరకల్లా ఆ ప్రాజెక్టు ద్వారా నీటిని అందిస్తామని గతంలో ఎన్నోసార్లు అసెంబ్లీ సమావేశాలలో ఇదే వేదిక మీద వాగ్దానం చేశారు. 1992 జూన్ మాసం గడిచిపోయి కూడా ఇప్పటికి 8 మాసాలైంది. ఈ సంవత్సరం జూన్ వరకైనా నీరు అందించే పరిస్థితి లేనేలేదని ఖచ్చితంగా చెప్పక తప్పదు. ఎల్లప్పుడూ కరువు కాట కాలకు గురయ్యే ప్రాంతంగా దీనిని గుర్తించి అక్కడి రైతు సమస్యను పరిష్కరించేందుకు

ఇప్పటికైనా ఆలోచించి 1992 గడిచిపోయినా 1993లోనైనా రైతులకు నీరు అందింప వలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను· అలాగే బస్ ఛార్జీస్‌ను గాని, ఎలక్ట్రిసిటీ ఛార్జీస్‌నుగాని ఒక్కమారుగా పెంచుతున్నారు· ఈ సంవత్సరం బస్ ఛార్జీస్ ఒక్కసారిగా పెంచి సామాన్య మానవుడిపై 220 కోట్ల రూపాయల మేరకు అదనపు భారం మోపారు· అలాగే విద్యుచ్ఛక్తి ఛార్జీలు పెంచి సామాన్య మానవుడిపై వందల కోట్ల రూపాయల అదనపు భారం మోపుతున్నారు· ఇది సమంజసం కాదు· ప్రభుత్వం ఒక పద్ధతిని అవలంభించాలి· ప్రతి సంవత్సరం బడ్జెట్‌ను ప్రతిపాదించేటప్పుడు కొద్దికొద్దిగా పెంచితే బాగుంటుంది కాని నాలుగు సంవత్సరాలపాటు పెంచకుండా ఒక్కసారి పెంచితే అది మోయలేని భారంగా తయా రవుతుందని ఈ ప్రభుత్వం గమనించి వ్యవహరించాలని కోరుతున్నాను· ఒక్కసారి పెంచ కుండా ప్రతి సంవత్సరం ఏమేరకు పెంచాలి, ఏమేరకు పెంచితే ప్రజానీకానికి భారంగా వుండదు అనేది ఆలోచించి ఆమేరకు పెంచే విషయాన్ని ప్రభుత్వం గమనించాలని ఈ సంద ర్భంలో మనవిచేస్తున్నాను·

20 ఇకపోతే, ఎడ్యుకేషన్ మరియు హెల్తు వున్నది· ఎడ్యుకేషన్‌కు సంబంధించి గ్రామాల్లో ప్రైమరీ స్కూల్సులో గానీ, ఇద్దరు ఉపాధ్యాయులు వుండే పాఠశాలల్లో ఎక్కడ చూసినా కూడా ఉపాధ్యాయులు లేరు· ఉపాధ్యాయుల సంఖ్య చాలా తక్కువగా వున్నది· పిల్లల సంఖ్య ఎక్కువగా వున్నది· జూనియర్ కాలేజీల్లో చూస్తే ప్రిన్సిపాల్సు లేరు· లెక్చరర్సు లేరు· ఎన్నో ఉత్తరాలు వ్రాసినా జవాబు లేదు· ఎలాంటి స్పందన లేదు· ఖాళీలను భర్తీ చేయడం లేదు· ఈ సమస్యలు, యీ విషయాలను ప్రభుత్వ దృష్టికి తీసుకురావడం జరిగింది· కాని, ప్రభుత్వం గమనించినట్లు లేదు· తరచుగా, నాలుగు సంవత్సరాల నుంచి చెపుతున్నాను· ఫలానా జూనియర్ కాలేజీలో లెక్చరర్సు లేరని, ఫలానా మండలంలో ఉపాధ్యాయులు లేరని, ప్రాథమిక పాఠశాలలు మూతపడి ఉన్నాయని చెప్పడం జరిగింది· ప్రభుత్వం అప్పుడప్పుడు వాగ్దానాలు చేస్తూనే వున్నది· ఈ వాగ్దానాలను పూర్తి చేస్తామని, డి·ఎస్·సి· వేస్తామని, చెప్పడం మాత్రమే జరుగుతున్నది· నాలుగు సంవత్స రాల నుంచి యీరోజు వరకు ఎలాంటి కార్యక్రమాన్ని చేపట్టలేదు· ఇక్కడ వుండే యిబ్బం దులను తొలగించడానికి ఎలాంటి ప్రయత్నం చేయలేదు· యిప్పుడు అయినా గాని విజయ భాస్కరరెడ్డిగారు ముఖ్యమంత్రిగా వచ్చారు· సమస్యలనన్నింటినీ బాగా అర్థం చేసుకో గలుగుతారు· పంచాయతీరాజ్ సంస్థల్లో పనిచేశారు — జిల్లా పరిషత్తు ఛైర్మన్‌గా పని చేశారు· గ్రామాల్లో వుండే యిబ్బందులను, గ్రహించగలుగుతారు· రూరల్ బాక్‌గ్రౌండు వున్న వ్యక్తి — గ్రామాల నుంచి వచ్చిన వ్యక్తి — ఈరోజుల్లో పట్టణాల్లో యిబ్బందులు తక్కువగా వుంటాయి· అన్ని సౌకర్యాలు వుంటాయి· గ్రామాల్లో చాలా యిబ్బందికరంగా వుంటుంది· హెల్తుగానీ, ఎడ్యుకేషన్‌గాని అన్నిటికీ గ్రామాల్లో యిబ్బంది వుంటుంది· అన్ని విషయాలు నేను ప్రత్యేకంగా చెప్పవలసిన అవసరం లేదు· కాని, యీ సమస్యలను గమ నించి, గుర్తించి, ఏ ఏ ఖాళీలు వున్నాయో, వాటిని తొందరగా పూరించి యీ యిబ్బంది లను తొలగించే ప్రయత్నం చేయాలని తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను· పంచా యతీరాజ్ ఎన్నికలు, మండల్ ఎన్నికలు తొందరగా జరుపుతామని, అప్పుడప్పుడు మంత్రులు చెప్తున్నారు· కాని, గవర్నరు ప్రసంగంలో ఒక్కచోట కూడా యీ మాట

చెప్పలేదు. ఫలానా తేదీలోగా, నెలలో ఎన్నికలు జరిపిస్తామని, ప్రజాస్వామ్యాన్ని మళ్లీ స్థాపిస్తామనే మాట, ఒక్కమాట కూడా చెప్పలేదు. దీని విషయంలో ప్రభుత్వం పైన అనుమానం కలుగుతుంది. ప్రజాస్వామ్య వికేంద్రీకరణపైన యీ ప్రభుత్వానికి నమ్మకం వుంటే, యిప్పుడు అయినాగాని మాకు ఖచ్చితంగా చెప్పండి? ఎప్పుడు ఏ నెలలో నిర్వహించి, అధికారాన్ని గ్రామాలకు, మండలాలకు అప్పచెప్పుతారు? యీ మండలాలలో అభివృద్ధి కార్యక్రమాలు స్థంభించిపోయాయి డబ్బు లేక, పనిచేసేవారు లేక, నిర్ణయాలు తీసుకునే వారు లేక ఎన్నో బాధలు గ్రామస్థాయిలో వున్నాయి. వీటిని దూరం చేయాల్సిన బాధ్యత యీ ప్రభుత్వం పైన వున్నదని గుర్తు చేస్తున్నాను. దీనికి తోడు ఎగ్రికల్చరు డిపార్టు మెంటు మొత్తం పండుకున్నది. ఎవరూ కూడా యీరోజు గ్రామాల్లో పోయి – ఎక్స్టెన్షన్ ఆఫీసర్లుగాని, డిస్ట్రిక్టు ఆఫీసర్లుగాని గ్రామాలలో పోయి రైతులను కలిసి తగిన సలహాలు యిచ్చి ఎక్కువ పంటలు పండించే కార్యక్రమం చూపించి, రాష్ట్రాభివృద్ధి చేయా ల్సిన బాధ్యత వారిపైన వున్నది. కాని ఎవరూ కూడా గ్రామాల్లో వుండే ఎక్స్టెన్షన్ ఆఫీసర్లుగాని, ఫీల్డు ఆఫీసర్లుగాని ఎవ్వరూ కూడా రైతులకు ఎలాంటి సలహాలు యివ్వడం లేదు. కొద్దోగొప్పో సబ్సిడీలు వస్తే వారికి తోచినవారికి పంచి పోయిగా కాలాన్ని గడుపు తున్నారు. వ్యవసాయాభివృద్ధికోసం ఎలాంటి ప్రయత్నం చేయడం లేదనే విషయాన్ని యీరోజు ప్రభుత్వానికి గుర్తు చేస్తున్నాను. వారికి ఒక నిర్దిష్టమైన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి గ్రామస్థాయిలో ఎక్స్టెన్షన్ ఆఫీసర్లుగాని, జిల్లా స్థాయిలో వుండే ఎగ్రి కల్చరు ఆఫీసర్లుగాని ఏమి చేయాలో వారికి ఒక ప్రోగ్రామ్ను ఏర్పాటుచేసి పని అప్పగిస్తారా? ఈ ఆంధ్రరాష్ట్రం ఏర్పడిన తరువాత తెలంగాణా ప్రాంతాన్ని చాలా నెగ్లెక్టు చేయబడింది. యీ ప్రాంతం అభివృద్ధికి నోచుకోక వెనుకబడి వున్నది. అన్ని రంగాల్లోనూ కూడా వెనుకబడి వున్నది. ఈ విషయం ప్రభుత్వ దృష్టికి తీసుకురావడం జరిగింది. ఈ ప్రభుత్వంవారు వాగ్దానాలు చేయడం జరిగింది. ఈ ప్రాంతాన్ని అన్ని విషయాల్లో అభివృద్ధిచేయడానికి ప్రయత్నం చేస్తామని ఎప్పుడూ చెపుతూనే వస్తున్నారు. కానీ, చేయడం మాత్రం ఎక్కడా కనిపించడం లేదు. విజయభాస్కరరెడ్డిగారు ముఖ్యమంత్రిగారు పదవి చేపట్టిన తరువాత వారికి కూడా ఒక మెమోరాండం యివ్వడం జరిగింది. దయచేసి, మా తెలంగాణా ప్రాంతానికి సంబంధించిన లెజిస్లేటర్స్ వున్నాం, వారందరిని సమావేశపరచి, వీరందరిని పిలిచి, మాకు వుండే సమస్యలు ఏమిటో వాటిని చెప్పుకునే అవకాశం కల్పిం చడం జరుగుతుందని, అవి విన్న తరువాత ప్రయత్నం చేయమని మేము వారిని కోరడం జరిగింది. కాని, దురదృష్టవశాత్తూ, వారు వాగ్దానం చేశారు – కొద్దిగ ఓపిక పట్టండి – నాకు అవకాశం యివ్వండి? తప్పకుండా మీ సమస్యలన్నింటినీ పరిష్కారం చేసే ప్రయత్నం చేస్తామని వారు చెప్పారు. కాని, విచారం ఏమిటంటే, యీ మూడు, నాలుగు నెలలు గడచిన తరువాత కూడా పిలువలేదు – మా సమస్యల గురించి వారు అర్థం చేసుకునే ప్రయత్నం చేయలేదు. అయినా, మేము యింకా ఆశ వదలుకోలేదు. యిప్పుడు యిప్పుడు మొదలు పెట్టాము – ఇంకా చాలా కాలం వున్నది. మమ్మల్ని పిలిచి, సమస్యలను అర్థం చేసుకుని, యిబ్బందులను దూరం చేయడానికి శాయశక్తులా ప్రయత్నం చేస్తారని యీ సందర్భంలో మనవిచేస్తున్నాను. చివరగా ఒకే ఒక మాట చెపుతున్నాను. అది ఏమిటంటే, తెలంగాణా ప్రాంతంలో టి.ఎఫ్.టి. – ట్రాన్స్ఫర్ టాపర్స్ అని పైపెన్నులు యిస్తున్నారు.

చాలా మంచిదే, కాదు అనడం లేదు – యివ్వండి. కానీ, కొన్ని గ్రామాలలో యి టి.ఎఫ్.టి. లైసెన్సులు వున్నవారికి యిచ్చి వారు అంతా కల్తీ, కల్లు అమ్ముతున్నారు. కల్తీ చేస్తున్నారని లైసెన్సులను క్యాన్సిల్ చేస్తున్నారు. అందుకు కూడా మాకు అభ్యం తరం లేదు కాని క్యాన్సిల్ చేసిన తరువాత యీ గ్రామాలలో కావాలని గవర్నమెంటుకు డబ్బు కట్టకుండా ఎవరో ఒకరు అమ్ముకుంటున్నారు. పెద్ద పెద్ద గుత్తాదారులు, కాంట్రాక్టర్లు ప్రభుత్వానికి చెల్లించకుండా గ్రామాల్లో అమ్ముకుని కోట్లాది రూపాయలను వారు సంపా దిస్తున్నారు. కోట్లాది రూపాయలు ప్రభుత్వానికి నష్టం వస్తుంది. మేము యీ విష యాన్ని ప్రభుత్వ దృష్టికి తెచ్చాము. కాని ప్రభుత్వం స్పందించడం లేదు. యీ విషయాన్ని గురించి ప్రభుత్వం ఆలోచించి ఒక నిర్ణయం తీసుకోవాలని యీ సందర్భంగా మనవి చేస్తున్నాను. ఇంకా చాలా విషయాలున్నాయి. యీ సభ యొక్క సమయాన్ని వేస్టు చేయ కుండా నాకు యిచ్చిన ఈ అవకాశాన్ని సభకు, మీకూ నమస్కారాలు చెప్పుతూ సెలవు తీసుకుంటున్నాను.

— — — — — —

شری سید سجاد: — جناب چیرمن صاحب گورنر کے خطبہ میں کہیں بھی مائنارٹیز کے تعلق سے کوئی ذکر نہیں ہے صرف ایک جگہ ذکر کیا گیا ہے۔ ۱۵ نکاتی پروگرام کے تعلق سے مائنارٹیز کی ترقی کی بات کی گئی ہے۔ گورنر کے خطبہ میں سنہری خواب دکھائے گئے ہیں۔ مائنارٹیز کی ترقی کے لئے کوئی بات واضح نہیں کہی گئی ہے۔ میں چیرمن صاحب آپ کے ذریعہ سے حکومت سے پوچھنا چاہتا ہوں کہ آج آندھرا پردیش میں لا اینڈ آرڈر نام کی کوئی چیز نہیں ہے۔ بابری مسجد کے واقعہ کے بعد لا اینڈ آرڈر کے نام پر اقلیتوں پر پولیس نے ظلم کئے۔ آندھرا پردیش کے تمام اضلاع میں پولیس اقلیتوں پر فائرنگ کر کے ہلاک کی اور کئی لوگوں کو زخمی کی۔ چیف منسٹر نے اعلان کیا تھا کہ کمیشن کے ذریعہ اسکی تحقیقات کروائی جائیگی اور جو بھی خاطی عہدہ دار ہوگا اس کو سزا دیجائیگی۔ چیف منسٹر کا اعلان صرف سنہری خواب تھا۔ عوام کو دھوکہ دینے والی بات ہے۔ میں حکومت سے توقع رکھتا ہوں کہ جو خاطی پولیس عہدہ دار ہیں جو مسلمانوں کو فائرنگ کے ذریعہ ہلاک کئے ہیں اور زخمی کئے ہیں ان کے خلاف کارروائی کرینگے۔ شہر میں قتل کے کئی واقعات ہو رہے ہیں۔ پولیس ان کو پکڑنے کی کوئی کوشش نہیں کر رہی ہے۔ پولیس شہر حیدرآباد میں ہی نہیں بلکہ اضلاع میں بھی بالکل مفلوج ہو کر رہ گئی ہے۔ میں حکومت سے یہ کہنا چاہتا ہوں کہ پولیس پر سے عوام کا اعتماد بالکل ختم ہو گیا ہے۔ میونسپل منسٹر صاحب نے کہا تھا کہ شہر حیدرآباد بلدیہ کے الیکشن مئی میں ہونگے۔ لیکن اس تعلق سے ہمیں کوئی اشارہ بھی نہیں ملتا۔ میونسپل کارپوریشن کے الیکشن مئی میں ہونگے یا نہیں۔ بلدیہ میں جو عہدہ دار بیٹھے ہوئے ہیں وہ من مانی کر رہے ہیں۔ ٹیکس میں اضافہ کر رہے ہیں۔ انہیں چاہئے کہ کوئی فیصلہ نہ کریں۔ مئی تک انتظار کریں۔ منتخبہ باڈی بننے کے بعد ان چیزوں کا فیصلہ کریگی۔ جو عوام کے لئے صحیح ہوگا۔ قلی قطب شاہ اربن ڈیولپمنٹ اتھارٹی جو پرانے شہر کی ترقی کیلئے بنائی تھی اس اتھارٹی کیلئے صرف سالانہ ۰۰۰۵ کروڑ روپئے فنڈس دیا جا رہا ہے۔ ہماری پارٹی کل ہند مجلس اتحاد المسلمین کی جانب سے چیرمن صاحب آپ کے ذریعہ حکومت سے مطالبہ کرتا ہوں کہ کم سے کم ۲۰ کروڑ روپئے اس اتھارٹی کو دیئے جائیں۔

اس سے پرانے شہر کی ترقی ہوگی تاکہ یہ بھی نئے شہر کے برابر ترقی کرسکے ۔ قلی قطب شاہ اتھارٹی کو فنڈس دینے کے تعلق سے حکومت کوتاہی کرتی ہے ۔ میں حکومت سے مطالبہ کرتا ہوں کہ اس اتھارٹی کو زیادہ سے زیادہ فنڈس دینا چاہئے ۔ قلی قطب شاہ اربن ڈیولپمنٹ اتھارٹی کے فنڈس سے اسکولس کی بلڈنگ تعمیر ہو رہی ہیں ۔ اس لئے اس اتھارٹی کو زیادہ سے زیادہ فنڈس دیں اور میونسپل کارپوریشن کو بھی زیادہ سے زیادہ فنڈس دیں ۔ شہر حیدرآباد سے سالانہ ۱۰ ہزار کروڑ روپیہ کی آمدنی ہوتی ہے ۔ ۲۵ فیصد آمدنی صرف شہر حیدرآباد سے وصول ہوتی ہے ۔ پرانے شہر میں سڑکیں، الکٹرسیٹی اور ڈرینج کا انتظام بد سے بدتر ہوتا جارہا ہے ۔ شہر حیدرآباد میں آندھرا، رائلسیما اور مختلف اضلاع سے لوگ آکر رہتے ہیں ان لوگوں کی طرف سے ڈرینج کا مسئلہ پیدا ہوگیا ہے ۔ ان لوگوں کی طرف سے پانی کا مسئلہ پیدا ہوگیا ہے ۔ ڈاکٹر ایم چنا ریڈی صاحب نے اعلان کیا تھا کہ شہر حیدرآباد کے عوام کیلئے پینے کا پانی کرشنا سے لایا جائیگا لیکن آج تک کوئی بھی راستہ نظر نہیں آرہا ہے ۔ پی ۔ جنار دھن ریڈی منسٹر بننے سے پہلے پانی کیلئے گھڑے لیکر سکریٹریٹ تک جلوس نکالتے تھے ۔ وہ منسٹر بننے کے بعد بالکل خاموش بیٹھ گئے ہیں ۔ ہمارا مطالبہ ہے کہ جلد سے جلد پانی کرشنا سے لانے کا انتظام کیا جائے نہیں تو شہر حیدرآباد کے عوام احتجاج کرنے پر مجبور ہو جائینگے ۔ وقف بورڈ کے تعلق سے چیف منسٹر سے پوچھنا چاہتا ہوں کہ وقف بورڈ کے تعلق سے کوئی سوچنے والا نہیں ہے کیونکہ یہ مسلمانوں کی جائیداد ہے ۔ کروڑہا روپیوں کی جائیداد تباہ و برباد ہو رہی ہے ۔ اخبارات میں اعلان آتا ہے کہ فلاں مسلمان کو وقف بورڈ کا عہدہ دار بنا رہے ہیں ۔ روز آنہ اخبارات میں آتا ہے لیکن آج تک چیف منسٹر صاحب کو کوئی عہدہ دار نہیں مل رہا ہے ۔ وہ یہاں پر کوئی عہدہ دار کو لانے کیلئے تیار نہیں ہیں ۔ چیف منسٹر اس تعلق سے بالکل خاموش ہیں ۔ مائنارٹیز کیلئے کچھ کرنا نہیں چاہتے ۔ مسلمانوں کو ترقی دینا نہیں چاہتے ۔ مسلمان بالکل بیاک ورڈ ہو گئے ہیں ۔ چیف منسٹر کو کوئی مسلمان عہدہ دار نظر نہیں آتا ۔ وقف بورڈ پر تقرر کریں یا عوام کے منتخبہ نمائندوں کے حوالہ کریں ۔ وقف بورڈ کو کروڑہا روپیوں کا نقصان ہو رہا ہے ۔ محمد جانی صاحب اعلان کئے تھے کہ اس سیشن میں وقف بورڈ کے تعلق سے ایک قانون لانے والے ہیں لیکن آج تک نہیں لایا گیا ۔ مسلمانوں کے نام پر منسٹر تو بن گئے ہیں لیکن وقف بورڈ کے تعلق سے کچھ کرنا نہیں چاہتے ۔ ہماری کتنی جائیدادوں کو نقصان ہو رہا ہے ۔ وہ مسلمانوں کے مسائل کو حل کرنے کیلئے کوئی دلچسپی نہیں لیتے وہ بالکل خاموش بیٹھ گئے ہیں ۔ لوگ وقف بورڈ کی جائیدادوں کو فروخت کر دے رہے ہیں ۔ اسکی تحقیقات کرنے والے کوئی نہیں ہیں ۔ وقف بورڈ کی جائیداد کے تعلق سے سروے رپورٹ آج تک پیش نہیں کی گئی اس وقف بورڈ کو منتخبہ نمائندوں کے حوالہ کریں ۔ وقف بورڈ کے لئے جی ایم مظہر الدین آئی پی ایس کے نام کا اعلان کیا گیا لیکن اس پر آج تک عمل نہیں ہوا ۔ حکومت کے حکم کوئی بھی آئی پی ایس اور آئی اے ایس ماننے کیلئے تیار نہیں ہے ۔ دوسری بات یہ ہے کہ سٹی بسیس کے چارجس بڑھا دیئے گئے ہیں اسکو کم کرنا چاہئے کیونکہ شہر کے عوام بہت ہی غریب ہیں ۔ جو بسیس کے ذریعہ سفر

کرتے ہیں۔ الکٹریسٹی کے چارجس میں اضافہ کیا گیا اسکو کم کیا جائے۔ غریب عوام لائیٹ کے اتنے چارجس بننے کے قابل نہیں ہیں۔ گرین کارڈ ہولڈرس جو بھی ہیں ان کو لائیٹ کے چارجس معاف کرنا چاہیئے۔ انہیں فری لائیٹ دینا چاہیئے۔

(Mr. Speaker in The Chair)

اسپیکر صاحب میں آپ کے ذریعہ حکومت سے مطالبہ کرتا ہوں کہ شہر حیدرآباد کے اندر جتنے بھی اسکولس بلڈنگس ہیں وہ بالکل ناکارہ ہوگئے ہیں۔ وہاں پر ٹیچرس کیلئے بنچ نہیں ہے وہاں پر بچوں کیلئے پینے کا پانی نہیں ہے۔ اسپیکر صاحب آپ بٹن مت دبائیے۔ آپ ہمارے ساتھ سوتیلی ماں جیسا سلوک کر رہے ہیں۔ نرسی ریڈی صاحب کو آپ نے کافی وقت دیا۔

مسٹر اسپیکر:۔ آپ بات جلد مکمل کیجئے۔

شری سید سجاد:۔ اردو ٹیچرس کی جائیدادیں خالی پڑی ہوئی ہیں۔ ان جائیدادوں پر تقرر نہیں کر رہے ہیں۔ وزیر تعلیم سے اردو ٹیچرس کے تقرر کے تعلق سے کئی بار نمائندگی کئے ہیں۔

مسٹر اسپیکر:۔ یہ چیزیں آپ بجٹ پیش ہونے کے بعد بھی کہہ سکتے ہیں۔

شری سید سجاد:۔ میں ان چیزوں کو بجٹ پیش ہونے کے بعد بھی بتا سکتا ہوں۔ شہر حیدرآباد میں گورنمنٹ اسکولس جو بھی ہیں وہ خانگی بلڈنگس میں چل رہے ہیں لینڈ لارڈ ابر اسکو خالی کروانے کی کوشش کر رہے ہیں۔ ان بلڈنگس کو حکومت خود حاصل کر لے تو بہتر ہوگا۔ وزیر تعلیم سے اس تعلق سے کئی بار نمائندگی کئے ہیں لیکن انھوں نے کوئی توجہ نہیں دی۔ ہماری جماعت کا مطالبہ ہے کہ مائنارٹیز فینانس کارپوریشن کو زیادہ سے زیادہ فنڈس دیا جائے۔ اسپیکر صاحب میں آپ کا شکریہ ادا کرتا ہوں جو آپ نے مجھے وقت دیا۔

---

30 సా. శ్రీ ఎం. ఓంకార్ (నర్సంపేట):– అధ్యక్షా, గవర్నర్‌గారి ప్రసంగంలో, ఇదివరకు జరిగిన కార్యక్రమాలను చాలా అతిశయోక్తులతో చాలా ఘనంగా చెప్పుకున్నారు. వైఫల్యం పూర్తిగా కప్పిపెట్టుకున్నారు. వాస్తవ పరిస్థితులను గమనించకుండా కళ్ళు మూసుకున్నారు. నేను ఇప్పుడు ఉన్న కొద్ది సమయంలో ఒక మూడు నాలుగు సమస్యలను గురించి మాత్రం క్లుప్తంగా వివరిస్తాను. ముఖ్యమంత్రిగారు కూడా ఉన్నారు. కనుక దయచేసి ఈ విషయాన్ని స్పష్టంగా వివరించడం మంచిదని అనుకొంటున్నాను. రాష్ట్రంలో శాంతిభద్రతల పరిస్థితి ముఖ్యమయినది, అత్యంత కీలకమయినది. దీనిని మించిన కర్తవ్యం ఈ ప్రభుత్వం ముందు ఇంకొకటి లేదు. తెలంగాణాలోని వరంగల్, ఆదిలాబాద్, కరీంనగర్, నిజామాబాద్, మెదక్ జిల్లాల్లో కొన్ని ప్రాంతాలు, రంగారెడ్డి జిల్లాలో కొన్ని ప్రాంతాలు, అలాగే ఖమ్మం జిల్లాలో కొన్ని ప్రాంతాలలో ప్రభుత్వానికి మారుగా పీపుల్స్ వార్ గ్రూప్‌కు చెందిన నక్సలైట్ల పరిపాలన సాగుతోంది. క్రిందిస్థాయి అధికారులు వారి దయాదాక్షిణ్యాలపై ఆధారపడి బ్రతుకుతున్నారే తప్ప ప్రభుత్వం యొక్క బలంతో కానీ, వారి స్వంత బలంతో కానీ బ్రతకడం లేదు. ఈ జిల్లాలో పరిపాలన జిల్లా హెడ్‌క్వార్టర్స్‌లో మట్టా పోలీసు బందోబస్తు పెట్టుకొని, జిల్లా కలెక్టరు, జిల్లా ఎస్.పి. బ్రతకవలసిన పరిస్థితి ఉంది. హైదరాబాద్ నగరంలో కూడా స్వేచ్ఛగా తిరిగే పరిస్థితులు లేవు. వాళ్ళ

చివరకు ఆఫీసులకు వెళ్లి ఏ అధికారిని అయినా, రాజకీయ నాయకులయినా, మంత్రులను అయినా కాల్చి చంపగల్గినటువంటి బాధాకరమైన పరిస్థితి ఉంది. కాని తీవ్రంగా ప్రభుత్వం యొక్క పరిపాలనలోని పద్ధతి అటువంటి పరిస్థితిని గవర్నరుగారి ప్రసంగంలో తీవ్రంగా తీసుకోలేదు. ప్రభుత్వం కూడా తీవ్రంగా పరిగణించలేదు. వారి దృష్టిలో బహుశ సర్కారు జిల్లాలు కాని లేకపోతే రాయలసీమ జిల్లాలు ప్రశాంతంగా ఉన్నాయి అని అనుకొంటున్నారు. కాని ఇదే పరిస్థితి ఉన్నది. రాష్ట్రం అంతటా ఈ రకమైనటువంటి భీతాకర పరిస్థితి ఏర్పడుతుంది. ఇప్పటికి ఇలాంటి విధానాలను అనుసరించి కాశ్మీర్, పంజాబ్ పరిస్థితి చెడగొట్టుకొన్నాము. అందుగురించి ఆంధ్రప్రదేశ్ కూడా చెడిపోయే ప్రమాదంలో ఉంటుంది. ఇప్పుడు పీపుల్స్‌వార్ గ్రూపు ఒక రాజకీయ సిద్ధాంతాన్ని కలిగి లేరు. పూర్తిగా దిగజారిపోయారు. తుపాకీ మాత్రం చేత పట్టుకొని బెదిరించి రాజ్యం ఏలుతున్నటువంటి పరిస్థితి అన్నమాట, ప్రజా పునాదిలేదు, ప్రజా సహకారం లేదు. కాని అదే సమయంలో వారియొక్క తుపాకికి వెరచి ఎవరూ కూడా ముందుకు వచ్చి నిలబడేటువంటి పరిస్థితి లేదు. పైగా కిడ్నాప్ పాలసీ అనేది ఉన్నది అది శ్రీ ఎన్.టి. రామారావుగారి గవర్నమెంటు టైములో నాళ్ళు పెట్టుకొన్నారు. అప్పటినుంచి మొదలైంది ప్రభుత్వం యొక్క లొంగుబాటు తనం. ఈ ప్రభుత్వం యొక్క బలహీనత. కిడ్నాపు చేశారంటే ప్రభుత్వం గడగడ వాళ్ళ యొక్క పాదాలమీద మోకరిల్లే గతి, దుర్గతి పట్టింది. ఇది వాళ్ళు ఒక అదునుగా తీసుకొన్నారు. రుచి కూడా చూశారు. వాళ్ళు ఇష్టం వచ్చినట్లు ఈ ప్రభుత్వాన్ని నాటకం ఆడిస్తున్నారు. అయితే ఇక్కడ రెండు విషయాలు గమనించవలసి ఉంది. వాస్తవంగా ఏమి అన్నా తన పరిపాలనను నిలబెట్టుకోదలచుకొందా, లేకపోతే వాళ్ళకు లొంగిపోదలచుకొందా. తన పరిపాలనను నిలబెట్టదలచుకొని వాళ్ళను అదుపులో పెట్టదలచుకొంటే ఒక తరహా వైఖరి తీసుకోవాలి, లేదా వాళ్ళతోనే లాలూచిపడి అబ్యూజ్‌మెంట్ పాలసీ ద్వారా ఏదో కొంతకాలం ఇట్లాగే బ్రతుకుదాము. 5 ఏళ్ళ పాటు ఎన్నికలు మళ్ళా తరువాత వచ్చే ఎన్నికల్లో వాళ్ళ సహకారం పొందుదాము అనేటటువంటి ఆలోచన, అవకాశవాదం అనుకొంటేనేమో ఇప్పుడు అనుసరిస్తున్నటువంటి పాలసీ అనుసరించండి. దానికి బదులుగా అధికారం ఊరికే వాళ్ళ చేతికి అప్పచెబితే సరిపోతుంది. మీరు ఈ తీవ్రతను గమనించడం లేదు. చాలా ప్రమాదకరమైన పరిస్థితి ఏర్పడుతుంది. ఈ సందర్భంలో పోలీసు డిపార్టుమెంటులో కూడా ఎవరు అయితే కష్టపడి పనిచేస్తారో పనిచేసే వారిని వద్దు అనేవాళ్ళు లేరు. చేయని వాళ్ళను చేయి అనే వాళ్ళు లేరు. పనిచేస్తున్న వాళ్ళకు ఏవిధమైన ఆదరణలేదు. ప్రశంస కూడా లేదు అన్నమాట. ఈ రోజు తెలంగాణా ప్రాంతంలో ఏర్పడినటువంటి ప్రత్యేక పరిస్థితి ఒక యుద్ధ వాతావరణం ఉంది. ప్రభుత్వం ఒక వైపున పీపుల్సువార్ గ్రూప్‌ను నిషేధించింది. మరొకవైపు డిస్టర్బ్డ్ ఏరియా యాక్టును అమలు జరుపుతున్నది. టాడా యాక్టును అమలు జరుపుతున్నది. కాని ఆచరణలోకి వచ్చేటప్పటికి అట్లా వాటికి తగ్గట్లు ఈ తీవ్రతను ఈ ప్రభుత్వం ప్రతిస్పందించలేకపోతున్నది. ఏమైనా ఆ ప్రాంతాల్లో అదనపు బలాలు పెంచాలన్న, లేక అదనపు పోలీసు అధికారులను పంపించాలన్న జనరల్‌గా ఉన్నటువంటి రూల్సు ఆపి అడ్డువస్తున్నాయి. వాటి ప్రకారం చూడాలి అనుకొంటున్నారు. నేను ముఖ్యమంత్రిగారికి విజ్ఞప్తి చేసేది ఏమిటంటే, ఈ ప్రాంతాలను ప్రత్యేకమైనటువంటి దృష్టితో చూడండి. సాధారణమైనటువంటి పరిపాలన సంబంధమైనటువంటి సర్వీస్ రూల్సు,

ట్రాన్స్‌ఫర్ రూల్సు లేకపోతే ప్రమోషన్ రూల్సు వర్తింపచేయవలసిన పనిలేదు. ఈ ప్రాంతాల్లో ఉన్న వాళ్లకి మీరు ఔటు ఆఫ్ టరన్ ప్రమోషన్ ఇవ్వండి. ఇన్‌సెంటివ్స్ ఆర్థికంగాను, ప్రమోషన్ రూపంలోను ఇంకా అనేక రూపాలలో వాళ్లకు ఇవ్వవలసిన అవసరం ఉంది. పైగా ఫీల్డులో పనిచేసే అధికారులకు ఆర్థికపరమైన వెసులుబాటు కూడా కల్పించాలి. చేతినిండా వాళ్లకు డబ్బు వాళ్లను ఈ కార్యక్రమానికి పురమాయించడానికి ఇవ్వవలసి ఉంది. ఎలాంటి చర్యలు కనుక మీరు తీసుకోకపోతే వరంగల్లులో పనిచేసే ఎస్.పి.కి కృష్ణా జిల్లాలో పనిచేసే ఎస్.పి.కి ఏమీ తేడాలేనప్పుడు, వాళ్ల ఇద్దరి మధ్య వేతనాల్లో తేడాల్లేవు, ఇన్‌సెంటివ్స్‌లో తేడాలేదు, ప్రమోషన్‌లో తేడాలేదు, తేడాలేనప్పుడు క్రింద రంగంలోకి వచ్చి ప్రాణాలు ఎవరు పోగొట్టుకొంటారు. ఎందుకు కష్టపడతారు. ఎందుకు వస్తారు. కొన్ని కొన్ని పోస్టులకు మీరు డి.ఎస్.పి. పోస్టులకు 4 గురు, 5 గురిని మీరు పోస్టు చేసినప్పుడు వాళ్లు ఆ ప్రాంతాలకు పోము అని చెప్పి పైరివీలు చేసుకొని ఎక్కడా గడబిడలేకుండా ప్రశాంతమైన పరిస్థితుల్లో ఉంటున్నారు. మీ అడ్మిని స్ట్రేషన్‌లో ఒక తీవ్రమైన లోపం ఉంది. దీనిని మీరు సవరించుకోకపోతే లాభం లేదు. అంతేకాకుండా ఈరోజున కాంగ్రెస్ (ఐ) అధికారంలో ఉన్న పార్టీ. ఈ కాంగ్రెస్ (ఐ) మీ ప్రభుత్వాన్ని మీరు కాపాడుకోవాలంటే నక్సలైట్లకు వ్యతిరేకంగా ప్రజలను సమీకరించే బాధ్యత వాళ్లకు అప్పజెప్పండి. రాజకీయంగా సిద్ధాంత రీత్యా ప్రజల నుంచి వాళ్లను వేరు చేయండి. ఆరకంగా చేసినప్పుడు మీరు ప్రభుత్వం వైపు నుంచి మీరు తీసుకొనే చర్యలు సఫలమవుతాయి. ఒకవైపున పోలీసులను మీరు రంగంలోకి తోలుతున్నారు. కాంగ్రెసు పార్టీ అంతానేమో నక్సలైట్లకు అండగా ఉంటుంది. క్రింద అవగాహన ఏర్పడింది మాజోలికి మీరు రాకండి. ఓ నక్సలైట్లారా మీ దళాలతో మాకు ప్రమాదం రాకుండా చూడండి. పోలీసుల నుంచి, ప్రభుత్వం నుంచి మీకు ప్రమాదం రాకుండా మీకు మేము అండగా నిలుస్తాము. ఈ రకంగా కుమ్మక్కై క్రింద కొనసాగుతున్నది. చివరకు ఎక్కడకు వచ్చింది మీ మంత్రుల ఇళ్లు కూల్చివేస్తున్నారు. మంత్రుల బంధువులను చావగొడు తున్నారు. కనీసం చచ్చిపోయిన కుటుంబం దగ్గరకు ఎవరైనా చూడగల్గే పరిస్థితి ఏర్పడిందా? కూలగొట్టబడ్డ ఇళ్లు చూడగల్గే పరిస్థితి ఏర్పడిందా? అధికారులు పోవాలంటే ఇప్పటికి మందు పాత్రలు, ఎక్కడ చూసినా మందు పాత్రల భయం విస్తారంగా వ్యాపించి ఉన్నది. ఒక ముఖం ఒకరు చూడలేని పరిస్థితి ఏర్పడింది. మీరు పరిస్థితి అంతా ప్రశాం తంగా ఉన్నదనే ధోరణిలో వ్యవహరిస్తారు. గ్రామాల్లో ఈ ఉద్రిక్తత ఏర్పడి నక్సలైట్లు ప్రాంతాల్లో కనీసం రోడ్ల సదుపాయాలు అన్నా సరిగా ఉన్నాయా? అక్కడ కూడా మీరు ఏరకమైన పద్ధతులు పాటిస్తున్నారు. వాతావరణాన్ని, నేను మిమ్ములను రిక్వెస్టు చేస్తున్నది ఏమిటంటే ఈ ప్రత్యేక పరిస్థితుల్లో ప్రత్యేక వాతావరణంలో ముఖ్యమంత్రి గారిని మీచేతుల్లో అధికారాన్ని ఉపయోగించుకొని అక్కడ అవసరమైనటువంటి పోలీసు ఫోర్సును దించడంలోకాని లేకపోతే డబ్బును కేటాయించడంలోకాని ఇన్‌సెంటివ్స్ ప్రమోషన్ ఇవ్వడంలోకాని ఫీల్డు మీద ఉన్న అధికారులకు వాళ్ల యొక్క పని కార్యక్రమం జయప్రదం కావాలంటే అవసరమైన అదనపు అధికారాలు ఇవ్వడం కాని మీరు చేయవలసిన అవసరం ఉంది. సాధారణమైన రూల్సు కోసం చూడవలసిన పనిలేదు. అదే సమయంలో కేంద్ర ప్రభుత్వం నుంచి మనకు రావలసినటువంటి సహాయం అందడంలేదు. ఈ రకంగా

కేంద్రం వైఖరీ ఇట్లాగే ఉంటే ఆంధ్రప్రదేశ్ భారతదేశంలో ఒక భాగంగా ఉండగల్గుతుందా, గోటిలోపోయే దానికి గొడ్డళ్ళు కావలసి వస్తుంది. ఇప్పటికి చేతులారా చెడగొట్టుకొన్నారు. చివరికి కాశ్మీరు, పంజాబు పరిస్థితి ఏర్పడే దాక కేంద్రానికి కళ్ళు చల్లబడవన్నట్లు పైకి అనిపిస్తున్నది. మన ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించిన వ్యక్తి ప్రధానమంత్రిగా ఉన్నారు. వారి యొక్క కుటుంబము కూడా కష్టాలకు లోను అవుతున్నది. అయినప్పటికి ఎందుకు మరుకు పుట్టడంలేదు, ఎక్కడ విఫలం అవుతున్నారు. మాకు కావలసిందల్లా ఏవిధంగా చేసినా మీరు ఈపరిస్థితిని చక్కపరచే చర్యలు తీసుకోవాలి. అదే సమయంలో ఒక వైపున పోలీసులు అధికారులు ప్రాణాలకు తెగిస్తున్నారు. ప్రాణాలు అర్పిస్తున్నారు. రాష్ట్ర ప్రజల శాంతి భద్రతలకోసం పనిచేస్తున్నారు. అదే సమయంలో క్రింది వర్గాలు ఇస్తున్నటువంటి పోలీసు అధికారులు ప్రజలను పీడించుకుతినటం మాత్రం తప్ప ప్రభుత్వ విధానాలు దానికి తగ్గట్లు స్పందించి మీకు మద్దతు ఇచ్చే విధానాలను మాత్రం కాదు. ప్రజలను పట్టుకోవడం, లంచాలు తీసుకోవడం చివరకు గ్రామాల్లో బ్రోకర్లు తయారు అయ్యారు. సరెండర్ల పేరు తోటి చెప్పి డబ్బులు వస్తే తీసుకోవడం సరెండరు అయిన వాళ్ళు అంతా మళ్ళా యాక్టివ్‌గా నక్సలైట్లుగా ఉండడం. ప్రభుత్వం నుంచి సహాకారం తీసుకోవడం, ఎక్కువ ప్రజల ముందు వాళ్ళు బలం కల్గిన వాళ్ళుగా ప్రజల ముందు వాల్లు ఫోజులు పెడుతూ ఉండడం. ప్రజలు వాళ్ళను చూసి మునుపటికన్నా ఎక్కువ భయపడుతూ ఉండడం. ఈ రకమైన పరిస్థితి ఏర్పడింది. ఈరోజు నా నియోజకవర్గం ప్రధానమైనటువంటి తారు రోడ్డు వదలి క్రిందకి అడుగుపెట్టడానికి వీలులేని పరిస్థితి ఉన్నది. చాలా చోట్ల తిరుగులేని పరిస్థితి ఉంది. మాకు ఇన్‌స్ట్రక్షన్స్ కూడా ఉన్నాయి. మీరు గ్రామాల్లోకి ఎటూ పోవద్దు అంటున్నారు. నేను ముఖ్యమంత్రిగారికి ఒకే విషయం నొక్కి చెప్పదలచుకొన్నాను. అయ్యా, నేను మిమ్ములను ఆపాదించడం లేదు. కొన్ని కారణాలచేత ఇప్పుడు అందాకా ఈ దుస్థితి ఏర్పడింది. కాని ఈ దుస్థితి తొలగించడానికి మీరు ప్రత్యేకమైనటువంటి ఈ యొక్క చర్యలను కనుక తీసుకోకపోతే చివరకు ఈ రాష్ట్ర ముఖ్యమంత్రిగా మీ చుట్టూ పోలీసులను పెట్టుకొని ఎంతకాలం ఉంటారు. ఎవరికీ కూడా మనం చెప్పలేనటువంటి పరిస్థితి. రెండో అంశం పరిపాలనలో లంచగొండితనం చెప్పడానికి వీలులేనంత విధంగా పెరిగింది. క్రింది నుంచి మీది దాకా ఏ డిపార్టుమెంటుకు పోయినా ఎక్కడికి పోయినా డబ్బు లేనిదే పని నడవడం లేదు. ఒక ప్రక్కన అసమర్థత పెరిగింది. సోమరితనం పెరిగింది. మరొకవైపున లంచగొండితనం పెరిగింది. మన రెవెన్యూ మినిస్టరుగారు చెప్పినారు. వారికి కావలసిన పనులు రిజిస్ట్రేషన్ ఆఫీసులో లంచాలు ఇచ్చుకొని వాళ్ళ బంధువులే కాదు, వాళ్ళకి కావలసిన వాళ్ళు స్నేహితులు చేయించుకోవలసిన గతి పట్టింది. ఇది నగ్న సత్యం. కాంట్రాక్టర్ల దగ్గర కమీషన్లు వివిధ డిపార్టుమెంటుల దగ్గర లంచగొండితనం కాని ఎందుకు ఆపలేకపోతున్నారు. ముఖ్యమంత్రిగారు క్లీన్ ప్రభుత్వం ఇస్తామన్నారు, నేను అభినందిస్తున్నాను. మీరు ఆ స్టేటుమెంటు ఇచ్చినందుకు, కాని తుంటర్లను బలపడనీయకండి. మంత్రుల బలం ఉండేటట్లు చూడండి. ఇది ఏమిటంటే మీరు అన్నమాట నిలబెట్టాలంటే అధికారంలో ఉన్నటువంటి కాంగ్రెసు పార్టీ రాజకీయ నాయకులు తాము నిజాయితీగా ఉంటే క్రింద ఉన్నటువంటి వాళ్ళు నిజాయితీగా ఉండమని చెప్పడానికి వీలు ఉంటుంది. మనం కనుక తప్పులు పడి మనం కనుక లంఛాలకులోనై మనమే చేతులు జాపడానికి

మొదలుపెట్టిన తరువాత మనం మన క్రింద వారిని ఎవరితోను కూడా మాట్లాడే వీలులేదు. పైగా గ్రూపు పాలిటిక్సు అధికారులు ఉద్యోగస్తులను వెనకాల ఉంచుకోడానికి ఒకరికి వ్యతిరేకంగా మరొకరిని తిప్పుకోవడం మనం ప్రోత్సహించి లంచాలు ఇచ్చి నానా రకాలు గడ్డి కరవడం జరుగుతున్నది. ఈ దుర్మార్గమైన వాతావరణం రాజకీయ స్థాయిలో మారకుండా క్రింద లంచగొండితనం ఆపలేము. దీనికోసం మీరు ఒక డ్రైవ్ పెట్టండి అని మిమ్ములను ప్రత్యేకంగా విజ్ఞప్తి చేస్తున్నాను.

మూడో విషయం ఏమిటంటే ఈ గిరిజనుల యొక్క సంక్షేమం సంపూర్ణంగా జరగా లంటే అయ్యా, ఏజన్సీ ఏరియాని అంతా రీజనల్ అటానమీతో వాళ్లకు ఇవ్వండి. రెండవది ప్రాంతీయ స్వపరిపాలన ఇవ్వడంతోబాటు అడవులలోనే పుట్టి, అడవులలోనే పెరిగినటువంటి ట్రైబ్సు మరి 1976లో మైదాన ప్రాంతాలలోని ట్రైబ్సును వీళ్లను కలగాపులగం చేయడం వల్ల అడవులలో ఉన్నటువంటి కోయ, గోండు మొదటి నుంచి ఆదివాసులకు అన్ని తీరుల నష్టం జరుగుతున్నది. కొత్తగా ప్రకటించినటువంటి లంబాడ, ఎరుకల ఇటువంటి వాళ్లకు ఉన్న హక్కులన్నీ వీళ్లు కొట్టివేస్తున్నారు. నేను ఏమి చెబుతున్నాను అంటే, వీటిని ఎ.బి.సి.లుగా మార్చండి. ప్రిమిటివ్ ట్రైబల్ గ్రూప్సును ఏగా పెట్టండి. కోయ, గోండు వగైరా కొండ ప్రాంతాలలో పుట్టి, పెరిగినటువంటి వాళ్లను బి.గా పెట్టండి. లంబాడా, ఎరుకల, యానాది వాళ్లను సి. గ్రూపుగా పెట్టండి. వీళ్లు షెడ్యూల్డు ఏరియాలోకి పోకుండా మైదాన ప్రాంతాలలో ఉండేటట్లు చూడండి. వారి జనాభా నిష్పత్తికి తగ్గట్టు
'50 వాళ్లకు రిజర్వేషన్ ఏర్పాటు చేయండి. ఎవరి జనాభా నిష్పత్తికి తగ్గట్టుగా వాళ్లకు
గా. రిజర్వేషన్లు ఏర్పాటు చేయాలి. ఫండ్సు కూడా జనాభా నిష్పత్తి ప్రకారంగా వేరు, వేరుగా చేయాలి. కానీ షెడ్యూల్డ్ ఏరియాలో లంబాడీలు కానీ, ఎరుకలు కానీ అక్కడ రిజర్వేషన్ డబ్బులు తీసుకోకుండా చూడాలి. ఇప్పటికి మేము సేకరించిన లెక్కల ప్రకారంగా 100కి 80, 90 ప్రొఫెషనల్ కాలేజీలలో సీట్లు కానీ, ఉద్యోగాలు కానీ అసలు ట్రయిబల్సుకు వెళ్లకుండా క్రొత్తగా ప్రకటించబడ్డ ఫేక్ ట్రయిబల్సు లంబాడీలను, ఎరుకలను తీసు కుంటున్నారు. భూములు సగానికి పైగా ఇప్పటికే వీరి చేతులలోకి పోయాయి. ఈ విధంగా ఇంకొక 5, 10 సంవత్సరాలు జరిగితే కోయ, గోండు మనుషులే కంటికి కనబడకుండా పోతారు. అందుచేత ఆ జీవితం నశించకముందే ఈ ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని మనవి చేస్తున్నాను. ఈ రోజులలో పీపుల్స్ వార్ గ్రూప్‌కు సంబంధించిన విషయాలనుచాలా మంది అర్థం చేసుకోవడం లేదు. నేను ముఖ్యంగా పత్రికల వారికి విజ్ఞప్తి చేసేది ఏమిటంటే అయ్యా, వాళ్లు సాగిస్తున్న ఘోరాలను కాస్త జనానికి తెలిసేటట్లు చూడాలి. వీరులు, శూరులు, ప్రజా సేవకులు అనే ఘనతలు యివ్వకుండా పత్రికలు వుండాలి. వీళ్లు వీరులు, శూరులు, ప్రజా సేవకులు అయితే మేమందరం అందులో చేరే వాళ్లం. వాళ్లతో కలిసి పోరాడే వాళ్లం. అందుచేత దయచేసి పత్రికలు వున్నది వున్నట్లుగా ప్రజల ముందు వుంచాలి. అది ఒక ప్రజా సిద్ధాంతం కాదని తేలిపోయి అనేక మంది నాయకులంతా వస్తేశారు. చివరగా బందిపోటు దొంగలుగా, టెర్రరిస్టు గాంగులుగా దిగజారుతున్నారు. తుపాకులు తప్ప మరి ఏమీ వాళ్ల దగ్గర లేవు. దయచేసి పత్రికలు కూడా వున్నది వున్నట్లుగా కాస్త ప్రజల ముందు వుంచాలని మనవిచేస్తూ ఈ అవకాశం ఇచ్చినందులకు

ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. కానీ అధ్యక్షా, నేను గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెల్పడం లేదు. ఇది వరకు మేము చెప్పినట్లు గవర్నర్ ప్రసంగం అవాస్తవం. జరిగినవి కొన్ని అతిశయోక్తులతో చెప్పారు. తరువాత అభివృద్ధి అంతా కుంటుపడి వున్నది.

శ్రీ పి. పురుషోత్తంరావు (సిరిపూర్):– అధ్యక్షా, గవర్నరుగారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానాన్ని మేము హృదయపూర్వకంగా బలపరుస్తూ, కొన్ని విషయాలను ప్రభుత్వానికి తెలియజెప్పదలచుకున్నాము. ముఖ్యంగా గత సంవత్సరం నుంచీ తెలంగాణా ప్రాంత అభివృద్ధి కోసం తెలంగాణా ప్రాంత శాసనసభ్యులందరు, అన్ని పార్టీలవారు కూడా రాష్ట్ర ప్రభుత్వమునకు విన్నపాలు చేశాము. కానీ ప్రభుత్వం స్పందించలేదనే భావన కనపడుతున్నది. వెనుకబడ్డ తెలంగాణా, రాయలసీమ, కోస్తా ప్రాంతాలకు ప్రత్యేకమైన పథకాలను అమలుపరుస్తున్నామని పొందుపరిచారు కానీ, ప్రత్యేకంగా తెలంగాణా ప్రాంతం గురించి ఒక్కమాట కూడా ఈ కార్యక్రమంలో చెప్పలేదు. తెలంగాణా ప్రాంత ప్రజల అశాంతిని దూరం చేసి, వారికి ఒక కాన్ఫిడెన్స్‌ను కలుగజేస్తామనే మాట గవర్నర్ ప్రసంగం ద్వారా వింటామని అనుకున్నాం. కానీ ఆ మాట విననందుకు బాధపడుతున్నాం. తెలంగాణా ప్రాంతం ఎంతో వెనుకబడ్డ ప్రాంతం. దానిని గుర్తించి ఇప్పటికయినా తెలంగాణా ప్రాంతం కోసం ప్రత్యేకమైన ఒక కార్యక్రమం తీసుకుంటేనే అక్కడ అశాంతి పోయేందుకు ఆస్కారం వుంటుంది. దానిని ఆలోచించాలి. ఇక భూమి సమస్య వున్నది. మొత్తం రాష్ట్రంలో ఆర్.ఓ.ఆర్. కార్యక్రమాన్ని ప్రవేశపెట్టి నాలుగు సంవత్సరాలు గడచినా కానీ ఇంత వరకు తెలంగాణా ప్రాంతంలో ఆ కార్యక్రమం ఎంతో మందకొడిగా సాగుతున్నది. ఎంతో మంది అధికారులను, డెప్యూటీ తహశీల్దారు, తహశీల్దారు, ఆర్.డి.ఓ.లను నియమించినా 100కి 50 శాతం పని పూర్తి చేయలేదు. అసలు స్టాఫ్ వున్నదా, లేదా అనేది తెలియడం లేదు. మండలాలకు ఒక ఆర్.ఐ. లేకపోతే డెప్యూటీ తహశీల్దారు వెళ్ళి కనబడుతున్నారు కానీ, ఎలాంటి ఆర్.ఓ.ఆర్. ప్రకారంగా అధికారులు పనిచేయడం లేదు. ముఖ్యంగా స్టాంప్ డ్యూటీ విషయంలో తెలంగాణా ప్రాంతంలో వెనుకబడ్డ ఆదిలాబాద్, కరీంనగర్ ప్రాంతాలలో 5, 10 ఎకరాలు వున్న బీదవాళ్ళు కూడా స్టాంప్ డ్యూటీ కట్టాలని అధికారులు ఆదేశిస్తే వాళ్ళు కట్టలేకపోతున్నారు. కాబట్టి రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరేదేమంటే 5, 10 ఎకరాలు వున్న సన్నకారు, చిన్నకారు రైతులకు అయినా ఈ స్టాంప్ డ్యూటీని మాఫీ చేసి ఆర్.ఓ.ఆర్.ను కట్టుదిట్టంగా అమలుచేయాలని కోరుతున్నాను. అదేవిధంగా 1980వ సంవత్సరం తరువాత అటవీ ప్రాంతాలలోని గిరిజనులకు అప్పటి ప్రభుత్వంలో ఐ.డి. పట్టా సర్టిఫికేట్స్ ఇస్తాము, ఐ.డి. కార్డ్స్ ఇస్తాము, ఆర్థిక సహాయం పొందవచ్చని పెద్ద, పెద్ద ప్రకటనలు యివ్వడం జరిగింది. కానీ ఇంతవరకు పట్టాలు ఇవ్వడం జరుగలేదు. అక్కడ ఒక బ్యాంక్ లోను కానీ, ప్రభుత్వ సంస్థల ద్వారా ఆర్థిక సహాయం కానీ, అభివృద్ధి కార్యక్రమాలకు కానీ నోచుకోలేక రైతు బిక్కబిక్కు పోతున్నాడు. దీనిని ప్రభుత్వం దృష్టిలో పెట్టుకోవలసిందిగా కోరుతున్నాను.

ఇక హౌస్ సైట్స్ విషయంలో ఎన్నడో రూ. 30 కోట్లు ఇచ్చాము, పోయిన సంవత్సరం రూ. 20, 30 కోట్లు ఇచ్చాం అన్నారు. నాకు తెలిసినంతవరకు పాత

బకాయిలకే పోతున్నవి· క్రొత్తవి ముఖ్యంగా ఇంత వరకు నియోజవర్గానికి నాలుగు, మండలానికి నాలుగు తీసుకుంటామని చెప్పడం జరిగింది· కానీ ఒక్క హౌసింగ్ కోసం కూడా భూమి కొనలేదు· పాత వాటికి అప్పులు కట్టుకోవడంలోనే సరిపోతున్నది· క్రొత్తవి సేకరించడం లేదు· క్రొత్త వాటిని పంచిపెట్టడం లేదు· అదేవిధంగా 1986వ సంవత్సరం నుంచీ సేకరించిన భూములకు ఇంత వరకు డబ్బులు ఇవ్వకపోవడం వలన కోర్టుకు వెళ్ళడం జరుగుతున్నది· హౌస్ సైట్స్ ప్రొవైడ్ చేయడం కోసం పెద్ద ఎత్తున ధనం ఏర్పాటు చేసి ఈ కార్యక్రమాలు తీసుకోవాలని మనవిచేస్తున్నాను· అదేవిధంగా ఎక్కడెక్కడో వీకర్ సెక్షన్ హౌసింగ్ కాలనీలు తీసుకుంటున్నాం· దానిలో కనీస ఫెసిలిటీస్, ప్రైమరీ స్కూల్స్ కూడా లేవు· ఊరి బయట ఎక్కడో ల్యాండ్ తీసుకుని 50, 100 ఇళ్ళని ఆ రకంగా కడుతున్నారు· అయితే అక్కడి నుంచి వేరే గ్రామానికి వెళ్ళాలంటే కిలోమీటరు, అరకిలో మీటరు దూరం స్కూలుకు వెళ్ళవలసి వుంటున్నది· అందుచేత కాలనీలు కడుతున్న చోట సింగిల్ టీచర్స్ స్కూల్‌ను ప్రొవైడ్ చేస్తే కొంతవరకయినా ప్రైమరీ ఎడ్యుకేషన్‌ను యివ్వ గలుగుతాం· వీకర్ సెక్షన్ కాలనీలోను, పెద్ద పెద్ద కాలనీలోను ఈ ప్రైమరీ స్కూల్స్ కోసం సింగిల్ స్కూల్ టీచర్‌ను ప్రొవైడ్ చేయవలసిన అవసరం వున్నది· అదేవిధంగా జూనియర్ కాలేజీలకు సంబంధించి 10 ఎకరాల భూమి, రూ· 6 1/2 లక్షల డబ్బు చూపిస్తే కో ఆపరేటివ్ సెక్టార్‌లో కానీ, ప్రయివేట్ సెక్టార్‌లో కానీ, జూనియర్ కాలేజీలు యివ్వమని చెప్పాం· తాలూకా, తాలూకాకు పాత జనాభా ప్రకారంగా ఒక్కటే వుంటే దీనిని గుర్తించి ట్రయిబల్ ఏరియాలో వెనుకబడిన ప్రాంతాలలో ప్రభుత్వం ద్వారానే ఈ జూనియర్ కాలేజీలను ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకోవాలి· అదేవిధంగా గిరిజనుల విషయానికి వచ్చినప్పుడు హౌసింగ్ కార్యక్రమంలో రూ· 4 వేలు, రూ· 8 వేల చొప్పున ఇస్తున్నది· ఎప్పుడో 10 సంవత్సరాలు, 5 సంవత్సరాల క్రిందట సరిపోయేది· అదే డబ్బుతో ఇప్పుడు కట్టుకోలేకపోతున్నారు· డోర్ లెవల్ వరకో, లింటల్ లెవల్ వరకో రూ· 4 వేలు, రూ· 8 వేలు సరిపోతున్నవి· దానిని పెంచుతామని ముఖ్యమంత్రిగారు చెప్పడం జరిగింది· దీనిని గవర్నర్‌గారి ప్రసంగంలో వింటాం అనుకున్నాం· కానీ, దాని గురించి ఎక్కడా లేదు· అందుచేత ఈ రూ· 8 వేలను, రూ· 10 వేలో, రూ· 11 వేలో, రూ· 4 వేలను, రూ· 6 వేలో పెంచి పూర్తి స్థాయి బీదవాడికి అట్టడుగున వున్న వారికి అందివ్వగలగాలని కోరు తున్నాను· అధ్యక్షా, ఒక్కటే గమనించాలి· డబ్బు వున్న వాడికో, ఆర్థికంగా వున్న వాడికో మనం ప్రొవైడ్ చేసే అవకాశం వున్నది· రూ· 8 వేలతో కాకపోవడం వలన ఇంకొక రూ·4 వేలో, రూ· 5 వేలో పెట్టుకుంటే ఇళ్ళు ఇస్తాం, లేకపోతే లేదనే విషయం ఎం·ఎల్·ఏ·లే చెప్పే పరిస్థితి వున్నందున దానిని గమనించి రాష్ట్ర ప్రభుత్వం దానిని పెంచవలసిన అవసరం ఎంతయినా వున్నది·

అదే విధంగా ఎన్నో పరిశ్రమలు మూతపడ్డాయి· ఆసియా ఖండంలో మూడు, నాలుగు పెద్ద పరిశ్రమలు వున్నాయి· మా సిరిసిల్లా ఫ్యాక్టరీ గురించి గవర్నర్ ప్రసం గంలో ఒక్క మాట కూడా చెప్పలేదు· 7, 8 సంవత్సరాల నుంచీ కాగజ్‌నగర్, సిరిసిల్లాలో మూతపడ్డ పరిశ్రమల వలన అందులో పనిచేసే కార్మికులు 10 వేల మంది వరకు పొట్ట చేత పట్టుకుని దేశాలు తిరుగుతున్నారు· తెలుగుదేశ ప్రభుత్వ హయాంలో మూతపడితే

కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే దీనిని తెరిపిస్తుంది, మేము బాగుపడతాం అనే దృష్టితో పెద్ద ఎత్తున కాంగ్రెస్ ప్రభుత్వానికి మద్దతు ఇవ్వడం జరిగింది. కానీ, ఆ ఫ్యాక్టరీలు తెరిపించ డానికి ఎలాంటి కార్యక్రమాలు చేపట్టలేదు. దానిని గుర్తించి తెలంగాణా ప్రాంతంలో మూత పడ్డ ఫ్యాక్టరీలను తిరిగి తెరిపించడానికి చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. అదే విధంగా సారా విషయంలో ఎంతో మంది వ్యక్తులు మాట్లాడడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం యొక్క ఆలోచన కూడా స్పష్టంగా వున్నది. దానిని నిషేధించడం కోసం దశల వారీగా కార్య క్రమాలు తీసుకుంటున్నారు. దానిని స్పీడప్ చేసి చిత్త శుద్ధితో కార్యక్రమాలు చేపట్ట వలసిందిగా మనవిచేస్తున్నాను. అదేవిధంగా షుగర్ ఫ్యాక్టరీని కడెంలో, కరీంనగర్‌లో, హుజూరాబాద్‌లో కడతాం అన్నారు. మరి షేర్ క్యాపిటల్ కట్టించుకోలేదు. కో ఆపరేటివ్ సెక్టార్‌లో కానీ, ప్రయివేట్ సెక్టార్‌లో కానీ, రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఏ కార్యక్రమాలు తీసుకోబడతాయో వాటిని తీసుకుని ఈ షుగర్ ఫ్యాక్టరీకి అనుమతి ఇచ్చి జిల్లాకు ఒకటి చొప్పున మా ప్రాంతంలో కూడా నెలకొల్పేందుకు అవకాశం వున్నది కాబట్టి దానిని చేయ వలసిన అవసరం వున్నదని మనవిచేస్తున్నాను. ముఖ్యంగా మైనర్ ఇరిగేషన్ వున్నది. క్రొత్త బడ్జెట్ అటు విడచిపెట్టి, కనీసం 1986వ సంవత్సరంలో కొట్టుకుపోయిన చెరు వులను రిపేర్ చేసేందుకు ఇప్పటి వరకు డబ్బులు లేవు. దాదాపు కోటి రూపాయలు బకాయి పడ్డారు. కంట్రాక్టర్స్ కోర్టుకు వెళ్లారు. మా ప్రాంతంలో ఎం.డి.ఆర్. కార్యక్రమాలు చేసిన కోటి రూపాయల బ్యాలెన్స్ కట్టలు ఇరిగేషన్ ఆఫీసులో మూలపడి వున్నాయి. ఇలాంటి ఎం.డి.ఆర్. వర్క్సుకు మనం డబ్బులు యివ్వకపోవడం వలన కాంట్రాక్టర్స్ టెండర్స్ కట్టుకోడానికి భయపడుతున్నారు. టెండర్స్ పిలిస్తే డబ్బులు లేని పనులకు పిలుస్తారు, పని చేసినా మాకు డబ్బు దొరకడం లేదని పనులు చేయడం లేదు. మైనర్ ఇరిగేషన్ కోసం ఎక్కువ డబ్బులు కేటాయించాలని మనవిచేస్తున్నాను. లోకల్ బాడీస్ విషయంలో మనకు స్పష్టమైన అవగాహన వున్నట్లు ముఖ్యమంత్రిగారు అన్నారు. అలా అన్నప్పుడు మండల్ చేస్తారో, సమితులు చేస్తారో, ఏదో ఒక నిర్ణయం తీసుకుని అతి త్వరలో ఎన్నికలు జరపాలి. ఎందుకంటే ప్రజా ప్రతినిధులు లేక ఒక్కొక్క ఆర్.డి.ఓ.కు మూడు, నాలుగు మండల్స్ తనిఖీ చేయమనడంతో ఎన్నో డెవలప్‌మెంట్ కార్యక్రమాలు వెనుకబడ్డాయి. అతి త్వరలోనే లోకల్ బాడీస్‌కు ఎన్నికలుపెట్టవలసిన అవసరం వున్నదని మనవిచేస్తున్నాను. అదే విధంగా నేషనల్ హైవే వర్క్స్ గురించి మనం ఎన్నో ప్రతిపాదనలు పంపిస్తున్నాం. ఆంధ్ర ప్రాంతంలో ప్రతి తాలూకాకు నేషనల్ హైవే వున్నది. కానీ మన జిల్లా నుంచి జిల్లాకు నేషనల్ హైవే వర్క్స్ ప్రపోజల్స్ పంపించే గతి కూడా లేదు. దానిని దృష్టిలో పెట్టుకుని ఈ కార్యక్రమాలు చేయవలసిందిగా మనవిచేస్తూ అవకాశం ఇచ్చినందులకు ధన్యవాదాలు తెలియ జేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎన్ వి. కృష్ణయ్య:— అధ్యక్షా, గవర్నరు ప్రసంగం వాస్తవంగా గవర్నర్ ప్రసంగం కాదు. అది మంత్రివర్గం తయారు చేసిన, కాంగ్రెస్ పార్టీ రాజకీయాలకు అద్దం పట్టిన ప్రసంగం తప్ప ఇంకోటి కాదు. భారతదేశంలో వయోజన ఓటింగ్ తరువాత 1952వ సంవత్సరం నుంచీ ఇప్పటి వరకు జరిగిన గవర్నర్ ప్రసంగాలు ఈ మద్రాసు అసెంబ్లీలో కానీ, ఆంధ్ర అసెంబ్లీలో కానీ ఇది 42వ ఉపన్యాసం. ఎన్నోసార్లు

ఈ అసెంబ్లీలో చేసిన గవర్నర్ ప్రసంగానికి ఈ 42వ ప్రసంగానికి ఎలాంటి తేడా లేదు. ఇది కేవలం 'పాడిందే పాడరా పాసి పళ్ల దాసరి' అన్నట్లు వున్నది. అయితే ఇక్కడ ప్రధానంగా ఈ ఆంధ్రరాష్ట్రంలో కానీ, లేకపోతే మొత్తం దేశంలో కానీ నక్సలైట్స్ ఎందుకు ఉద్భవిస్తున్నారనే నేపథ్యాన్ని మనం అర్థం చేసుకోకపోతే వాస్తవంగా ఈ రోజు ఈ అసెంబ్లీలో ప్రసంగించిన బి.జె.పి. పార్టీ నాయకుడు విద్యాసాగరరావుగారు కానీ, లేకపోతే ఎం.సి.పి.ఐ. పార్టీ నాయకుడు ఓంకార్‌గారు కానీ మొత్తం సమస్యలన్నిటినీ కూడా ప్రక్కదారులు పట్టించి ప్రజలను మోసం చేయడానికి ఆలోచిస్తున్నారు తప్ప ఇంకోరకంగా కాదని మనవి చేస్తున్నాను. మనం వాస్తవంగా పరిశీలన చేస్తే 1947వ సంవత్సరం ఆగస్టు 15వ తేదీన భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చింది. ఆర్థిక స్వాతంత్ర్యం, రాజకీయ స్వాతంత్ర్యం వచ్చిందని అంటున్నాము. ఇది వాస్తవమేనా? 46 సంవత్సరాల తరువాత భారతదేశ పరిస్థితి మనం గమనించినట్లయితే ఈనాడు గవర్నరు ప్రసంగంలో వచ్చిన అనేక విషయాలు మొత్తం ఈ దేశాన్ని విదేశాలకు కుదవపెట్టడమే కాదు, విదేశాలకు అమ్మి వేస్తున్నారు. వాస్తవంగా గవర్నర్ ప్రసంగంలోనే ప్రతి పేజీలో ప్రపంచ బ్యాంక్ ఆర్థిక సహాయం, ఐ.ఎం.ఎఫ్. సహాయం, సామ్రాజ్యవాదుల సహాయం అనే విషయాల మీదనే మన గవర్నర్ ప్రసంగమంతా సాగింది. సాగునీరు, త్రాగునీరు, విద్యాలయాలు, ఆసుపత్రులు, పరిశ్రమలు అన్నిటికీ కూడా ప్రపంచ బ్యాంక్, ఐ.ఎం.ఎఫ్, అమెరికా సామ్రాజ్యవాదమే మరొకరి దగ్గర బొచ్చెఎత్తుకుని అడుక్కుతినవలసిన పరిస్థితి ఈనాడు వున్నదంటే ఇది ఈనాటి స్వాతంత్ర్య దేశమా లేకపోతే పరాధీన దేశమా అనేది మన యొక్క ఆర్థిక లెక్కలలో కనబడుతున్నది. పోయిన సంవత్సరం పార్లమెంట్‌లో ప్రకటించిన ప్రకారంగా మనం విదేశాలకు, ప్రపంచ బ్యాంక్ ఐ.ఎం.ఎఫ్. ఈ ద్రవ్య సంస్థలకు భారతదేశం 20 లక్షల కోట్ల రూపాయలకు పైగా అప్పు పడిందంటే దీనిని ఏమనుకోవాలి? మొత్తం దేశవ్యాప్తంగా చదువుకున్న వాళ్లు ప్రభుత్వం ఇచ్చిన లెక్కల ప్రకారమే 40 లక్షల కంటే ఎక్కువ లేరు. మన రాష్ట్రంలో అంతకంటే ఎక్కువనే వున్నది. అయితే 100కి 50 మంది చదువుకున్న వారు ప్రభుత్వ లెక్కల ప్రకారం డబుల్ డిగ్రీలు, పోస్టు గ్రాడ్యుయేట్లు, ఇంకా సాంకేతిక నైపుణ్యం వున్న డిగ్రీలు పొందిన విద్యార్థులు, 5 1/2 కోట్ల మంది భారతదేశంలో నిరుద్యోగులుగా వున్నారు. ఇంకా చేతులు, కాళ్లు బాగా వుండి, గ్రామీణ ప్రాంతాలలోను, పట్టణ ప్రాంతాలలోను నిరుద్యోగులుగా 16 కోట్ల మంది భారతదేశంలో వున్నారు. అలాంటప్పుడు ఈ దేశంలో శాంతి భద్రతలు ఎలా వుంటాయనేది వాస్తవంగా కాంగ్రెస్ పార్టీ వారిని కానీ, ఓంకార్‌గారిని కానీ, విద్యాసాగరరావుగారిని కానీ ఆలోచించమని విన్నవిస్తున్నాను. అంతేకాదు, గత 10 సంవత్సరాలలో రాష్ట్రంలో వున్న భారీ పరిశ్రమలు, మధ్య తరగతి, చిన్న పరిశ్రమలన్నీ మూసివేశారు. ఈ మూసివేసిన కారణంగా ఎన్నో లక్షల మంది నిరుద్యోగులయిన సంగతి మనకు తెలుసు. దాదాపు 60, 70 లక్షల మంది చదువుకున్న వాళ్లు ఈనాడు ఒక్క ఆంధ్ర రాష్ట్రంలోనే నిరుద్యోగులుగా వున్నారు. అందుకని ఈ నేపథ్యాన్ని మనం ఆలోచిస్తే, వాస్తవంగా నక్సలైట్లను, తీవ్రవాదులు అనండి, ఎక్స్‌ట్రీమిస్టులు అనండి, ఇంకోటి, ఇంకోటి అనండి ఏమయినా కానీ ఎందుకు ఆవిర్భవించారు? కేవలం నక్సలైట్స్ ఒకవేళ పీపుల్స్‌వార్ గ్రూప్ గురించి మాట్లాడినా లేకపోతే ఇంకో

నక్సలైట్ గ్రూప్‌ను గురించి మాట్లాడినా వీళ్ళందరు ఈ సమాజాన్ని సమూలంగా మార్చ డానికి సర్వస్వం త్యాగం చేయడానికి వస్తున్నారు కానీ కేవలం స్వార్థంతో కాదు. ఇప్పుడు టెర్రరిజాన్ని గురించి మాట్లాడుతున్నారు. టెర్రరిజం అనేది ఇప్పుడు కాదు. భారతదేశ స్వాతంత్ర్యానికి పాటుపడిన భగత్‌సింగ్‌ను, అల్లూరి సీతారామరాజును గజిట్ పార్టీని టెర్రరిస్టులు అన్నారు. దాని నేపథ్యాన్ని మనం ఆలోచిస్తే వాస్తవంగా నక్సలైట్స్ ఎందుకు పుట్టారు? ఎందుకు పెరుగుతున్నారు? ఎందుకు చంపుతున్నారు? ఎందుకు చంపబడుతున్నారు? సమూలంగా ఈ సమాజం మారకుండా నక్సలైట్స్‌ని అణుస్తాం అని అనుకుంటే అది పొరబాటు. పీపుల్స్ వార్ గ్రూప్ కార్యక్రమం ప్రకారం వాళ్ళు మందు పాతరలు పెట్టడం కానీ, వారి హింసా విధానం కానీ, లేకపోతే కిడ్నాప్‌లు కానీ, వీటన్నిటిని మేము బలపరచలేదు. అయినా ఈ కుర్రవాళ్ళు, యువతీ యువకులు ఆవేశంతో ఇలాంటి కార్యక్రమాలకు ఎందుకు వెడుతున్నారనే దానిని పరిశీలించడం లేదు. ఈ పోలీసు దౌర్జన్యాల గురించి పోలీసులు నిత్యం చేస్తున్న అరాచకత్వాల గురించి ఓంకార్‌గారు ఒక్కమాట కూడా అనకుండా పీపుల్స్ వార్ గ్రూప్‌నే ప్రత్యేకంగా టెర్రరిస్టులు అనే దానిని నేను సంపూర్ణంగా ఖండిస్తున్నాను. ఈరోజు చట్టాన్ని మనం అమలు పరచాలి. దానితో మాకు అభ్యంతరం లేదు. ఈ అసెంబ్లీలో మేము వున్నంత వరకు, అసెంబ్లీకి రావడానికి మేము ప్రయత్నం చేసినంత వరకు తప్పనిసరిగా చట్టాన్ని అమలు జరపాలని కోరుతున్నాను. ఆ వ్యక్తికే ఎవ్వరయినా ఆయుధాలు పట్టినా, వ్యవహారం చేసినా వాళ్ళను మన దేశంలో వున్న చట్టం ప్రకారంగా అరెస్టు చేయాలి, కోర్టులో పెట్టాలి, శిక్ష విధించాలి. అది ఉరి శిక్ష కానీ, ఇంకా ఏదయినా కానీ, అలా గాకుండా తెలుగుదేశ ప్రభుత్వ కాలంలో కానీ, ఈనాడు కాంగ్రెస్ ప్రభుత్వ కాలంలో కానీ, ఎన్ని వందల మందిని పోలీసులు హత్య చేశారు, ఎన్ని వేల మందిని పోలీసులు చిత్రహింసలు పెడుతున్నారు, ఎన్ని లక్షల కోట్ల రూపాయలు అక్రమంగా పోలీసు స్టేషన్‌లలో వసూలు చేస్తున్నారు అన్న విషయాల మీద ఓంకార్‌గారికి నేను సమాధానం చెప్పదలచుకున్నాను. నేను ఓంకార్‌గారికి సమాధానం చెప్పదలచుకొన్నాను. 6-1
ఈనాడు తెలంగాణా ప్రాంతంలో ఉన్నది రాజ్యాంగబద్ధ ప్రభుత్వం కాదు. అక్కడ పరిపాలిస్తున్నది.....

శ్రీ ఎం. ఓంకార్:- అధ్యక్షా, నేను వారి ప్రసంగానికి అడ్డుపడాలని కాదు. నేను అడ్డుపడకూడదనే కూర్చొన్నాను. వారు జవాబు చెప్పమన్నారు కాబట్టి, నాకు ఎప్పుడు మీరు అవకాశం ఇస్తే అప్పుడు జవాబు చెప్తాను.

శ్రీ ఎస్.వి. కృష్ణయ్య:- అధ్యక్షా, 46 సంవత్సరాల తరువాత కూడా ఈ దేశంలో నూటికి 55 శాతం మంది దారిద్ర్య రేఖ క్రిందే ఉన్నారు. వారికి తినడానికి తిండి, ఉండడానికి ఇల్లు, త్రాగడానికి నీళ్ళు లేని పరిస్థితులు ఈ రోజున్నాయి అధ్యక్షా. ఏ పార్టీ వాళ్ళ అభివృద్ధి గురించో నేను మాట్లాడటం లేదు. మీరు బాధ్యతతో ఆలోచించండి. అట్లా ఆలోచించకపోతే, సమాజాన్ని మార్చడానికి పూనుకోకపోతే, ఆ సమాజాన్ని మార్చే వేగు చుక్కలు తప్పనిసరిగా వస్తారు. దానివి అంగీకరించక, ఎవరూ మొండికాళ్ళు అడ్డం పెట్టినా, ఈ దేశంలో కానీ, ఈ రాష్ట్రంలో కానీ విప్లవం ఆగదు, తప్పకుండా వచ్చి

తీరుతుంది. 46 సంవత్సరాల స్వాతంత్ర్యానంతరం కూడా నూటికి 55 మంది ఇంకా దారిద్ర్యరేఖ క్రింద ఉన్నారన్న విషయం అర్థం చేసుకోలేనప్పుడు మనం ఎవరినైనా ఏమైనా అనడానికి వీలుంటుంది. తెలంగాణాలో ఈనాడు రాజ్యాంగం అమలుపరచబడటం లేదు. అక్కడ పోలీసు రాజ్యం అమలు జరుగుతున్నది. విజయభాస్కరరెడ్డిగారు ముఖ్య మంత్రి అయిన తరువాత వెంటనే నేను తెలంగాణాలో జరుగుతున్న అనేకమైన చిత్రహింసల గురించి, తప్పుడు ఎన్‌కౌంటర్ల గురించి వారి దృష్టికి తీసుకొని వెళ్ళాను. ఈనాడు తెలంగాణా ప్రాంతంలో ఉన్న పోలీసు స్టేషన్లు అవినీతిమయంగా మారి, నెలకు 5 నుండి 50 లక్షల రూపాయల వరకు లంచాలు వసూలు చేస్తున్నాయి. అనేక మందిని నక్సలిజం పేరుతో బాధిస్తున్నారు. ఎక్కడో కొండల్లో, అడవుల్లో ఉండే స్క్వాడ్స్‌ను, ఆయుధాలు పట్టుకున్నవారిని హింసించక, వాళ్ళకు నీళ్ళు ఇచ్చే వారిని, ఆశ్రయం ఇచ్చే వారిని బాధిస్తున్నారు. తెలంగాణా ప్రాంతంలో ఉన్న పోలీసు స్టేషన్లు నరకకూపాలుగానూ, రాక్షస నిలయాలుగానూ ఈనాడు ఉన్నాయి. యువతీయువకులకు ఏవిధమైన పురుషత్వం లేకుండా వాళ్ళ నరాలను విరగ్గొట్టుతున్నారు. ఈ పరిస్థితులు కరీంనగర్, ఆదిలాబాద్, వరంగల్ జిల్లాలో ఉన్న పోలీసు స్టేషన్లో ఉన్నాయి. నిజమే వ్యాస్‌ను చంపినందుకు, కృష్ణ ప్రసాద్‌ను చంపినందుకు మేము బాధపడుతున్నాం. అయితే వీరి వల్ల ఎన్ని వేల మంది యువకులు చనిపోయారో అర్థం చేసుకోండి. నేను చాలా విషయాలు మాట్లాడాలని నేను ముందుగానే ఎక్కువ సమయం అడిగాను. ఈ గవర్నర్ ప్రసంగానికి నేను ధన్యవాదాలు తెలియచేయలేనని చెబుతూ, నాకు ఈ అవకాశం ఇచ్చిన మీకు కృతజ్ఞతలు తెలియ చేస్తున్నాను.

శ్రీ ఎం. కోదండరెడ్డి (ముషీరాబాద్):– అధ్యక్షా, గవర్నర్ ప్రసంగానికి ధన్య వాదాలు తెలుపుతూ ప్రతిపాదించిన తీర్మానాన్ని నేను బలపరుస్తున్నాను. గవర్నర్ ప్రసం గంలో ఈ రాష్ట్ర అభివృద్ధి గురించి, సంక్షేమం గురించి, ప్రభుత్వం తీసుకొన్న నిర్ణ యాలను విపులంగా చెప్పడం జరిగింది. అందులో నేను రెండు, మూడు విషయాలు మాత్రమే మీ దృష్టికి తెస్తాను అధ్యక్షా. నాకంటే ముందు మాట్లాడిన ప్రతిపక్షపార్టీలన్నీ కూడా దాదాపుగా రాష్ట్రంలో శాంతిభద్రతల గురించే ప్రధానంగా పేర్కొనడం జరిగింది. నేను మీతో మనవిచేస్తున్నాను అధ్యక్షా – ఈ శాంతి భద్రతలకు భంగం కల్గడానికి కారకులు ఎవరో మనం ఒకసారి ఆలోచించాలి. అధికారంలో వున్న కాంగ్రెస్ పార్టీ శాంతిభద్రతల గురించి ఎంత బాధను వ్యక్తం చేస్తున్నదో, ప్రతిపక్షంలో ఉన్నవారు ఏ విధంగానూ ఆలోచన చేయడం లేదనే మాట వారి ప్రసంగాల్లోనే ద్యోతకమవుతున్నది. డిసెంబరు ఆరవ తేదీన బాబ్రీ – మసీద్ కూలగొట్టిన సందర్భంగా రాష్ట్రంలోని ఇతర జిల్లాలోనూ, జంట నగరాలలో మతకలహాలు వచ్చినపుడు, రాష్ట్ర ముఖ్యమంత్రి, పూజ్యులు శ్రీ విజయ భాస్కరరెడ్డిగారు తీసుకొన్న కఠినమైన నిర్ణయాలవల్ల ప్రాణ నష్టం గాని, ఆస్తి నష్టం గాని అంతగా జరగలేదన్న విషయాన్ని ఉభయ కమ్యూనిస్టులు చెప్పినందుకు నేను వారిని అభినందిస్తున్నాను. ముఖ్యంగా నేను మీతో మనవి చేస్తున్నాను అధ్యక్షా – లోక్‌సభలో రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే సందర్భంగా అటల్ బిహారీ వాజ్‌పేయిగారు కేంద్ర ప్రభుత్వాన్ని, పి.వి. నరసింహారావుగారిని అభినందించిన తీరులోనే ఈ రాష్ట్రంలో కూడ

విద్యాసాగర్‌రావుగారు ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని, విజయభాస్కరరెడ్డిగారిని ప్రశంసిస్తారని అనుకొన్నాను. కాని నాకు ఆశాభంగమే కల్గింది. ఈనాడు ఈ పరిస్థితులు ఏర్పడటానికి కారణం రాజకీయపార్టీలేనన్న మాట మనం బయట ప్రజల్ని ఉద్దేశించి మాట్లాడుతున్న సందర్భాల్లో చెప్పుకొన్నాం. ఈ రాష్ట్రం నుండి కరసేవకు వేలాది మంది కార్యకర్తలను, అమాయకులను పంపించడం జరిగింది. నేను ఆ పార్టీ నాయకులతో అడుగుతున్నాను — పెద్ద నాయకులందరూ రాజధానిలో ఉండి ఏమీ చేయదలచుకొన్నారని, అటువంటి అనుమానం నాలాంటి వారికి రాక తప్పదు. ఈరోజు శాంతిభద్రతలు రాష్ట్రంలో గాని, దేశంలో గాని క్షీణించడానికి రాజకీయ పార్టీలు.....

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:— సార్, కరసేవ కార్యక్రమం బి.జె.పి. కార్యక్రమం లోనే కాదు, బి.జె.పి. శాసనసభ్యులు కాని ఎవరిని కాని అక్కడకు రమ్మనమని ఎవరూ అడుగలేదు. విశ్వ హిందూ పరిషత్‌వారు, ఆర్.ఎస్.ఎస్. కార్యకర్తలు వెళ్ళారు గౌరవ నేయులు పురుషోత్తమరావు వంటి కాంగ్రెస్ వాళ్ళు కూడ పోయారు.

శ్రీ కె. విజయభాస్కరరెడ్డి:— మీ నాయకులు అదే ఉపన్యాసాలు ఇస్తున్నారా ఇప్పుడు కూడా? డిసెంబరు ఆరవ తేదీ ముందు మాట్లాడిన మాటలే ఇప్పుడు కూడ మాట్లాడుతున్నారా? ఎక్కడా లేదే. చాలా మార్పు కనపడుతున్నది. మా తప్పు ఏమీ లేదంటున్నారు.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:— దానికి విచారం ప్రకటించాం. అయిపోయిన దానిని మళ్ళీ సెక్యులరిజం ప్రతీకగా మమ్మల్ని చంపుతున్నారు.

శ్రీ సి. నర్సిరెడ్డి:— అధ్యక్షా, విచారం ప్రకటించి, పొరపాటు చేశామని చెప్పారు. అది మరచిపోయారు విద్యాసాగరరావు. దానికోసం చింతిస్తున్నాం అని కూడ చెప్పారు.

శ్రీ కె. విజయభాస్కరరెడ్డి:— తప్పు చేశామని కొందరు అన్నారు, చేసింది సరైన పనే అని కొందరు అన్నారు.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:— సార్; మీరు అనవసరంగా బి.జె.పి.లో రెండు, మూడు గ్రూప్‌లు పెట్టకండి. "యద్భావం తద్భవతి" అన్నట్లుగా మాలో ఎందుకు పెడతారు? కోదండరెడ్డివంటి మంచి వారు కొందరు ఉన్నారు. వారందరూ ఒక మహా సభలో నిర్ణయం తీసుకోబోతున్నారు. వారందరూ కూడ అటల్ బిహారీ వాజ్‌పేయిగారి అభిప్రాయంతో ఏకీభవించి, బి.జె.పి.ని పటిష్ఠపరచడానికి ప్రయత్నం చేయబోతున్నారు.

శ్రీ ఎం. కోదండరెడ్డి:— సార్, నాకు విద్యాసాగరరావుగారి తీరు మీద చాలా నమ్మకం ఉంది, విశ్వాసం ఉంది. ఆయనకు లౌకిక రాజ్యం మీద నమ్మకం ఉంది అనే నమ్మకం నాకు ఉంది. కాబట్టే ఈరోజు ఆ మాట అనవలసి వచ్చింది. ఆ విధంగా విజయ భాస్కరరెడ్డిగారి ప్రభుత్వాన్ని ప్రశంసిస్తారనే మాటగా చెప్పాను కాని మరొకటి కాదు. మీకు

తెలుసు అధ్యక్షా, ఇటీవల హైదరాబాద్‌లో ఆ వాసన వచ్చినప్పుడు, ఆ ఇబ్బంది కల్గినపుడు స్వయంగా ముఖ్యమంత్రిగారు పాత నగరంలో పర్యటించినపుడు ప్రజలు అంతా సంతోషంగా వారికి స్వాగతం పలికారు. ఎందువలన అంటే, ఈ ప్రభుత్వం ప్రత్యేకంగా శ్రీ కోట్ల విజయభాస్కరరెడ్డిగారి ప్రభుత్వం మచ్చలేని ప్రభుత్వం. పైగా ఆడంబరాలకు పోకుండా, ఆర్భాటాలకు పోకుండా, పేద ప్రజానీకానికి అందుబాటులో ఉండే రకంగా ఈ ప్రభుత్వం నడుపుతుంది అనేమాట ప్రతిపక్షనాయకులు పలుమార్లు చెప్పిన విషయం గుర్తు చేస్తున్నాను.

ఇదే కాకుండా మరి నక్సలైట్ల గురించి దాదాపు కొన్ని రాజకీయపార్టీలు మాట్లాడడం జరిగింది. ఇది ఈనాడు పుట్టిన ఉద్యమం కాదు. దాదాపు 35, 40 సంవత్సరాల నుండి 'నక్సల్ బరీ' ఉద్యమం ఈ రాష్ట్రంలో జరుగుతోంది. ఈ 30, 40 సంవత్సరాలలో ఒక కొత్త రకమయిన మార్గం అన్వేషిస్తూ, ఈరోజు విపరీతం అయిన అన్ని రాజకీయ పార్టీలు ఆందోళన పడే రీతిగా ఈ ఉద్యమం జరుగుతోంది. మరి ఓంకార్‌గారి ప్రసంగంలో కానీ, కృష్ణయ్యగారి ప్రసంగంలో కానీ, ఈ రెండు ప్రసంగాలలో తేడా ఉంది. అందువలన నేను మనవి చేసేది, దానిని ఈ ప్రభుత్వం మీదనే ఆపాదించవద్దు. అన్ని రాజకీయ పార్టీలు కలిసిరావలసిన అవసరం ఉంది. ఈ పరిస్థితులను తొలగించవలసిన అవసరం ఉంది. దీంతో ముఖ్యంగా సామాజికంగా మార్పు తీసుకురావడానికి కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ కృతనిశ్చయంతో ఉందనే మాట నిరూపించడానికి, శ్రీ కోట్ల విజయభాస్కరరెడ్డి నాయకత్వంలో ఈ మధ్యకాలంలో తీసుకున్న నిర్ణయాలు అమోఘమైనవని ప్రత్యేకంగా చెప్పవలసిన పనిలేదు. కరువు ప్రాంతాలను సందర్శించి ఎప్పటికప్పుడు నిర్ణయాలు తీసుకొని, మహబూబ్‌నగర్, నల్గొండ, రంగారెడ్డి జిల్లాకు కొంత సహాయం చేసి త్రాగే నీరుకు ఇబ్బంది లేకుండా ఆదుకోవడం జరిగింది. ముఖ్యంగా జంట నగరాలకు పూజ్యులు శ్రీ కోట్ల విజయభాస్కరరెడ్డిగారు వచ్చిన తరువాత రూ. 15 కోట్ల రూపాయలు కేంద్ర ప్రభుత్వం నుండి సేకరించి, ఈ జంట నగరాల అభివృద్ధి గురించి పర్మినెంట్‌గా ఒక కార్యక్రమం తీసుకోవడం జరిగింది. అయితే, ఒక్కమాట మీతో మనవి చేస్తాను. అన్ని రాజకీయ పార్టీలకు చెందినవాళ్ళు కూడా, ఉభయ కమ్యూనిస్టు పార్టీలు కానీ, తెలుగు దేశం పార్టీగానీ, బి.జె.పి. గానీ, విద్యుత్ రంగాన్ని కూడా ప్రైవేటుపరం చేస్తున్నారు అనే ఆందోళన వెలిబుచ్చుతున్నారు. నేను దానికి ఒప్పుకోడానికి తయారుగా లేను. మీకు తెలియంది కాదు. కమ్యూనిస్టు దేశాలు కూడా, చైనా గానీ, రష్యాగానీ ఈరోజు విద్యుత్ రంగాన్ని, లేకపోతే ఇతర రంగాలను ప్రైవేటుపరం చేసి ప్రజలకు అందుబాటులో ఉండే రకంగా ప్రయత్నం చేస్తున్నారు. ఈరోజులలో ప్రైవేటుపరం చేస్తే మునిగిపోతుంది అనే మాట వాస్తవం కాదు. ఈ మధ్యకాలంలో, రాష్ట్రంలో విద్యుత్‌ను బాగా రైతులకు, పారిశ్రామికులకు అందించడానికి తీసుకున్న ప్రయత్నాలలో మొన్ననే జేగురుపాడులో 400 ఎం.వి. ప్రాజెక్టుకు శంకుస్థాపన చేయడం జరిగింది. ఎక్కువ సమయం లేదు కాబట్టి మనం ప్రైవేటుపరం అనేమాట మర్చిపోవలసి ఉంది; అని మనవి చేస్తున్నాను. ఉదాహరణకు ఆల్విన్ ఫ్యాక్టరీని ప్రైవేటుపరం చేయడానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఎందువలన అంటే బాగా నష్టం వస్తోంది. సంవత్సరానికి కోటి రూపాయల నష్టం

వస్తోంది. దీనిని మంచి సంస్థకు అప్పజెప్పి ఇందులో పనిచేసే వాళ్లకు ఉద్యోగాలు కల్పించేవిధంగా చేస్తుంటే, ట్రేడ్ యూనియన్ నాయకులు ఉన్నారు, మంచిపని చేస్తుంటే, ఒక మంచిమాట చెప్పేది పోయి, ప్రైవేటుపరం చేయడం వలన నష్టం రాదు. ఉత్పత్తి పెంచాలి, ఆ బాధ్యత మనమీదుందనే మాట చెప్పకుండా, అక్కడ ఒకమాట, ఇక్కడ ఒకమాట చెప్పడం మంచిది కాదు. ఇది చాలా ప్రధానమయిన సమస్య. ఈరోజు ఎక్కడ చూసినా కూడా ప్రతిపక్షంవారు దీనిని గురించే విమర్శించడం జరుగుతోంది. కానీ దీనిని బాగా ఆలోచించే ప్రైవేటుపరం చేయడం జరిగిందని మనవిచేస్తున్నాను. 5 సంవత్సరాల క్రితం నాకు బాగా గుర్తు. ఎలక్ట్రిసిటీ బోర్డులో స్ట్రైక్ జరిగితే, ఇక్కడ నుండి నాగార్జున సాగర్ వరకు, అందులో వున్న కార్మికులు, పోల్సను విరగగొట్టి, రైతులకు నష్టం చేసిన సందర్భం ఉంది. ఆరోజు యూనియన్ నాయకుల నుండి అందరూ బాధపడ్డారు. ఎందు వలన? ట్రేడ్ యూనియన్‌లో నాయకత్వం వహించనప్పుడు ఒకమాట, బయటకు వచ్చిన తరువాత ఒకమాట మాట్లాడడం సమంజసం కాదు. ఈరోజు ఎలక్ట్రిసిటీ బోర్డు కానీ, ఆర్.టి.సి. కానీ, ఆల్విన్ కానీ, ఇంకొకటి గానీ మనం ఉత్పత్తిని పెంచుకొని, అభివృద్ధిని సాధించడానికి ఈరోజు రాఘవరెడ్డిగారు అన్నారు, ఉత్పత్తి తగ్గిందని, ఎందువలన తగ్గిందో ఆలోచన చేయాలి. పవర్ లేకపోవడం వలన వ్యవసాయదారుల ఉత్పత్తి తగ్గిందనే ఉద్దేశ్యం తప్ప మరొకటి కాదనే మాట మనవిచేస్తూ, మీరు గంట కొడుతుంటే నాకు దిగులుగా ఉంది. గంట కొడుతుంటే నేను మాట్లాడలేను కాబట్టి, ఇంకెప్పుడయినా నాకు అవకాశం యివ్వండి. ప్రతిపక్ష పార్టీలతో మనవిచేస్తున్నాను. నాకు చాలా ఆనందంగా ఉంది. ఉభయ కమ్యూనిస్టు పార్టీలు చాలా బాధ్యతతో ఎన్నో సందర్భాలలో, ఈ దేశానికి ఇబ్బంది జరిగినప్పుడు మునుముందుగా వున్నారు. అదేవిధంగా ఈ రాష్ట్ర ప్రభుత్వానికి చేయూత ఇచ్చి, మన కార్మికరంగంలో కానీ, కర్షకరంగంలో కానీ, అన్ని రంగాలలో బాగా ముందుకుపోవడానికి ఎప్పుడు కలిసి ఉంటారనే నమ్మకం కలిగింది కాబట్టి, మన నాయకుడు శ్రీ పి.వి. నరసింహారావుగారు చాలా సందర్భాలలో ఈ విషయం చెప్పడం జరిగింది. అందువలన.....

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- పార్లమెంటులో కాంగ్రెస్ పార్టీ ఆర్థిక ప్రణాళిక జరిగినప్పుడు మేము కూర్చున్నాము, విన్నాము, సమర్థించాము. సి.పి.ఐ. వాకౌట్ చేసి ప్రైం మినిస్టర్ అంతుచూస్తామని, సెక్యులర్ ఫ్రంట్ పేరిట వోట్లు కాదంటే, రెడ్డిగారు ఇంత అన్యాయంగా మాట్లాడతారేమిటండీ? మేము ఆంధ్ర రాష్ట్రానికి మీ ఆర్థిక ప్రణాళికను సమర్థించాము. అద్వానీగారు అమెరికాలో కూడా పి.వి. నరసింహారావుగారి గురించి మాట్లాడుతూ, ఇంకో 5 సంవత్సరాలు పరిపాలిస్తారని చెప్పారు. భారతదేశం గురించి అమెరికాలో మాట్లాడుతూ, ఆ ప్రసంగం చేశారు అద్వానీగారు.

**Sir P. Nageswara Rao:- I agree with what the B.J.P. leader had said.**

శ్రీ ఎం. కోదండరెడ్డి:- ఆరు నెలల క్రితం అమెరికాలో అన్న భాష అద్వానీగారిది ఇప్పుడు లేదు.

శ్రీ పి. నాగేశ్వరరావు:- మేము ఆర్థికపరంగా కొన్ని చర్యలు అవసరానికి మించి, To the extent possible whenever privatisation is necessary whether we can assimilate it or not. ఇవన్నీ సైంటిఫిక్‌గా ఆలోచించడానికి తయారుగా ఉన్నాము. వెనకటి లాగా చెప్పడం లేదు. కానీ ఐ.ఎం.ఎఫ్., కానీ వరల్డ్ బ్యాంక్ షరతులు గుడ్డిగా నమ్మవద్దనీ, రాష్ట్రానికీ, దేశానికీ నష్టం కలిగించే పద్ధతి చేయవద్దని మనవిచేస్తున్నాను. విద్యాసాగర్‌గారు అన్నట్లు డెప్యూటీ స్పీకర్, స్పీకర్ పదవులను పంచుకున్నారని అనేక సందర్భాలలో అన్నారు. కష్టకాలం వచ్చినప్పుడు మాతో సంప్రదించినప్పుడు దేశ సమైక్యతకు, అరమరికలు లేకుండా సహాయం చేస్తామని చెప్పడంలో మాకు ఎటువంటి తేడా లేదు.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- ఇంత ప్రణాళిక అంటూ, ఒక వివాదాస్పద కట్టడం కూలిపోతే అది సెక్యులర్‌కు ప్రతీక ఐపోయింది. సిద్ధాంతానికి, ప్రణాళికకు ఈవిధంగా ముడిపెట్టి వాళ్ళు దేశానికి ఏమి భవిష్యత్తు ఇస్తారా? వాళ్ళ జీవితం సెక్యులర్ ఫండ్ పేరిట అధికారం హస్తగతం చేసుకోవడం కోసమే ఇదంతా. దీనిని నేను తీవ్రంగా ఖండిస్తున్నాను.

శ్రీ పి. నాగేశ్వరరావు:- రాముణ్ణి వోట్ల పెట్టెలో బంధించడానికి మేము ప్రయత్నం చేయలేదు.

శ్రీ ఎం. కోదండరెడ్డి:- నేను చివరకు మీతో మనవి చేసేది ఏమిటంటే, ఈ తీర్మానానికి ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

30 సా. శ్రీ కె. విజయభాస్కరరెడ్డి:- అధ్యక్షా మహాశయా, మనం సమావేశాలు ప్రారంభం కాకముందు మీ గదిలో, బిజినెస్ ఎడ్వయిజరీ కమిటీలో చాలా హుందాగా సమావేశం జరుపుకుందామని నిర్ణయించుకున్నాము. నిజానికి ఎంతో ఆనందం అయింది నాకు. క్రొత్త చరిత్ర సృష్టిస్తున్నామనే ఉద్దేశ్యంతో చాలా ఉత్సాహపడ్డాను. ఈవేళ, నిన్న జరిగిన విషయాలు చూచిన తరువాత కొంచెం బాధపడ్డాను. గవర్నరుగారి ప్రసంగంలో వచ్చే సంవత్సరంలో ప్రభుత్వం ఏమి చేయబోతుంది అనే కార్యక్రమంలో, తెలుగుదేశం పార్టీ వారు వారి అభిప్రాయాన్ని యిచ్చి, అందరం కలిసి నిర్ణయం జరిపితే ఎంతో హుందాగా వుండేది. ఇకముందైనా ఈ కార్యక్రమాలు సక్రమంగా జరుపుకుంటే బాగుంటుందని నా ఆశ. నేను తెలుగుదేశం వారిని మరీ కోరుకుంటున్నాను, మీ సహకారం యివ్వండి ఈ రాష్ట్ర అభివృద్ధిలో అనే విషయాన్ని చెప్పక తప్పదు. సహకరిస్తారని ఆశిస్తాను కూడ. అధ్యక్షా, చాలామంది శాసనసభ్యులు యిందులో పాల్గొన్నారు. చాలా చక్కటి సలహాలు యిచ్చారు. ప్రభుత్వం ఏదయినా వాళ్ళ దృష్టిలో పొరబాటు చేస్తుందని నిర్మొహమాటంగా చెప్పారు. వాళ్ళ సలహాలకు నా కృతజ్ఞత. ముఖ్యంగా ఆఖరులో సిరిసిల్ల శాసనసభ్యులు కృష్ణయ్యగారు ఒక విషయాన్ని చెబుతూ, ఓంకార్‌గారిపై ఆయన చేసిన వ్యాఖ్యలు గాక, ఈ వరల్డ్ బ్యాంకు లోన్ల గురించి చాలా విషయాలు చెప్పారు. దేశం అంతా వరల్డు బ్యాంకు చేతి కిందకు పోతుంది యింకేం వుందని. వారి దృష్టికి తేక తప్పదు. మన

భారతదేశం స్వాతంత్ర్యం వచ్చాక ఏదేశానికీ సంబంధం లేకుండా ఆనాడు అభివృద్ధికరమైన దేశాలను దృష్టిలో వుంచుకుని వారితో దాదాపు 40 సంవత్సరాలు చెలిమి చేశాం. ఈ పరిస్థితులలో రాష్ట్రం గాని, దేశం గాని, యింకేం చేయడానికి వీలవుతుందో ఆలోచన చేయండి. ఏమయింది? రష్యా, మనం 40 సంవత్సరాలు ఎంతో అన్యోన్యంగా వున్నాం. ప్రతి దానిలో మంచికి, చెడ్డకు కలిసి వున్నాం. దురదృష్టవశాత్తు ఏమయింది ఆ దేశం? మనం ఈనాటికీ ఎవరితో సంబంధాల విషయంలో ఒక పక్షంలో చేరలేదు. అదేభావంతో ఈ దేశాన్ని అభివృద్ధి చేయకుండా ఏమి చేస్తాం? ప్రధానమంత్రిగా పి.వి. నరసింహారావు గారు పదవి చేపట్టిన రోజు దేశ ఆర్థిక విధానం ఏవిధంగా వుంది? ఇంతకుముందు వున్న ప్రభుత్వం మన ఆర్థిక విధానాన్ని ఏ పరిస్థితికి తెచ్చింది? తర్వాత మన బంగారాల నిల్వలు తాకట్టు పెట్టారు. ఏ దేశానికి వెళ్ళి అప్పు అడిగినా యిచ్చే నాథుడు లేడు. ఈ దేశం ఏమవుతుంది? ఆర్థికంగా ఆఫ్రికా దేశాలవలె అయిపోతుందా అని అందరూ భయపడ్డారు. ఆ పరిస్థితులలో పి.వి. నరసింహారావుగారు ప్రధానమంత్రి అయ్యారు. తర్వాత ఈ దేశాన్ని దృష్టిలో వుంచుకుని ప్రపంచంలో పోయి ట్రెండ్స్‌ని దృష్టిలో వుంచుకుని చాలా ధైర్యమైన నిర్ణయాలు చేసినందువల్ల ఈ రోజు భారతదేశ ఆర్థిక విధానం మంచి దారిలో పడటం జరిగింది. యదార్థాన్ని దృష్టిలో వుంచుకుని మనం వ్యవహరించాలి. యదార్థాన్ని గుర్తించకుండా ఏవో సిద్ధాంతాల మీదపోతే ఏమవుతుందో ఆలోచించండి. మనం ఒక్కరమేనా చేస్తాం? ఇతర దేశాలు చేయడం లేదా? మనం వారితోబాటు ప్రపంచంలో మార్పులకు అనుగుణంగా పోకపోతే మనం ఐసోలేట్ అయిపోతే దేశం ఏమవుతుంది? ఆర్థికంగా పెరిగిన దేశం కాదిది. అభివృద్ధి చెందుతున్న దేశాలు ప్రధాన పాత్ర వహించాలని అనుకుంటున్నాం. వహిస్తున్నాం. మరి యివాళ అదేవిధంగా మనం ఆలోచన చేసి దేశాన్ని నడిపించకపోతే ఎన్నో యిబ్బందులు కలుగుతాయి. 40 సంవత్సరాల తరువాత దేశంలో ఎన్నో పరిణామాలు వచ్చాయి. ఇబ్బందులు పడ్డాం. దేశం ముక్కలు ఐపోతుందని కూడా భయం కలుగుతుంది. ఈ ఆర్థిక విధానాన్ని చక్కబెట్టాలి. దేశ సమగ్రతను కాపాడాలి. ప్రజాస్వామ్యాన్ని కాపాడాలి. అభివృద్ధిని పెంచాలి. ఈ విషయాలను దృష్టిలో పెట్టుకుని ముందుకు పోవాలంటే ఇంతకన్నా మార్గం లేదు. వారు గమనిస్తారని నా ఆశ. అధ్యక్షా, యిక్కడ ఏ పరిస్థితులలో నేను వచ్చానో మీకు చెప్పాల్సిన అవసరం లేదు. వచ్చిన తర్వాత రెండవసారి ముఖ్యమంత్రి అయ్యాను. మొదటిసారి వచ్చినపుడు మూడున్నర నెలలే అవకాశం వుంది. మరి ఈసారి అవకాశం వచ్చింది కాబట్టి, ఈ రాష్ట్రమును నాకు వుండే అనుభవంతో అందరి సహకారంతో కొంచెం ముందుకు తీసుకుపోవాలని ప్రయత్నాలు చేస్తున్న విషయం మీకు తెలుసు. మొట్టమొదటగా డిసెంబరు, 6వ తేదీన జరిగిన సంఘటన గురించి చెప్పాల్సిన అవసరం లేదు. దురదృష్టకరమైన చాలా బాధాకరమైన విషయం. మన దేశం మొత్తం సెక్యులర్ విధానాన్ని అది దెబ్బ తీసింది. దేశ విభజన జరిగేక, మళ్ళీ 45 సంవత్సరాల క్రితం జరిగిన అల్లర్ల పరిస్థితి వస్తుందని భావించాం. నేను చెప్పక తప్పదు. మన రాష్ట్రంలో అన్ని పార్టీలు సహకరించారు. ప్రజలు సహకరించారు. అన్ని పార్టీల వారిని పిలిపించి మాట్లాడాను. మనందరర కలిసి జాగ్రత్త తీసుకున్నందువల్ల దేశంలో ఏ రాష్ట్రంలో జరగని విధంగా ఆ ఘట్టాన్ని దాటాం. దేశం అంతా ప్రశంసించింది. ఇది నా ఒక్కడిదే కాదు మనందరిదీ. ఈ ఘట్టాన్ని పూర్తిగా దాటిపోయామన్న భావం నాకు లేదు.

సంక్షోభం పోయింది. దీనితో అంతం అయిపోయిందని అనుకోను. ఇంతకు ముందు చెప్పాను మళ్లీ చెబుతున్నాను. దానికి కూడ మీ అందరి సహకారం కావల్సివస్తే, మనం దరం కలిసి పనిచేద్దాం, ఖర్చు చేసుకుందాం. అదే ఉద్దేశంతో మీ అందరి సహకారం అర్థిస్తున్నాను. దేశంలో యితర రాష్ట్రాలలో జరిగిన ఘటనలు..... ముఖ్యంగా మహా రాష్ట్రలో, గుజరాత్‌లో మనం అనుకున్నంత పెద్ద ఎత్తున జరగలేదు. నిజంగా కేంద్ర ప్రభుత్వాన్ని, రాష్ట్రప్రభుత్వాలని అభినందించక తప్పదు. ఇది మనం జాగ్రత్త పడటం వల్ల జరిగిన లాభాలు. ఇక్కడకు వచ్చిన తర్వాత యిక్కడ ఉన్న పరిస్థితులలో నేను కొన్ని చర్యలు తీసుకున్న విషయం మీకు తెలుసు. దీనిలో చాలా ముఖ్యమైన విషయాలు కొన్ని. బియ్యం కోటాను 16 కేజీల నుంచి 20 కేజీల వరకు పెంచాను. దీనివల్ల బీదవారికి చాలా లాభం కలుగుతుంది. విద్యుత్ మీటర్లకు నూరు రూపాయల నుంచి 75 రూపాయలకు తగ్గించి చిన్న చిన్న రైతులకు, 3 నుంచి 5 హెచ్.పి. ఉపయోగించే రైతులకు లక్షలాది మందికి ఉపశమనం కలిగించాం. మీకు తెలియంది కాదు. ఎరువుల ధరల విషయంలో సబ్సిడీ విత్‌డ్రా చేయడంతో బాగా పెరిగాయి. మన రాష్ట్రంలో వ్యవసాయ మంత్రి, మేము అందరం కలిసికట్టుగా ఆలోచన చేసి రైతుల మీద భారం పడకూడదని ఇండస్ట్రియలిస్టు లను పిలిచి మాట్లాడి వారిని ఒత్తిడి చేసి నూరు రూపాయల ధర తగ్గించడం మీకు తెలియంది కాదు. పాత స్టాకును కూడ పాత రేట్లకు అమ్మించడానికి, తక్కువ ధరలకు యిచ్చే అవకాశం కల్పించాం. రైతులకు విద్యుచ్ఛక్తి ధరలు తగ్గించడమే కాదు అధ్యక్షా. 50 వేల కనెక్షన్లు యివ్వాలని యింతకు ముందు వున్న దానిని లక్ష. కనెక్షన్లకు పెంచిన
40 విషయం మీకు తెలియంది కాదు. అదే కాకుండా షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు తెగలకు
గం. సంబంధించిన వారివి 50,000 కనెక్షన్లు పెండింగులో ఉన్నాయి. వాటికన్నిటికీ ఈ సంవత్సరమే కనెక్షన్లు ఇప్పిస్తానని చెప్పడం మీకు తెలియంది కాదు. దీనిని కూడా మేము ఆచరణలో పెట్టి చూపిస్తాము అని చెప్పక తప్పదు. బీదవారికి ఇళ్ళు కట్టించి ఇచ్చి, దాని ప్రభావం చూశాము. ఈనాడు కాదు, 1965-66లో గుంటూరు జిల్లాలో బాపట్ల, చీరాల మధ్యలో గుండ్లకమ్మ వాగు దగ్గర ఒకసారి పెద్ద ఎత్తున వరద వచ్చింది. ఆ ప్రాంతంలో గుడిసెలు కొట్టుకుపోయి ప్రజలు ఇబ్బంది పడ్డారు. అప్పుడు బ్రహ్మానందరెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్నారు. అప్పుడు నేను, గ్రోస్ ఉపయోగించి, 4 వేల ఇళ్ళు కట్టించింది ప్రభుత్వం. దాని ప్రభావం 1967 ఎన్నికలలో బ్రహ్మాండంగా ఉంది. అందువల్ల ఆయన ముఖ్యమంత్రి, నేను ఆర్థిక మంత్రి అయినప్పటి నుంచి బీద వారికి ఇళ్ళు కట్టించాలి, ఏవిధంగా చేయాలి అనే ప్రయత్నం చేసి, మొట్ట మొదటిసారిగా, 1970లో బడ్జెటు ప్రవేశ పెట్టినప్పుడు, 14 కోట్ల రూపాయలు ఎల్.ఐ.సి. నుంచి అప్పు తెచ్చి పక్కా ఇళ్ళు కట్టించడానికి ప్రయత్నం చేశాము. నిజంగా అది ఈనాడు బాగా పెద్ద ఉద్యమంగా తయారైంది. ఈ కార్యక్రమాన్ని అన్ని ప్రభుత్వాలు బాగా అమలు చేస్తూ వచ్చాయి. మా కంటె ముందు ఉన్న కాంగ్రెసు ప్రభుత్వం కూడా బాగా పనిచేసింది. మేము 1,20,000 ఇళ్ళు నిర్మించాలనుకొన్నప్పుడు ఢిల్లీలో రూరల్ డెవలప్‌మెంటులో ఉన్న వెంకటస్వామిగారితో మాట్లాడి అదనంగా కొంత డబ్బు తెచ్చి 1,45,000 ఇళ్ళు కట్టించాలనే ప్రయత్నం చేస్తున్నాము. ఇంకా అదనంగా కట్టించడానికి అవకాశం ఉంది, కట్టించాలనే ప్రయత్నం

చేస్తున్నాము. అదేవిధంగా ఇటువంటి కార్యక్రమాలు చేస్తూ రాష్ట్రాన్ని ముందుకు తీసుకు పోవాలనే ఉద్దేశ్యంతోనే అనేక కార్యక్రమాలు చేపట్టడం జరుగుతోంది.

నేను ఒకటే చెప్పాను, నా ధ్యేయం – బీదవారి అభివృద్ధి, ప్రజల అభివృద్ధి కొరకై పలు కార్యక్రమాలు చేపట్టాలని. కాని మనకు కొన్ని ఇబ్బందులు ఉన్నాయి. విద్యుచ్ఛక్తి కొరత ఒకటి రెండు సంవత్సరాలలో తీర్చగలననే నమ్మకం నాకు ఉంది. దానిని దృష్టిలో పెట్టుకునే ఈ మధ్య చాలా కార్యక్రమాలు అమలుచేస్తూ వచ్చాను. ఈ మధ్యనే జేగురు పాడులో 200 మెగావాట్ల గ్యాస్ బేస్డ్ థర్మల్ పవర్ ప్రాజెక్టుకు పునాదిరాయి వేసిన విషయం కూడా మీకు తెలుసు. అదేవిధంగా కాకినాడలో గ్యాస్ బేస్డ్ యూనిట్ 2 x 200 మె.వా. ఒకటి ఫైనలైజ్ చేయడానికి ప్రయత్నం చేస్తున్నాము. విశాఖపట్నంలో కూడా ఎన్నాళ్ల నుంచో 2 x 500 మె.వా. యూనిట్స్ కోసం ప్రయత్నం జరుగుతున్న విషయం మీకు తెలియంది కాదు. అది కోల్ లింకేజ్ లేకుండా ఇబ్బంది పడుతూ ఉంది. నేను ఢిల్లీకి వెళ్లి కోల్ మినిస్టర్‌తో, ఇంకా ఇతరులతో మాట్లాడి కోల్ లింకేజ్ తెప్పించి ఇచ్చాను. ఈ మధ్యనే నెల్లూరు జిల్లాలోని కృష్ణపట్నం వద్ద చాలా మంది ప్రైవేటు వ్యక్తులు – కోల్ మైన్స్ ఇస్తే మేము చేసుకుంటాము, హార్బర్ డెవలప్ చేసుకుంటాము, అని ముందుకు వస్తున్నారు. కాని వారితో చర్చించి ఈ విషయాలలో నిర్ణయం తీసుకోవాలని మేము ప్రయత్నం చేస్తున్నాము. ఇదే కాకుండా ముద్దనూరులోని రాయలసీమ థర్మల్ పవర్ స్టేషన్ మొదటి స్టేజ్ తొందరలోనే అంటే వచ్చే సంవత్సరం మొదలు పెట్టాలని, 2వ స్టేజ్ శాంక్షన్ చేయడానికి ప్రయత్నాలు చేయాలని ఆలోచన చేస్తున్నాం.

ఇబ్రహీంపట్నం మూడవ స్టేజ్ తయారవుతున్నదనే విషయం ప్రత్యేకంగా చెప్పవలసిన అవసరం లేదు, అదేవిధంగా కొత్తగూడెం థర్మల్ యూనిట్ 5వ స్టేజ్‌కు కోల్ లింకేజ్ ఇచ్చి నారు. దానిని కూడా తొందరలోనే ఫైనలైజ్ చేయాలని ప్రయత్నం చేస్తున్నాము. వచ్చే రెండు సంవత్సరాలలో మనకు అదనంగా విద్యుచ్ఛక్తి వస్తుంది కనుక ఈ ప్రయత్నాల వల్ల మనకు ఇబ్బంది లేకుండా ఉంటుంది, రైతులకు, పరిశ్రమలకు తోడ్పడగలదని నా ఆశ. అవి పట్టుదలతో చేయించాలన్నదే నా ఉద్దేశ్యం. కేంద్రంతో నాకున్న సత్సంబంధాలవల్ల కాని, లేక కేంద్రంలో మనవాడు ప్రధాన మంత్రి ఉన్నారన్న ఉద్దేశ్యంతో గాని, వీటి నన్నిటిని ఉపయోగించుకుని, ఈ రాష్ట్ర అభివృద్ధికి ఈ కార్యక్రమాలు అమలుచేయాలని నా అభిలాష.

ఇక పరిశ్రమల విషయంలో కొంత దురదృష్టకరం, ఉన్న ఇబ్బంది ఏమిటంటే, విద్యుచ్ఛక్తి లేకపోవడమే కాకుండా, రాష్ట్రస్థాయిలో ఉన్న పరిశ్రమలన్నీ దెబ్బతింటున్నా యనే విషయం మీకు ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఆల్విన్ ఎంతో ప్రతిష్ఠాత్మక మైన పరిశ్రమ. సంజీవరెడ్డిగారి హయాంలో దీనిని బిర్లాస్ నుంచి తీసుకుని బాగా అభివృద్ధి చేశాము. కాని ఈరోజు మన చేయి దాటిపోయే పరిస్థితి ఉంది. ఈ బాధ మనం మోయలేము అని అనిపిస్తుంది. దానికి గాను నెగోషియేషన్స్ జరుగుతున్న విషయం మీకు ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. దానిని ఉన్న కారణాలు కూడా మీరు చెప్పమంటే చెప్పడానికి నేను సిద్ధంగా ఉన్నాను. 3,800 మంది ఉద్యోగస్థులను అదనంగా అక్కడ

చేర్చినందువల్ల ఈ ఉద్యోగస్థుల జీత భత్యాలు, వగైరా వాటితో ఈ ఇండస్ట్రీ దెబ్బ తింటున్నది. ఈ ప్రతిష్ఠాత్మకమైన పరిశ్రమను ఏవిధంగా కాపాడాలి – గవర్నమెంటు చేతిలో ఉన్నా, లేకపోయినా – దానిని ఎలా నడిపించాలి అనే ఉద్దేశ్యంతో కార్యక్రమాలు రూపకల్పన చేస్తున్నాము. దానికి ఒక తుది రూపు రావడానికి వీలు ఉన్నది. ఈ ఉద్యోగస్థులలో ఎంతో మంది తొలగింపబడేవారే. కాని, వారిని తొలగించకుండా ఉండడానికి మేము ప్రయత్నం చేస్తున్నాము. ఒక కేబినెట్ సబ్ కమిటీని వేశాము. వారు కూడా నెగోషియేట్ చేశారు. మన నరేంద్రగారితో కూడా చర్చించి ఒక రూపకల్పన చేస్తే దానిని ఏదైనా చేయడానికి అవకాశం ఉంటుంది. అదేవిధంగా మొన్న వరంగల్లు వెళ్ళాను. నిజంగా వరంగలు పట్టణానికి, దాని చరిత్రకు ఆజంజాహి మిల్లు ముడిపడి ఉంది. నేను ఆర్థిక మంత్రిగా ఉన్నప్పటి నుంచి చూస్తున్నాను, ఆ మిల్లు చాలా ఇబ్బందులలో ఉంది. దానిని సి.సి.ఐ. వారు కూడా తీసుకున్న తరువాత ఈ మధ్య మూసివేసే పరిస్థితిలో ఉంది. దీనిని మూసివేయడానికి, ఆ వర్కర్లను రీహాబిలిటేట్ చేయడానికి 700 – 800 మంది వర్కర్లు ఒప్పుకున్నారు, వారు స్థలాలు తీసుకుని, ఇళ్ళు కట్టుకుని ప్రక్కకు తొలగిపోయారు. ఇంకా 700 మందిని మనం రీహాబిలిటేట్ చేయాల్సిన అవసరం ఉంది. నేను ఇక్కడకు వచ్చిన తరువాత దానిని మళ్ళీ నడిపించడానికి ప్రయత్నం చేద్దామని ఢిల్లీలోని సంబంధిత మంత్రి, ఇతర అధికారులతో చాలా సంభాషించి చర్యలు చేపట్టి ప్రయత్నాలు చేయడం కూడా జరిగింది. ఈ మిల్లు మూతపడిన నేపధ్యంలో మన పురుషోత్తమరావుగారు ఆందోళనకు పూనుకోగా నేను వారి ఆందోళనను మాన్పించి ఆయనను మంత్రిగారితో మాట్లాడిన పిదప ఢిల్లీకి పంపించాను. వారు కొన్ని స్కీములు తయారు చేస్తున్నారు. ఈ మధ్య వెంకటస్వామిగారు టెక్స్‌టైల్స్‌కు మంత్రి కావడం నా అదృష్టం. వారితో చర్చించి ఈ మూతపడిన పరిశ్రమను నడిపించడమా లేక ఏమి చేయడమా అనేది కూడా నిన్న, మొన్న నేను ఆలోచించాను కూడా. దానికి ఒక రూపు రావడానికి అవకాశం ఉంటుంది. ఈ ప్రస్తుత పరిస్థితులు చూస్తే, దాదాపు అన్ని పరిశ్రమల యొక్క పరిస్థితులు ఇదే విధంగా ఉన్నాయి. క్రొత్త పరిశ్రమలు ఏర్పాటు చేసే ప్రయత్నం చేద్దామంటే విద్యుచ్ఛక్తి కొరత ఉన్నది. విద్యుచ్ఛక్తి కొరత పోతుందనే నమ్మకం నాకు కలుగుతోంది. కాబట్టి మళ్ళీ పరిశ్రమ ఇక్కడ పెంచడానికిగాను, దానికి కొంత ఏదైనా క్రొత్త పాలసీ ఇన్‌సెన్‌టివ్స్ ఇవ్వడమా, లేక ఏదైనా చేయడమా అనే విషయంలో ఒక నిర్ణయం తీసుకోవడానికి రేపు, ఎల్లుండి ఒక కమిటీని పెట్టుకున్నాను, ఈ పరిశ్రమ పట్ల అనుసరించబోయే విధానాన్ని కూడా ఈ అసెంబ్లీ సమావేశాలలోపలే ప్రవేశపెట్టి మీ అందరి దృష్టికి తెచ్చి, మన రాష్ట్ర పరిశ్రమలు బాగా అభివృద్ధి చేయడానికి ప్రయత్నం చేయాలనే ఆశ, ఆకాంక్ష నాకు ఉన్నవి.

అధ్యక్షా! నీటి పారుదల గురించి నా ప్రభుత్వం కాని, నా కంటె ముందు ఉన్న కాంగ్రెసు ప్రభుత్వాలు శ్రద్ధ తీసుకున్న విషయాలు మీకు తెలియంది కాదు. తెలుగు గంగ, ఎస్.ఆర్.బి.సి., శ్రీశైలం లెఫ్ట్ బ్యాంకు, శ్రీరాంసాగర్ ప్రాజెక్టు – వీటన్నిటి అభివృద్ధికి చేపట్టిన చర్యలను మీకు ప్రత్యేకంగా చెప్పవలసిన అవసరం లేదు. నేను వచ్చే టప్పటికి వరల్డ్ బ్యాంకు లోన్ నిలిచిపోయిన సంగతి మీరు చెప్పారు. తరువాత నేను దానికి చాలా శ్రమపడవలసి వచ్చింది. నా శ్రమవల్ల అని కాదు కాని, ప్రధాన మంత్రిగారు.

ఇందులో కలుగజేసుకున్నందువల్ల మళ్లీ మనకు అది వచ్చింది. ఇది చాలా ముఖ్యమైన విషయం. దీనిని తప్పకుండా లాప్స్ కాకుండా వాటిని ఉపయోగించడానికి నేను ప్రయత్నం చేస్తున్నాను. అదేవిధంగా చాలా పెండింగు ప్రాజెక్టులు ఉన్నాయి. ఆ పెండింగు ప్రాజెక్టుల అభివృద్ధిని వేగిరపరచడానికి కొన్ని శాంక్షన్స్ లేవు. తెలుగుగంగ, శ్రీరాంసాగర్, శ్రీశైలం లెఫ్ట్ అండ్ రైట్ బ్రాంచ్ కెనాల్స్ — వీటన్నింటికి శాంక్షన్స్ తెప్పించడానికి ప్రయత్నం చేస్తున్నాము. ఈ సందర్భంలో ఒక విషయం చెప్పక తప్పదు. మనం కృష్ణా జలాల్లో అవార్డుకు మించి వాడలేకపోతున్నాము. అవార్డు ప్రకారం 2,000 సంవత్సరం వరకు మనకు ఉన్న హక్కులు ఉపయోగించుకోవడంలో, ఏ రాష్ట్ర ప్రభుత్వాలు అడ్డు వచ్చినా ఆగేది లేదు. మన కార్యక్రమం మనం అమలు చేసే తీరుతాము. దానికి గాను ఈ ప్రభుత్వానికి ఒక ఖచ్చితమైన విధానం ఉన్నది. మన హక్కు పోగొట్టుకునే ప్రసక్తే లేదు. దీని విషయం స్పష్టంగా చెప్పడం నా విధి అనుకుంటున్నాను, అందుకే చెబుతున్నాను.

అధ్యక్షా, పెద్ద ప్రాజెక్టు అయిన నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు 1955-56లో జవహర్‌లాల్ నెహ్రూగారు ఫౌండేషన్ వేస్తే, ఇంత వరకు ఇంకా అది పూర్తి కావడం లేదు. అయినా ప్రాజెక్టు తయారైన ప్రాంతంలో కూడా మొట్టమొదటి డిస్ట్రిబ్యూటర్ టెయిల్ ఎండ్ నుంచి ప్రాబ్లం వస్తోంది. దీనికి తోడు, లెఫ్ట్ బ్యాంక్, రైట్ బ్యాంక్, మెయిన్ కెనాల్స్ దెబ్బ తినడం చూస్తున్నాం. ఈ మధ్య నేను శ్రీశైలం, నాగార్జునసాగర్ పెళ్ళి నపుడు అక్కడ రైతులంతా నాతో మొరపెట్టుకున్నారు. దీని గురించి మనం సీరియస్‌గా ఆలోచించకపోతేగానీ ప్రయోజనం లేదు. నేను ఆర్థిక శాఖ మంత్రిని కాకముందు, నీటి పారుదల శాఖ మంత్రిగా ఉన్నప్పుడు, కృష్ణా డెల్టా, అయకట్టు డెవలప్‌మెంట్ అంతా నా చేతిలో ఉంది. ఇందిరా గాంధీ గారు మొట్టమొదట నీరు ఒదిలినారు. అప్పుడు ఆ గ్రామా లలో ఉన్న కొంత మందికి తెలుసు, ఇక్కడ ఆయకట్టు డెవలప్‌మెంట్ మంత్రిగా ఉన్న ప్పుడు గుంటూరులో గాని, నల్గొండలో గాని నీరు వచ్చే గ్రామాలలో నేను తిరగని గ్రామాలే లేవు. ఒకసారి కాదు, నాలుగైదుసార్లు రైతులతో కూర్చుని చర్చలు చేశాను. కాని ఆనాటి నుండి నాకు ఆ డిఫెక్టు కనిపిస్తూనే వస్తోంది. మాచర్ల దగ్గర మొదలు పెట్టిన డిస్ట్రిబ్యూటరీలోనే టెయిల్ ఎండ్ ప్రాబ్లం ఉంది. ఇంకా క్రిందకు అమరావతి దగ్గరకు వెళితే ఇంక చెప్పవలసిన అవసరమే లేదు. ఇదేవిధంగా విజయసింహారెడ్డిగారి నియోజకవర్గంలో, ఆయన తండ్రిగారైన కృష్ణారెడ్డిగారు, మేము అందరం, గ్రామాలన్నీ చూశాం. కృష్ణా నది వద్ద ఉన్న గ్రామాలన్నిటికి టెయిల్ ఎండ్ ప్రాబ్లం ఉంది. ఈనాడు అది ఇంకా ఎక్కువ అయింది కాబట్టి దానిని నివారించడానికి నివారణ చర్యలు చేపట్టడానికి ఒక టెక్నికల్ కమిటీ వేసి, వారి అభిప్రాయాలు తీసుకుని సరిదిద్దడానికి ప్రయత్నం చేయాలని నా ఉద్దేశ్యం. టెక్నికల్ కమిటీ వేయాలని నిర్ణయించుకున్నాను కాబట్టి అది కూడా మీకు చెప్పడం మంచిదనే నేను అనుకుంటున్నాను.

అధ్యక్షా, పెద్ద పెద్ద ప్రాజెక్టుల సమస్య ఇట్లా ఉంది. ఇంక మైనర్ ఇరిగేషన్ చూద్దాం. మైనర్ ఇరిగేషన్‌లో ఎన్ని చెరువులు తెగిపోయి ఉన్నాయో మీకు చెప్పవలసిన పనే లేదు. అటువంటి వాటికి మళ్లీ గట్లు కట్టే పని పూర్తి చేయడానికి ఇంతవరకు

ప్రయత్నాలు పెద్దగా జరుగలేదు. ఇవి వెనుకబడిన ప్రాంతాలలో ఉన్నాయి. అందువల్ల ఈ సంవత్సరం వచ్చే ఆర్థిక సంవత్సరం మైనర్ ఇరిగేషన్‌కు చాలా ప్రాధాన్యత ఇవ్వాలని మా ప్రభుత్వం చెబుతూ వచ్చిన విషయం మీకందరకు తెలుసు. దీనిని చాలా పెద్ద ఎత్తున పూర్తి చేయాలని, అందులో మొట్టమొదట తెగిన చెరువులకు ప్రాధాన్యత ఇవ్వాలని, క్రొత్త చెరువులు త్రవ్వడంలోను, పెర్కొలేషన్ ట్యాంక్స్ కట్టించడంలోను ప్రాధాన్యత ఇవ్వాలని ఉన్నది. దీనివల్ల వెనుకబడిన ప్రాంతాలకు చాలా మంచి ఉపయోగం కలుగుతుందనే భావన
6.50 నాకు ఉంది. ఈ సంవత్సరం కరువు వచ్చింది. కరువును గురించి నేను మొట్టమొదట
సా. ముఖ్యమంత్రి అయిన తరువాత కరువు ప్రాంతాలను చూశాను. నర్సిరెడ్డిగారి ప్రాంతం చూశాను, ఆయన ప్రక్క ప్రాంతమయిన గద్వేల్ వెళ్ళి చేశాను. అచ్చంపేట, నాగర్ కర్నూలు, మిగతా ప్రాంతాలు, కొంత నిజామాబాద్‌లో కూడా చూశాను. ఇతర జిల్లాల్లో కూడా అదే విధంగా ఉంది. అవీ చూశాను. కొన్ని ప్రాంతాలా చాలా ఘోరంగా ఉన్నాయి. ఇప్పుడే మంచినీళ్ల ఇబ్బంది ఉంది. కూలీ పనులకు కూడా చాలా ఇబ్బంది కలుగుతుంది. దీనికిగాను ఇప్పటికే కలెక్టర్లకు మంచినీటి ప్రాధాన్యత గురించి చాలా డబ్బు శాంక్షన్ చేశాను. బీదవాళ్లకు పని కావలసిన వారికి డబ్బు ఇప్పించాను. దీనిని ఏదో రోడ్లకూ, దానికీ ఉపయోగించకుండా ఇంతకు ముందు చెప్పినట్లుగా తెగిన చెరువులు పూడ్చడానికి, పర్కులేషన్ ట్యాంక్స్‌కు, చెక్ డ్యామ్స్‌కు ఉపయోగించుకోమని చెప్పాను. మనము ఖర్చు పెట్టే డబ్బు శాశ్వతంగా ఉపయోగపడేవిధంగా ఉంటే బాగుంటుంది. నేను కూడా కరువు కాటకాల నుంచే వచ్చినవాణ్ణి. కాబట్టి నేను ఎర్రవానిపాలెం, మార్కాపురం జిల్లా పరిషత్తు ఛైర్మన్‌గా కూడా చూశాను. ఎన్నోసార్లు రోడ్లు వేసినా మళ్లీ రోడ్డు కనబడదు. దీని ప్రభావం ఏమీ కనబడదు. అందువల్ల అటువంటిది కాకుండా ఉపయోగపడే విధంగా వేయాలి. దానిమీద ఇన్‌స్ట్రక్షన్స్ ఇవ్వడం జరిగింది. ఇప్పుడు ఫిబ్రవరి, రాబోయే మార్చి, ఏప్రిల్, మే నెలల్లో చాలా తీవ్రంగా ఉంటుంది. మళ్లీ వర్షాలు పడేదాకా. మంచినీటి ఎద్దడి ఈ రాష్ట్రంలో వస్తుందనే భయం పుడ్తుంది నాకు. దానికిగాను చాలా మీటింగ్స్ జరిపాము, చాలా చర్చలు తీసుకుంటున్నాము. ఎందుకంటే కొన్నిచోట్ల పశువుల గ్రాసానికి ఇబ్బంది కలుగుతుంది. బీదవాళ్ళు పనులకోసం పెద్ద ఎత్తున తిరగవలసి వస్తుంది. దీనికి గాను ప్రభుత్వం సిద్ధంగా ఉంది. దీనికి ఏర్పాట్లన్నీ మేము చేస్తున్నాము. తప్పకుండా ప్రభుత్వం ఇబ్బంది కాలంలో వాళ్లతో ఉంటుంది. కానీ చాలా మంది శాసనసభ్యులు మాట్లాడిన వారిలో అన్నారు కరువు జిల్లాలుగా ప్రకటించలేదనే విషయం వచ్చింది. ప్రకటించడానికి ఇబ్బంది లేక కాదు; ఇబ్బందితో కాదు. కలెక్టర్ల రిపోర్ట్సు అన్నీ తెప్పించుకుని చూశాము. కొన్ని జిల్లాలో పూర్తి కరువు ప్రాంతాలు అని చెప్పడానికి వీలులేదు. కొన్ని గ్రామాలు, కొన్ని మండలాల లెవెల్‌లో ఉన్నాయి. మండల స్థాయి నుంచి ఏదయినా కరువు ఉంటే, మండల స్థాయి నుంచి జిల్లా ఒక్కటే మొత్తంగా తీసుకోకుండా మండల స్థాయికి చేయాలని అందువల్ల రిపోర్ట్సు క్రోడీకరిస్తున్నారు. త్వరలోనే అది ఏ ప్రాంతమయినా సరే, ఎక్కడయినా సరే కరువు కాటకాలకు గురయిన ప్రాంతమయితే దానికి సహాయం చేయడానికి కరువు ప్రాంతంగా డిక్లేర్ చేయడానికి ప్రభుత్వం తొందరలో

నిర్ణయం చేస్తుందని మీకు చెప్పక తప్పదు. ఈ రాష్ట్రాన్ని రెండుసార్లు మనదేశ పెద్దలంతా ఎంతో కష్టపడి సంపాదించారు ఆంధ్రప్రదేశ్‌ని. ముక్కోటి ఆంధ్రులు ఏకము కావడానికి ప్రయత్నం చేసి 1956లో ఈ ఆంధ్రప్రదేశ్ ఏర్పాటు చేశారు. ఈవేళ 7 కోట్ల పైన దాదాపు 8 కోట్లు ఉంటారు. అయినా 1969లో ఒక ఉద్యమం 1971-72లో ఒక ఉద్యమం వచ్చింది. ఏదో విధంగా తట్టుకొన్నాము. ఈ రెండు ఉద్యమాల్లో ఈ రాష్ట్ర సమగ్రతను కాపాడడంలో నేను రాజకీయంగా దెబ్బతిన్నాగానీ, పెద్ద పాత్ర వహించాననే సంతోషం నాకు ఉంది. అటువంటి సమగ్రతను కాపాడాలనే నమ్మకం ఉన్నప్పుడు దీనికి కావలసిన చర్యలు తీసుకోవలసిన బాధ్యత ప్రభుత్వం పైన, నా పైన ఉంది. దీనికి కారణం ఆర్థిక వ్యత్యాసాలే కాకుండా ఆనాడు రాజకీయంగా కొంత ఉంది. ఆర్థికమయిన వ్యత్యాసాలు దాని ప్రభావం అభివృద్ధి, వ్యవసాయంలో కనబడడం వాస్తవమనే విషయాలు గుర్తుంచుకోక తప్పదు. ఈరోజు నేను ఒక కోస్తా జిల్లాలు అని అసూయతో చెప్పే మాట కాదు. అదృష్టవంతులు, మంచిది సంతోషం. బాగా అభివృద్ధి ఉండాలనీ, కానీ సహజంగా ప్రకృతి వైరుధ్యం ఈ ప్రాంతాలకు లేదు. రాయలసీమ, తెలంగాణా, కోస్తాలోని ఉత్తర ఆంధ్రలో కొన్ని భాగాలు, పశ్చిమ గోదావరి, తూర్పు గోదావరి ప్రాంతాలలో ఉన్నాయి. వీటికి కొంత ప్రత్యేకత చూపకపోతే ఈ ఉద్యమం ఇలాగే వస్తూ ఉంటుంది. దీనిని ఎప్పుడూ రానివ్వకుండా మనలో ఆంధ్ర, తెలంగాణా, రాయలసీమ బేధాలు పోయి ఇదొక సమగ్రమయిన రాష్ట్రం అనిపించాలంటే ఆర్థికాభివృద్ధిలో ప్రత్యేక శ్రద్ధ చూపించాలి. బహుశా ఆనాడు ఉద్యమంలో ఉన్నవారు చాలా మంది ఉన్నారు, తెలుసు. ఢిల్లీతో మనము అగ్రిమెంట్ అయిన తరువాత 1970లో నేను ఆర్థికమంత్రిగా ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో పది శాతం ఎక్స్‌ట్రా వెనుకబడిన ప్రాంతాలకు పెట్టాను. ఆనాడు బడ్జెట్ కూడా ఆంధ్ర, తెలంగాణా, రాయలసీమ అని పర్సెంటేజీ ప్రకారంగా పెట్టాము. ఆ పద్ధతి ఈనాడు లేదు, కానీ నేను నిజంగా పది శాతం ప్రత్యేకంగా ఈ వెనకబడిన ప్రాంతాల అభివృద్ధికి అని పెడితే బాగుంటుందనే ఉద్దేశ్యంతో పెడితే అది ఈనాడు లేదు. లేకపోయినా పది శాతంతో వచ్చేది లేదు. కానీ నేను రెండు పెద్ద ప్రాజెక్టుల గురించి ఆలోచన చేస్తున్నాను. ఒక ప్రాజెక్టును నేను రాకముందే కేంద్రానికి పంపించారు, సూత్రప్రాయంగా వరల్డ్ బ్యాంక్ ఒప్పుకుంది. అది పావర్టీ ఎలివియేషన్ ప్రోగ్రామ్, 18 వందల కోట్ల రూపాయలది. ఇంకొకటి తయారవుతోంది, కేంద్ర ప్రభుత్వానికి తొందరలోనే పెడ్తుంది. అది ఇంటిగ్రేటెడ్ డెవలప్‌మెంట్ ఫర్ ది స్టేట్. ఈ రెండు ప్రాజెక్టులు తయారయి మనము తెచ్చుకోగలిగితే ఇది నిజంగా అప్‌ల్యాండ్ ఏరియాస్‌కి చాలా ఉపయోగపడుతుంది. దీనివల్ల కొంత అభివృద్ధిలో అసమానతలను తొలగించడానికి వీలవుతుంది. దీనివల్ల ఈ ఉద్యమం కాకుండా అందరూ ఆంధ్రులుగా ముందుకు పోవడానికి అవకాశం ఉంటుంది. ఈ విషయాన్ని నేను కేంద్రం దృష్టికి తెచ్చాను. ప్రధాన మంత్రిగారికీ చెప్పాను. మొన్ననే నంధ్యాలలో ఆయన గోరుకల్లు రిజర్వాయరు ఫౌండేషన్ చేసినప్పుడు చెప్పిన విషయం మీకు అందరికి తెలుసు. దానిని ఏదయినా సాధించుకోగలిగితే అంతకన్నా నాకు తృప్తి ఉండదు. మీ అందరి సహకారం నాకు కావాలని కోరుకొంటున్నాను. తక్కిన విషయాల్లో శాంతిభద్రతలు. శాంతిభద్రతలు లేవని అనడం మామూలుగా మీరు అభిప్రాయపడితే నేను చెప్పలేను. కానీ శాంతిభద్రతలలో అభివృద్ధి లేదంటారా? నక్సలైట్ల విధానంలో జనార్ధనరెడ్డిగారు వచ్చిన తరువాత చేసిన

ప్రయత్నాలు లేదంటారా? ఇంకా గట్టిగా చేయాలని ఓంకార్‌గారు చెప్పారు. ఎన్నో మంచి సలహాలు ఇచ్చారు. కృష్ణయ్యగారు కొన్ని సలహాలు ఇచ్చారు. విద్యాసాగరరావుగారు చెప్పారు. అందరికీ తెలిసిన విషయాలు, కానీ ఇందులో రహస్యం ఏమీ లేదు. దయచేసి ఈ అనుభవాలను చూశారు, దేశ పరిస్థితులూ చూశారు, ప్రపంచ పరిస్థితీ చూశారు. నేను నక్సలైట్స్‌కి ఇప్పటికి కూడా అప్పీలు చేస్తున్నాను. ఆయుధాలు వదలండి, మాతోపాటు అందరూ రండి, మనందరం కలిసి రాజకీయంగా ఈ రాష్ట్రాన్ని, దేశాన్ని ముందుకు తీసుకువెళదాము మీరు చేసిన ఫలితము, త్యాగాలు ఏమీ ప్రయోజనం లేకుండా పోతున్నా యన్న సంగతి మీరు తెలుసుకున్నారు. రాజకీయాలు ఇప్పుడు లేవు అక్కడ అది మురాల క్రింద తయారయింది. మొట్టమొదట పది, పదిహేను సంవత్సరాల నాడు మొదలుపెట్టిన సిద్ధాంతాలు లేవు, ఏమీ లేవు. ప్రభుత్వ విధానాల్లో ఇప్పటికే మార్పు చూసుకుంటారు. ఇంకా మార్పు రాబోతోంది. దీనిలో ప్రభుత్వాలు ఉన్నన్ని రోజులూ లా అండ్ ఆర్డర్ మెయిన్‌టెన్ చేయకపోతే ప్రభుత్వం అని చెప్పడానికి వీలులేదు. దానిని ఖచ్చితంగా అమలు పెట్టాలి దీనిపైన చాలా ఆలోచనలు మాకు ఉన్నాయి. హోమ్‌శాఖ వచ్చినప్పుడు కొంత కొత్త రూపం కూడా మీరు వింటారు. ఇంక అగ్రికల్చరల్ ధరలు చెప్పక తప్పదు, నిజంగా వ్యవసాయదారులకు క్షామం ఒక ప్రక్క, అదృష్టమూ అంటే నాగార్జునసాగర్‌లో ఈసారి నీరు ఉన్నందువల్ల గోదావరి, కృష్ణా డెల్టాలలో పుష్కలంగా ఇవ్వగలిగాము, పంటలు పండినందువల్ల ఈరకంగా ఉన్నాము. ఫ్లడ్ రాకపోతే మనము ఇబ్బందిపడేవారము అది వచ్చినందువల్ల ఆ ప్రాంతం బాగా ఉన్నందువల్ల రాష్ట్రంలో కొంత బాగానే ఉంది. కానీ

·00 ధరల పెరుగుదల మాత్రం దురదృష్టకరం. ఈ ధర ఇంత తక్కువగా ఎప్పుడూ లేదు. నేను

ా ఢిల్లీలో ఉన్నప్పుడు గోదావరి నదికి ఫ్లడ్స్ రావడం పండిన పంట నీళ్లలో ఉండడం, పండిన రైస్‌కి రంగు రావడం నాకు తెలుసు. అందువల్ల ఎఫ్.సి.ఐ. వాళ్లతో మాట్లాడి ఎఫ్.సి.ఐ. సెంటర్లను అన్ని ప్రాంతాలలో ఏర్పాటు చేసి కలర్ రైస్ తీసుకోవడానికి ఏర్పాటు చేశాను నేను మిల్లర్లను పిలిచి చెప్పాను ఏదైనా మీరు రైతులకు ఇబ్బంది కలిగించారా...... ఎప్పుడో 20 సంవత్సరాల నాడు ఒక కలెక్టర్ ఉండేవాడు కృష్ణాలో ఏవిధంగా చూపించాడో అదేవిధంగా చూపిస్తాను గవర్నమెంటు ఇచ్చిన ధర కంటే తక్కువ ఇవ్వడానికి వీలులేదు అన్నారు. ఈసారి మేము బయటకు తీసుకువెళ్లడం లేదు. ధాన్యం మాకు అవసరం లేదు. పరిమిట్లు అవసరం లేదు అన్నారు. అది మాత్రం జరగడానికి వీలు లేదు. మనకు అదనంగా పండించే రైతులు ఉన్నారు, మనకు ట్రెడిషనల్ మార్కెట్లు ఉన్నాయి. కేరళలో గానీ, బొంబాయిలో గానీ, మద్రాసు లాంటి టౌన్స్‌తో సహా ఈ మార్కెట్స్‌కి మన రైస్ పోవాల్సిందే. ఈ మాట బయటకు వచ్చినట్లైతే కోతల సమయంలో పంటల ధర తగ్గుతుంది. రైతులు ధర తగ్గించడానికి చేసిన కుట్ర అనే భావముతో నేను గట్టిగా చెప్పాను. వాళ్లకు అది రావలసిన ధర వస్తుంది అని చెప్పను కాని, మినిమం ధర కంటే ఎక్కువ ఉంది రైస్. కానీ మిరప చాలా ఇబ్బందిలో ఉంది, వేరుశనగ ఇబ్బందిలో ఉంది. పొగాకుకి ఇంకా టైమ్ ఉంది. ఈ మధ్య నేను మన వ్యవసాయ శాఖ కార్యదర్శి గారిని పిలిచి ఎ.పి. సీడ్స్ కార్పొరేషన్ వాళ్లకు వేరుశెనగ కొనడానికి మార్కెట్‌లోకి ఎంటర్ కావాలని కోరాను, దానికి అన్ని ఏర్పాట్లు చేశాను. దాదాపు 10 కోట్లు అప్పు తీసుకొని

గవర్నమెంటు గ్యారెంటీ కూడా మేము ఇవ్వడానికి సిద్ధం అయినాము. వేరుశెనగ కొనడానికి మార్కెట్‌లో ఎంటరయ్యారు వాళ్ళు (ఎ.పి. సీడ్స్ వారు) దాని ప్రభావం ఉంటుంది. మామూలుగా ఎప్పుడైనా సరే కోతల టైము వచ్చినప్పుడు, హార్వెస్టు వచ్చినప్పుడు ధరలు తగ్గడం అది మిడిల్‌మెన్ చేతికి పోయినప్పుడు మన చేతిలో ఉన్న డిస్ట్రిబ్యూషన్ ఉపయోగించి రైతుకి ఉపయోగపడాలని నేను చేశాను. బహుశా రెండు మూడు రోజుల క్రితం మీరు పేపర్‌లో చూసే ఉంటారు. అదేవిధంగా ఈ మధ్య ఐ.టి.సి. ఛైర్మన్ వచ్చారు. ఆయనకి ఒకటి చెప్పాను మీకు మోనోపాలీ వచ్చింది, సన్‌ఫ్లవర్ పర్చేజ్‌లో మోనోపోలీ వచ్చే దాకా మీరు మంచి ధర ఇచ్చి ఈ రోజు మోనోపోలీ మన చేతికి వచ్చిందని తగ్గిస్తే మాత్రం మీకు ఏమేమి ఎక్జంప్షన్స్ ఇచ్చామో అవి అన్నీ వెనక్కి పోతాయి. అదీ కాదు కేంద్రంలో ఏదో కావాలన్నారు అవి కూడా జరగవు. దయచేసి వెంటనే రైతుకి గిట్టుబాటు ధర ఇప్పించండని చెప్పాను. ఆయన ఇస్తామన్నారు. దాని ప్రభావం పడిందో లేదో నాకు తెలియదు, దాని ప్రభావం నేను చూస్తాను. ఈ మిర్చి పంట గురించి ఏమి చేయాలో నాకు తెలియడం లేదు. మీరు సలహాలు ఇవ్వండి. మొన్న ప్రధాని మన రాష్ట్రం వచ్చినప్పుడు ప్రత్తి రైతులు అంతా వచ్చి కలిసారు. కొంత మంది శాసనసభ్యులు ఈ రోజు నన్ను కలుస్తామన్నారు. దాని విషయమై సి.సి.ఐ. వాళ్ళతో మాట్లాడి కొన్ని సెంటర్స్ పెట్టించాము. కానీ మినిమం ప్రైస్, ప్రొటెక్టెడ్ ప్రైస్ పెంచడం లేదు, మార్కెట్ ప్రైస్ పెంచడం లేదు. దానిని పెంచడానికి నిన్ననే వెంకటస్వామిగారు ఫోన్‌లో చెప్పారు. 30 వేల బేల్స్ ఎక్స్‌పోర్టు మార్క్‌ఫెడ్ ద్వారా పర్మిషన్ ఇచ్చారు. నిజంగా ఇంత ఎక్స్‌పోర్టు చేయడానికి అవకాశంవస్తే దాని ప్రభావం ఉంటుంది. ప్రత్తి ధర పెరగడానికి అవకాశం ఉంటుంది. మన రాష్ట్రానికి సంబంధించినంత వరకు మనము అన్ని విషయాలు కలసికట్టుగా చేసుకొందాము. ముఖ్యంగా నేను నిన్న మొన్న తీసుకొన్న నిర్ణయాలు మీకు చెప్పాలి. టీచర్ల ఉద్యోగాల గురించి డి.సి.ఐ.సి.లు కాన్స్టిట్యూట్ చేశాము. రిక్రూట్‌మెంటు జరుగుతుంది. అందువల్ల చాలా మంది టీచర్లకు ఉద్యోగాలు వస్తాయి, శ్రీ ఓంకార్‌గారు చెప్పారు. నక్సలైట్ ప్రాంతాలలో పనిచేసే పోలీసులు చాలా రిస్కు తీసుకొని పనిచేస్తున్నారు. శ్రీ వ్యాస్ లాంటి పట్టుదల ఉన్న మనిషి పోయారు, కృష్ణ ప్రసాద్‌గారు నాకు బాగా తెలుసు. చాలా క్యారెక్టర్ ఉన్న మనిషి ఆయన కూడా పోయారు, ఇంత రిస్కు తీసుకొని పనిచేసే వారికి ఇన్‌సెన్‌టివ్స్ ఇవ్వకపోతే ప్రయోజనం లేదు. అందుకని నిన్ననే మేము ఒక నిర్ణయానికి వచ్చాము, ఇన్‌స్ట్రిక్షన్స్ ఇవ్వడం కూడా జరిగింది. అది అవుటాఫ్ ది వే ప్రమోషన్స్, ఆక్సిలరేటెడ్ ప్రమోషన్స్ ఇంకా రెండు మూడు ఫెసిలిటీలు ఇస్తున్నాము అని చెప్పడం నా విధి. ఈ నక్సలైట్ ప్రాంతాలలో పనిచేసే వారికి, త్యాగాలు చేసే వారికి, ఇన్‌సెంటీవులు ఇవ్వకపోతే ప్రయోజనం లేదు, దాని ప్రభావం ఉంటుంది. హోమ్ మినిస్టర్ గారితో మాట్లాడినప్పుడు నిర్ణయం తీసుకోమని చెపుతాను. మీరు చెప్పిన విషయాలన్నీ దృష్టిలో పెట్టుకొని చెప్పాను, ఇంకా ఏమైనా ఉంటే చెప్పండి.

శ్రీ ఎం. ఓంకార్:— నేను ట్రైబల్ విషయం గురించి చెప్పాను. మన దగ్గర రెండు రకాలైన ట్రైబ్స్ ఉన్నారు. షెడ్యూల్ ఏరియాలో పుట్టి పెరిగిన గోండు, కోయ కొండ రెడ్డి. ఆ తరువాత ఏమిటి అంటే, 1976లో మనం ప్రకటించినటువంటి మైదాన ప్రాంతాలలో ఉండే

ఎరుకలు, లంబాడీ, యానాది మొత్తం ట్రైబ్స్ ఒకటే కావడం వల్ల అడవులలో ఉండి, పుట్టి పెరిగిన వాళ్ళకు చాలా వెనుకబడి ఉన్న కారణం చేత మైదాన ప్రాంతాలకు చెందిన లంబాడా, ఎరుకల వాళ్ళు కాజేస్తున్నారు కాబట్టి దీనిని ఎ.బి.సి., గ్రూప్‌లుగా చేసి, మైదాన ప్రాంతంలో వాళ్ళకు షెడ్యూల్ ఏరియాలోకి పోకుండా కట్టుదిట్టం చేయండి, ఉద్యోగాలలో రిజర్వేషన్ ఇవ్వండి. ఈ విధంగా చేస్తే మంచిది.

శ్రీ కె. విజయభాస్కరరెడ్డి:- ఇది చాలా ముఖ్యమైన విషయం, ఇది నిజంగా ఆలోచించి చేయాల్సిన విషయం. దీని విషయమై ఒక కమిటీ వేసి దానిని క్షుణ్ణంగా పరిశీలించి నిర్ణయం తీసుకొంటే మంచిది అని నా అభిప్రాయం, కమిటీ వేయడానికి నాకు అభ్యంతరం లేదు. బి.సి.లకు చేసినట్లే వీళ్ళను కూడా క్లాసులుగా చేస్తే బాగుంటుంది. ఒక పద్ధతి ప్రకారం చేయాలి. ఒక కమిటీ వేసి, దానిని ఆలోచన చేసి చెప్పడానికి నేను సిద్ధంగా ఉన్నాను. నేను మర్చిపోయాను, అది మన నాగేశ్వరరావుగారు వెనుక నుంచి మొదలుపెట్టారు. ముందు నుంచి కాక, ప్రొహిబిషన్ గురించి ముఖ్యంగా ప్రొహిబిషన్ గురించి డైరెక్టుగా చెప్పలేదు, కానీ ఈ రోజు తతంగం గురించి చెప్పారు రాజుగారు చేసిన దాని మీద దానికీ, దీనికి ఏమి సంబంధం ఉందో చెప్పండి. ప్రొహిబిషన్ పాలసీకీ, దీనికి - ఏమి సంబంధం చెప్పండి. మన రాష్ట్రంలో ప్రొహిబిషన్ ఉంటే దీనిని ఇండస్ట్రీగా తీసుకొని

10 ఇతర దేశాలకు పంపించలేమా? పంపిస్తే తప్పా? జరగడం లేదా? ప్రొహిబిషన్ గురించి గవర్నర్ ప్రసంగంలో ఉంది. నేను మొదటి నుండి నా భావాలను చెపుతూనే ఉన్నాను. ఇతర పార్టీల వాళ్ళను పిలిచి చెప్పాను. కొందరు ఇండివిడ్యువల్స్‌ను పిలిచి మాట్లాడాను. తొందరలోనే ఒక నిర్ణయానికి వస్తాం. నేను చెప్పే యదార్థం ఈ రోజు చెప్పుతున్నది కాదు, మొదటి నుండి చెప్పుతున్నదే. నేను వచ్చిన తరువాత రోశయ్యగారితో ఒక సబ్ కమిటీ వేయడం జరిగింది. వారందరూ తిరిగారు. మా ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ వాళ్ళు తిరిగారు. వారు ఒక రిపోర్టు ఇచ్చారు. అది రహస్యమేమీ కాదు. తెలుగుదేశం పార్టీ వాళ్ళు ఏదో "ప్రొహిబిషన్, ప్రొహిబిషన్" అంటూ మాట్లాడుతున్నారు, కాని అసలు వారికి ప్రొహిబిషన్ మీద నమ్మకం ఉందో లేదో నాకు ఇప్పటి వరకు నమ్మకం కుదరలేదు. స్వాతంత్ర్య సమరానికి ముందే, మా కాంగ్రెస్ వాళ్ళు ప్రొహిబిషన్ గురించి చెప్పేవారు. నేను మదనపల్లి కళాశాలలో విద్యార్థిగా ఉన్నప్పుడు గ్రామ గ్రామానికి తిరిగి ప్రచారం చేసాను. అంతే కాదు, రాజాజీ ప్రభుత్వం మద్రాస్‌లో ఏర్పడినపుడు, సేలం, చిత్తూరు, కడపలలో ప్రొహిబిషన్ అమలు చేశారు. కాని రెండవ ప్రపంచ యుద్ధం వచ్చినందువల్ల అది పోయింది. మళ్ళీ 1949 నుండి 1969 వరకు ఎన్నో కమిటీలు వేశారు. దీనివల్ల ఏమి జరుగుతుందో తెలుసుకుందామని, కర్నూలులో కాంగ్రెస్ ప్రభుత్వం పడిపోవడానికి కూడ ప్రొహిబిషనే కారణం. ఎస్.వి. రామమూర్తి కమిటీ అందరికీ తెలుసు. ప్రొహిబిషన్ ఫెయిల్ అయిన విషయం అందరూ ఒప్పుకోక తప్పదు. ప్రొహిబిషన్ ఫెయిల్ కావడం, డబ్బు పోవడం మంచిది కాదు అని 1969లోనే తీసేసారు. ఈవేళ కూడ ప్రొహిబిషన్ మీద నమ్మకం లేక కాదు. కాని దీనికి ఆచరణయోగ్యంగా అమలు చేస్తే బాగుంటుందని నా ఉద్దేశ్యం. ప్రచారానికి చాలా ప్రాధాన్యత ఇవ్వవలసిన అవసరం ఉంది. అన్ని పార్టీల వాళ్ళు కలిసి ఆ పని చేద్దాం. ఈరోజు ఉద్యమం వచ్చింది. దానిని మేము ఏమి చేయదలచుకోలేదు.

తొందరపడి ఎవరో ఏదో అడిగారని చెప్పి, ప్రొహిబిషన్ పెట్టి, నేను ఫెయిల్ అయ్యానని అనిపించుకోవాలా చరిత్రలో? దానిని నేను విజయవంతంగా నడిపి, పేద వారికి విజయభాస్కర రెడ్డి సహాయం చేశాడు అని అనిపించుకోవాలని నాకు ఉంది. దానికి సలహాలు ఇవ్వండి. సహకరించండి. నేను తప్పకుండా మీ సహాయం కోరుతాను. అందువల్ల ఈ ప్రొహిబిషన్ విషయంగా కొన్ని ఆలోచనలున్నాయి. కాబట్టి ఈ విషయంలో ఉద్రేకాలు వద్దు. నేను మొన్న "ఐక్యవేదిక"కు వెళ్ళాను. మీరంతా వచ్చారనుకొంటా. సరే.... అది అయింది... .అది వద్దు.... మళ్ళీ నిన్న... ఘంటశాల వెంకటేశ్వరరావుగారు ఎంత గొప్పవారో మీకు తెలుసు. దేశంలో లతామంగేష్కర్ ఎంత గొప్పనో, మన రాష్ట్రంలో ఘంటసాల అటువంటి వారు సంగీతంలో అంతే? ఆయన సంగీతం, పాటలతో స్వాతంత్ర్య సమరంలో ప్రజల్ని ఉత్తేజపరిచి, ఉర్రూతలూగించిన మహా గాయకుడు. ఆయనంటే నాకు గౌరవం ఉంది, పరిచయం కూడ ఉంది. అటువంటి ఆయనకు గౌరవసూచకంగా, కాంస్య విగ్రహ ప్రతిష్ఠ కోసం బాలసుబ్రహ్మణ్యం స్థలం అడిగితే నేను ఒప్పుకొన్నాను. ఆ సమావేశంలో కూడ ఇదేనా? దానికి స్పందన ప్రజల్లో అప్పుడే కనపడింది. ప్రజల స్పందన తెలుసుకొని ఉంటే బాగుండేది. ఏదో ఉద్యమం చేసి, రాష్ట్రంలో అధికారంలోకి రావాలనుకోవడం భావ్యం కాదు. విజయభాస్కరరెడ్డి పేదవాళ్ళకు సహాయం చేసాడనిపించుకోవడానికి నేను తయారుగా ఉన్నాను. కాని నాది ఒకటే బాధ. ప్రొహిబిషన్ అమలుచేసి, ఫెయిల్ అయ్యాడని అనిపించు కోవడం నాకు ఇష్టం లేదు.

కాబట్టి, నేను హృదయపూర్వకంగా, చాలా సిన్సియరుగా చెప్పుతున్నాను – మీరు నాకు సహకరించండి, దానిని మనమందరం కలిసి ఏమి చేయాలో ఆలోచన చేద్దాం. నేను అన్ని విషయాలు సమగ్రంగా చెప్పాననుకొంటున్నాను. మా విధానాన్ని గవర్నర్ తమ ప్రసంగంలో చెప్పారు. పురుషోత్తమరావుగారికి, రాజగోపాలరెడ్డిగారికి, నా పార్టీ వాళ్ళు చాలా కష్టపడి చాలా విషయాలు చెప్పారు. వారందరికీ, మీ అందరికీ నా కృతజ్ఞతలు. తెలుగు దేశం పార్టీ వాళ్ళను హృదయపూర్వకంగా కోరుతున్నాను – ఇటువంటి విధానాలు వదలండి, అందరం కలిసి పనిచేద్దామని కోరుతూ సెలవు తీసుకొంటున్నాను.

మిస్టర్ స్పీకర్:– బహుశా క్లారిఫికేషన్స్ అవసరం లేనంతగా సమాధానం వచ్చిందను కొంటున్నాను.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– క్లారిఫికేషన్ కావాలండీ. ఈ శాసనసభలో సభ్యుడైన బాలరాజ్ గురించి ఒక్కమాట కూడ మాట్లాడకపోతే ఎట్లా సార్. అతను ఎక్కడ ఉన్నాడు, ఏమి చర్యలు తీసుకొంటున్నారు, ఏ విధంగా బయటకు వస్తాడు, దేర్ ఈజ్ నో మెన్షన్ అబౌట్ ఇట్.

శ్రీ కె. విజయభాస్కరరెడ్డి:– అధ్యక్షా, పొరపాటున మరచిపోయాను. క్షమించండి. గుర్తుచేసిన మీకు కృతజ్ఞతలు. శాసనసభ్యుని తీసుకొనిపోయిన సంగతి చాలా బాధగానే ఉంది. ఉన్నది ఉన్నట్లుగా మాట్లాడాలంటే కొంచెం ఇబ్బంది. దానివల్ల కొన్ని విషయాలు చెప్పవలసి వస్తుంది, కొన్ని చెప్పకుండ ఉండే పరిస్థితి ఉన్నది. ఈ సంగతి విని

నాకు చాల ఆందోళన కల్గడమే కాకుండా, రాత్రింబగళ్ళు నిద్ర కూడ లేదు. చేయవలసిన ప్రయత్నంలో లోపం లేకుండా చేస్తున్నాం. ఎస్.టి. వారికి చెడ్డపేరు వస్తుంది, ఏమైనా సరే రక్షించాలని ఉంది. మా విధానాలను కూడ మీరు గుర్తించి ఉండే ఉంటారు. దానిని దృష్టిలో పెట్టుకొని, ఆయన్ని రక్షించడానికి సర్వదా నేను ప్రయత్నం చేస్తున్నాను. వేరే విషయాలు సభలో చెప్పడం భావ్యం కాదనే కాని, మీ మీద నమ్మకం లేక కాదు.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- ముఖ్యమంత్రిగారు అన్నీ చెప్పారు కానీ, ఎస్.ఎల్.బీ.సి. గురించి ప్రభుత్వం ఏ ప్రయత్నం చేయడం లేదనే అపోహ.....

శ్రీ కె. విజయభాస్కరరెడ్డి:- మేజర్ ఇరిగేషన్ వచ్చినప్పుడు క్షుణ్ణంగా చర్చించుదాం. అన్నీ ప్రాజెక్టులు తీసుకొందాం.

Mr. Speaker:- Add the following at the end:

"It is however regretted that no mention was made in the Governor's Address regarding the steps contemplated for enforcing the ceiling on land holdings limit in the wet areas under major irrigation projects including Nagarjuna Sagar, Sreeramasagar etc., to amend the Land Ceiling Act to plug the loopholes as pointed by the Supreme Court years back, and for the effective implementation of the provisions of the Land Ceiling Act in the State."

Add the following at the end:

"It is however regretted that no mention was made in the Address regarding any steps being taken for the introduction of Comprehensive Legislation to promote the Welfare of Agricultural Labour as committed by the Government during the last Session of the House."

Add the following at the end:

"It is however regretted that no mention was made in the Address regarding the steps taken to utilise the full entitlement of the waters allocated by the Bachawath Award from river Krishna for Irrigation before the deadling 2000 AD."

Add the following at the end:

"It is however regretted that no mention was made in the Address regarding the efforts made and being made to obtain central clearance for all the pending irrigation projects proposals including Srisailam Left Bank Canal and Sreeramsagar II Phase etc."

Add the following at the end:

"It is however regretted that no mention was made in the Address regarding the fall of the producers' price of agricultural produce despite steep increase in the input prices; and the rise of the prices of Industrial Products and the consequential suffering of the poor and middle class, and the steps taken by the Government to maintain the price parity between the prices of agricultural and industrial products."

Add the following at the end:

"It is however regretted that no mention was made in the Address regarding the rising unemployment among the youth and the steps contemplated to mitigate their hardship."

Add the following at the end:

"It is however regretted that no mention was made in the Address regarding the formation and implementation of any programme for the opening of closed industries and for the revival of sick industries, as a consequence of which lakhs of workers were rendered jobless, besides losing industrial production."

Add the following at the end:

"It is however regretted that no mention was made in the Address regarding the conduct of elections to the local bodies to ensure the democratic involvement of the people in local administration."

Add the following at the end:

"It is however regretted that no mention was made in the Address regarding the specific steps already taken and proposed to be taken to uphold, strengthen and propagate the secular values and principles in public life in the face of the onslaught of communal forces and organisation to devide the people on communal basis, creating communal hatredness and disturbing communal peace and tranquility in the State."

Add the following at the end:

"It is however regretted that no clear-cut policy could be made in the Address despite wide ranging discussion the Government already had long back with organisations and a section of people through a Cabinet sub-committee regarding the prohibition of liquor sale in the State despite popular agitation against the liquor sale mainly spearheaded by the womenfolk in the State."

ఈ క్రింది వాటిని ఆఖరున చేర్చండి:

(1) సారా నిషేధముపైన ఎలాంటి ప్రస్తావన చేయకపోవుట.

(2) భూసంస్కరణ చట్టమును పకడ్బందీగా అమలు చేయుటకు ప్రస్తావన లేకపోవుట.

(3) విద్యాభివృద్ధిలో 25 వేల ఉపాధ్యాయుల ఖాళీలను భర్తీ చేయగలందులకు ప్రస్తావన లేకపోవుట.

(4) తీవ్రమైన కరువు పరిస్థితులు ఏర్పడినందున ఆయా ప్రాంతములలో నివారణా కార్యక్రమాల గురించి ప్రస్తావన లేకపోవుట.

(5) శాంతి భద్రతల పరిస్థితులు క్షీణించినవి. వాటిని అరికట్టుటకు, సాంఘిక భద్రతలు కాపాడడానికి చర్యల గురించి ప్రస్తావన లేకపోవుట.

(6) నీటి పారుదల ప్రాజెక్టులు పూర్తి చేయగలందులకు అవసరమైన నిధులు కేటాయించనందుకు చర్యలు లేవు.

(7) నిత్యవసర పంపిణీ విధానమును శక్తివంతంగా నిర్వహించడానికి చర్యలు గురించిన ప్రస్తావన లేకపోవుట.

(8) రాష్ట్రములో విద్యుచ్ఛక్తి కోత తీవ్రత, ఓల్టేజ్ సమస్యల పరిష్కారము చేయుటకు చర్యల ప్రస్తావన లేకపోవుట.

(9) రాష్ట్రములో ఖాయిలాపడిన పరిశ్రమలను పునర్నిర్మాణం చేయనందున లక్షలాది కార్మికులు నిరుద్యోగులైనారు. వారికి ఉపాధి కల్పించనందులకు ప్రస్తావన లేకపోవుట.

(10) జిల్లా ప్రజా పరిషత్, మండల ప్రజా పరిషత్, గ్రామ పంచాయతీ, మున్సిపల్ ఎన్నికల గూర్చి ప్రస్తావన లేకపోవుట.

The amendments were negatived.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- మీరు అన్నీ వోటింగ్ పెట్టే ముందు ఒక విషయం. వ్యవసాయ కూలీల గురించి ఒక్కమాట కూడ చెప్పలేదు సార్. వ్యవసాయ కూలీలకు కనీస వేతనాలు చెల్లించే సమగ్రమైన చట్టం గురించి కానీ, దానిని అమలు పరిచే యంత్రాంగం గురించి కాని గవర్నర్ ప్రసంగంలో ప్రస్తావనే లేదు. ముఖ్యమంత్రిగారి సమాధానంలోనూ లేదు. సుమారు ఒక కోటి 10 లక్షల మంది వ్యవసాయ కూలీలున్నారు.

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు చాలా సంపూర్ణమైనటువంటి సమాధానం చెప్పారు. నా అపీలు ఏమిటంటే, మీరు అమెండ్‌మెంట్స్ గురించి ప్రెస్ చేయకుండా, స్ట్రెయిట్ అవే లెట్ అజ్ మేక్ యునానిమస్ రెజల్యూషన్.

Mr. Speaker:- The question is:

"That the Members of the Ninth Andhra Pradesh Legislative Assembly assembled in this Ninth Session are deeply grateful to the Governor for the address which he has been pleased to deliver to the Legislative Assembly on 11th February, 1993."

(Pause)

The motion was adopted.

The House now stands adjourned to meet again at 8.30 A.M tomorrow.

(The House then adjourned at 7.19 P.M. to meet again at 8.30 A.M. on Wednesday, the 17th February, 1993.)